సమావేశము - III
వాల్యూము - II
నెం. 5

వెల : రూ. 27-00
23 మార్చి, 2015
సోమవారము,
(శక సం. 1937,
చైత్రం - 2)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1.	నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు	..	1
2.	నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం - 1)	..	11
3.	ప్రభుత్వ బిల్లులుః	..	12
	1. 2015, తెలంగాణ గృహసంబంధ మరియు పారిశ్రామిక వాటర్ గిడ్ పైపు లైనుల (భూ వినియోగదారుల హక్కును ఆర్జించుట) బిల్లు	..	12
	2. 2015, తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు	..	12
	3. 2015, తెలంగాణ వరంగల్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు (ప్రతిపాదించబడినవి)	..	12
4.	2015 -2016 సం.వు. వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు	..	12
5.	కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం - 2)	..	12
6.	సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి	..	18
7.	2015 -2016 సం.వు. వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ	..	19
8.	సంతాప తీర్మానము: సింగపూరు మాజీ ప్రధాని శ్రీ లీక్వాన్‌యు గారి మృతికి పట్ల	..	41
9.	2015 -2016 సం.వు. వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)	..	42
10.	2015 -2016 సం.వు. వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)	..	100

(అనుబంధం - 3)

*****

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	డా. వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(మూడవ సమావేశము – పదకొండవ రోజు)

సోమవారము, మార్చి 23, 2015

(సభ ఉ. గం. 9.30 లకు ప్రారంభమైనది

గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

9.30 ఉ.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

Mr. Speaker : Question No. 81 (951)

చిప్పోలు కులానికి సమాఖ్య ఏర్పాటు

ప్రశ్న నెం. 81 (951) సర్వశ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్న పేట), కొండా సురేఖ (వరంగల్ తూర్పు), మల్లిపెద్ది సుధీర్ రెడ్డి (మేడ్చల్), అశ్వన్నగారి జీవన్ రెడ్డి (ఆర్మూర్), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్): గౌరవనీయులైన అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(ఎ) వెనుకబడిన తరగతులకు చెందిన చిప్పోలు (మేరు) సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రంలో విశిష్టమైనదన్న విషయం వాస్తవమేనా;

(బి) సంప్రదాయ వృత్తి అయిన టైలరింగుకు చెందిన ఈ సమాజంలోని అనేకమంది ప్రజలు రెడీమేడ్ క్లాత్ స్టోర్స్ వల్ల తీవ్రంగా నష్టపోతున్న విషయం కూడా వాస్తవమేనా;

(సి) ఈ సామాజికవర్గం ఆర్థికాభివృద్ధి కోసం ఒక సమాఖ్యను ఏర్పాటుచేసి, ప్రభుత్వ నైపుణిక పాఠశాలలు, హాస్టళ్ళకు యూనిఫారం సరఫరాలో ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు ప్రాధాన్యత నిచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయ అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న): (ఎ) అవునండీ.

(బి) పాక్షికంగా నష్టం పోవడం జరిగింది.

(సి) రాష్ట్ర టైలరింగ్ సమాఖ్యను ఏర్పాటు చేసే ప్రతిపాదన వుంది. ఈ ప్రతిపాదన పరిశ్రమలు, వాణిజ్యం (జౌళి) శాఖ పరిశీలనలో వుంది.

శ్రీ ఎం. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, చిప్పోలు వర్గానికి సంబంధించి సమాఖ్య ఏర్పాటు చేసే ఆలోచన ఉందని మంత్రి గారు చెప్పారు. గతంలో నైజాం కాలంలో, మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాలలో మన ప్రాంతాలు కలిసి ఉన్నటువంటి పరిస్థితి ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత కొన్ని జిల్లాలు మనకు, కొన్ని జిల్లాలు కర్నాటకకు, కొన్ని జిల్లాలు మహారాష్ట్రకు వెళ్లాయి. ఇక్కడ వీరిని బీసి (డి) లో చేర్చడం వల్ల వాళ్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో వారిని బీసి (ఏ) లో చేర్చారు. మహారాష్ట్రలో వారిని ఎస్.టిలుగా గుర్తిస్తున్నారు. మన దగ్గర వారిని ఎస్.టి జాబితాలో చేర్చే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారు కూడా తోడ్పాటునందించారు. వారికి కార్పొరేషన్ ద్వారా నిధులు ఏర్పాటు చేసి, స్కాలర్‌షిప్స్‌కి అవకాశాలు కల్పిస్తారా అని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ కులాలను ఎస్.టి జాబితాలో చేరిస్తే వారికి న్యాయం జరుగుతుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గతంలో వారిని బీసి (డి)లో కొనసాగించడం జరిగింది. వారిని దర్జీలుగా మన తెలంగాణాలో గుర్తిస్తున్నారు. 112 బీసి కులాలలో వారు బీసి (డి)లో కొనసాగుతున్న మాట వాస్తవం. వారికి వృత్తి పని కల్పించే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యార్థుల బట్టలకు సంబంధించి టైలరింగ్, స్టిచింగ్ చేసేందుకు వారికి అవకాశం ఉందని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి వ్యవస్థ ప్రకారం, డ్వాక్రా గ్రూప్ మహిళల ద్వారా, మిగతా సంఘాల సభ్యుల ద్వారా హాస్టల్ విద్యార్థులకు బట్టలు కుట్టించడం జరుగుతుంది. ఒక వేళ అటువంటి అవకాశం ఉంటే, పరిశీలించి, వారికి కూడా ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ యం. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, ఈ కమ్యూనిటీ పిల్లలు, ఎడ్యుకేషన్ పరంగా చాలా వెనుకబడి ఉన్నారు. వారికి హాస్టల్ కట్టుకోడానికి ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తారా? గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక కులాలకు హైదరాబాదులో కమ్యూనిటీ హాల్స్, ఇతరత్రా సౌకర్యాలు కలుగజేస్తున్నారు. ఈ కులం వారికి హైదరాబాద్‌లో కమ్యూనిటీ హాల్ కట్టించి వారిని ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, మేరు కులస్తులు తమ వృత్తిని పక్కనపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారు. అది చాలా మందికి తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం బడి పిల్లలకు ఉచితంగా దుస్తులను సరఫరా చేస్తున్నారు. ఈ దుస్తులను కుట్టే కార్యక్రమాన్ని మేరు కులస్తుల సొసైటీలకు లేదా ప్రభుత్వం ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి ఆ సంఘాలకి ఇచ్చినట్లయితే, ఆ వృత్తిని నిలదొక్కుకోడానికి వారికి కొంత అవకాశం కలుగుతుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అనేక బహుళ జాతి సంస్థలు మన దేశంలో, మన రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ సందర్భంగా బాగా నష్టపోయిన కులం ఏమిటంటే, మేరు కులం. రెడీమేడ్ దుస్తులు వచ్చిన తరువాత, ఫ్యాషన్ దుస్తులు వచ్చిన తరువాత, ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అని చెబుతున్న తరుణంలో ప్రజలు కుట్టే వ్యక్తికి ఇచ్చే డబ్బుకు అయిదు రెట్లయినా, పెద్ద షాపులలో కొంటున్నారు. కాని ఇక్కడ కుట్టుకోడానికి కావలసిన సదుపాయలు, సౌకర్యాలు లేనటువంటి పరిస్థితి కనబడుతుంది. వారేమో చాలా తెలివిగా రాయితీలు ప్రభుత్వాల పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలలో భాగంగా, వారు పరిశ్రమలు నెలకొల్పుకొని కొంతమంది లబ్ధి పొందుతున్నారు. యాక్సు వ్యవల్‌గా షాపు పెట్టుకొని, యాభై సంవత్సరాలు దాటినటువంటి వృద్ధడు, బట్టలు కుడుతుంటే గుండెనొప్పులు వచ్చిన సందర్భాలున్నాయి. మహిళలు బట్టలు కుట్టలేని పరిస్థితులు ఉన్నాయి. కాళ్లనొప్పులు, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులతో వారు సతమతమవుతున్నారు. వారికి బతకలేని పరిస్థితి ఉంది. కుట్టు పనినే నమ్ముకొని ఉన్నటువంటి వారిని ఆదుకోకపోవడం చాలా బాధాకరం అధ్యక్షా. నగర, శాలివాహన, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్లు ఏర్పాటు చేశారు. మేరు సంఘానికి సంబంధించి కూడా ఒక ఫెడరేషన్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, దర్జీలకు ఉచితంగా విద్యుత్‌నిస్తే ఏమి అవుతుంది అధ్యక్షా? వ్యవసాయానికి మనం విద్యుత్‌ని ఇస్తున్నాము. అనేక రకాలుగా వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటున్నాము. కుల వృత్తుల మీద జీవితం గడుపుతున్న ఈ కులాలను మనం ఆదుకోవాలి. వీళ్లను ప్రోత్సహించాలి. గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాలుగా వారు సతమతమవుతున్నారు. ఉచిత విద్యుత్‌ను, కుట్టు మిషన్ ద్వారా బట్టలు కుట్టే వారికి, వడ్రంగి పని చేసే వారికి, మిగతా వారికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. మేరు కులాలకు సంబంధించి, దర్జీలు పెట్టుకునే కుట్టు మిషన్ కేంద్రాలను కాటేజ్ ఇండస్ట్రీలుగా గుర్తించి అన్ని రకాల రాయితీలను వారికి కల్పించాలని కోరుతున్నాను. భూ కేటాయింపులో, విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రభుత్వానికి సంబంధించి ఎలాంటి బట్టలు మెషీన్స్ ద్వారా కుట్టించినా, వారికి రాయితీలు కల్పించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.బంగారు తెలంగాణ కావాలని మనం కోరుకుంటున్నాము. ఈ సామాజిక వర్గాల జీవితాలలో వెలుగును నింపాలంటే, ఉచిత విద్యుత్‌ను ఈ చేతి వృత్తులు చేసుకునే వారికి ఇవ్వాలని కోరుతున్నాను. మేరు కులానికి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వారికి స్కిల్ డెవలప్‌మెంట్‌ను అందించాలని, కేంద్రప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది. వృత్తులు నమ్ముకున్న వారి స్కిల్‌డెవలప్‌మెంట్‌కోసం, కేంద్రం సహాయంతో ప్రత్యేకమైన ఫ్యాషన్ టెక్నాలజీ రిలేటెడ్ కోర్సులను ప్రారంభం చేసి, సర్టిఫికేట్స్ ఇస్తే, వాళ్లకు కూడా భవిష్యత్ బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనితోబాటు కొన్ని కులాలు, వర్గాలలో మార్పులు రావాలని కోరుతున్నారు. దానికి సంబంధించి కమీషన్‌ను వెయ్యాలి. ఈ విషయాలపై మంత్రి గారు సమాధానం చెప్పాలి. సామాజిక మార్పు కోసం కమీషన్ ద్వారా ఈ విషయాలను పరిశీలించాలని కోరుతున్నాను.

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ చిప్పోలు కులాన్ని మేరులని, దర్జీలని పిలుస్తుంటారు. ఈ కులం erstwhile హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రమే ఉండేది. భాషాప్రాతిపదికన, 1956లో హైదరాబాద్ రాష్ట్రంలోని మరాఠి మాట్లాడే ప్రజలు మహారాష్ట్రలో కలిసిన తరువాత, మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మేరు, దర్జీ, చిప్పోల కులాన్ని ఎస్.టి జాబితాలో చేర్చారు. మన తెలంగాణలో ఈ కులాన్ని బీసి (డి)లో పెట్టారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తెలంగాణ ప్రాంతంలో చాలావరకూ చేతి వృత్తులపై ఆధారపడే కులాలను బీసి (ఎ)లో పెట్టాము. దురదృష్టవశాత్తు ఈ మేరు, దర్జీ కులాన్ని బీసి (డి)లో పెట్టాము, కనీసం బీసి (ఏ) లోకైనా మార్చాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా మల్టీ నేషనల్ కంపెనీలు, బ్రాండెడ్ కంపెనీలు, రెడీమేడ్ గార్మెంట్స్‌ను మార్కెట్‌లోకి తెచ్చిన తరువాత ఈ దర్జీ, మేరు కులం వృత్తైన టైలరింగ్‌కి పూర్తిగా ప్రమాదం ఏర్పడింది. హైదరాబాద్‌లో "నిఫ్ట్" అనే జాతియ సంస్థ ఉంది. ఈ వృత్తిలో

ఉన్నవారికి అక్కడ నైపుణ్యాన్ని పెంపొందించడానికి అక్కడ శిక్షణ ఇప్పించమని కోరుతున్నాను. తరువాతి జనరేషన్ పిల్లలకు మంచి విద్యను అందించడానికి, మిగతా కులాల వారికి ఏ విధంగా అయితే హాస్టల్స్ ఉన్నాయో, అదే విధంగా విధ్యంగా వారికి హాస్టల్స్ ఏర్పాటు చేసి, మిగతా కులాల పిల్లలతో కంపీట్ అయ్యే విధంగా ప్రభుత్వం సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభాకర్ గారు చెప్పినట్లుగా, ఈ షాప్స్ పెట్టుకోడానికి ప్రభుత్వం తరపున రుణాలు ఇప్పించాలని కోరుతున్నాను. కరెంట్ ఛార్జెస్ విపరీతంగా పెరుగుతున్నాయి కాబట్టి కరెంట్ఛార్జీలకు సంబంధించి రాయితీలు ఇప్పించాలని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తే, మిగతా కులాలతోబాటుగా మిగతా చేతి వృత్తుల వారి మాదిరిగా వీళ్లకు బతకడానికి ఆస్కారం ఉంటుంది. మిగతా వాళ్ల మాదిరిగా వీళ్లకు ఫెడరేషన్ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వారికి ఫెడరేషన్ను ఏర్పాటు చేసి, పూర్తి సహాయాన్ని ప్రభుత్వం అందించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): అధ్యక్షా, మేరు కులస్తుల విషయం గురించి సభ్యులు చెప్పిన దానిని ఒరొకసారి చెప్పదలచుకోలేదు. మనం వరంగల్, సిరిసిల్లలో టెక్స్టైల్ పార్కులను పెట్టదలచుకున్నాము. మాస్ ప్రొడక్షన్లో ఈ వృత్తులు అంతమయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ విధమైన సెంటర్లను ఏర్పాటు చేసి స్పెషలైజేషన్ ఇవ్వాలి.

9.45 ఉ. ఈ శాసనసభలో కూర్చున్న వాళ్లందరం అవే బట్టలు వేసుకుంటున్నాము. కాబట్టి చేనేత రంగం వారికి అది దోహదపడుతుంది. కాని ఒక లైఫ్ స్టైల్గా మారాలంటే ఆ రంగాన్ని అప్గ్రెడ్ చేయాలి. టెక్స్టైల్ పార్క్స్ ఎకడైతే పెట్టబోతున్నామో అక్కడ ఈ ఫినిష్డ్ప్రోడక్ట్స్ని ఏర్పాటు చేయాలి. బట్ట నేయడమే కాక మనకు ఒక ప్రొడక్ట్ కాని షర్ట్ కాని ట్రౌజర్సు వచ్చే విధంగా దానికి అనుసంధానం చేసే విధంగా సంబంధిత శాఖలతో మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్నఃగౌరవ సభ్యులు సుధీర్ రెడ్డిగారు, ప్రభాకర్గారు, చిన్నారెడ్డిగారు, రమేష్గారు అడిగిన విధంగా వాస్తవంగా గతంలో బిసి–డి నుండి బిసి–ఎకు మార్చడం గురించి సభ్యులు అడగడం జరిగింది. బిసి కమీషన్ త్వరలోవేయబోతున్నాము . కాబట్టి బిసి కమీషన్ను నివేదించి తగు చర్యలు తీసుకుంటామని తెలియ చేస్తున్నాను. టైలరింగ్ విషయంలో వారికి పనులు ఇచ్చే విషయం గురించి వారు అడిగారు. తప్పకుండా వారికి రాబోయే సంవత్సరంలో పనులు ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆ విధంగా వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలియ చేస్తున్నాను. ఇప్పటి వరకు డ్వాక్రా సంఘాల ద్వారా కాని మిగతా గ్రూపుల ద్వారా బడి పిల్లలకు, హాస్టల్ పిల్లలకు బట్టలు కుట్టించడం జరుగుతుంది. కమ్యూనిటీ హాల్సు ఏర్పాటు విషయంలో వారు అడగడం జరిగింది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారికి ఫెడరేషన్ ఏర్పాటు విషయమై ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఫెడరేషన్ కూడా ఏర్పాటు చేస్తే అనుకున్న రీతిలో వారికి ప్రభుత్వం ద్వారా ఫైనాన్సు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అది ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియ చేస్తున్నాను. మేరు ఫెడరేషన్ ఏర్పాటు విషయమై పరిశ్రమలు, వాణిజ్య శాఖ వారి ఆధీనంలో ఉంది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారిని అన్ని విధాల వారిని ఆదుకోవడానికి కృషి చేయడం జరుగుతుంది. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన విధంగా చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఉచితమైన కరెంటు ఇవ్వాలని అడిగారు. దానికి సంబంధించి ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుంది.ఈ వృత్తినైపుణ్యానికినంబంధించి హైదరాబాదులోని "నిఫ్ట్" లో శిక్షణ ఉంది. ఆ శిక్షణకై తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది. గతంలో దీని గురించి చర్చించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న హాస్టల్సులో పిల్లలను చేర్చడానికి తప్పకుండా చర్యలు తీసుకొని వారి విద్యను మెరుగు పరచడానికి ప్రయత్నం చేస్తుంది. మోడర్న్ వ్యవస్థ వచ్చిన తరువాత కుల వృత్తులు, చేతి వృత్తుల పనులు అంతరించి పోతున్న సమయంలో వారికి కూడా 100 రోజులు డేస్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి వారిని ఆదుకోవడం జరుగుతుందని సభ్యులకు తెలియ చేయడం జరుగుతుంది.

కులాలవారీగా భవనాల నిర్మాణం

ప్రశ్న నెం. 659 సర్వశ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట), రసమయి బాలకిషన్ (మనకొండూర్), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి – (SC)), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్) (ST), సర్వశ్రీ పుట్టా మధుకర్ (మంథని), బానోత్ శంకర్నాయక్ (మహబూబాబాద్), అంజయ్య ఎల్గనమోని(షాద్నగర్)(ST): గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(ఎ) వివిధ కులాల, సామాజిక వర్గాల ప్రజల సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి కోసం హైదరాబాదు నగరంలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం భూములను, నిధులను సమకూర్చాలన ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(బి) అయితే, హైదరాబాదులో ప్రతీ భవన నిర్మాణం కోసం కేటాయించిన భూమి విస్తీర్ణం, విడుదల చేసిన నిధుల వివరాలేమిటి?

ఉప ముఖ్యమంత్రి (శ్రీ కె. శ్రీహరి): (ఎ) అవునండీ.

(బి) బాబు జగజ్జీవన్‌రామ్ భవనం. అంచనా వ్యయం రూ. 2.5 కోట్లు బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో 1.00 ఎకరా భూమిని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ క్రింద మంజూరు చేయడమయింది.

క్రిష్టియన్ భవనం. అంచనా వ్యయం రూ. 10.00 కోట్లు హైదరాబాదు జిల్లా మారేడుపల్లి వద్ద 2.00 ఎకరాల భూమిని మైనారిటీల సంక్షేమ శాఖ క్రింద మంజూరు చేయడమయింది.

కొమరం భీమ్ ఆదివాసి భవన్. బంజారా భవన్. గిరిజన సంక్షేమ శాఖ క్రింద బంజారాహిల్స్ ప్లాట్ నెం. 24 వద్ద ప్రతీ భవనానికి 1.00 ఎకరా విస్తీర్ణం గల భూమి, రూ. 2.50 కోట్లను మంజూరు చేయడమయింది.

దొడ్డి కొమరయ్య స్మారక భవన్. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ క్రింద 1 ఎకరా 20 గుంటల విస్తీర్ణంలో హైదరాబాదు జిల్లా మారేడుపల్లి మండలం, మల్కాజ్‌గిరి గ్రామంలో రూ. 5.00 కోట్లతో మంజూరు చేయడమయింది.

కేరళ భవన్. ప్రణాళిక శాఖ క్రింద సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాల కోసం ప్రత్యక అభివృద్ధి నిధి హైదరాబాదు, మహేంద్ర హిల్స్ వద్ద రూ. 100.00 లక్షల మొత్తంతో మంజూరు చేయడమయింది.

శ్రీ గువ్వల బాలరాజుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో విస్మరించిన అంశాలను ఎన్నింటినో టేకప్ చేయడం జరిగింది. అందులో భాగంగా ఆదివాసీల భవన నిర్మాణం కోసం, బంజారా భవన నిర్మాణం కోసం ఈ ప్రభుత్వం భూమిని కేటాయించడంతోపాటు, డబ్బులు విడుదల చేస్తున్నట్టుగా జిఒ విడుదల చేయడం జరిగింది. మంత్రిగారు చెప్పిన విధంగా బాబు జగ్జీవన్‌రామ్ భవనమా, అరుంధతి భవనమా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దానికి సంబంధించి ఎంత అమౌంట్ విడుదల చేశారు? శంఖుస్థాపన ఎప్పుడు జరుగుతుంది? తేదిని తెలపాలని కోరుతున్నాను. గతంలో ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినటువంటి సదాలక్ష్మిగారు డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా పని చేసి, ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది. ఇందిరా పార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్ వద్ద ఆమె స్టాచ్యూను నెలకొల్పడం కోసం గత ప్రభుత్వం జీఓ కూడా విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు దాని విషయంలో పట్టించుకోనట్టుగా అనిపించింది. దయచేసి ప్రభుత్వం అటువంటి చర్యలు చేపడుతుందా? ఆమె తెలంగాణ ఉద్యమం కోసం, ఎన్నో సామాజిక ఉద్యమాలలో కీలకంగా పని చేసి మాదిగ జాతి ఔన్నత్యాన్ని చాటిన గొప్ప మహిళా నాయకురాలు. ఆమెకు తగిన గుర్తింపు ఇవ్వవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః జి.ఒ. నెం .21 ద్వారా బాబు జగ్జీవన్‌రామ్ భవన్ కొరకు ఒక ఎకరా భూమిని, రూ.3 కోట్లను మంజూరు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెం .19 కొమరం భీమ్ భవన్‌కు అలాట్ చేసిన భూమి పైన జీఓ నెం 20 బంజారా భూమికి అలాట్ చేసిన భూమి పైన జిఒ నెం .21 బాబు జగ్జీవన్ రామ్‌కు అలాట్ చేసిన భూమి పైన కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల కోర్టు స్టేటస్కో ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. దానిపైన పేరావైజ్ రిమార్క్సు వ్రాశాము. కోర్టు నుండి ఉత్తర్వులు రాగానే ఈ భవనానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని సభ్యులకు తెలియ చేస్తున్నాను. స్వర్గీయ సదాలక్ష్మిగారి విగ్రహాన్ని ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉందన్నారు. తప్పకుండా ప్రభుత్వం పరిశీలించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్)ః అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాల వారు, జగ్జీవన్‌రామ్, కొమరం భీమ్‌లను వారి కులదైవంగా భావించారు. ఆ సెంటిమెంట్‌ను, ఆ భావాన్ని పూరించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఎస్‌సిలకు జగ్జీవన్ రామ్, కొమరం భీమ్ ఎస్‌టిల కోసం పాటుపడ్డారు. సమాజంలో అత్యధిక వర్గాలకు సంబంధించిన విషయం . ఆ రోజు ఫౌండేషన్ వేశాం, టెంకాయ కొట్టాము, కాని మరల ఒక నెల తరువాత చూస్తే మరల స్టేటస్కోలు, కోర్టు ఇబ్బందులు వచ్చాయి. ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రభుత్వ భూమిని ఈ వర్గాలకు కేటాయిస్తే అక్కడ స్టేటస్కో వచ్చి ఇబ్బందులు కలిగే పరిస్థితులున్నాయి. ఆ పరిస్థితి చూస్తే దురదృష్టంగా అనిపిస్తుంది. ఈ విషయంలో ఆందోళన నెలకొంది. మరునటి నెలలో తుమ్మ చెట్లు మొలిచి ఆ విషయం పాతపడి పోయింది. అంటే ఆరంభశూరత్వంగా అవుతుందని భయం వేస్తుంది. దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాము.

సదాలక్ష్మిగారు మా దళిత వర్గాలకు తల్లిలాంటిది. ఆమె విగ్రహాన్ని ధర్నాచౌక్ వద్ద పెట్టడాన్ని స్వాగతిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు ప్రభుత్వం తరపున చాలామంది, ప్రాంతాలకు అతీతంగా దేవుళ్లకుమొక్కు తీర్చుకునే కార్యక్రమం చేసుకున్నారు. కనకదుర్గమ్మ, యాదగిరి గుట్ట, తిరుపతి మొదలైన చోట్ల మొక్కులు తీర్చుకుంటున్నారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు ఈ రోజు సోనియాగాంధీని కూడా తెలంగాణ దేవతగా వర్ణిస్తున్నారు. ఈ ప్రభుత్వం నీతి నిజాయితీతో సోనియా గాంధీగారికి కూడా మొక్కు తీర్చుకునే ప్రయత్నం ఏమైనా చేసిందా? అది తీర్చ వలసిన కనీస బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తెలంగాణ

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిదర్శనంగా ఉన్నటువంటి తెలంగాణ దేవతకు సోనియా గాంధీకి ప్రభుత్వం మొక్కు తీర్చుకోవలసిన అవసరం, ధర్మం కనీస బాధ్యతఉంది. ఈ ప్రభుత్వం వెంటనే సోనియా గాంధీకి కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి మొక్కు తీర్చుకుంటే మంచిదని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట)ఃఅధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు చెబుతూ బాబు జగ్జీవన్‌రామ్ భవన్, క్రిస్టియన్ భవన్, కొమరం భీమ్ పేరు మీద బంజారా భవన్ కాని దొడ్డి కొమరయ్య భవన్, కేరళ భవన్ కడుతున్నారో అవన్నీ ఏ ప్రాతిపదికన నిర్మాణం చేస్తున్నారు? కేరళ భవన్‌కు రూ.100 కోట్లు, జగ్జీవన్ రామ్ భవన్‌కు రూ.2.5 కోట్లు అంటే తెలంగాణకు సంబంధించినంత వరకు ఆలోచన చేస్తే మన తెలంగాణలో కర్నాటక, మహారాష్ట్రకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. ఎవరు వచ్చి అడిగితే వారికి కేటాయిస్తున్నారు. కాని ఈ భవన నిర్మాణంలో, నిధుల కేటాయింపులో ఒక విధాన పరమైన అంశం ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. కేరళ వాళ్లు అడిగారు కాబట్టి పది ఎకరాలు ఇస్తాము, రూ.100 కోట్లు ఇస్తాము, మహారాష్ట్రవాళ్లు అడగలేదు కాబట్టి ఇవ్వలేదు.

ముదిరాజ్‌లు, గంగపుత్రులు, గౌడ్స్, యాదవులు ఇతరత్రా పెద్ద పెద్ద కులాలు తెలంగాణలో చాలా పెద్ద కులాలున్నాయి. విశ్వ బ్రాహ్మలున్నారు. వారంతా తమ కులాలకు సంబంధించి భవనాలు ఏర్పాటు చేయమని అనేకసార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇదే శాసనసభలో వీటి గురించి అనేకసార్లు అడగడం జరిగింది. కులాలకు సంబంధించి విధాన పరమైన నిర్ణయం తీసుకొని మేజర్ కులాలు తెలంగాణలో ఏమేమి ఉన్నాయో ఆ కులాలకు సంబంధించిన భవన నిర్మాణం చేయడం కాని భూముల కేటాయింపులు కాని చేస్తే బాగుంటుంది తప్ప ఎవరడిగితే వారికి ఇస్తాము, ఎవరు పొగిడితే వారికి ఇస్తాము, పొగడని వారికి ఇవ్వమనేది మంచిది కాదు. కేరళ వాళ్లకు రూ.100 కోట్లు, పది ఎకరాల భూమి జగ్జీవన్‌రామ్‌భవన్‌కు 2.5 ఎకరాలు, రూ.2.5 కోట్లు ఇస్తున్నారు. దీనికి ఒక పాలసీ ఉండాలి. తెలంగాణలో మెజారిటీ కులాలు చాలా ఉన్నాయి. వారు కొత్తగా అడగలేదు. కావాలంటే వారిని తీసుకువస్తాము. ఈ భవనాలకు సంబంధించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంటే మంచిది. చాలామంది ఎదురు చూస్తున్నారు. ట్రైబల్ భవన్ ఇచ్చారు. ఆ భూమి కి సంబంధించి ఇప్పటికే కోర్టులో కేసు ఉంది. అటువంటి భూమిని రెవిన్యూ అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి అలాట్‌మెంట్ చేయించి, ముఖ్యమంత్రిగారితో శంఖుస్థాపన చేయించారు. ఇప్పటికే దాని మీద కోర్టులో కేసు నడుస్తున్నది. అటువంటి దానిని ఎలా అలాట్‌చేస్తారు? లిటిగేషన్ లేని భూములు ఇవ్వాలి. కాని ఇలా చేస్తే ఎలా? భూములు ఇచ్చిన తరువాత లిటిగేషన్ ఉంటే ఇబ్బంది అవుతుంది. లిటిగేషన్ లేని భూములను ఇవ్వండి. వాళ్లు ఎంతో ఆశతో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం బంజారా భవన్‌కు ఇచ్చిన భూమి గురించి కోర్టులో కేసు ఉంది. దానికి ల్యాండ్ అలాట్ చేయడం వల్ల ఇబ్బంది ఉంది. ప్రభుత్వం దీని మీద ఆలోచన చేసి విధాన పరంగా మేజర్ క్యాస్ట్‌లకు సంబంధించిన హాస్టల్స్ నిర్మాణం, భవనాల నిర్మాణం, వారి పేరు మీద వివాహాలు చేసుకునే కమ్యూనిటీ హాల్సు చేపడితే వారి ఆకాంక్ష నెరవేరుతుంది. వారు ఎన్ని సార్లు శాసనసభలో మా దగ్గరకు తిరిగారో రాజేందర్‌గారికి కూడా తెలుసు. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిఃకిషన్‌రెడ్డిగారు చాలా సీనియర్ శాసనసభ్యులు. కేరళ భవనానికి రూ.100కోట్లు ఇచ్చారని అన్నారు. ఎవరు చెప్పారు? వారికి ఇచ్చింది రూ.1కోటి మాత్రమే. ప్రింటింగ్ మిస్టేక్ కూడా కాదు. ప్రింటింగ్ కరెక్ట్‌గా ఉంది. ఆయన చదివింది తప్పు చదివారు. మన తెలంగాణ నుంచి చాలామంది అయ్యప్ప దర్శనానికి కేరళ వెళుతూ ఉంటారు.

10.00 ఉ. అక్కడ మన తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్లే భక్తుల సౌకర్యం కోసం అక్కడొక విశ్రాంతి భవనం కట్టించాలని కేరళ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే ఆ ప్రభుత్వం ఉచితంగా విశ్రాంతి భవనానికి కావలసిన భూమిని ఇవ్వడానికి ముందుకొచ్చింది. దానికి గుర్తింపుగా ఇక్కడ నివసిస్తున్న కేరళ వాసుల కొరకు వాళ్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా వారికి భూమితోబాటు కోటి రూపాయలు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన వారి సంస్కృతి, సంప్రదాయాలు పూర్తిగా నాశనమవడానికి కారణం ఉమ్మడి రాష్ట్రంలో ఆ వర్గాల గురించి ఆలోచించిన వారు లేరు. తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన కులాలు, వర్గాల వారి కష్టసుఖాలు తెలిసిన నాయకునిగా మా ముఖ్యమంత్రి గారు ఈరోజు షెడ్యూల్డ్ కులాలు, తెగల కొరకు అదే విధంగా కేరళ రాష్ట్రం నుంచి ఇక్కడ నివాసం ఉంటున్న వారి అభివృద్ధి కొరకు, బి.సిలు సంస్కృతి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి, వివాహ కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి హైదరాబాదు నగరంలో ఖరీదైన ప్రాంతంలో భూమిని కేటాయించి నిర్మాణం కోసం నిధులు విడుదల చేసిన మొట్టమొదటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. అయితే కిషన్ రెడ్డి గారు అన్నట్లుగా ఒక టెక్నికల్ ప్రాబ్లమ్ అందులో వచ్చింది. అందుకే దీనియొక్క ప్రాధాన్యతను

గుర్తించి అడ్వకేట్ జనరల్ గారితో మాట్లాడి కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేయించి ఏ.జి గారినే ఈ కేసులో హాజరు కావాలని చెప్పాము. త్వరలోనే ఈ కేసులు పరిష్కారం కావడానికి అవకాశాలున్నాయి. Every evidence is in favour of Government ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు వస్తుంది. తీర్పు వచ్చిన వెంటనే ఆయా వర్గాల అభ్యున్నతి కొరకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇంకా తెలంగాణ రాష్ట్రంలో చాలా వెనుకబడిన కులాలు, తరగతులు, సామాజికంగా వెనుకబడిన తరగతులు కూడా ప్రభుత్వం దగ్గరికి రెప్రజెంటేషన్‌లు తీసుకొని వారికి కూడా భూమి కేటాయించాలని అడిగారు. ప్రభుత్వం వాటిని పరిశీలించి తప్పనిసరిగా వారికి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటుంది.

సోదరులు సంపత్ కుమార్ గారు సదాలక్ష్మి గారి గురించి చెప్పారు. సదాలక్ష్మి గారు మాకందరికీ ఆదర్శప్రాయులైన రాజకీయ నాయకురాలు. గత ప్రభుత్వం ఒక జి.ఓ విడుదల చేసిందని ఇప్పుడే సోదరులు బాలరాజు గారు చెప్పారు. దానిని పరిశీలించి ఈ ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Question No. 84(603) Minister for B.C.Welfare.

వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళిక

ప్రశ్న నెం.84(603)

సర్వశ్రీ / శ్రీమతి ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్), టి. ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), కె.పి. వివేకానంద (కుత్బుల్లాపూర్), సంద్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి) – గౌరవనీయులైన అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాः

అ) రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సాధికారత కోసం వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికను అమలుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఎప్పటిలోగా చట్టాన్ని రూపొందించడమవు తుంది;

ఇ) వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికను రూపొందించడంలో పాటించిన విధి విధానాలు ఏమిటి;

ఈ) ఈ విషయంలో తీసుకోనున్న చర్యలు ఏమిటి?

అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న): అ, ఇ, ఈ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిः అధ్యక్షా, సబ్‌ప్లాన్ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు. గత ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ను అంగీకరించి దాని మీద ఇదే శాసనసభలో చట్టం చేయబడింది. బి.సి వర్గాలలోని వివిధ వర్గాల ప్రజలు కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేక చాలా ఇబ్బందులు పడటమే కాకుండా వారు వివక్షకు గురవుతున్నారు. బి.సి జనాభా ప్రాతిపదికన వారికి కూడా నిధులు కేటాయించాలని అంటున్నారు. గత ప్రభుత్వంలోనే బి.సిలు చాలా ఆందోళనలు జరిపారు. గత ప్రభుత్వం బి.సి సబ్‌ప్లాన్ చట్టం చేస్తానని చెప్పింది, కానీ అమలు చేయనందుకే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నది. బి.సి సబ్‌ప్లాన్‌కు సంబంధించి ఎప్పటిలోగా ఒక సమగ్రమైన చట్టాన్ని ఇదే శాసనసభలో చేయబోతున్నారు? దీనికి సంబంధించి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ఏమైనా వేయబోతున్నారా? ఈ ప్రభుత్వం ఎప్పటిలోగా బి.సి సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలులోకి తెస్తారనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్నఃు అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సి కులాల పట్ల పూర్తి అవగాహన తీసుకున్న తరువాతనే వివధ రకాల కులాల వారి ఆర్థికస్థితిగతులపైన అధ్యయనం చేస్తున్నారు. గతంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిందేమిటంటే వారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ సభలోనే బి.సిలకు చట్టసభల్లో రిజర్వేషన్‌లు కల్పించే విషయం గానీ మన కేంద్ర ప్రభుత్వంలో లో కూడా బి.సి సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని కోరిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇదే శాసనసభలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. బి.సిలలో ఇంకా అనేక కులాలు, వర్గాలు వెనుకబడి ఉన్నాయి కాబట్టి అటువంటి వాటి గురించి ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన తరువాతనే చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర)ఃు అధ్యక్షా, బి.సిల గురించి సబ్‌ప్లాన్ తీసుకొస్తే బాగుంటుందని అనేక దశాబ్దాలుగా చర్చ జరుగుతున్నది. పదమూడవ శాసనసభలో ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి సబ్‌ప్లాన్ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సందర్భంలో బి.సిలకు కూడా ఇటువంటి సబ్‌ప్లాన్‌ను తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. జనాభాలో దాదాపుగా 52% బి.సిలు ఉన్నట్లుగా లెక్కలు చెబుతున్నాయి. జనాభా ద.మ.ష

ప్రకారం బి.సిలకు కూడా సబ్‌ప్లాన్ తీసుకొస్తే వారి జీవితాలలో కూడా వెలుగులు నిండుతాయనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ కూడా ఆలోచన చేస్తున్నది. అటువంటి చట్టాన్ని ప్రభుత్వం ఈ సభలో ప్రవేశపెడితే సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వచ్చే సమావేశాల వరకైనా సబ్‌ప్లాన్ చట్టానికి రూపకల్పన చేసి సభకు తీసుకొస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ జోగు రామన్నఃఅధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని సుమారు నలభై అయిదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. ఎన్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ విషయంలో గత పాలకులు ఎంత కాలం ఆలోచన చేశారనేది గౌరవ సభ్యులు అర్థం చేసుకుంటే బాగుంటుంది. మా ప్రభుత్వం వచ్చి తొమ్మిది మాసాలు అయింది. గతంలో ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు బి.సిలకు చట్టసభల్లో రిజర్వేషన్‌లు కల్పించే విషయం గానీ మన కేంద్ర ప్రభుత్వంలో కూడా బి.సి సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని ఇదే శాసనసభలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. ప్రతిపక్షపార్టీగా సభ్యులకు అడిగే హక్కు ఉన్నప్పటికీ ప్రభుత్వంలో ఉన్న పార్టీలు తప్పనిసరిగా ఆలోచన చేయాల్సి ఉంటుంది కాబట్టి బి.సి సబ్‌ప్లాన్ గురించి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Question No. 87(764) Minister for Agriculture.

ఆదర్శ రైతు పథకం

ప్రశ్న నెం.87(764)

సర్వశ్రీ జీవన్‌రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), డా. జి. చిన్నారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం), తమ్మన్నగారి రాంమోహన్‌రెడ్డి (పరిగి) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాఃఅ) ఆదర్శ రైతు కార్యక్రమాన్ని అమలుపరచి, వారికి గౌరవ వేతనంగా ఒక్కొక్కరికి రూ.1000ల మొత్తాన్ని చెల్లించిన విషయం వాస్తవమేనా?

ఆ) అట్టిరైతులకు బకాయిలు చెల్లించకుండానే నదరు పథకాన్ని రద్దుచేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అట్టి రైతులకు చెల్లించాల్సిన బకాయిల జిల్లాలవారీ వివరాలు ఏమిటి?

ఈ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ఆరు జిల్లాలలో బకాయిలను చెల్లించడమయింది. కాగా మూడు జిల్లాలలో బడ్జెటును విడుదల చేయాల్సి ఉంది. మూడు జిల్లాలలో బకాయిల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) నల్గొండ	రూ. 90,85,168/
2) కరీంనగర్	రూ. 78,99,800/
3) మహబూబ్‌నగర్	రూ. 2,02,33,853/
	రూ. 3,72,18,821/

ఈ) మూడు జిల్లాలలోని బకాయిలను బడ్జెట్ విడుదలైన తరువాత చెల్లించడము అవుతుంది

శ్రీ టి. జీవన్ రెడ్డిఃఅధ్యక్షా, రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయికంగా గ్రామీణ ప్రాంతంలో సూచనలు చేయడానికి ఆదర్శ రైతు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. వాస్తవంగా ఆదర్శ రైతుకు మనం చెల్లించేది గౌరవ వేతనం కింద రూ.1000 మాత్రమే. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదర్శ రైతు విధానాన్ని తొలగించింది. ఒకవేళ తొలగించినా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది. వ్యవసాయ రంగంలో విలేజ్ ఎక్స్‌టెన్షన్ అధికారులు గ్రామానికి ఒకరు ఉండాలి. కానీ మొత్తం మండల స్థాయిలో కూడా ఒకరిద్దరికి మించి లేరు. వ్యవసాయ రంగంలో రైతు పూర్తిగా తన ఆలోచనలకు అనుగుణంగానే విత్తనం మొదలిడుకొని పంట చేతికొచ్చేంతవరకు ముందుకెళ్లే పరిస్థితి ఉన్నది. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో రూ.1000 పెద్దగా ప్రభుత్వానికి భారం కాకపోయినప్పటికీ రైతాంగానికి వ్యవసాయ రంగంలో సూచనలు చేయడానికి, ఆధునికి పరిజ్ఞానం తెలియజెప్పడానికి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ పంట సగం కూడా చేతికి రాలేదు.

రబీ పంటకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యుత్‌ను అందించే పరిస్థితిలో లేదు కాబట్టి రైతులు వరిపంట వేసుకోవద్దని ప్రభుత్వం చెప్పింది. కానీ ఏ పంట వేసుకోవాలనేది రైతులకు సూచించలేదు. గ్రామస్థాయిలో ఆరుతడి పంటలు ఏవి పెడితే ఉపయోగకరంగా ఉంటుందో వాటి గురించి రైతాంగానికి సూచించడానికి గ్రామ స్థాయిలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులు భగవంతుడిని నమ్ముకునే పరిస్థితికి వచ్చారు. అందువల్ల దయచేసి ఆదర్శ రైతు విధానాన్ని పునరాలోచించుకొని కొనసాగే విధంగా చూడాలని కోరుతున్నాను.

10.15 ఉ. ఈ ఆదర్శ రైతులందరు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ఆకాంక్షతో సకల జనుల సమ్మెలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. ఈ ఆదర్శ రైతు విధానాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ మూడు జిల్లాల్లోని ఆదర్శ రైతులకు చెల్లించాల్సిన జీతభత్యాల బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదు. ప్రభుత్వం ద్వారా నియామకమైన వాళ్లని తొలగించాలంటే మూడు మాసాల ముందస్తు నోటీసు ఇవ్వాల్సిన అవసరమున్నది. ఆ విధంగా ప్రభుత్వం వీరికి మూడు మాసాల ముందుస్తు నోటీసు ఇచ్చి వీరిని తొలగించడం జరిగిందా లేదా వీరిని ఏ రోజు నుంచి తొలిగించారనే వివరాలను చెప్పాలని, మూడు జిల్లాల్లోనిఆదర్శ రైతులకు ఉన్నటువంటి బకాయిలను సత్వరమే ఈ మార్చి బడ్జెట్ ద్వారా చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉన్నటువంటి బకాయిలన్నింటిని కూడా మా ప్రభుత్వం చెల్లించడం జరిగింది. జూన్ రెండుతేదీ క్న్నా ముందు ఉన్నటువంటి 3.72 కోట్ల రూపాయల బకాయిలను గత ప్రభుత్వం చెల్లించాల్సినప్పటికి కూడా ఆ ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల డబ్బులు చెల్లించడం ఆగిపోవడం జరిగింది. జూన్ రెండవ తేదీ నుంచి ఈ ఆదర్శ రైతులను తొలిగించే వరకు కూడా పూర్తిగా డబ్బులను చెల్లించడం జరిగింది. గౌరవ సభ్యులు ఆదర్శ రైతుల గురించి మాట్లాడటం జరిగింది. ఆదర్శ రైతులను ఉత్తగానే అబాలిష్ చేయలేదు. ఆదర్శ రైతులను నియమించడానికి కొన్ని నియమాలు ఉన్నాయి. పార్టీ దృష్టితో, రాజకీయ దృష్టితో వారిని అబాలిష్ చేయలేదు. ఆదర్శ రైతుల వారు అందించాల్సిన సేవలను అందించకపోవడం వల్ల, వారు అందించాల్సిన సేవలపై వారికి సరైన అవగాహన లేనందున, గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా నియమించబడటం వల్ల, ఆదర్శ రైతుగా నియమించబడే వారు అదే గ్రామ వ్యక్తిగా, ఐదెకరాల మెట్ట భూమి, 2.50ఎకరాల తరి భూమి ఉండాలి, సాంకేతిక పరిజ్ఞానం ఉండాలి, పంటలను మేలు రకంగా పండించే విధంగా రైతులకు సూచనలను ఇవ్వాలి. శాస్త్రీయంగా, అధిక దిగుబడులు ఇచ్చే విధంగా రైతులకు సహకరించాలి అనే అనేకరకాల గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా వారు నియమించబడినందున వారిని తొలగించడం జరిగింది. జీ.ఓ.ఆర్.టి.నెం.120 తేది 24.09.2014 నాడు ఆదర్శ రైతులను తొలగించడం జరిగింది. ఆదర్శరైతులు రైతాంగానికి సేవలు సరిగా అందించనందున వారిని రాజకీయాలకు అతీతంగా తొలగించడం జరిగింది. గౌరవసభ్యులు జీవన్ రెడ్డి గారు అసిస్టెంట్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లను ఎక్కువ సంఖ్యలో నియమించాలని కోరడం జరిగింది. నార్మ్ ప్రకారం రైతుల రేషియో ఆధారంగా అవసరమైన ఈ వ్యవసాయ అధికారులను నియమించే ప్రక్రియ కొనసాగుతుంది. ఆ విషయమై ఒక కమిటీని కూడా వేయడం జరిగింది. కమిటీ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ నార్మ్స్‌కు అనుగుణంగా ఎంతమంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు కావాలో అంతమందిని నియమిస్తాం. కరెంటు కొరత దృష్ట్యా రబీ పంట కాలంలో వరి పంటను వేయవద్దని, ఆరుతడి పంటలను వేసుకోమని వాటికి కావాల్సిన విత్తనాలను కూడా సరఫరా చేయడం జరిగింది. కానీ, ముఖ్యమంత్రి గారి చొరవతో విద్యుత్‌ను సక్రమంగానే సరఫరా చేస్తున్నాము. విత్తనాల, సలహాల విషయమై నిన్ననే మా జిల్లాలో రివ్యూ చేయడం జరిగింది. అన్ని జిల్లాల్లోని రైతులకు మొక్కజొన్న, మినుములు, పెసర, జొన్న మొదలైన ఆరుతడి పంటలకు కావల్సిన సూచనలను మరియు విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయడం జరిగింది. మా అధికార యంత్రాంగం ఎక్కడా కూడా రబీ పంట విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించలేదు. రైతులకు కావాల్సిన అన్ని సూచనలను కూడా ఇవ్వడం జరిగింది. కమిటి రిపోర్ట్ వచ్చిన వెంటనే ఈ ఎక్స్‌టెన్షన్ అధికారుల నియామకాలను కూడా చేపడుతాము.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు సత్యదూరమైన ప్రకటనలను చేయడం జరుగుతోంది. ఆదర్శ రైతులను 24.09.2014 తేదీన తొలగించడం జరిగిందని మంత్రి గారు చెప్పడం జరిగింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని ఏ ఒక్క ఆదర్శ రైతుకు కూడా ఎటువంటి వేతనాలను చెల్లించలేదు. దయచేసి ఈ విషయాలను పరిశీలించాలని, పరిక్షించాలని మంత్రి గారిని కోరుతున్నాను. విలేజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ల నియామకం కొరకు కమిటీని వేశామని చెబుతున్నారు. ఈ విలేజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ల నియామకం అనేది కొత్త ప్రక్రియ కాదు. ఎక్కడెక్కడైతే విలేజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగాలు ఖాళీలుగా ఉన్నాయో వాటిని భర్తీ చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. యావత్ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు కొత్త రాష్ట్రం వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. అగ్రికల్చర్ డిప్లమా కోర్సులు చేసిన, బియస్సీ అగ్రికల్చర్ చేసినటువంటి ఎంతోమంది నిరుద్యోగ యువత మన ముందు ఉన్నదని చెబుతున్నాను. నిర్ణీత సమయంలో విలేజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ల నియామకం కోసం చర్యలు చేపట్టాలి. రబీ పంటకు సంబంధించి విద్యుత్ కొరత లేదని మంత్రి గారు చెబుతున్నారు. అది అదృష్టమో, దురదృష్టమనే విషయాన్ని వ్యవసాయ మంత్రి గారే ఆలోచన చేయాలి. గత సంవత్సరం మార్చి మాసంలో ఎంత విద్యుత్ వినియోగం అయ్యిందనే విషయాన్ని, ఈ

సంవత్సరం మార్చి మాసంలో ఎంత విద్యుత్ వినియోగం అయ్యిందనే విషయాన్ని పరిశీలించాలని, దీనితోనే వ్యవసాయంలో ఎంత ఎదురుదీతున్నాం, ఈ సంవత్సరం రబీలో కూడా 25శాతం కూడా పంటల విస్తీర్ణం లేదనడంలో ఆశ్చర్యమేమీ లేదు. దీనికి ఈ రోజు విద్యుత్ కొరత ఒక్కటే కారణం కాకుండా, భూగర్భ జల మట్టం పూర్తిగా పడిపోవడం వల్ల, బావుల్లో నీటి ఊట లేకపోవడం వల్ల ఈ రోజు విద్యుత్ అందుబాటులోకి వచ్చినప్పటికి కూడా పంటలు వేసే పరిస్థితి లేదు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా, కరువు మండలాలను ప్రకటించాల్సిన బాధ్యత ఈ రాష్ట్రంపై ఉన్నది. కానీ, ముఖ్యమంత్రి గారు యావత్ తెలంగాణ రాష్ట్రంలో కరువు లేదని చెబుతున్నారు. ఎక్కడ కరువు లేదనే విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి గారు చెబితే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను. ఈ రోజు రాష్ట్రంలో 500మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం 97 మంది మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పి చేతులు దులుపుకుంటోంది.

మిస్టర్ స్పీకర్: దయచేసి సబ్జెక్టుపై మాట్లాడండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, దయచేసి ఆత్మహత్యలు చేసుకున్న ఈ రైతుకుటుంబాలను ఆదుకోవాలని, ఆనాడు ఎప్పుడో 2004లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా కేవలం 1.5లక్షలనే చెల్లిస్తున్నారు. రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ఎక్స్‌గ్రేషియాగా కనీసం రూ.5 లక్షలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. దయచేసి ఇప్పటికైనా కరువు మండలాలను గుర్తించినట్లయితే రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కేవలం షార్ట్ టర్మ్ లోన్లను చెల్లిసుంది. కానీ, లాంగ్ టర్మ్ లోన్స్ విషయంలో ఎటువంటి రుణమాఫీ, రాయితీలు కానీ కల్పించడం లేదు. కావున, ప్రభుత్వం ఈ రోజు కరువు మండలాలను గుర్తించి వాటిని ప్రకటించబడినట్లయితే కరువు సహాయక చర్యలు, త్రాగునీటి ఏర్పాట్లు, మొదలైన వాటితో రుణాల రీషెడ్యూల్ అయ్యే అవసరం ఉంటుంది. కావున సత్వరమే కరువు మండలాలను ప్రకటించాలని కోరుతున్నాను.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా అన్యాయంగా ఉంది. రెండవ ప్రశ్నలో ఆదర్శ రైతులకు బకాయిలను చెల్లించకుండానే నదరు పథకాన్ని రద్దు చేసిన విషయం వాస్తవమేనా అంటే అవునండి అని సమాధానం చెబుతున్నారు. మనం ఎవరినైనా ఉద్యోగంలోకి తీసుకుంటే అంటే మన తెలంగాణ బాషలో ఎవరినైనా జీతానికి పెట్టుకుంటే మనకు నచ్చకపోతే వాళ్లకివ్వాల్సిన బకాయిలు ఇచ్చి పంపిస్తాం. కానీ, ఇక్కడ కేవలం మూడు జిల్లాలోనే 37218821 బకాయిలను పెట్టుకొని దారుణంగా వాళ్లను 24.09.2014 నాడు తీసివేయడం చాలా అన్యాయమనే మాటను కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా 4వ ప్రశ్నకు ఈ విషయంలో తీసుకొన్న చర్యలు ఏమిటి అంటే మూడు జిల్లాలోని బకాయిలను బడ్జెట్ విడుదల అయిన తరువాత చెల్లించడం అవుతుంది. ఎంత బాధ్యత రహితమైన సమాధానమంటే బడ్జెట్‌ను ప్రభుత్వం విడుదల చేయాలా లేదా ఎవరైన పైనుంచి విడుదల చేస్తారా మేము బడ్జెట్‌ను విడుదల చేసి వీలైనంత త్వరలో చెల్లింపులు చేస్తామనే మాట చెప్పాల్సిన అవసరం ఉన్నది. మనం జంతువులను ఎక్కడైన హాలాల్ చేసినట్లయితే గొంతులో నీళ్లు పోసి హలాల్‌చేస్తాం కానీ ఈ రోజు ప్రభుత్వం గొంతులో నీళ్లు కూడా పోయకుండా హలాల్ చేసిందనే విషయాన్ని కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ల విషయంలో చైనాలాంటి దేశాలను చూసినట్లయితే ప్రతి 500 కుటుంబాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉన్నారు.

(అంతరాయం)

మన భారతదేశంలో ఒక వేళ కరువు పరిస్థితులన్నట్లయితే కనీసం వెయ్యి కుటుంబాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ని ఉండాల్సిన అవసరమున్నదనే విషయాన్ని కూడా మీతో మనవి చేస్తున్నాను. ఆ ప్రకారంగానైనా దాదాపుగా 5000మందికి పైగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లను నియమించాల్సిన అవసరమున్నది. మీరు ఈరోజు విధివిధానాలను నిర్ణయం చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, ఇవ్వన్ని కూడా గతంలో ఉన్నాయి. ఈ రోజేమి కొత్తగా చేయాల్సిన అవసరమేమీ లేదు. నాకు తెలిసినంత వరకు ప్రభుత్వం 4,400 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లను నియామకం చేయాలనే ఆలోచన జరుగుతున్నది. దీనిలోని 860 మందిని హార్టికల్చర్‌కు కూడా ఇవ్వలనుకుంటున్నారనే విషయం కూడా ఉన్నది. We can wait for anything but not for agriculture అనే మాటను నేనడం లేదు. దీనిని మన మొట్టమొదటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రు గారు చెప్పడం జరిగింది. ఏదో ఒక సంవత్సర అయిపోయింది ఒక రబీ, కరీఫ్ అయిపోయింది, మీ ఇష్టమున్నట్లుగా విధివిధానాలు చేస్తామనడం .. రైతు చాలా కష్టాల్లో ఉన్నాడు. ఈరాష్ట్రంలో ఆత్మహత్యలు పెరిగాయి.

(అంతరాయం)

ఈ ఆరు జిల్లాలో బకాయిలు ఇచ్చి మూడు జిల్లాలో ఎందుకు బకాయిలు ఇవ్వరు. జూన్ రెండు తరువాతి బకాయిలను ఇచ్చామని చెబుతున్నారు.కానీ,Government is a continuous

process. కిరణ్ కుమార్ రెడ్డి గారు రాజీనామా చేస్తే, అంతకుముందు ఉన్న ప్రభుత్వం కూడా ఏమైనా బకాయిలు ఉంటే వాటిని కూడా మీరు చెల్లించండి. కొత్త అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లను నియమించండి. వ్యవసాయాన్ని, రైతులను కాపాడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు రిపీట్ అయిన పాయింట్‌లను కాకుండా కొత్త అంశాలను అడగండి.

శ్రీ పి.అజయ్ కుమార్: అధ్యక్షా, గతంలో ఆదర్శ విధానాన్ని అమలు చేసినప్పుడు దానిని డా. స్వామినాథన్ గారు సిఫార్సు చేయడం జరిగింది. మన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత డా.స్వామి నాథన్ ముఖ్యమంత్రి గారి దగ్గరికి రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వారిని సాధరంగా ఆహ్వానించి వారిని సాధరంగా సాగనంపి భవిష్యత్ లో వారి సలహాలు, సూచనలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ఆదర్శ రైతు వ్యవస్థని స్వామినాథన్ గారి సిఫార్సుల మేరకే మొదలు పెట్టింది. మీరుగైడ్ లైన్స్ ఆధారంగా నియామకం జరగలేదని అంటున్నారు. మీరు ఒకే జీ.ఓ తో ఆదర్శ రైతు వ్యవస్థనే అబాలిష్ చేశారు. ఆదర్శ రైతులను తీసివేసిన సందర్భంలో ఇంతమందిలో ఏ ఒక్కరు కూడా గైడ్ లైన్స్‌కు అనుగుణంగా నియమించబడలేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆదర్శ రైతు విధానాన్ని రద్దు చేస్తున్నప్పుడు ప్రత్యామ్నాయ విధానాన్ని ఆలోచించకుండా ఉన్న దానిని రద్దు చేసి, వారికి కేవలం రూ.1000 మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నాము.

10.30 ఉ. రెండవది, ఆదర్శ రైతు విధానాన్ని రద్దు చేస్తున్నప్పుడు ప్రత్యామ్నాయ విధానాన్ని ఆలోచించకుండానే ఉన్న దానిని రద్దు చేసి కేవలం వెయ్యి రూపాయలు ఇస్తున్నాము. అందులో చాలా మంది నిరుద్యోగ యువత ఉన్నారు. ఆ నిరుద్యోగ యువతలో 10,12వ తరగతి వరకు చదివిన వారు వున్నారు. వారు ఏదో ఒక విధంగా అక్కడ వున్న రైతులకు ఉపయోగపడుతున్నారు. అలాంటి వ్యవస్థను మీరు రద్దు చేశారు. కనీసం ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని అనుకుంటే ఉన్న ఉద్యోగం కూడా వూడిపోయింది. గోపాల మిత్రులకు ఇస్తున్న రెమ్యునరేషన్ కూడా గతంలో ఇచ్చిన దానికన్నా సగానికి తగ్గించేశారు. వ్యవస్థలను రద్దు చేసినప్పుడు, ప్రత్యామ్నాయ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా వుందని గౌరవ వ్యవసాయ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు కాని, చిన్నారెడ్డి గారు కాని అడిగిన ప్రశ్న కాకుండా నేను మరొక ప్రశ్న సూటిగా అడుగుతున్నాను. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, వెటర్నరీ ఆఫీసర్స్ పోస్టులు చాలా ఖాళీలు వున్నాయి. ఉన్న ఖాళీలను నింపకుండా, ఉన్న వ్యవస్థను రద్దు చేసి వ్యవసాయ రంగాన్ని ఏమి చేయాలని ఆలోచిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, మా ప్రభుత్వానికి అవాస్తవం చెప్పాల్సిన అవసరం లేదు. బకాయిలు చెల్లించాల్సిన అవసరం వుంది. ఏ ప్రభుత్వం వచ్చినా చెల్లించాలి కాబట్టి, తప్పకుండా చెల్లిస్తాము. ఈ రోజు వరకు ఎంత బకాయిలు వున్నాయని అడిగారు కాబట్టి చెప్పాము. ఆ బకాయిలు కూడా ఏరియర్స్ కాబట్టి చెప్పాల్సి వచ్చింది. ఏరియర్స్ వున్నా, కొత్తది వున్నా, ఆ మూడు జిల్లాలకు సంబంధించి ఆదర్శ రైతులకు చెల్లించాల్సిన మొత్తం తప్పకుండా చెల్లిస్తాము. రెండవది గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు, చిన్నా రెడ్డి గారు, అజయ్ గారు చాలా విషయాలు చెప్పారు. ఇదే తెలంగాణ ప్రాంతంలో వడగళ్ల వాన పడి, ప్రకృతి వైపరీత్యాల వల్ల దాదాపు 13 లక్షల మంది రైతులకు నష్టం జరిగితే 2009 నుండి 2010 వరకు ఒక చిల్లి పైసా కూడా ఇవ్వనటువంటి ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం. రైతుల గురించి, రైతుల సంక్షేమం గురించి ఈ ప్రభుత్వానికి చాలా బాగా తెలుసు. గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకపోతే, కొత్త ప్రభుత్వం వచ్చినవెంటనే 13,45,000 మందికి 12,00,000 ఎకరాల్లో రూ.480 కోట్లు తక్షణమే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేశాము. ఈ ప్రశ్న దీనికి సంబంధించింది కానప్పటికి గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు విద్యుత్తు గురించి ఒక ప్రశ్న అడిగారు. గత సంవత్సరం ఫిబ్రవరి మాసంలో 148.96 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరం వుంటే, 137.64 మిలియన్ యూనిట్ల విద్యుత్తు మాత్రమే వారు ఇచ్చారు. అంటే 0.11 శాతం షార్టేజ్ వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవ మరియు దూరదృష్టి వల్ల ఈ సంవత్సరం ఫిబ్రవరికి 141.63 మిలియన్ యూనిట్లు అవసరమంటే 138.38 మిలియన్ యూనిట్లు అందుబాటులోకి వచ్చింది. కేవలం 0.3 శాతం మైనస్ అయింది. రబి పంటల గురించి ప్రకృతి వర్షాభావ పరిస్థితి వున్న మాట వాస్తవమే. దానిని ఎవరూ కాదనలేము. అయినప్పటికి రైతులకు వివిధ పంటలు ఈ రబి సీజన్ లో 13,09,151 హెక్టార్లలో పంటలు వేసుకోవాల్సి వుంటే 11/03/2015 నాటికి 10,07,039 హెక్టార్లలో పంట విస్తీర్ణము వుంది. అంటే 76 శాతం పంట విస్తీర్ణం రబి సీజన్ లో రైతు వేసుకోవడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, మేము హైదరాబాద్‌లో కూర్చుని మాట్లాడడం లేదు. జిల్లాల వారీగా పర్యటిస్తున్నాము. ఈ ప్రభుత్వం వ్యవసాయదారులకు అండగా వుండి, వారికి అనుకూలంగా వుండే విధంగా నిర్ణయాలు తీసుకుంటుంది. శాసన సభలో మాట్లాడుతున్నటువంటి అంశాన్ని మేము వాస్తవానికి అద్దం పట్టేలా ఏ జిల్లాలో ఏ పంట వేసుకోవాలనేది స్పష్టంగా వుంది.

(అంతరాయం)

వైద్యుల గురించి కాంగ్రెసు పార్టీ వారు మాట్లాడుతుంటే విడ్డూరంగా వుంది. రూ.11,50,00,000 రైతులకు చెల్లించాల్సి వుంటే వారు చెల్లించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత, మేము చెల్లించాము.

(అంతరాయం)

ఆదర్శ రైతుల రైతుల గురించి చెప్పారు. ఆదర్శ రైతులంటే ఎవరండి? మా నియోజక వర్గంలో చూశాము. ఆదర్శ రైతులంటే 5 ఎకరాల్లోపు డ్రై ల్యాండు, 2 బీ ఎకరాలు వెట్ ల్యాండు వుండి ఆ గ్రామ వ్యక్తి అయి వుండాలి. కాని, వీరు నియమించిన వ్యక్తులు ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, మిగతా యజమానులు వున్నారు.

(అంతరాయం)

కాబట్టి నియమ నిబంధనలకు విరుద్ధంగా నియమించారు కాబట్టి, వారి స్థానంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు చెప్పారు. తప్పనిసరిగా రైతులకు సలహా ఇచ్చే విధంగా ఆ నార్మ్స్ ప్రకారంగా తప్పనిసరిగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని, తగిన వారిని నియమిస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*610.Q.- Sarvasri Goverdhan Baji Reddy, Chilumula Madan Reddy, Anjaiah Yelganamoni, Durgam Chinnaiah and Vemula Veeresham:- will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to take up the Soil Testing programme throughout the State and issue Soil Health Cards to the farmers;

(b) if so, the places identified to take up the soil testing as a pilot project; and

(c) whether any budget allocations made therefore and the time frame fixed to conduct the soil testing?

A.- Minister for Agriculture (Sri Pocharam Srinivas Reddy): (a) YES, SIR.

(b) This project will be taken up initially in 1/3rd of the villages in each district during the first year. The rest of 2/3rd villages will be covered during subsequent two years.

National Bureau of Soil survey & Land Use Planning (NBSS & LUP), Nagpur is conducting a soil profile study as a pilot project in selected three Mandals of three districts i.e., Gajwel of Medak District, Thimmajipeta of Mahaboobnagar District and Indravelli of Adilabad District and it is proposed that entire Telangana will be covered within four years.

(c) yes, sir

The Government of India has released an amount of Rs. 93.48 lakhs during 2014-15.

Soil samples will be collected during March/April 2015 and the collected samples will be analyzed and soil health cards will be issued to the farmers before commencement of Kharif season.

*760.Q.- Sarvasri Solipeta Ramalinga Reddy, Chilumula Madan Reddy, Eanugu Ravinder Reddy, Pally Babumohan,ChintaPrabhakar,Gudem Mauipal Reddy, Ashannagari Jeevan Reddy and Guvvala Balaraju:- Will the Minister for Industries be pleased to state:

(a) whether it is a fact that the first industrial license under TS-iPass to VST Company has been issued to set up Tobacco Processing Unit at Toopran in Medak District;

(b) if so, the total investment of the said Company; and

(c) the number of employment likely to be provided to the unemployed local youth?

A.- Minister for Industries (Sri Jupally Krishna Rao) : (a) Yes sir, the TS-iPASS is being tested and the VST Company application successfully passed the testing process.

(b) Rs. 82.98 Crores.

(c) This is a unit existing in Azamabad Industrial area and is being relocated to the new location. 85 Persons working in the present unit at Azamabad industrial area will be relocated to the new location.

MR.SPEAKER: The question hour is over. All the remaining questions are deemed to have been answered.

ప్రభుత్వ బిల్లులు

Now we will take up Government Bills. Dy. Chief Minister, Sri Mahamood Ali garu……

1. 2015, తెలంగాణ గృహసంబంధ మరియు పారిశ్రామిక వాటర్‌గ్రిడ్ పైపు లైనుల (భూవినియోగదారుల హక్కును ఆర్జించుట) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI MAHAMOOD ALI : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Domestic and Industrial water grid pipelines (Acquisition of right of user in land) Bill, 2015."

2. 2015, తెలంగాణ (వ్యవసాయోత్పతి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI T. HARISH RAO : Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Telangana (Agriculture) Produce and Livestock Markets (Amendment) Bill, 2015."

3. 2015, తెలంగాణ వరంగల్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI NAINI NARASIMHA REDDY : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Warangal (Metropolitan Area) Police Bill, 2015.

MR. SPEAKER: Motions moved.

The questions are :

"That leave be granted to introduce the Telangana Domestic and Industrial water grid pipelines (Acquisition of right of user in land) Bill, 2015."

"That leave be granted to introduce the Telangana (Agriculture) Produce and Livestock Markets (Amendment) Bill, 2015."

" That leave be granted to introduce the Warangal (Metropolitan Area) Police Bill, 2015.

(PAUSE)

Motions were adopted and the three Bills were introduced.

2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2015-2016:

SRI KADIYAM SRIHARI: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9054,49,54,000/- under Demand No. XII (12) – School Education."

SRI KADIYAM SRIHARI: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1652,39,60,000/- under Demand No. XIII (13) – Higher Education."

SRI KADIYAM SRIHARI: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.509,22,81,000/- under Demand No. XIV (14) – Technical Education."

SRI T. PADMA RAO : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.126,82,21,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

SRI T. HARISH RAO : (Deputizing Minister for Medical and Health) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4931,54,75,000/- under Demand No. XVI (16) – Medical and Health."

కోత తీర్మానముల ప్రతిపాదన

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Sri S.A. Sampath Kumar : Speaker Sir, I beg to move

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్‌ల సంఖ్యను నియంత్రించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల బవనాలు శిధిలావస్థలో ఉన్నప్పటికి వాటి పునః నిర్మాణానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు విడివిడిగా మరుగు దొడ్డి సౌకర్యాన్ని కల్పించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మరుగు దొడ్ల సౌకార్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna: Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ఉపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా.

Dr. K. Laxman : Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం తగినంత నిధులు కేటాయింపు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

మూసిరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కూడిగూడ శ్రీరాంనగర్ బస్తీలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అవసరమైన గదులు నిర్మాణానికి సరిపోపు నిధుల కేటాయింపు లేనందువల్ల.

Sri R. Ravindra Kumar: Speaker Sir, I beg to move

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల భవనాలు పూర్తిగా అస్తవ్యస్తంగా వున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మరమత్తులు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చెప్పిన కేజీ టు పీజి ఉచిత విద్య పథకంకు ఈ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

డి. ఎస్.సి లలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించారు. వారిని యదావిధిగా కొనసాగించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల బకాయిలు యివ్వాలని, గౌరవేతనం కాకుండా కనీస వేతనం యివ్వాలని, గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

మోడల్ స్కూల్స్ నందు 15 కి.మీ.ల దూరం ఉన్న గ్రామాల విద్యార్థినిలకు వసతి కల్పిస్తామని అమలు చేయకపోవడం, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ, నీటి వసతి లేమి, హాస్టల్ వసతి ఏర్పాటు చేయకపోవటం, బస్సు సౌకర్యం లేకపోవటం, మధ్యాహ్న భోజన సరఫరా సక్రమంగా చేయకపోవడం, యునిఫారం నిర్వహణ చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కరించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వెంటనే రూపొందించి పదోన్నతులు చేపట్టాలని కోరుతున్నా పట్టించుకో నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో డి. ఎస్సి. వేయకపోవడం వల్ల విద్యార్థులు తమ చదువులు నష్టపోతున్నారని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో పండితులు, పి.ఇ.టి.ల పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పి.ఇ.టి.ల నియామకం జరిపి విద్యార్థులను క్రీడలలో ఉత్సహంగా వున్న విద్యార్థులను ప్రోత్సహించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 010 పద్దు క్రింద వేతనాలిస్తూ, హెల్త్ కార్డులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా, డైట్ లెక్చరర్లుగా, ఉప విధ్యాదికారులుగా పదోన్నతులు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు పర్చాలని, కనీస వసతులు కల్పించి పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా పెట్టెందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా నిర్లక్ష్యం చేస్తునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయ/అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, వేతన పెంపుదల చేయాలనీ కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలని కోరుతున్నా ప్రభుత్వం తిరోగమనం ఆలోచిస్తున్న వెఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల విధ్యావ్యాపారాన్ని – అరికట్టెందుకు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

10వ తరగతి ముల్యాంకనంలో ఎస్.జి.టి.లను స్పెషల్ అసిస్టెంట్ అని డి.ఇ.ఓ.లు ఆర్డర్స్ పంపడం వల్ల హరాస్ మెంట్‌కు గురౌతున్నారని మీరు నిర్వహించే బాధ్యతల ప్రకారమే స్క్రూటినైజర్ అని ఆర్డర్స్ పంపడం వల్ల సమాన హోదాతో యిబ్బందులు లేకుండా బాధ్యతలు నిర్వహించడానికి అవకాశం కల్పించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ ఏర్పాటు చేయాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని, హెల్త్ కార్డులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు మెస్ చార్జీలు, (2000) రెండువేల రూపాయలు పెంచమని, Degree, P.G. చదివే విద్యార్థులకు (3000) మూడువేల రూపాయలు పెంచమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినా పట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండల కేంద్రలోని – ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయమని ప్రభుత్వానికి, ఉన్నత విధ్యా శాఖకు విజ్ఞప్తి చేసినాను. కళాశాల మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలం, పేరూరు గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల High School నుండి – రోడ్డు బాగా గోతులతో నడవటానికి యిబ్బందిగా వుంది. ఆ రోడ్డు నిర్మాణం గొడ్డి నాగేశ్వరరావు యింటిమిదుగా అల్లెవెంకట నరసయ్య మీదుగా R. & B తారురోడ్డు వరకు నిర్మాణం చేయమని పంచాయితి రాజ్ శాఖ అధికారులకు చేప్పినప్పటికీ నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రధానంగా విద్యారంగంపై దృష్టి సారించాలని చెప్పి, బడ్జెట్‌లో కేవలం 9.69 శాతం మాత్రమే కేటాయించి, ఫీజు రీ– ఇంబర్స్‌మెంట్, కేజీ. టు పి.జి. మరియు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెదలగు వసతులను విస్మరించుతున్న వైఖరికి నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

Smt D.K. Aruna: Speaker Sir, I beg to move

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసులను క్రుబద్ధీకరించేందుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

ఉన్నత పాఠశాలల్లో పనిచేసి భాషా పండితులకు వారి వారి సీనియారిటీ ప్రకారం పదోన్నతిని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలో అధిక ఫీజులను వసులు చేస్తున్న ప్రైవేటు కాలేజీల ఆగడాలను నియంత్రించలేకపోయినందుకు నిరసనగా.

Dr. K. Laxman : Speaker Sir, I beg to move

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

బాచుపల్లిలో నిర్మాణంలో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయ పనులు పూర్తిచేయడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

పాలమూరు, శాతవాహన, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar : Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

కె.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్య హామీ అమలులో ఇంతవరకు విధివిధానాలను నిర్ణయించనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah : Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, తగిన బడ్జెటు కేటాయించాలని, సైన్స్ విద్యార్థుల మాదిరిగా సోషల్ సైన్స్ స్కాలర్స్‌కు కూడా ఫెలోషిప్స్ పెంచాలని, మెస్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, సెల్ఫ్ ఫైనాన్స్, పేమెంట్ సీట్లను కన్వినర్ కోటాల్లో కలపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటిలు లేని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం కేంద్రంలో గిరిజన ఆడపిల్లకు ప్రత్యేక డిగ్రీ కాలేజి ప్రస్తుతం ఉన్న జూనియర్ కాలేజిని అప్‌గ్రేడ్ చేసి Degree College ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని, గిరిజన సంక్షేమ శాఖను కోరినప్పటికీ కాలేజి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1652,39,60,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పట్నంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఆడపిల్లలు చాల యిబ్బంది పడుతున్నారు. ప్రత్యేక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినప్పటికి పట్టించుకోని దానికి నిరసనగా.

DEMAND No. XIV - TECHNICAL EDUCATION

Smt D.K. Aruna: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 509,22,81,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలోని వృత్తి విద్యా కోర్సులను విస్తృత స్థాయిలో ప్రవేశ పెట్టనందుకు నిరసనగా.

DEMAND No. XV - SPORTS AND YOUTH SERVICES

Sri Puvvada Ajay Kumar: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

మండల కేంద్రాలలో మిని స్టేడియాల నిర్మాణానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలైన క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఒకటి రెండు క్రీడాకారులకు, క్రీడలకు మాత్రమే పరిమితం చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

గ్రామీణ క్రీడల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలో యూత్, కల్చరల్ పాలసీని ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Yourth Services Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు జీవన భృతి, ఉపాధి కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్లమండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు కావాలని ప్రభుత్వానికి, క్రీడాశాఖాధికారులకు నిధులు మంజూరు చేయమని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND No. XVI - MEDICAL AND HEALTH

Sri Puvvada Ajay Kumar: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టడంలో విఫలం అయినందుకు నిరసనగా.

Sri C. Ram Mohan Reddy: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

స్వైన్ ఫ్లూ కారణంగా మరణించిన వారి కుటుంబాలకు పరిహారాన్ని చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

స్వైన్ ఫ్లూ నివరణా కేంద్రాలను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైద్రాబాదులోని పలు ప్రభుత్వ ఆసుపత్రులలో తగినన్ని C.T. Scan మిషన్‌లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఇటీవల ప్రభుత్వం కొనుగోలు చేసిన అంబులెన్సుల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు చోటుచేసుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో అనేక ప్రాథమిక స్థాయి ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కొరతను అరికట్టేందుకు నిరసనగా.

Sri Puvvada Ajay Kumar: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

108 వాహనాల వినియోగంలో ఇటీవల తరచు కలుగుతున్న అంతరాయలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

Smt D.K. Aruna: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

గ్రామీణా ప్రాంతాలలో ప్రభుత్వ వైద్యుల సేవలను పెంచే విధంగా చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఔషధ ప్రయోగాల పేరుతో మానవులపై మందుల ప్రయోగాలు జరుపుతున్న ఔషధ/ఫార్మాకంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమైన ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన సిబ్బందిని, వైద్యులకు మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రవ్యాపితంగా అన్ని మండల కేంద్రాలలో 100 పడకల వైద్యశాల ఏర్పాటు పై విధాన ప్రకటన చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ బారిన పడి మృతి చెందిన పేదకుటుంబాలకు ప్రభుత్వం నుండి వారికి ఎటువంటి ఆర్థిక సహాయం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాదులో అతి పెద్ద ఆసుపత్రి అయిన గాంధీలో ఆరోగ్యశ్రీలో అవకతవకలను నియంత్రించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాద్, నగరంలోని పురాతన, ప్రసిద్ధి చెందిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నందు రోగాలకు మెరుగైన వైద్యం అందించని వైద్యులపై ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రథమిక వైద్యశాలల యందు సరైన వైద్య పరికరాలు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణలో 104, 108 సంచార వైద్యానికి సరైన నిధులు, వైద్యులు, సిబ్బందిని కేటాయించక పోవడానికై తగు సహాయం చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డులు యివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు ఆస్పత్రులు కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులకే పరిమితం చేయడం ద్వారా వృధా అవుతున్న డబ్బును సద్వినియోగం చేయడం, ప్రభుత్వ ఆస్పత్రులలో వసతులు మెరుగు పరిచి, వ్యాపార ధోరణి కాకుండా, సామాజిక బాధ్యతగా భావించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

వైద్య రంగంలో 11 వేల పోస్టులు ఖాళీగా వున్నాయని డిక్లేర్ చేసినందుకు, ప్రజారోగ్యానికి ప్రభుత్వం వెంటనే ప్రాధాన్యతనిచ్చి ఇట్టి పోస్టులను భర్తీ చేయాలనీ కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

108 సేవలను పటిష్టపరచాలని, తొలగించిన వారిని తిరిగి ఉద్యోగంలోని తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 108 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి, టిబి సొసైటిలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో లిఫ్టులు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రోగులు చాలా యిబ్బందులు పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ జనరల్ హాస్పిటల్స్‌లో ఎం.ఆర్.ఐ., సి.టి. స్కానింగ్ యంత్రాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను పంపడం, ఇట్టి పరిక్షలకు అపాయింట్మెంట్ నెలల తరబడి ఇవ్వడంతో రోగులు చాలా యిబ్బందులకు గురౌతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉద్యోగులకు అన్ని ఆస్పత్రులలో ఓ.పి.తో సహా పరీక్షల నిర్వాహణ, ఇన్‌పెషంటుగా ఉచిత వైద్యం పొందేందుకు తగు ఉత్తర్వులు జారి చేయాలనీ కోరుతూన్నా నిర్దిష్ట చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏరియా, జిల్లా ఆస్పత్రులను బలోపేతం చేస్తూ ప్రజానికానికి కనీస నాణ్యమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోకుండా జిల్లాకొక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అని ఎండ మావుల ప్రకటనలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ జనరల్ హాస్పటల్స్‌లో కనీస వసతులు, శానిటేషన్ దుర్గంధం; సిబ్బంది నియమాకం వంటి సమస్యలు పరిష్కరించకుండా రోగులను యిబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

104 సర్వీసులను మెరుగు పర్చాలని ఎఫ్.డి.హెచ్.ఎస్‌లో పనిచేసున్న వారికి వేతనాలు పెంచాలని, పదోన్నతులు కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

2000 సంవత్సరం నుండి అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని, వేతన బకాయిలను చెల్లించాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఎన్.ఆర్.హెచ్.ఎం.లో పనిచేస్తున్న ఎఎన్. ఎం – 2ల వేతనాలు పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

నిజాం ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) పంజాగుట్ట యందు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను, పారామెడికల్ సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తు తక్కువ వేతనాలు పొందుతున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తూ ఖాళీ పోస్టులలో భర్తీ చేయలని కోరుతున్నా పట్టించు కోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 20 వేలకొక పి.హెచ్.సిలున్నాయి. దీనికి 10 వేలకు ఒకపి.హెచ్.సిగా రెట్టింపు చేయాలని, ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

గిరిజన, ఎజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సీజనల్ జబ్బులతో వేల సంఖ్యలో గిరిజనులు మరణిస్తున్నారు. వారి మరణాల నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

వైద్య రంగానికి బడ్జెట్ ఈ సంవత్సరం (2015–16) 4 శాతం మాత్రమే నిధులు కేటాయించారు. కనీసం 10 శాతమైన నిధులు కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో మెనుకబడిన జిల్లాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

పి.హెచ్.సి.లలో పాముకాటు మందు అందుబాటులో పెట్టకుండా, బాధితులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాదులోని చెస్ట్ ఆస్పత్రిని వికారాబాద్, అనంతగిరికీ తరలించాలనే ఉత్తర్వులను విరమించుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్ల మండలంలో (1) సత్యనారాయణ పురం PHC Hospital మీదుగా (2) పెద్దిపల్లి (3) ఉమ్మిడివరం (4) లింగాల (5) కొత్తగట్ల (6) కలివేరు R & B రోడ్డు వరకు – రోడ్డు లేక నడవటానికి ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. నిధులు మంజూరి చేయమని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కోరినప్పటికీ నిధులు మంజూరిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 Hospital గా పడకల అభివృద్ధి కొరకు వైద్య శాఖా అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోనందుకు నిరసనగా.

Mr. Speaker: Cut motions moved.

MR. SPEAKER: Demands moved. Cut motions Nos. 349-431 are deemed to have been moved.

Demands have been completed. Now Discussion on Municipal administration. Discussion on the remaining two groups will also will be completed and afterwards all the Ministers will reply. Working lunch has been arranged.

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1) నల్గొండ జిల్లా, దేవరకొండ పరిధి లోని గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2) వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ప్యారా మెడికల్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, PRC అమలు చేయాలని శ్రీ సున్నం రాజయ్య గారు కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now tea break for 10 minutes.

(The House then adjourned at 10.41 am for 10 minutes)

11.20 ఉ.

(తేనీటి విరామానంతరం సభ 11–20 నిలకు సమావేశమైనది. అధ్యక్ష స్థానంలో మేడమ్ డిప్యూటీ స్పీకర్ గారు వున్నారు.)

2015–2016 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా , ఈ రోజు మున్సిపాల్టీలు, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, రెవెన్యూ, రవాణా, హోమ్, వ్యవసాయం, సివిల్ సప్లయ్, వంటి పద్దుల మీద ఒకేసారి మాట్లాడమని చెప్పడం జరిగింది. వాస్తవంగా పోయిన శుక్రవారము రోజు రెండు గంటల దాకా సమయం కోసం వేచి చూశాము. కాని రెండవ పద్దు మీద మాట్లాడే అవకాశం రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మున్సిపల్ శాఖకు సంబంధించి మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ మున్సిపల్ శాఖకు సంబంధించి బడ్జెట్ ప్లాన్‌లో రూ. 3,175.52 కోట్లు కేటాయించారు. కోటి మంది జనాభా కలిగిన హైదరాబాదు, గ్రేటర్ హైదరాబాద్ నగరంతోపాటు 5 నగర పాలికలు, 62 పురపాలక సంఘాలు, మొత్తము కలిపి సగ భాగము జనాభా కలిగిన పట్టణ ప్రాంతాలకు సంబంధించి ప్లాన్ బడ్జెట్‌లో ప్రధానంగా రూ.3,175.52 కోట్లు పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 'మన వాడ, మన ఊరు, మన పట్టణం , మన ప్రణాళికల' పై సర్వే చేయడం జరిగింది. మున్సిపాల్టీల్లో ఖాళీలను గుర్తించి మేనేజర్‌లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, మరియు సీనియర్, జూనియర్ స్టెనోగ్రాఫర్, బిల్‌కలెక్టర్, సీనియర్, జూనియర్ అకౌంటెంట్లు, స్యానిటరీ సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంటు పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. తెలంగాణలో 809 మంది స్టాఫ్ మాత్రమే వున్నారు. హైదరాబాద్ మరియు గ్రేటర్ హైదరాబాద్‌లో నియామకాలు లేక వారిపై తీవ్రమైన పని భారం పడుతున్నది, కమీషనర్‌లకు సంబంధించి, ఇన్‌చార్జ్ కమీషనర్ ఉండడం వల్ల వారిపై పనిభారం ఎక్కువ కాడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాభివృద్ధి శాఖలో పాత పోస్టులేకాక కొత్త పోస్టులు అదనంగా కేటాయించవలసిన అవసరం వున్నది. అన్ని శాఖలలో ఖాళీలున్నందున ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో హెల్త్ సూపర్‌వైజర్ శాఖలో అనేక ఖాళీలున్నాయి. కాంట్రాక్టు పద్ధతిలో పని చేసే వారిని జీ.ఒ.58 ద్వారా రెగ్యులరైజ్ చేస్తారని ఎదురు చూస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే గుడిసె వాసులందరినీ రెగ్యులరైజ్ చేయడానికి అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, ప్రజల నుండి లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. వీటి మీద ప్రభుత్వం ఆలోచించాలని, అలాగే గుడిసెవాసులను రెగ్యులరైజ్ చేస్తామనే పేరుతో, వున్న గుడిసెలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతమైన మంగల్‌పల్లి కాలనీకి చెందిన కొంతమంది వ్యక్తులు వారి కాలనీకి నన్ను రమ్మని కోరారు. కొమరం భీం నగర్ అనే పేరుతోటి గుడిసెలు వేసుకున్న దాదాపుగా మూడువేల మంది పేదవారైన గుడిసెవాసుల్ని, అలాగే అక్కడున్న కొమరం భీం ప్రతిమను పగులకొట్టారని, మంచినీళ్ల బోరులో అధికారులు రాళ్లు వేసి, నీటి సరఫరాకి అంతరాయం కలిగించారని తెలిసింది. కొమరం భీం పేరుతోటి అదిలాబాద్ జోడెఘాట్‌లో స్మారక కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే, మరొకవైపు కొమరం భీం గారిని అవమాన పరిచే పద్ధతిలో అధికారుల ప్రవర్తన వున్నది. దీని మీద ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను. 74 వ రాజ్యాంగసవరణ ప్రకారం ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాల్సి వుంది. కాని మున్సిపాలిటిలో ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు గడిచి, రెండు సంవత్సరాలు ఆదనంగా అయినది. గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి ఎన్నికల కొరుకు నోటిఫికేషన్ విడుదల కావల్సి వున్నది, కాని ఇంత వరకు ఎన్నికలు జరుపలేదు. ఇది 78వ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని మేము ఈ సందర్భంగా భావిస్తున్నాను. అలాగే హైదరాబాదులో ఆస్థిపన్ను వసూలు పేరు మీద ప్రభుత్వం వారు ప్రజల ఇళ్లపై దాడులు, వస్తువులను సీజ్ చేస్తున్నారు, రకరకాల ఇబ్బందులు పెడుతున్నారు. ఉదాహరణకు వాలెంటరీ ఆర్గనైజేషన్‌కి సంబంధించి రైతు సంఘం, విద్యార్థి సమాఖ్య సంఘం, రాజకీయ పరమైన ఆఫీసులను సీజ్‌చేసి వారందరిని ఇబ్బందులకు గురి చేసారు. ఉదాహరణకు మా దేవరకొండ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నగర పంచాయితీ కార్యాలయం వారు కోటి 50 లక్షల రుపాయలు కరెంటు బకాయిలు చెల్లించాల్సి వున్నట్టుగా లెక్కలు చూపుతున్నారు. ప్రతీసారి ఈ నగర పంచాయితీ కార్యాలయానికి కరెంటు తీసివేస్తూ, త్రాగునీరు సక్రమంగా రాకపోవడం, అక్కడ పనిచేసే సిబ్బందికి జీతభత్యాలు చెల్లించకపోవడం వల్ల, వీరు ఆర్థికపరమైన, అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. కనుక కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలను, నగర పంచాయితీలను, ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మున్సిపాలిటీలలో, నగర పాలికలలో వుండే సిబ్బంది కొరత లేకుండా వెంటనే రిక్రూట్‌చేసి, రాష్ట్రప్రభుత్వం కావల్సిన నిధులను కేటాయించి పట్టణాభివృద్ధి కొరకు ముందుకు వెళ్లాలని

మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించి ఈ ప్లాన్ బడ్జెట్‌లో 3,242.32 కోట్ల రుపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. పంచాయతీ రాజ్‌కి సంబంధించి మన 73,74వ రాజ్యాంగ సవరణ ద్వారా దాదాపుగా 29 అంశాలను వారికి బదాయింపు చేయాల్సిన అవసరం వున్నది, కాని మనం 10 అంశాలను మాత్రమే బదిలీచేస్తున్నట్టుగా జీ.ఒ. జారీ చేసినా, ఇంత వరకు స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయింపు చేయకపోవడం వల్ల 2007వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు స్థానిక సంస్థలకు సంబంధించిన సర్పంచ్‌లు, ఎమ్.పి.పి, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, మున్సిపాలిటీలలో పనిచేసే మేయర్లు, వీరందరూ కూడా ఈ 29వ అంశంలోకి రావల్సిందిగా ఎదురు చూస్తున్నారు.

11.30 ఉ. అదే విధంగా 14వ ఆర్థిక కమీషన్ ద్వారా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సిఫారసు చేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో 40 శాతం నిధులు నేరుగా స్థానిక సంస్థలకు కేటాయింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగింది. కాని ఇంత వరకు ఆ బడ్జెట్ కేటాయింపులు జరపక పోవడం వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. ఈ మధ్య కాలంలో సర్పంచ్‌లకు, మేయర్స్‌కు, ఎమ్‌పిటిసిలకు, జెడ్‌పిటిసిలకు గౌరవ వేతనం పెంచినందుకు కృతజ్ఞతలు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు వేతనాలు భారీగా పెంచారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు వేతనాలు పెంచినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియ చేస్తున్నాను. అదే స్థాయిలో వార్డ్ మెంబర్స్‌కు పెంచలేదు. వారు కూడా కష్టపడి పనిచేసేవారు. వారు కూడా ప్రజా ప్రతినిధుల ద్వారా ఎన్నికైన వారు. వారికి కూడా వేతనం పెంచాలని కోరుతున్నాను. గ్రామ పంచాయితీల అభివృద్ధిలో కారోబార్లు చాలా కీలకమైనవారు. ఆ గ్రామంలో ఏది రావాలన్నా, ఏ కార్యక్రమం జరగాలన్నా వాటి మీద పూర్తి అవగాహన ఉన్న కారోబార్ల గురించి ఆలోచించాలి. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి గౌరవ వేతనం ఇవ్వడం ద్వారా వారిని గుర్తించినట్లు అవుతుంది. గ్రామాభివృద్ధిలో వారు చాలా కీలకమైన వ్యక్తులు. వారి గురించి కూడా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కేరళ రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎక్కువ విధులు, నిధులు అప్పగించడం జరిగింది. కేరళ రాష్ట్రాన్ని అధ్యయనం చేసి, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కూడా ఆ పద్ధతులను పాటించి ముందుకు పోతే మనకు మంచి ఫలితాలొస్తాయని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. అదే విధంగా తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల మాదిరిగా 12వ ఆర్థిక కమీషన్ సూచనలు చేసింది. ఆ పద్ధతులలో తెలంగాణలోని స్థానిక సంస్థలకు కూడా నిధులు కేటాయించే పద్ధతులలో ఆలోచన చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. రాష్ట్ర 12వ కమీషన్ సూచించిన విధంగా స్థానిక సంస్థలకు నిధులు బదలాయింపు చేయాలి. మన ప్రభుత్వం కూడా ఆ నిర్ణయాన్ని అమలు చేసే ఆలోచన చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను.

ఫైనాన్సు కమీషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా స్థానిక సంస్థలకు 39.24 శాతం నిధులు కేటాయించాలని సిఫారసు చేయగా ఇంతవరకు మనం స్థానిక సంస్థలకు సంబంధించి 9.31 శాతం మాత్రమే ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నాము. మున్సిపాలిటీలలో 1.78 శాతం మాత్రమే నిధులు కేటాయించడం వల్ల స్థానిక సంస్థలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నాయి. కాబట్టి మన ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. కొత్త రాష్ట్రంలో స్థానిక సంస్థలను పరిపుష్టం చేయడానికి, బలోపేతం చేయడానికి, 40 శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు కేటాయించాలని ఆర్థిక కమీషన్ సూచిస్తుంది. ఆ పద్ధతులలో ముందుకు పోతే బాగుంటుంది. తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

గ్రామాలలో తీవ్రమైన కరువు వచ్చింది. 30 శాతం వర్షపాతం తక్కువ పడడం వల్ల ఈ సంవత్సరం తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాలలో ఉండే మంచినీటి బోర్లు ఎండిపోయి కనీసం త్రాగునీటి వసతి లేని పరిస్థతులున్నాయి. అలాంటి పరిస్థితులలో త్రాగునీరు సౌకర్యం కల్పించి పంపు మెకానిక్‌లు కాని ఔట్ సోర్సింగ్ పని చేసే చిన్న చిన్న ఉద్యోగస్తులున్నారు. వారి యొక్క జీతభత్యాలు చూస్తే చాలా దారుణంగా ఉన్నాయి. అటువంటి వారిని మనం ఆదుకోవలసిన అవసరం ఉన్నది. జి.ఒ. నెం .11 ప్రకారం కనీస వేతనం, డిఎ కలిపి ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాంటి క్రింది స్థాయిలో పని చేసే కార్మికులను మనం ఆదుకోవలసిన అవసరం ఉన్నది. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. పంపు మెకానిక్‌ల గురించి వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి వారికి కనీస వేతనాన్ని అమలు చేస్తే బాగుంటుంది. వాళ్లు కూడా రానున్న రోజుల్లో ఇంకా బాగా పని చేసే అవకాశం ఉంటుంది. ఆ పద్ధతులలో ఈ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ప్రవేశ పెట్టిన కొత్త పథకం వాటర్ గ్రిడ్ పథకం . తెలంగాణ త్రాగునీటి సరఫరా పథకం పేరుతో ఏర్పాటు చేసిన పథకానికి పోయినసారి బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు, ఈ బడ్జెట్‌లో రూ.4వేల కోట్లు కేటాయింపులు చేసినా, ఇంత వరకు వాటికి సంబంధించి మా

నల్గొండ జిల్లాలో పనులు చేపట్టలేదు. చౌటుప్పల్‌లో ఒక పైలాన్ నిర్మాణం తప్ప ఇంతవరకు ఎక్కడా పనులు ప్రారంభమైనట్టుగా లేదు. ఈ పథకానికి సంబంధించిన పనులు నాణ్యమైన పైపుల ద్వారా రక్షితమైన త్రాగునీటిని కృష్ణా గోదావరి జలాలు తీసుకువచ్చి అన్ని గ్రామాలలో ప్రతి ఇంటిలో నల్లా తిప్పితే నీళ్లు వచ్చే పద్ధతులలో ప్రకటన చేశామో, దానిని పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో అమలు చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను.

ఈ సంవత్సరం తీవ్రమైన కరువు వల్ల గ్రామాలలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడింది. కొత్త బోర్లు వేయడానికి అవకాశం లేదు. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో అనౌన్స్ చేసిన విధంగా జిల్లాలకు త్రాగునీటి ఎద్దడి నివారణ కొరకు మంచినీళ్ల సౌకర్యం కల్పించి నిధులు వెంటనే జిల్లాలకు విడుదల చేయాలి. అక్కడున్న గౌరు శాసనసభ్యుల ద్వారా ఎక్కడెక్కడ అయితే గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది ఉన్నదో వాటిని గుర్తించి వెంటనే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఈ ప్రభుత్వం ఆలోచన చేసి ముందుకు పోవాలని కోరుతున్నాను.

పంచాయితీరాజ్ రోడ్సుకు సంబంధించి మంత్రిగారు, ప్రభుత్వం, మిగిలిన మంత్రులు కూడా చాలా బ్రహ్మాండంగా చెబుతున్నారు. పాత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, అందరికీ సమానంగా , ఎవరికి ఎక్కడ అవసరం ఉంటుందో, అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా నిధులు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. కాని మా దేవరకొండ నియోజకవర్గంలోనే చాలా అన్యాయం జరిగింది. సిపిఐ పార్టీ శాసనసభ్యుడిని కాబట్టి కేవలం రూ.6.5 కోట్లతో మూడు రోడ్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. కాని ప్రభుత్వం, మన మంత్రులు పదే పదే చెబుతున్నారు. ఒకరికి రూ.30 కోట్లు మరొక చోట రూ.40 కోట్లు ఇచ్చారు. అందరికీ సమానంగా ఇస్తామని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఉదాహరణకు దేవరకొండ నియోజక వర్గంలో కేవలం రూ.6.5 కోట్లతో మూడు రోడ్లు మాత్రమే మంజూరు చేయడం వల్ల , మా నియోజకవర్గం చాలా వెనుకబాటు తనానికి గురైంది. మాది గిరిజన నియోజకవర్గం . లంబాడీ తండాలలో ఆడపిల్లల విక్రయాలు జరిగిన నియోజకవర్గం . అలాంటి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ఆలోచన చేయాలి. మా ప్రతిపాదనలు పంపిస్తాము. మాకు న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి చాలా పెద్ద కార్యక్రమం . మనరాష్ట్రజనాభాలో దాదాపుగా 2013 జనాభా లెక్కల ప్రకారం 1761 గ్రామాలు, 2కోట్ల 16 లక్షల మంది జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. దానికి సంబంధించి నిధులు అనేక రకాలుగా రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ప్లాన్ బడ్జెట్‌లో రూ.11.81 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అందులో పొదుపు సంఘాల వాళ్లున్నారు, ఆసరా పెన్షన్సు వాళ్లున్నారు. రకరకాల పద్ధతులలో గ్రామీణాభివృద్ధి శాఖలో పని చేసే ఉద్యోగులున్నారు. వాళ్లందరూ కూడా ఈ పథకం ద్వారా ఈ డిపార్ట్‌మెంట్‌ద్వారా వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. పొదుపు సంఘాలకు సంబంధించి ఎన్నికల ముందు వడ్డీ లేని రుణం రు.10లక్షలు ఇస్తామని వాగ్దానం చేశారు. ఆ విధంగా రుణాన్ని ఇచ్చేలాగా ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఆసరా పెన్షన్సుకు సంబంధించి రూ.200 నుండి రూ.1000లు పెంచాము. గ్రామాలలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు మంచిగా చేరే పథకం . దీనిని మేము అభినందిస్తున్నాము. కాని ఒంటరి ఉన్న మహిళలు మిగిలిపోయారు. మొన్ననే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒంటరి మహిళల విషయంలో ఆలోచన చేస్తే ఇబ్బంది వచ్చే పరిస్థితులు వస్తాయని చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఒంటరి మహిళలకు సంబంధించిన పెన్షన్సు రూ.200 ఇచ్చే ఆనవాయితీ ఉంది. రూ.200 లు తీసుకున్న వారిని గుర్తించి ఒంటరి మహిళలను ఆసరా పెన్షన్సులో చేరిస్తే బాగుంటుంది.

11.40 ఉ. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు వెయ్యి రూపాయలు పెన్షన్ తీసుకుంటున్న వారు ఏమి మాట్లాడడం లేదు కాని రాని వారు మాత్రం గొడవ చేస్తున్నారు. ఈ విషయమై తప్పుడు ప్రచారం చేసే పరిస్థితులున్నాయి కాబట్టి పెన్షన్ రాని వారి గురించి ఆలోచన చేసి, వారిని ఆదుకున్నట్లయితే ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి అవకాశం ఉంటుంది. ఇందిరాక్రాంతి పథంలో పనిచేసే వివోఏలున్నారు. వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. గత ప్రభుత్వంలో, వారికి నెలకు రెండు వేల రూపాయల జీతాన్ని ఇవ్వాలని నిర్ణయించి, ఆ విధంగా అందిస్తున్నారు. 17 నెలల నుండి వారికి జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. నెలకు రెండు వేల రూపాయలను కూడా వారికి అందించడం లేదు. వారి గౌరవ వేతనాన్ని రెండు వేల రూపాయల నుండి అయిదు వేల రూపాయలకు పెంచాలని అదే విధంగా పాత బకాయిలను విడుదల చేసి ఈ వీఓఏలను ఆదుకోవాలని కోరుతున్నాను. ఆనాడు వామపక్ష పార్టీల యొక్క పోరాట ఫలితంగా మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకోచ్చారు. ఈ పథకానికి సంబందించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులను

కుదించడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబందించి నిధులను కుదించడం వల్ల ఆ పథకాన్ని ఎత్తివేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది వ్యవసాయ కూలీలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చెయ్యాలి. జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక రకాలుగా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్స్ సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూలిలకు పని లేని సమయంలో వారికి పని కల్పించాలని కోరుతున్నాను. ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ. 5440 మాత్రమే చెల్లిస్తున్నారు. వందలాది మంది వ్యవసాయ కూలీల చేత పనిచేయించే ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఇంత తక్కువ గౌరవ వేతనం ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి కనీసం రూ. 15000 ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వ్యవసాయ కూలీలకు రోజుకు రూ. 200, రూ. 300 ఇస్తున్నారు, వారికంటే ఈ ఫీల్డ్ అసిస్టెంట్లు బాగా చదువుకున్నవారు, వారికి జీతభత్యాలు సక్రమంగా ఉండకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ స్థాయి అధికారిగా పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతి కార్యదర్శులుగా, సహాయకార్యదర్శులుగా పదోన్నతులు కల్పించే విధంగా వారిని ఆదుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఫీల్డ్ అసిస్టెంట్స్‌కి కుటుంబ సభ్యులతో సహా ఆరోగ్య భద్రత కార్డులిస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసేటప్పుడు వీరు అనేక రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు, ఎంఎల్‌వీలు అనేక ఇబ్బందులు పెడుతూ ఉంటారు. వారికి మండల పరిధిలో, బదిలీలకు అవకాశం కల్పించి, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదుకోవలసిన అవకాశం ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్‌కి సంబంధించి ఈ బడ్జెట్‌లో రూ. 3830 కోట్లు కేటాయించడం జరిగింది. 23 పాత ప్రాజెక్టులతోపాటు కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి , నిర్వహణకు ఆ నిధులను ఖర్చు చేయాలని అంటున్నారు. ఈ నిధులను ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం రెండు కొత్త ప్రాజెక్టులను చేపడుతున్నాము, పాత ప్రాజెక్టులకు, కొత్త ప్రాజెక్టులకు ఈ డబ్బు సరిపోదు. కాబట్టి దీనికి సంబంధించిన నిధులను పెంచితే బాగుంటుందని సిపిఐ పార్టీ తరుపున మేము భావిస్తున్నాము. ప్రతి నియోజకవర్గానికి సంబంధించి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం మా ఏకైక ధ్యేయమని ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం చెప్పింది. ఇరిగేషన్‌కి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. భూసేకరణకు సంబంధించి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. కేంద్ర స్థాయిలో లోక్‌సభలో, రాజ్యసభలో పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. 2013 భూసేకరణ చట్టాన్ని పాత ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆ చట్టాన్ని సవరించాలని, సత్వరమే రైతుల ప్రమేయం లేకుండా, రైతుల భూములు లాక్కోడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తుంది. దీని మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఈ భూసేకరణ చట్టాన్ని, సవరణ లేకుండా, యధావిధిగా అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం కూడా ఒక తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించవలసిన అవసరం ఉంది. రైతులకు అన్యాయం చేసే పరిస్థితులలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచన చేయకూడదని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా నిర్మించబోయే ప్రాజెక్టులకు సంబందించి భూసేకరణ విషయంలో ఎన్ని ఎకరాల భూమిని ఇప్పటివరకూ సేకరించారు? ఈ భూసేకరణకు సంబంధించి ఎన్ని నిధులను ఖర్చు చేశారో చెప్పాలి. నీళ్లు, నిధులు, నియామకాలు అని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. కాబట్టి ప్రాజెక్టుల విషయంలో జాగ్రత్తగా ఆలోచన చేసి కరవు భారిన పడుతున్న ప్రాంతాలను గుర్తింపులోకి తీసుకొని ముందుకు వెళ్లాలి. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు సంబందించి యాభై నుండి ఎనభై శాతం పనులు పూర్తయ్యాయి. వీటిని సత్వరమే పూర్తి చేసి, రైతులకు సంబంధించి సాగునీరు అందించడానికి ఈ ప్రభుత్వం ఆలోచించాలి. నేను ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా నల్గొండ జిల్లా ప్రజలకు మరీ ముఖ్యంగా దేవరకొండ, మునుగోడు లాంటి క్షామ పీడిత ప్రాంత ప్రజలకు సంబంధించి ఫ్లోరోసిస్ నివారణ కోసం, మానవీయ కోణంలో ఆలోచించి, మంచి ప్రాజెక్టు అయిన నక్కలగండి దిండి ఎత్తిపోతల పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చే నెల అయిదు తేదీన ప్రారంభం చేస్తామని అన్నారు. అధికారులతో రెవ్యూ పెట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవరకొండ శాసనసభ్యుడిగా ఆ ప్రాంత ప్రజల తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వెంటనే నక్కలగండి, దిండి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి పనులు చేపట్టి, ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి, రైతులకు తాగునీరు, సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. నల్గొండ జిల్లాలోని మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు, అదే విధంగా నల్గొండ ప్రజలకు ఫ్లోరోసిస్ లేని స్వచ్ఛమైన నీళ్లను అందించే ఈ ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాల అచ్చంపేట పేట నియోజకవర్గంలోని అంరాబాద్ ప్రాంతానికి నలభై వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి నిధులు కేటాయించి, తొందరగా పూర్తి చేయాలని ఈ ప్రభుత్వానికి

తెలియజేస్తున్నాను. పాలమూరు జిల్లాకు సంబంధించిన అనేక ప్రాజెక్టులకు నిధుల కొరత ఉంది. కల్వకుర్తి బీమ , నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు యాభై నుండి ఎనభై శాతం పనులు పూర్తయి, నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయి. ఈ బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టులకు సంబంధించి రూ. 310 కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల కృష్ణా నదిపై కట్టే ఈ ప్రాజెక్టులను తొందరగా పూర్తి చేయకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తాయి. కాబట్టి వెంటనే నిధుల కేటాయింపును పెంచి, కృష్ణా నది పై కట్టే ఈ ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలి. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తయితే 15 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. కేవలం ఎనభై శాతం నిధులు ఖర్చు చేశారు. ఇరవై శాతం నిధులను ఖర్చుపెడితే ఈ ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది.

11.50 ఉ. అదే విధంగా నల్గొండ జిల్లా శ్రీశైలం ఎడమగట్టు కాలువ SLBSకి సంబంధించి ఈ బడ్జెట్‌లో రూ.600 కోట్లు మాత్రమే కాటాయించారు. ఇది చాలా దారుణంగా ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ఆసియా ఖండంలోనే అత్యంత పొడవైనది. చాలా రోజుల నుంచి ఈ సొరంగం పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 26 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 22 కిలోమీటర్లు పూర్తి చేయాల్సి ఉన్నది. దీనికి సంబంధించి రూ.600 కోట్లు కేటాయించడం వల్ల మిగిలిన 22 కిలోమీటర్ల సొరంగం ఎప్పుడు పూర్తవుతుంది? నక్కలగండి రిజర్వాయరు దాదాపుగా 7.5 TMCల కెపాసిటీ కలిగినది కాబట్టి దానిని తవ్వాల్సిన అవసరమున్నది. నక్కలగండి రిజర్వాయరు నుంచి పాత TMC కాలువలోకి పంపడానికి 28 కిలోమీటర్ల ఓపెన్ ఛానల్ తవ్వాల్సిన అవసరమున్నది కాబట్టి మాకు తెలిసిన సమాచారం ప్రకారం కేటాయించిన రూ.600 కోట్లలో సుమారు రూ.200 కోట్లు విద్యుత్ బకాయిలకే చెల్లించాల్సి ఉన్నది. రూ.60 కోట్లు సిబ్బంది జీతభత్యాలకు సరిపోతాయి. అంటే మిగిలిన రూ.340 కోట్లలో మిగిలిన పనులన్నీ ఎప్పటికి పూర్తవుతాయి? నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల పథకానికి ఎప్పుడు నిధులిస్తారు? దక్షిణ తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలు క్షామపీడితమైన ప్రాంతాలు కాబట్టి ఈ జిల్లాల మీద ప్రత్యేక దృష్టి సారించి సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అదే విధంగా, చిన్న నీటి పారుదలకు సంబంధించి రూ.2,226.76 కోట్లు ఈ పద్దులో కేటాయించారు. కానీ ఇందులో డిండి ప్రాజెక్టు చాలా పురాతనమైనది. ఆనాడు నిజాం నవాబుల పరిపాలన సమయంలో తవ్వించిన పెద్ద ప్రాజెక్టు డిండి ప్రాజెక్టు. దీనికి నిధులు కేటాయించనందున మా ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సంబంధిత ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలని కోరుతున్నాను. అదే విధంగా మిషన్ కాకతీయ గురించి నీటిపారుదల శాఖ మంత్రి గారు మా జిల్లాకు వచ్చి ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మంత్రిగారైతే చాలా బ్రహ్మాండంగా చెబుతున్నారు. నవాబుల కాలం నాటి చెరువులన్నీ పూడుకపోయాయి కాబట్టి మిషన్ కాకతీయ ప్రోగ్రాం ద్వారా చెరువులలో పూడికను తీయించడమే కాకుండా ఆ పూడిక మట్టిని రైతులు వారి పొలాలలో వేసుకోవడానికి ఉపయోగపడుతుంది. చెరువులు నిండితే చేపలు పెంచుకోవచ్చు ఇంకా ఇతరత్రా పలు రకాల ఉపయోగాలుంటాయని చెప్పారు. అంతే కాకుండా కులవృత్తుల వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. వర్షాలు గత అయిదు, పది సంవత్సరాల నుంచి సరిగా లేవు. రాను రాను ప్రతి సంవత్సరం వర్షపాతం తగ్గుతున్నది. ఈ సంవత్సరం ప్రభుత్వ లెక్కల ప్రకారమే 30 నుంచి 40 శాతం వర్షపాతం తగ్గిపోయిందని చెప్పారు. మన భవిష్యత్ తరాలకు వర్షమంటే ఏమిటనేది చూపించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాతావరణ కాలుష్యం, పర్యావరణం క్షీణించిపోవడం వంటి రకరకాల కారణాల వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో చెరువులు నిండటానికి కావలసిన నీటిని ఎక్కడినుంచి తీసుకురావాలనేది ఆలోచించాలి. మిషన్ కాకతీయ ప్రోగ్రాం చాలా మంచిది. మేము దానిని స్వాగతిస్తున్నాం కానీ ఆ చెరువులను నింపడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఐడిసి శాఖ ద్వారా ఈ రాష్ట్రంలో దాదాపుగా 735 లిఫ్టులు ఏర్పాటు చేసి తద్వారా 3.60 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ ఎత్తిపోతల నిర్వహణ మొత్తం రైతులే నిర్వహించుకోవాలని చెప్పడం వలన లిఫ్టులు చెడిపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ లిఫ్టుల నిర్వహణ గురించి ప్రభుత్వమే ఆలోచన చేసి వీటికి కావలసిన నిధులను ప్రభుత్వమే కేటాయించి మెయింటెనెన్స్ చేయాలి.

ఆర్ అండ్ బికి సంబంధించి ప్లాన్ బడ్జెట్‌లో ఈ సంవత్సరం రూ.5,991.42 కోట్లు కేటాయించారు. ఈ రాష్ట్రంలో ప్రధానమైన రోడ్లు దాదాపుగా 1 లక్షా 2 వేలా 79 కిలోమీటర్లు ఉన్నట్లుగా మన లెక్కల ద్వారా తెలుస్తున్నది. ముఖ్యంగా హైదరాబాదు నుంచి

నాగార్జునసాగర్ వరకు ఉన్న రహదారి గురించి నేను మొన్ననే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాను. మూడో దశ కృష్ణా పైపులైన్‌ల ద్వారా హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వెళ్లే రహదారి మొత్తం మధ్యలో తవ్వడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బికి సంబంధించిన అనేక రోడ్లు మెయింటెనెన్స్ లేకపోడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలోని రోడ్లకు ఆర్ అండ్ బి సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

అదే విధంగా దేవరకొండ నుంచి కొండమల్లి వరకు ఉన్న ఏడు కిలోమీటర్ల డబల్ రోడ్డులో ఇరుకైన కల్వర్టులు ఉన్నందున అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి నాలుగు లేన్ల రోడ్డుగా మార్చమని గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రతిపాదన ఇచ్చాం. దీనికి సంబంధించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఆర్ అండ్ బికి సంబంధించిన రోడ్లు గానీ భవనాలు గానీ నిర్వహణ లేమితో అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ఈ భవనాలకు సంబంధించిన కరెంటు ఛార్జీలను కూడా నిధుల కొరతతో చెల్లించలేకపోతున్నారు. అదే విధంగా అతిథిగృహాలు, ప్రభుత్వ కార్యాలయాల వంటి వాటికి మెయింటెనెన్స్ లేకపోవడం వల్ల కూడా చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి.

అదే విధంగా ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ అవసరమున్నాయి. ప్రతి మండలంలో ఆర్ అండ్ బికి సంబంధించిన గెస్ట్ హౌస్‌ను ఏర్పాటు చేయాలి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న గెస్ట్‌హౌస్‌ల మెయింటెనెన్స్‌కు కావలసిన నిధులను కేటాయించాలి. కరెంటుకు సంబంధించి కూడా చాలా సమస్యలున్నాయి. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత కరెంటు సమస్యలుంటాయని మేం భావించాం. రానున్న మూడు సంవత్సరాలలో కరెంటు సమస్యలను అధిగమించడానికి 2,300 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పద్ధతులలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని చెబుతున్నారు. కానీ మూడు సంవత్సరాల తరువాత వచ్చే 2,300 మెగావాట్ల విద్యుత్ కంటే, ఇప్పుడున్న కరెంట్ సమస్యలను అధిగమించడానికి కావలసిన విద్యుత్‌ను కొనుగోలు చేయడం గురించి ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది.

గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు ఉన్న తీగలు లూజ్‌గా ఉండటం వల్ల కరెంటు వృథా అవుతున్నది, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ సరిగా లేనందున గ్రామీణ ప్రాంతాలలో కరెంటు సమస్యలు వస్తున్నాయి. అదే విధంగా గ్రామ పంచాయతీలలో నాలుగవ వైరు గుంజకపోవడం వల్ల పగలు కూడా బల్బులు వెలుగుతున్నందున కరెంటు వృథా అవుతున్నది. కాబట్టి గ్రామాలలో ఉన్న కరెంటు స్తంభాలకు వెంటనే ఆన్, ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేసే కరెంటు ఆదా చేసే విధంగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.00 మ. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణ విషయంలో ఇప్పటికే కొన్ని సబ్ స్టేషన్లు మంజూరయ్యాయి, మరికొన్ని మధ్యలోనే ఆగిపోవడం, కొన్ని సబ్‌స్టేషన్లు పూర్తయినప్పటికి కూడా పూర్తి స్థాయిలో వాడకానికి పనికి రాకుండా ఉన్నాయి. ఈ ప్రభుత్వం కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం కొరకు ఆలోచన చేయాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: 40 నిమిషాల పాటు మాట్లాడారు. 5 నిమిషాలల్లో పూర్తి చేయండి.

శ్రీ ఆర్. రవీందర్ కుమార్: ఉదాహరణకు మా దేవరకొండ నియోజకవర్గంలో 133/32 కెవి గుండిపల్లి సబ్ స్టేషన్ నిర్మాణానికి 2004లో ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో నేను శంఖుస్థాపన చేయడం జరిగింది. ఇంత పెద్ద సబ్‌స్టేషన్‌కు 3కోట్లరూపాయలు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయడం జరిగినప్పటికీ ఆ సబ్ స్టేషన్ నుండి 32కెవి సబ్‌స్టేషన్‌లకు ఇవ్వాల్సిన లింక్ లైన్‌లను ఇవ్వకపోవడం వల్ల ఈ గుండిపల్లి సబ్‌స్టేషన్ నిరుపయోగమవ్వడం వల్ల మా ప్రాంతం తీవ్రమైన కరెంటు కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నందున ఇలాంటి వాటినైనా గుర్తుకు పెట్టుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కాంట్రాక్టర్‌లు లైన్స్‌ను ఏర్పాటు చేసి పోల్స్‌ను ఏర్పాటు చేసుకొని ఎదురుచూస్తున్న రైతులకు కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను. మా ప్రాంతంలోని ఒక సమస్యను మాత్రమే చెప్పడం జరిగింది. ఇలాంటి సమస్యలు అనేక ప్రాంతాల్లో కూడా ఉండవచ్చు. కావున, ఈ విషయమై ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1995 నుంచి మొదలైనటువంటి రైతు ఆత్మహత్యలు ఈ మధ్య కాలంలో చాలా వరకు పెరగడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల సరైన నీటి వసతి లేనందున 20 శాతం భూములు పంటకే నోచుకోకపోవడం, మరియు వేసిన పంటలు కూడా సరిగా పండక పోవడం, మరియు పండిన పంటకు కూడా మద్ధతు ధర లేకపోవడం, కరెంటు కొరత, తీవ్రమైన ఒత్తిడి వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పెరిగింది. రైతులకు పంట రుణాల మాఫీలో భాగంగా 25శాతం డబ్బులను బ్యాంకులకు ఇవ్వడం వల్ల బ్యాంకు అధికారులు అసలు, వడ్డి కలిపి మొత్తం మీద ఈ ఇచ్చిన 25శాతాన్ని బకాయిల కింద వసూలు పెట్టుకొని మిగిలిన రూ. 5వేలో,

10వేలో ఇచ్చి కొత్త అప్పులు ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలను కట్టలేక ఈ రోజు తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు చాలా వరకు పెరిగిపోతున్నాయి. దాదాపుగా ఈ 7,8 మాసాల్లో 97 మంది రైతులు చనిపోయారని మంత్రి గారు కౌన్సిల్‌లో ప్రకటన చేయడాన్ని మేము వార్తా పత్రికల్లో చూడటం జరిగింది. వాస్తవానికి ఈ సంఖ్య చాలా ఇంకా ఎక్కువగా, వందలలోనే ఉంది. మాకు తెలిసిన సమాచారం మేరకే 500-600 మంది రైతులు చనిపోవడం జరిగింది. గ్రామాల్లో రైతు భరోసా యాత్రలు నిర్వహించి ఎంత మంది రైతులు ఏవిధమైన కారణాలతో చనిపోయారనే పూర్తి వివరాలను సేకరించడం జరిగింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ వైపుకు పయణిస్తున్న సందర్భంలో మన రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు మంచి సంకేతం కాదు. ఈ ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వద్దకు వెళ్లి ప్రభుత్వం వారికి అండగా ఉందనే భరోసాను కల్పించాలని, వారికి నష్టపరిహారంగా రూ.5 లక్షలను చెల్లించాలని, బ్యాంకుల ద్వారా వాళ్లకు కొత్త అప్పులు ఇప్పించాల్సిన అవసరమున్నది, రానున్న రోజుల్లో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దని వారిని ఓదార్చాల్సిన అవసరం కూడా ప్రభుత్వంపై ఉన్నదనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

(బెల్)

రైతుల ఆత్మహత్యల విషయంలో ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాఖాధికారులు మరియు రైతు సంఘాల నాయకులతో కలిపి ప్రభుత్వం ఒక నిజనిర్ధారణ కమిటీని వేసి రైతు ఆత్మహత్యల నివారణ కొరకు పనిచేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇప్పటికే రైతు ఆత్మహత్యల నివారణ కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రజలను అనేక విధాలుగా ఆదుకోవడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 19.50లక్షల మంది రైతుల బోరు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. కరెంటు సమస్య, తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు ఏర్పడినందున కరువు ప్రాంతాల ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా రాబట్టుకోవాల్సిన అవసరమున్నది. రైతుల విషయమై ఆలోచన చేయకున్నట్లయితే రానున్న రోజుల్లో రైతుల నుంచి మనకు మరియు మన ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే అవకాశం ఉండదు. ముఖ్యమంత్రి గారు మొన్న శాసనసభలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు పాత పద్ధతి ప్రకారమే 1.50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. కానీ, ఈ మధ్యనే విడిపోయినటువంటి ఆంధ్ర రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు రూ.10లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు సమాచారం ఉన్నది.

(బెల్)

మన ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచించి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు కనీసం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.రాజయ్య: అధ్యక్షా, 16 పద్దులపై మాట్లాడాలని చివరగా మాకు అవకాశం ఇచ్చారు. మొన్ననే అన్ని అంశాలపై సావధానంగా చెప్పడానికి ప్రయత్నం చేశాము. కమ్యూనిస్టులైన సిపియం, సిపిఐ పార్టీలు సంఖ్యా పరంగా ఒక్కొక్కటి మాత్రమే ఉన్నప్పటికి కూడా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రధాన సూత్రధారులం మేమే. మాకు మాట్లాడానికి ఇచ్చే సమయంలో తేడ చేస్తున్నందున ఆ విధంగా జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో మున్సిపాలిటీలకు రూ.175.52కోట్లు కేటాయించినట్లుగా చూపడం జరిగింది. మన వార్డు-మన పట్టణం-మన ప్రణాళిక అనే పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం హరిత తెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ అని చెప్పడం జరుగుతోంది. నినాదాలతో కాకుండా వీటిని కార్యరూపంలో చేపట్టాలని కోరుతున్నాను. ఈ పథకానికి రూ.45.73కోట్లు కేటాయించడం జరిగింది. 10జిల్లాల్లోని అన్ని మున్సిపాలిటీలకు కార్యరూపం దాల్చడానికి ఈ మొత్తాలు సరిపోతాయా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వీటి కోసం నిధులు పెంచాల్సిన అవసరం ఉన్నది. రాజీవ్ ఆవాస్ యోజన క్రింద కేవలం రూ.20కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. నగరాల్లో, పట్టణాల్లో ప్రజలు ఇబ్బందికర పరిస్థితుల్లో జీవనాన్ని కొనసాగిస్తున్న సందర్భంలో ఈ డబ్బు ఏమాత్రం కూడా సరిపోదని మనవి చేస్తున్నాను. స్వయం సహాయక బృందాలకు 52.50కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సమగ్ర సర్వే, ఇతర ప్రణాళికల కోసం సర్వే చేసిన లెక్కల ప్రకారం హైదరబాదులోనే కోటి జనాభ ఉంటుంది. కావున, ఈ కేటాయించిన నిధులు ఏమాత్రం కూడా సరిపోవని భావిస్తున్నాను. నగర పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్లలో త్రాగు నీరు, పారిశుద్ధ సమస్యలు, వీధి దీపాలు మొదలైన అనేక మౌలిక వసతులకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. మహానగరాల్లో, పట్టణాలో, మున్సిపాలిటీల్లో మొయిన్ లైన్స్‌లో, ముఖ్యులు, అధికారులు నివసించే ప్రాంతాల్లో మాత్రమే వీధి

దీపాలు వెలుగుతాయి. ఊరి చివరన ఉన్న కాలనీల్లో వీధి దీపాలు వెలుగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున, ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ కేటాయింపుల ఏ మాత్రం చాలవని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. పట్టణ జనాభా 30శాతానికి పైగా మురికివాడల్లోనే నివసిస్తున్నారు. హైదరాబాదులో 1452 మురికి వాడలున్నట్లుగా జిహెచ్ఎమ్సి నోటిఫై చేయడం జరిగింది.

12.10 ప.మ. హైదరాబాద్ నగరంలో సుమారు 1452 మురికివాడల సంఖ్య ఉంది. ఇది GHMC నోటిఫై చేసిన సంఖ్య. జిల్లాల్లో చూస్తే వేల సంఖ్యలో మురికి వాడలు ఉన్నాయి. వీటిని బాగు చేయడానికి రూ.31.16 కోట్లు మాత్రమే కేటాయించారు. రోడ్లు వేయడానికి రూ.70.40 కోట్లు కేటాయించారు. వర్షాభావ పరిస్థితి వలన 10 జిల్లాల్లోని 9 జిల్లాల గ్రామీణ ప్రజలు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో తాపీ పనో, సెంట్రింగ్ పనో, మరింకేదో పనో చేసుకోడానికి గ్రామీణ ప్రాంతాల నుండి వేలాది, లక్షలాది కుటుంబాలు జీవనం గడపడానికి పట్టణాలకు వచ్చారు. మీరందరు బంగారు తెలంగాణ తెస్తామని అంటున్నారు మంచిదే. బంగారు తెలంగాణ అంటే స్లమ్ లెస్ స్మార్ట్ సిటీగా చేసి, అన్ని రకాలుగా వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. పట్టణాల్లోను, పల్లెల్లోను, మురికి వాడల్లోను నివసిస్తున్న ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పట్టణాల్లో ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్ నిధులు రూ.6727.92 కోట్లు కేటాయించారు. ఈ మొత్తాన్ని ఆవాసాల్లో గాని, కాలనీల్లో గాని, మురికి వాడల్లో గాని ఖర్చు చేయడం లేదు. ఈ నిధుల ద్వారా విద్య, వైద్యం, రోడ్లు, మురికి కాలువలు, విద్యుద్దీపాలు, కమ్యూనిటీ హాళ్లు, ఇండ్లు వంటి మౌలిక సదుపాయాల కొరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. కాని, ఎస్.సి. ఎస్.టి. జనాభా గ్రామీణ ప్రాంతాల నుండి కూలి పని, ఉద్యోగం లేదా ఇతర ఉపాది పనుల కోసం వేల మంది కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చిన వారు ఉన్నారు. వారికి ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్ నిధులు ఏ విధంగా ఖర్చు పెడతారు? వారికి ఇళ్లు ఇస్తారా? వారు వున్న చోట ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తారా? వాటి యొక్క విధి విదానాలు సక్రమంగా లేవని మేము భావిస్తున్నాము. కాబట్టి, దానిని సక్రమం చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో భూమి కొనుగోలు పధకం ప్రకారం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తారని చెప్పారు. కాని, పట్టణాల్లోని ఎస్.సి. ఎస్.టి. ప్రజలకు భూమి కొనుగోలు చేసే అవకాశం లేదు. డిగ్రీలు, పి.జి.లు చేసి పట్టబద్రులయ్యారు, కాబట్టి వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు ఏమైనా కల్పిస్తారా? గ్రామాల్లో వున్న భూమి కొనుగోలు పధకం అనేది ప్రభుత్వం చెప్పిన ప్రకారం 5 సంవత్సరాలని అంటున్నారు. కాని, 5 సంవత్సరాలు కావచ్చు 10 సంవత్సరాలు కూడా కావచ్చు. వలస వచ్చి పట్టణాల్లో నివసిస్తున్న దళితులకు ఏమి చేస్తారనేది ఒక స్పష్టత కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 74వ రాజ్యాంగం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాలి. కాని, 2 సంవత్సరాలైంది ఎన్నికలు జరగకుండా వాయిదా వేస్తున్నారు. ఇన్చార్జ్ పాలన కొనసాగుతున్నది. స్థానిక సంస్థల అధికారులు, జేబు సంస్థల అధికారులుగా మారుతున్నారు. ఎందుకంటే, ప్రెసిడెంట్, చైర్మన్, కౌన్సిలర్, వార్డు మెంబర్, వీరెవ్వరు లేనందున అధికారుల ఇష్టారాజ్యంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధమని, నష్టదాయకమని CPM పార్టీగా మేము భావిస్తున్నాము. కార్మికుల అంశం కీలకమైనటువంటిది. అందులో పారిశుద్ధ్య కార్మికులు, మహిళ కార్మికులు, స్వీపర్లు, మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ఇతర కార్మికులకు నెలకు కనీసం రూ.15,000 ఇస్తే గాని వారు వారి కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి వుంది. వీరందరికి పి.ఎఫ్, ఆరోగ్య భీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని CPM పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. గ్రామీణాభివృద్ధి వున్నటువంటిది పంచాయతి రాజ్ శాఖకు రూ.3242.35 కోట్లు కేటాయించారు. పంచాయతి రాజ్ శాఖకు సంబంధించి రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. పంచాయతిలకు నిధులు లేవు. కేరళ రాష్ట్రంలో CPM పార్టీ వామ పక్ష ప్రభుత్వంలో వున్నప్పుడు 29 అధికారాలు అమలు చేశాము. ఆ అధికారాలు ఈనాడు భారత దేశానికి దిక్సూచిగా స్థానిక సంస్థల అధికారాల్లో వున్నాయి. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా రాష్ట్రంల్లో ఫైనాన్స్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేస్తున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 12th Finance Commission recommendations కూడా అమలు జరగడం లేదు. Finance Commission ప్రకారం మన రాష్ట్రంలో 39.24 శాతం సిఫార్స్ చేయగా ప్రభుత్వం మాత్రం 9.30 శాతం పంచాయతీలకు, 1.78 శాతం మున్సిపాలిటీలకు ఇచ్చింది. ఇది ఏ మూలకు సరిపోతుంది? పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి కావాలంటే, గ్రామీణ ప్రాంతాల్లో వున్నవారికి 9.30 శాతం నిధులు సరిపోవు. స్థానిక సంస్థలకు రాష్ట్ర బడ్జెట్లో 40 శాతం నిధులు కేటాయిస్తే తప్ప గ్రామీణ ప్రాంతాల్లో వున్న స్వయం పరిపాలన, స్థానిక సంస్థల అధికారాలు అమలు జరగవు. కాబట్టి, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ లో స్థానిక సంస్థలకు కేటాయించాలని CPM పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. "మన ఊరు మన ప్రణాళిక" అనేది చాలా మంచి కార్యక్రమం కాబట్టి CPM పార్టీ తరపున మేము ముందుగా ప్రభుత్వానికి అభినందనలు

తెలియజేశాము. ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, ఉపాది తదితర అంశాలు చెప్పారు. ప్రస్తుతం గ్రామాల్లో అక్షరాస్యత 50 నుండి 55 శాతం వుంది. స్వతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలు గడచి 68వ సంవత్సరంలో వున్నప్పటికీ గ్రామీణ స్థాయిలో అక్షరాస్యత చాలా తక్కువగా వుంది. అంగన్‌వాడి పాఠశాలల్లో పౌష్టికాహారం ఇవ్వడానికి చాలా ఇబ్బందిగా వుంది. పంచాయతి రాజ్ శాఖలో స్వీపర్స్, వాటర్ మెన్స్, బిల్ కలెక్టర్స్, ఎలక్ట్రీషియన్స్ వీరందరికి వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది. గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు కూడా ఇవ్వాల్సిన అవసరం వుంది. ఏ ప్రభుత్వం అధికారంలో వుంటే ఆ ప్రభుత్వానికి ప్రదక్షిణలు చేస్తూ ధర్నాలు కూడా చేశారు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని, చెవిటివాని ముందు శంఖం ఊదినట్లుగానే అయింది. తెలంగాణ రాష్ట్రం వచ్చింది, బంగారు భవిష్యత్తు ఉందని అంటున్నారు కాబట్టి కనీసం మీరైన బంగారు బాటలో భవిష్యత్తు ఉన్న ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది. రాజ్యాంగంలో 73వ అధికరణ ప్రకారం ప్రతి సంవత్సరం ఎన్నికలు జరగాలి. కాని, ఆ విధంగా జరగడం లేదు. పార్లమెంట్ శాసన సభకు మాత్రము షెడ్యూలు ప్రకారం 5 సంవత్సరములకు ఒకసారి ఎన్నికలు జరగాల్సిందే. ఎందుకంటే రాష్ట్రాలను, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వారిపై వుంది. స్థానిక సంస్థలకు మాత్రము ఆ విధంగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఇది చాలా ఇబ్బందికరంగా వుంది. కాబట్టి ఏ విధమైన ఇబ్బంది లేకుండా, ఏ మారుమూల ప్రాంతాల్లోనైనా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఈ ప్రభుత్వం మీద వుంది. పంచాయతీ రాజ్ శాఖ లో గ్రామీణాభివృద్ధి శాఖ అత్యంత కీలకమైనది. జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 10,761 గ్రామాలు ఉన్నట్లు చెప్పారు. కాని, గ్రామాల్లో 2,16,00,000 మంది జనాభా ఉన్నారు. వారికి మౌలికసదుపాయాలు, ఇతరసదుపాయాలు సమకూర్చడంలో చాలా లోపాలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు అయింది. ఈ బడ్జెట్ లోనైనా గ్రామీణులకు ఏమి చేయగలుగుతారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాష్ట్ర బడ్జెట్ ప్రణాళిక రూ.11.81 కోట్లు మాత్రమే చూపించారు. ప్రణాళికేతర బడ్జెట్ మాత్రము రూ.6244.81 కోట్లు చూపించారు. ఉపాది హామీ చట్టం అనేది పోరాడి సాధించుకున్న చట్టం. UPA ప్రభుత్వం ఏర్పడిన తరువాత వామ పక్షాల సంఖ్య CPM, CPI లు కలిసి 64 మంది MPలు ఉన్నప్పుడు 2-3 ప్రజోపయోగమైన, కీలకమైన చట్టాలు చేశాము. మొదటిది ఉపాది హామీ చట్టం, రెండవది అటవీ హక్కుల చట్టం. ఇందులో ఉపాది హామీ చట్టం చాలా కీలకమైనది. ఎందుకంటే, గౌరవ మంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కోతలు విధించేటప్పుడు మన రాష్ట్ర శాసన సభ గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఏకగ్రీవ తీర్మానము చేసి డిల్లీకి పంపించాము. మంత్రిగారు డిల్లీ వెళ్లి త్రిపుర ముఖ్యమంత్రిగారు మానిక్ సర్కార్ గారు దేశ్‌కే లియే సంఘీబావం చెప్పారు. కాని ఇప్పుడు ఒక్కో మండలానికి 10,20,30 లక్షల రూపాయల ఉపాధి బిల్లులు పెండింగ్ వున్నాయి. వారు చేశారా? మీరు చేశారా? అని కాకుండా ఇప్పుడు ఇక్కడ ఎవరు వున్నారు అనేది చూడాలి. ఉపాధి హామీ బిల్లులు మా ఖమ్మం జిల్లాలోనే రూ.10-12 కోట్లు వుంటే, 2-3 సార్లు మా మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తే ఇప్పటికి సగం పేమెంట్స్ అయ్యాయి. ఇంకా సగం పేమెంట్స్ కావాల్సి వున్నాయి. ఎందుకంటే వాళ్లు పేదవాళ్లు, కూలివాళ్లు, రెక్కాడితే గాని డొక్కాడని వాళ్లు కాబట్టి వారి పెండింగ్ పేమెంట్స్ తక్షణమే చెల్లించాల్సిందిగా కోరుతున్నాను. ఉపాధి హామీ పథకానికి రూ.2352.41 కోట్లు కేటాయించినట్లు చూపించారు. కాని, ఇది సరిపోదు ఉపాధి హామీ పథకం అనేది వివిధ తరగతుల సంక్షేమానికి సంబందించింది. పేదల వరం. పెన్షన్, ద్వారా మహిళలకు నిధుల అవసరం వుంది. ఆమ్ ఆద్మీ యోజనకి రూ.21 కోట్లు కేటాయించారు. కాని దానిని ఇంకా పెంచాల్సిన అవసరం వుంది. ముఖ్యంగా దళితులు, గిరిజనులు ఇచ్చిన భూముని చదును చేయడానికి ఇందిర ప్రభ కార్యక్రమం చాలా మంచిది.

12.20 ప. అధ్యక్షా, ఇందిర జల ప్రభ కొరకు రూ. 127.81 కోట్లు బడ్జెట్‌లో చూపారు. జల ప్రభ జల సమాధి అయ్యింది. ఒక్క బోరు కూడా పని చేయడం లేదు. ఎస్.సి., ఎస్.టి.,ల భూములు సస్యశ్యామలంగా ఉండేందుకు జల ప్రభను పెట్టారు. కానీ, మోటర్లు వేసిన చోట వైర్లు, కరెంటు ఇవ్వలేదు. జలప్రభ వల్ల ఇబ్బందులు, గందరగోళం వుంది. జల ప్రభ ద్వారా పేదలకు, గిరిజనులకు, వ్యవసాయాభివృద్ధి కొరకు ఎంత ఇస్తున్నారో బడ్జెట్‌లో స్పష్టత లేదు. కేటాయింపు సరిగా లేదు. ఈ పథకం సరిగా పని చేయనటువంటి పరిస్థితి వుంది. మోటర్లు సరిగా పనిచేయనందున ఇబ్బందులు వున్నాయి, కనుక వీటిని అధిగమించడానికి రూ.500 కోట్లు కేటాయించాలని కోరుతున్నాను. వృత్తి విద్య నైపుణ్యం లేనటువంటి కార్మికులకు నైపుణ్యం పెంపొందించడం కొరకు టెక్నాలజీని పెంచుటకు కేవలం రూ. 2 కోట్ల 71లక్షలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఇవి సరిపోవు. శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేదందుకు, కనీసం 20కోట్ల రూపాయలు వుంటే కాని వారికి సరైనటువంటి శిక్షణను ఇవ్వలేము. కనుక, 20కోట్లు కేటాయించాలని సి.పి.ఎమ్. పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. ఇందులో పనిచేసే స్కీమ్ వర్కర్స్, ఐ.కె.పి వారు,

వి.ఎ.ఒ. లు చాలా దుర్భర జీవితం గడుపుతున్నారు. ఆనాడు 2013లో ఉమ్మడి ప్రభుత్వం ఉన్నప్పుడు వీరికి 5వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు, కాని మహిళలకు 20 నెలల నుంచి వేతనాలు లేవు. ఐ.కె.పి వారు 20వేల మంది వారున్నారు, వీరు ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా కనీసం పలకరింపు కూడా లేదు. వారికి వేతనాలు వెంటనే ఇవ్వాలి. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 43శాతం పిఆర్సి ఇచ్చారు. కానీ, రెక్కాడితే కాని డొక్కాడని వీరు, 26 గ్రామాలలో పుస్తకాలు వ్రాసేటటువంటి ఐకెపి వారికి 10వేల రూపాయలు ఇచ్చిన చాలు. కిందటి ప్రభుత్వం 5వేల రూపాయల వేతనం ఇచ్చారు, కానీ ఇప్పుడు 2వేల రూపాయల వేతనం కూడా ఇవ్వట్లేదు. వారు గ్రూపుల నుంచి 100-200 పోగు చేసుకుని కుటుంబాలను నడిపే పరిస్థితి వున్నది. వీరిలో పట్టభద్రులు, విద్యావంతులు, ఉన్నత విద్య చదివిన వారున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 5వేల రూపాయలివ్వాలని సి.పి.యమ్. పార్టీ తరపున రెకమండ్ చేస్తున్నాము. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ 15వేల మంది వున్నారు. వీరు గ్రామీణ స్థాయిలో, ప్రభుత్వానికి, అధికారులకు మధ్య చాలా కీలకపాత్ర వహిస్తున్నారు. వీరి వేతనం కనీసం 10-15వేల రూపాయలు వుంటే సరిపోతుంది. రెండున్నర లక్షల మంది మేట్లు తెలంగాణ రాష్ట్రంలో వున్నారు. వీరందరూ చదువుకున్న వారే, కనుక వీరికి ప్రమోషన్స్ ఇవ్వాలని, చట్టపరమైన హక్కులను కల్పించాలని దీని కొరకు ఏ మేరకు వారిని తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటారని పంచాయితీరాజ్‌మంత్రిగారు సమాధానమివ్వాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న 10 జిల్లాలలో హైదరాబాదును మినహాయిస్తే తొమ్మిది జిల్లాలకు ప్రధాన రహదారులు 12079 కిలోమీటర్లు వున్నాయి. బడ్జెట్‌లో ఆర్‌అండ్ బి వారు పంచాయతిరాజ్‌కు రూ.5991.42 కోట్లు నిధులు కేటాయించినందుకు, చాలా సంతోషం. కానీ, ఇంకా రోడ్లు లేని మారుమూల గ్రామాలు, గిరిజన తండాలు, గిరిజన గ్రామాలు, గిరిజన పల్లెలు, గిరిజన గూడేలు, కొండ ప్రాంతాలకు రోడ్లను ఇవ్వవలసిన అవసరం ఉన్నది. నా సోదరుడు రవీంద్ర అన్నట్లుగా 120మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరికి ఒక్కొక్క ఎమ్మెల్యే కి 50కోట్ల నుంచి 100కోట్ల రూపాయలు ఇచ్చినా ఈ రహదారులకు చాలవు. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. కొండ ప్రాంతమైన భద్రాచలంలో కానీ, అదిలాబాద్‌లో కానీ, వరంగల్‌లోని, నడవడానికే దారిలేని పరిస్థితి వుంది. కొండ ప్రాంతమైన నా నియోజక వర్గంలోని వాడేడ్ మండలం ధర్మవరం నుంచి గోదావరి ఫెర్రిపాయింట్ వెళ్లాలంటే 6-7కి.మీ నడిచి వెళ్లాలి. ధర్మవరం, పేరూరులోని రైతులందరూ వ్యవసాయంపై ఆధారపడ్డారు, వీరికి నడిచి వెళ్లేందుకు దారి లేదు. ఎన్ని పర్యాయాలు చెప్పిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు, ఇప్పటి ప్రభుత్వమైనా పట్టించుకొని రోడ్డు వేయాలని కోరుతున్నాను. ఈ ప్రత్యేకమైన రోడ్డు కొరకు రూ.8-10కోట్లు ఇవ్వవలసిన అవసరం వుంది. నా నియోజక వర్గంలోని చర్ల మండలంలోని సత్యనారాయణపురం నుంచి పది గ్రామాలకు దారి లేదు. వరదలు వచ్చినప్పుడు రోడ్లన్నీ కొట్టుకు పోయాయి. అక్కడున్నటువంటి గిరిజన రైతాంగం, వ్యవసాయానికి వెళ్లాలన్నా, ఎరువులను తీసుకువెళ్లాలన్నా, పండిన ఉత్పత్తులు తీసుకు రావాలన్నా, చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. కనుక, సత్యనారాయణపురం నుంచి పెద్దపల్లి కలివేరు దాకా 10కి.మీ.ల రోడ్డు వేసేందుకు హామీ ఇవ్వాలని కోరుతున్నాము. అలాగే వాడేడ్ మండలంలోని గుమ్మడిదొడ్డిలో రోడ్డు మరమత్తులు చాలా ఇబ్బందికరంగా వున్నాయి. ఆర్ అండ్ బి, పంచాయతిరాజ్ వారు పట్టించుకోవడం లేదు. అకాల వర్షాల వల్ల రోడ్లు అన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి. అసెంబ్లీ సమావేశాలకు ముందు నేను అక్కడకు వెళితే నా వెహికల్ వెళ్లేందుకు కూడా రహదారి లేదు. రోడ్డు మొత్తం విరిగి పోయి, ముక్కలుముక్కలుగా వుంది. కనుక, ఈ రోడ్డును బాగుచేసేందుకు నిధులివ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. భవనాల విషయానికి వస్తే, చాలా భవనాలు శిధిలావస్థలో వున్నాయి. నా నియోజక వర్గం భద్రాచలం ఏజెన్సీ పంచాయితీరాజ్ హెడ్ క్వార్టర్స్ ఖమ్మం తరువాత భద్రాచలం ముఖ్య కేంద్రం.ఇక్కడున్న పంచాయితీరాజ్ భవనాలు, గెస్ట్‌హౌస్‌లో, ఒక అధికారి వచ్చినా, జడ్.పి. ఛైర్మన్ వచ్చినా, మంత్రి వచ్చినా కూడా కూర్చోడానికి సరైనటువంటి సౌకర్యాలు లేవు, భవనాలు శిధిలావస్థలో, చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో వున్నాయి. వీటి కొరకు తక్షణం నిధులు కేటాయించవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామ పంచాయతిల్లో కమ్యూనిటీ భవనాలు తప్పకుండా ఉండాలి. ఎస్.టి, ఎస్.సి, బి.సి.లు, మైనారిటీలు, కమ్యూనిటీ హాల్‌ల్లో కూర్చోడానికి వీలు లేని గ్రామాలున్నాయి. ఆర్ అండ్ బి రహదారి బంగ్లాలు చాలా వరకు నిర్వీర్యంగా వున్నాయి. అధ్యక్షా నియోజకవర్గంలోని మూడు మండలాలు వాడేడ్ మండలం, నూగుడు, తాలుక హెడ్ క్వార్టర్స్ చాలా ఇబ్బందికరంగా వున్నాయి. తక్షణం అధునాతన భవనాలను నిర్మించాలని, అలాగే మండల హెడ్ క్వార్టర్స్ నిర్మించాలని కోరుతున్నాను. పర్ణశాల కూడా శిధిలావస్థలో ఉంది. దేవాలయానికి వచ్చే అతిథులు వి.ఐ.పి.లు కూర్చోడానికి ఇబ్బందికరంగా ఉంది. కనుక దీనిని బాగు చేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రతి మండల కేంద్రంలో ఒక బంగ్లా కట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కమ్యూనిటీ భవనాలు చాలా ముఖ్యమైనవి. నా నియోజక వర్గంలో భగవాన్‌దాస్ కాలనీలో కమ్యూనిటీ హాల్ చాలా పెద్దది. దీని కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. కొద్దిరోజులు ఈ స్థలంపై వివాదాలు ఏర్పడి కోర్టుకెళ్లారు, వివాదం ఇప్పుడు క్లియర్ అయ్యింది. ఈ కమ్యూనిటీ హాల్‌కు 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తే భద్రాచలం నియోజకవర్గం వాడేడ్ వెంకటాపురం, చర్ల నుంచి, వచ్చేటటువంటి వారికి, అలాగే ఎటువంటి శుభకార్యాలకైనా ఈ భవనం ఉపయోగపడుతుంది. ఎస్.సి.లు ఈ భవనం వినియోగించుకోవడానికి వీలు వుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

12.30 మ. కేరళ, త్రిపుర రాష్ట్రాలలో భవనాలకు, రహదారులకు ఎక్కువ నిధులు కేటాయించారు. వామపక్షాలు అధికారంలో ఉన్న రోజులలో పంచాయితీరాజ్‌కు నిధులు ఇవ్వడానికి కృషి చేశారు.

భారీ నీటిపారుదల శాఖ చాలా ముఖ్యమైంది. ఈ శాఖకు రూ.3832కోట్లు కేటాయించారు. భారీ మధ్య తరహా ప్రాజెక్టులకు రూ.71.3 కోట్లు కేటాయించారు. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఏజన్సీ ప్రాంతాలకు ఈ నిధులు చాలవు. గోదావరి వద్ద ఇందిరా సాగర్, రాజీవ్‌సాగర్‌లు మా ప్రాంతాలను ముంచడానికి ఆ ప్రాజెక్టులను పెట్టారు. వాటి వల్ల మారు మూల ప్రాంతాలు ఈ రోజు జల సమాధి అవుతాయి, తప్ప ఇంకొకటి కాదు. రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకాన్ని జలగం వెంగళరావుగారు ఎమ్ఎల్ఏగా ఉన్నప్పుడు పెట్టారు. ఇది కడితే తప్ప నీళ్లు పోవడానికి లేదు. చిన్న చిన్న మధ్య తరహా ప్రాజెక్టులకు పెట్టండి. ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్‌లను బేసిక్‌గా మా పార్టీ తరపున అపోజ్ చేశాము. ఆనాడు ఉద్యమం జరిగినప్పుడు విద్యాసాగర్‌గారు చాలా సూచనలు, సలహాలు ఇచ్చారు. మీరు కల్వకుర్తికి, భీమాకు, నెట్టెంపాడుకు, కోయిలసాగర్‌కు ఎక్కువ నిధులు కేటాయించండి. వాటికి రూ.500 కోట్లు పెట్టండి ముంచే ప్రాజెక్టుకు కోత విధించి వీటికి ఎక్కువ కేటాయించండి.

ఆదిలాబాద్ జిల్లాలో 24 మధ్యతరహా ప్రాజెక్టులకు పెట్టారు. 20 సంవత్సరాలుగా నిర్మాణం సాగుతూనే ఉన్నాయి. ఆదిలాబాదు జిల్లాలో 16.6 శాతం ఎక్కువ వర్షం పడింది మంత్రి జోగు రామన్నగారు మొన్న చెప్పారు. 2014లో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులున్నా అక్కడ కూడా ఇంత వరకు పూర్తి చేయలేదు. వాటిని పూర్తి చేయండి. మహబూబ్ నగర్ , కర్నూలు జిల్లాకు ఎత్తి పోతల పథకానికి సంబంధించి ప్రాజెక్ట్, స్పిల్‌వే వంటివి ఏమి ఏర్పాటు చేస్తారో చేయండి. అలాగే నా నియోజక వర్గంలో ప్రధానమైన కిష్టాపురం . వాజేడు మండలంలో మొత్తం మండలం అంతా సస్యశ్యామలం అవుతుంది. 2004–05లో ప్రభుత్వం మధ్యతరహా ప్రాజెక్టు పెట్టిన దానిలో మోడికుంట ప్రాజెక్టును ఎవరూ పట్టించుకోలేదు. ఐదు సంవత్సరాలు నిరుపయోగంగా ఉంది. కిష్టాపురం – మోడికుంట వాగు ప్రాజెక్టు కడితే ఆ మండలం అంతా సస్యశ్యామలం అవడానికి వీలుంటుంది. దానిని పూర్తి చేయాలి. వద్దిపేట ప్రాజెక్టును మంత్రిగారు కూడా చూశారు.

ఈ ప్రభుత్వ హయాంలో మన ఊరు, మన చెరువులో కార్యక్రమం ద్వారా నిధులు కేటాయిస్తే బాగుంటుంది. అది 22 గిరిజన గ్రామాలకు ఉపయోగ పడుతుంది. చర్ల మండలం ఈ సంవత్సరం ఎడారి అయిపోయింది. ఆ 22 గ్రామాలలో గిరిజనులు పిడికెడు గింజలు ధాన్యం తీసుకురాలేదు. అన్నమో రామచంద్రా అనే పరిస్థితి ఉంది. వద్దిపేట వద్ద చెక్‌డ్యామ్ కడితే 22 గ్రామాలకు నీరు అందుతుంది. 8 ఊట చెరువులున్నాయి. ఆ చెరువులు నిండితే ఒక్క పంటైనా పండే అవకాశం ఉంటుంది. గోదావరి నుండి ఎత్తిపోతలు, దుమ్ముగూడెం ఎత్తిపోతలు అన్నారు. ఆనాడు ప్రభుత్వం ప్రారంభించే నాటికి నేను ఎమ్ఎల్ఏగా ఉన్నాను. దుమ్ముగూడెంకు దుమ్మే మిగిలింది. నా నియోజక వర్గం దుమ్ముగూడెం మండలంలో గోదావరి ప్రగళ్లపల్లి వద్ద పాములపల్లి దగ్గర గోదవరి ఎత్తిపోతల పథకం పెడితే 35 గిరిజన గ్రామాలకు ఉపయోగమవుతుంది. దుమ్ముగూడెం రైతాంగానికి ఈ సంవత్సరం పంటలు పండలేదు. దుమ్ముగూడెంకు ఎత్తిపోతల పథకాన్ని డిజైన్ చేసి ప్రగళ్లపల్లి వద్ద లిఫ్ట్ పెట్టండి, రూ.50 కోట్లు లేదా రూ.100 కోట్లు ఇస్తే అక్కడ ఎత్తి పోతల పథకం పూర్తి అవుతుంది. చెరువు గట్టున చెక్ డ్యామ్ కట్టినా చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఒప్పుకునే పరిస్థితి లేదు. గోదావరి నుండి ఎత్తిపోతల పథకం , దుమ్ముగూడెం వద్ద, ప్రగళ్లపల్లి వద్ద పెడితే 35 గిరిజన గ్రామాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారు దాని మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ఇప్పటికే మంత్రిగారికి లెటర్ ఇచ్చి ఉన్నాము. చిన్న నీటి వనరులు చాలా ముఖ్యం.

మన ఊరు, మన చెరువు అనేది ప్రత్యేకమైన పథకం. మీరు ఇచ్చిన కేటాయించిన రూ.22.26 కోట్లు చాలవు. రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ మిషన్ అమలు చేస్తోంది. రానున్న ఐదు సంవత్సరాలలో 46 వేల చెరువులు పునరుద్ధరణ చేస్తామన్నారు. సంవత్సరానికి 20 శాతం పునరుద్ధరిస్తామని అన్నారు చాలా మంచిది. తెలంగాణ రాష్ట్రానికి

చెరువులే కీలకం. మన ప్రాంతానికి సాగునీటి అవసరం ఉంది. నా నియోజక వర్గంలో వెంకటాపురంలో మండలంలో వెదురు దగ్గర, తెల్లవాగు వద్ద చెక్‌డ్యామ్ గురించి 1999, 2002లో ప్రతిపాదన పెట్టాము. 2008లో కూడా ప్రతిపాదన పెట్టారు. మంత్రిగారిని కలిసి విన్నవించాను. వెదురు వద్ద చెక్‌డ్యామ్ కడితే 750 ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది. దానిని తక్షణమే ఈ బడ్జెట్‌లో పెట్టి ఆమోదం తెలిపి, ఆర్‌అండ్‌బి మంత్రిగారితో శంకుస్థాపన చేపిస్తే బాగుంటుంది. ఐడిసివారు 730 లిఫ్ట్స్ పెడతామన్నారు. ఖమ్మం జిల్లాలో 350 లిఫ్ట్స్ ఉన్నాయి. 250 లిఫ్ట్‌లు నా నియోజక వర్గంలోనే ఉన్నాయి. ఎందుకంటే వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. చిన్న నీటిపారుదలకు సంబంధించి ఐడిసి కీలకమైనది. గతంలో బొజ్జిగారు ఐడిసి మీద ప్రత్యేక దృష్టి పెట్టారు. 280 లిఫ్ట్స్‌లో ఏ ఒక్కటి కూడా పని చేయడం లేదు. గోదావరి నదిపై బ్రిడ్జి పక్కన పూసూరు లిఫ్ట్ ఉంది. అది శిధిలావస్థలో ఉంది. అది మొత్తం గోడ కూలి పోయింది. దానికి ఆలనాపాలనాఎవరూ చూడడం లేదు. పూసూరు లిఫ్ట్‌ను రిపేర్ చేయించండి. లిఫ్ట్స్, పంపులు పని చేయడం లేదు. కరెంటు వైర్లు తెగి పోయాయి. ఐడిసి ద్వారా వాటిని బాగు చేయిస్తే, అక్కడున్న వాగులు వంకలు పూర్తిగా నిండుతాయి. అవి నిండితే గిరిజనులు, గిరిజనేతరులకు ఉపయోగంగా ఉంటుంది.

జలవిధానంలో చాలా మంచి పథకాలు పెట్టారు. దేవాదుల ఎత్తిపోతల పథకం, జూరాల ఎఎమ్‌ఆర్ పథకం మొదలైనవి చాలా ముఖ్యమైనవి. గొలుసుకట్టు చెరువులు పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఉంది.

విద్యుత్ శాఖ చాలా కీలకమైంది. 4వేల మెగావాట్లు ఉత్పత్తి కేంద్రాన్ని ఇస్తామన్నారు. ప్రభుత్వం దానిని వెంటనే మొదలు పెట్టాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో రూ.1372.65 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది చాలదు. ఇది చాలా ముఖ్యమైంది. వ్యవసాయానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే 19.74 లక్షల పంపుసెట్లున్నాయి. అవి అనేక లోపాలతో ఉన్నాయి. నాలుగున్నర లక్షల పంపుసెట్లు పని చేయడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాక పట్టణాలకు వలస వచ్చిన కారణంగా వ్యవసాయ భూములు, వ్యవసాయేతర అవసరాలకు మళ్లడం వల్ల, కొన్ని చోట్ల పంపు సెట్లు తొలగించారు. వెనుకబడ్డ ప్రాంతాలలో చెట్లు, కరెంటు, మోటర్లు కాలడం వల్ల అక్కడున్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్స్, స్విచ్చెస్, ఎర్తింగ్ సరిగా లేకపోవడం వల్ల కాలిపోవడం జరిగింది. చాలా ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద గడ్డిగాదం నిండి ఉంది. దాని వల్ల కూడా కొంత ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పంట ఎండిపోతుందనే ఆందోళనతో పొలం వద్దకు వెళ్లి అక్కడ కరెంట్ షాకు కొట్టి 240 మంది రైతులు చని పోయారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఉంది. అన్ని ట్రాన్స్‌ఫార్మ్స్‌కు వెంకటాపురంలో 133 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణం అయితే కొరత లేకుండా కరంటు వచ్చే అవకాశం ఉంది. దానిని ప్రారంభించడానికి ముహూర్తం పెట్టారు కాని ప్రారంభం కాలేదు. వెంకటాపురం, వాజేడు మండలాలలో పూర్తి చేయాలి.

12.40 ప.ము. అధ్యక్షా, నా నియోజకవర్గంలోని వెంకటాపురం, వాజేడు మండలాలలో వ్యవసాయ పంపుసెట్లను ఆధారం చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు. 133 కె.వి సబ్‌స్టేషన్ అక్కడ నిర్మిస్తే బాగుంటుంది. దాదాపు ఇరవైవేల మంది విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఎన్నికలప్పుడు వారు ధర్నా చేసినప్పుడు, గారవ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు మింట్‌కాంపౌండ్‌లో వారికి హామీ ఇచ్చారు. వారిని వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలి. వ్యవసాయానికి సంబంధించి పోచారం శ్రీనివాసరెడ్డి గారికి అపగాహన ఉంది. ఎద్దు ఏడ్చిన రాజ్యం, రైతు కన్నీరు కార్చిన రాజ్యం బాగుపడదని సామెత ఉంది. కాబట్టి వాస్తవాలు పరిశీలించండి. ఏ కారణం అయితే ఏమి 800 మంది రైతులు చనిపోయారు. వారికి కనీసం అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి, రైతులను ఆదుకోవాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి : అధ్యక్షా, పంచాయత్ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డిమాండ్స్‌కి సంబంధించి గత బడ్జెట్ సమావేశాలలో మాట్లాడాను. ఇప్పుడు కూడా నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను నేను అభినందిస్తున్నాను. ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికి వాటిని పూర్తిచేయకపోవడం, పేరుకు బడ్జెట్‌ను కేటాయించి, వాటికి ఖర్చు చేయకపోవడం జరిగింది. గతంలో కంటే ఈసారి పంచాయతీ రాజ్‌శాఖకు ఎక్కువ నిధులు కేటాయించారు. కేటాయింపులకి మాత్రమే బడ్జెట్‌లో నిధులు పెట్టి, వాటిని ఖర్చుపెట్టకపోతే ఎట్లా? ప్రజలకు హామీలిచ్చి పనులు పూర్తి చేయకపోతే ఎట్లా? ప్రజలకు ఏ ఆశ చూపించి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో, వాటిని నెరవేర్చకపోతే ప్రజలు నిరుత్సాహపడతారని తమరి ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌కి సంబంధించి కేంద్రప్రభుత్వం కోత విధిస్తుందనే ఉద్దేశ్యంతో, మన మంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని మండలాలకు ఈ పథకాన్ని వర్తింపచేసే విధంగా తీర్మానాన్ని ప్రతిపాదించగా, దానిని గౌరవ సభ్యులందరూ

ఏకీభవించారు, ఆ విషయం ఇంతవరకూ కార్యరూపం దాల్చలేదు. కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెట్‌లో, రెండు వందల మండలాలకు ఇస్తామని పేర్కొంది. మెదక్ జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతంలో 46 మండలాలకి గాను 8 మండలాకి ఇస్తామన్నారు. నేను మొట్టమొదటే వెనుకబడ్డాను. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకాన్ని అన్ని మండలాలకు వర్తింపచేసే విధంగా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాను. ఈ పథకానికి సంబంధించి సోషల్ ఆడిట్ జరిగింది. ఈ పథకానికి సంబంధించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఈరోజుకీ కూడా అసెట్స్ క్రియేట్ అవలేదు. మనం డబ్బు ఖర్చు పెడుతున్నాము. కూలీలకు కూలి దొరకాలి, అసెట్స్ క్రియేట్ అవ్వాలి. 1981లో ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనులు వేరుగా ఉండేవి. అప్పుడు ఆ పథకం ద్వారా స్కూల్ బిల్డింగ్స్, హాస్పిటల్స్, వెటర్నరీ హాస్పిటల్స్ కట్టడం జరిగింది. మెటీరియల్ కాంపొనెంట్‌తో అవన్నీ చేసి కూలీలకు కూలీ చెల్లించడం జరిగింది. ఇప్పుడు ఏ విధంగా ప్లాన్ చేసుకుంటున్నారో తెలియదు. దీనిపై సమీక్ష జరపాలి. పంచాయత్ రాజ్ మినిస్టర్ గారు దీనిపై శ్రద్ధ వహించాలి. రూరల్‌డెవలప్‌మెంట్ కమీషనర్, వారి సిబ్బందితో పెద్ద సమావేశం ఏర్పాటు చేసి, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌తో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది. ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని చాలా మంది అన్నారు. మంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. అయిదారు మాసాలు అయినప్పటికీ, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం వ్యవసాయానికి అనుసందానం చేయకపోతే ఏ మాత్రం ఉపయోగకరంగా ఉండదని తెలియజేస్తున్నాను. రైతులకు నష్టం జరుగుతుంది. కూలి పని చేయడానికి కూలి వాడు దొరకడం లేదు. కాబట్టి ఈ విషయమై సమీక్షించాలని కోరుతున్నాను. ఫీల్డ్ అసిస్టెంట్స్‌కి సంబంధించి జీతాలు తక్కువగా ఉన్నాయని మా సోదరుడు రవీంద్రకుమార్ అన్నారు. ఎంపిటీసి, జెడ్‌పీటీసి, సర్పంచుల జీతాలు పెంచారు. ఇది హర్షించదగిన విషయం. వారి బాధ్యతను కూడా పెంచాలి. ఈ విషయాన్ని నేను నిన్న మండల స్థాయి సమావేశంలో కూడా చెప్పాను. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేయాలి. ఫీల్డ్ అసిస్టెంట్స్‌కి సంబంధించి గౌరవ వేతనం పెంచినప్పటికీ, ఈ విషయమై ఒకసారి సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. ఇందులో చాలా లొసుగులున్నాయి. దీని వల్ల చాలా అక్రమాలు జరుగుతున్నాయని గతంలో చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను.

12.50 ప.మ. వాటర్ మేనేజ్‌మెంట్ కింద చాలా కార్యక్రమాలను మా ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. వాటిని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నది. కానీ ఇంకా చేయవలసింది చాలా ఉన్నది. ఎస్.సి, ఎస్.టిల భూములను గుర్తించి వారికి బ్లాక్‌లను అలాట్ చేసి పది ఎకరాల భూమికి ఒక బ్లాక్ చేసి బోర్‌వెల్ గానీ ఓపెన్ వెల్ గానీ వేసి పర్మినెంట్ సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ కల్గించాలనే ఉద్దేశంతో కేటాయింపులు బాగా ఉన్నప్పటికీ కిందిస్థాయిలో అమలుకావడం లేదు. కాబట్టి మెగా వాటర్‌షెడ్ కింద రూ.12,000లకు ఎకరం భూమి చొప్పున చదును చేయించి వ్యవసాయయోగ్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినందనీయమే అయినప్పటికీ దీని మీద పర్యవేక్షణ చాలా అవసరం, దీనిని ఉపయోగంలోకి తీసుకురావడానికి సంబంధిత కార్యక్రమం గురించి ఇంకా సమీక్షించాల్సిన అవసరమున్నది.

NREGSలో సోషల్ ఆడిట్ చేస్తున్నప్పటికి యాక్షన్ మాత్రం తీసుకోవడం లేదు. ఇందులో 25% డబ్బులు కూడా రికవరీ చేయడం లేదు కాబట్టి ఎవరికీ భయం లేకుండా పోతున్నందున రెవెన్యూ రికవరీ యాక్టును అమలుచేసి ఏ డబ్బు అయితే దుర్వినియోగం అయిందో దానిని వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభయహస్తం కింద సోషల్ సెక్యూరిటీ ఉండాలనే ఉద్దేశంతో ఎవరైతే మహిళలు గ్రూపులో ఉండి వారికి అరవై సంవత్సరాల వయసు వచ్చేవరకు కాంట్రిబ్యూషన్ ఇచ్చి అరవై సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలనే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేసింది, ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తునందుకు హర్షణీయమే. ఈ ప్రభుత్వం వృద్ధులకు ఇచ్చే ఆసరా పెన్షన్‌ను రూ.200 నుంచి రూ.1000, వికలాంగులకిచ్చే పెన్షన్‌ను రూ.1500కి పెంచారు. బీడీ కార్మికులకు కూడా పెన్షన్‌లు ఇస్తున్నారు కాబట్టి అభయహస్తంలో కూడా అరవై సంవత్సరాల వయసు దాటిన వారికి రూ.500కి బదులు రూ.1000 పెన్షన్ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతంలోని యువకులు ఈ ప్రభుత్వంపైన చాలా పద్ద ఆశలు పెట్టుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణలోని యువకులకు ఉద్యోగావకాశాలు వస్తాయనే ఆశతో ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలైనా ఇంకా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. యువకులందరికీ రాజీవ్ యువశక్తి పథకం ద్వారా ఎన్నో ట్రైనింగ్ సెంటర్లను పెట్టి ట్రైనింగ్ ఇప్పిస్తే ప్లేస్‌మెంట్లు లభిస్తాయని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

రాజీవ్ యువకిరణాలు గత ప్రభుత్వం అమలు చేసింది, ఈ ప్రభుత్వం కూడా దానిని కొనసాగిస్తున్నప్పటికీ దీనికి సరైన

కేటాయింపులు చేయలేదు కాబట్టి కేటాయింపులను రెట్టింపు చేసి యువకులకు ప్లేస్‌మెంట్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

స్త్రీనిధి మహిళలకు మహిళా సంఘాలు సగం, ప్రభుత్వం సగం డబ్బునిచ్చి అత్యవసర అవసరాలైన విద్య, వైద్యం వంటి వాటికి స్త్రీనిధి కింద బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నాయి. వాటిని ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరమున్నది.

ఆమ్ ఆద్మీ భీమా పథకం కింద వ్యవసాయ కూలీలు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసున్నవారు ఒక యజమాని ఇంట్లో చనిపోతే కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ యాభై శాతం పరిహారాన్ని ఎటువంటి ప్రీమియం వసూలు చేయకుండా వారికి ఆర్థిక సహాయం చేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నది. దీనిని గత ప్రభుత్వం అమలు చేయలేదు కాబట్టి ఈ ప్రభుత్వమైనా అమలు చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం ఆసరా పెన్షన్ కింద వృద్ధులకు రూ.1000 ఇస్తున్నందుకు చాలామందికి లబ్ధి చేకూరుతున్నది. ఇందులో కూడా కొంత మంది అనర్హులు లాభం పొందుతూ అర్హులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది భర్త ఉండి కూడా వితంతు పెన్షన్‌లను తీసుకుంటున్నారు. కాబట్టి దీని మీద సమీక్ష జరిపి, సోషల్ ఆడిట్ వంటివి జరిపితే ఈ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

గీత కార్మికులకు కూడా రూ.1000 పెన్షన్ ఇస్తున్నారు. గీత కార్మికులకు ఇప్పటికి కూడా లైసెన్సులు లభించడం లేదు. దీని గురించి సమీక్ష జరిపి వాస్తవమైన గీత కార్మికులకు లైసెన్సులు ఇవ్వాలి. కల్లు దుకాణాలను గత ప్రభుత్వం బ్యాన్ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది కాబట్టి దాని ద్వారా లాభమయ్యే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీద్వారా సూచిస్తున్నాను.

ఇందిర జలప్రభ పథకాన్ని గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వ కూడా చాలా ఛాలెంజ్‌గా తీసుకున్నది. కేటాయింపులు చేసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండటానికి కారణమేమిటంటే NREGS మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ల మధ్యన సమన్వయ లోపం ఉన్నది. NREGS బోర్లు వేస్తే వాటికి మోటర్లు లేవు. ఎస్.సి, ఎస్.టిలు భావిస్తున్నదేమిటంటే ఈ ప్రభుత్వంలో వారికి న్యాయం జరుగుతుంది కానీ రెండు శాఖల మధ్యలో సమన్వయ లోపం కారణంగా వెనుకకు పోతున్నది కాబట్టి ఆ రెండు శాఖలను సమన్వయపర్చి ఎస్.సి, ఎస్.టిలకు న్యాయం చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంకు నేను గతంలో స్వాగతం పలికాను, ఇప్పుడు కూడా పలుకుతున్నాను కానీ ఈ ప్రోగ్రాం ఇంకా టెండర్ల దశలోనే ఉన్నదని చెబుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా లేనందున గ్రౌండ్ వాటర్ బాగా తగ్గింది. మెదక్ జిల్లాలో అయితే అన్ని జిల్లాలకంటే కూడా ఎక్కువగా 18 మీటర్లు లోపలికి వాటర్ లెవల్ వెళ్లింది. ప్రభుత్వం గొప్పగా తలపెట్టిన వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంను త్వరితగతిన పూర్తి చేస్తే గ్రామాలలో కూడా నీటి సమస్యలు తొలగిపోతాయి. దీని కోసం గత సంవత్సరం రూ.2,000 కోట్లు, ఇప్పుడు కూడా రూ.4,000 కోట్లకు ప్రతిపాదించారు కాబట్టి వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంను వెంటనే పూర్తి చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

1.00 మ. Sri P. Kista Reddy: I would like draw the attention of the Panchayat Raj Minister. రూ.18కోట్లు ఒక ప్లాన్ కింద నా నియోజకవర్గానికి విడుదల చేశారు. గత సంవత్సరం కూడా కొనసాగించారు. పని జరుగుతోంది. ఈ సంవత్సరం 17.5 లక్షలు మాత్రమే దీనికి కేటాయించడం జరిగింది. దానికి సంబంధించిన పనులను జరిగే విధానాన్ని బట్టి రూ.5 కోట్ల వరకు విడుదల చేయవచ్చని ఉన్నది. గత సంవత్సరం రిప్లైలో మీరు ఈ విషయమై ఏ సమాచారాన్ని చెప్పలేదు. ప్రస్తుతం కూడా 17.5లక్షలు రూపాయలతో ఒకే హాబిటేషన్‌ను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. Kindly call for the report of the Engineer-in-Chief as to whether work is in progress or not - తెలుసుకొని ఎంత పని వస్తే అంత ఇవ్వమని చెబుతున్నాము. వాటర్ గ్రిడ్ కు అనుసంధానం చేయడం కోసం పైప్ లైన్ డిజైన్ ను కూడా మార్చడం జరిగింది. ఈ పనులు కూడా కొనసాగుతున్నాయి. ఈ పనులను పూర్తి చేసినట్లయితే 44 గ్రామాలకు త్రాగు నీటి సౌకర్యం కలుగుతుందనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను. ఏ సంస్థైన, ఏ వ్యక్తులైన, ఏ ప్రభుత్వమైన జవాబుదారి తనంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందనే విషయాన్ని నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. పంచాయతీరాజ్‌లోని సర్పంచ్‌లకు, MPTC, ZPTC లకు అందరికి కూడా గౌరవ వేతనం పెంచినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. అదే విధంగా వీరికి జవాబుదారి తనం పెంచే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వ లక్ష్యాలను సంపూర్ణం చేయడానికి మనం పనులను సమీక్షించవలసిన అవసరమున్నది. మనం ఇచ్చే డబ్బులు ఇస్తున్నాము. వారు

సంతోషంగా ఉంటున్నారు. వారు పనులు చేయకుండా, చేసిన పనులకు జవాబుదారి తనం లేకుండా ఉంటే, పంచాయితీ రాజ్ శాఖ అన్నిరకాలుగా జవాబుదారి తనం ఉండేలా చూస్తామని, జవాబుదారి తనం పెంచుతామని చెప్పారు. కానీ, ఆ విధంగా జరగకపోవడం వల్ల నాకు బాధ కలుగుతోంది. Accountability is most necessary for the success of any program. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు భవనాలను నిర్మించడానికి ఇచ్చే నిధులను క్యాన్సిల్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్మాణాల కోసం ప్రొవిజన్‌ను పెట్టుకోవడం జరిగింది. 1955 నుంచి గ్రామ పంచాయతి వ్యవస్థ ఉన్నది. కొన్ని గ్రామ పంచాయతీల్లో 30–40 సంవత్సరాల క్రితం నిర్మించిన పంచాయతి భవనాలు ప్రస్తుతం కూలిపోయే దశలో మరియు కొన్ని గ్రామాలకు గ్రామ పంచాయత్ భవనాలు కూడా లేనటువంటి పరిస్థితి ఉన్నది. కొన్నింటి నిర్మాణాలకు గత సంవత్సరం అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం ఈ నిర్మాణాల కొరకు టెండర్లను కూడాపిలవడం జరిగింది. గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1954–56 మధ్య కాలంలో పంచాయతీ సమితి ఉన్నప్పుడు నిర్మించినటువంటి పంచాయతి సమితి బిల్డింగ్‌లు కూలిపోవడం జరిగింది. అటువంటి భవనాల విషయమై మంత్రిగారిని కోరిన సందర్భంలో వాటిని మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. బడ్జెట్‌లో కేటాయించిన రూ.54 లక్షలు వీటికో కాదో అనే సమాచారం నాదగ్గర లేదు. ప్రభుత్వ ఆసెట్‌లు అయినా పంచాయతి భవనాలను నారాయణ్ ఖేడ్‌లోనే కాకుండా ఎక్కుడున్నప్పటికి కూడా వాడుకునే విధంగా బడ్జెట్‌ను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను చేస్తోంది. కార్యక్రమాలకు ప్రణాళికలు ఉన్నప్పటికీ కూడా వాటిని ఇంప్లిమెంట్ చేసే దిక్కు లేదు. మెదక్ జిల్లాలో 46 మండలాలకు 23 రెగ్యులర్ MDO లు ఉండగా మిగతా వారంతా కూడా ఇన్‌ఛార్జ్‌లే. ప్రొగ్రాములు చాలా అధికంగా ఉన్నాయి కానీ వాటిని ఇంప్లిమెంట్‌చేయడానికి అధికారులు ఒకరికొకరు దొరకరు. అడ్మినిస్ట్రేషన్ మంచిగా జరగాలని, ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలన్నా, ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నేరవేరాలంటే తప్పకుండా రెగ్యులర్ MDO లనుభర్తీ చేయవలసిన అవసరమున్నది. పెద్ద ఎత్తున మంచి నీటిని అందించడానికి వాటర్ గ్రిడ్ పథకాన్ని పెట్టడం జరిగింది. గతంలో మా ప్రభుత్వం చేయకున్నప్పటికి కూడా మీ ప్రభుత్వం పెద్ద ఎత్తున్న రోడ్లను వేసే కార్యక్రమాన్ని తీసుకున్నందుకు మీ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. కానీ, ఆ విషయాల్లో కూడా పర్యవేక్షణ లేకపోయినట్లయితే పనుల్లో నాణ్యత లేకుండా నాసిరకంగా తయారవుతాయని తెలియజేస్తున్నాను. రెండు మండలాలకు ఒక ఏ.ఈ., ఉన్నట్లయితే వాళ్లు రోడ్డు మీదకు వెళ్లరు పనుల నాణ్యతను పరిశీలించరు మరియు గుత్తేదారు చెప్పిందే వ్రాసుకోవడమవుతుంది. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం సుబ్బిరామి రెడ్డి అనే ఒక క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్‌ను నియమించుకొని ప్రతి రోడ్డును పరిశీలించడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున చేస్తున్నటువంటి మంచి కార్యక్రమంలో వచ్చే 5 సంవత్సరాల వరకు కూడా పనులను సరైన నాణ్యతతో చేశారని చెప్పుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(బెల్)

గత 15–20 సంవత్సరాలుగా నా నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎల్ అండ్ టి మరియు NAP వాటర్ వర్క్స్‌లో 40 మంది గత 15–20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. దానిలో కొంత మందికే స్కేల్ ఇవ్వడం జరిగింది మరియు మిగతా వారు లేబర్‌గా పనిచేయడం జరుగుతోంది. ఎవరికైతే సర్వీసు ఉన్నదో, క్వాలిఫైడ్ ఉన్నారో వారికి తప్పకుండా రెగ్యులరైజేషన్ చేస్తామనే ఆశను ప్రభుత్వం కల్పించడం జరిగింది. కానీ, ఆ దిశగా ప్రభుత్వం పోనందున గత 20 సంవత్సరాలు గా కొద్ది జీతంతో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం కొంత మంది పార్ట్ టైమ్ స్వీపర్లను రెగ్యులరైజ్ చేయడం మరియు స్కేలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వాళ్లను 4వ తరగతి ఉద్యోగులుగా నియామకం చేస్తామని ఇంతకు ముందు చెప్పడం జరిగింది . కావున, మిగిలిపోయిన వాళ్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం 2003లో డిఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి 6,000 మంది టీచర్లను కూడా సెలెక్ట్ చేయడం జరిగింది. అపాయింట్‌మెంట్ అయ్యేవరకు కూడా కాంట్రీబ్యూటరి పింఛన్ ఇవ్వడం జరుగుతోంది. ఏదైనా అపాయింట్‌మెంట్‌ను ఆ నోటిఫికేషన్‌లో ఉన్న విధంగానే పింఛను ఇవ్వాలి కానీ ఆవిధంగా చేయకుండా అపాయింట్‌మెంట్ అయ్యేటప్పుడు కాంట్రీబ్యూటరీ పెన్షన్‌ను కొనసాగించడం చాలా అన్యాయం మరియు దీని వల్ల ప్రభుత్వానికి కూడా నష్టం ఉన్నది. కావున, కాంట్రీబ్యూటరీ పెన్షన్ గా కాకుండా రెగ్యులర్ పెన్షన్ ఇచ్చే విధంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరువు విషయమై చాలా మంది సభ్యులు చెప్పడం

జరిగింది. 50శాతం కన్నా వర్షపాతం తక్కువగా ఉన్నదనే విషయాన్ని జిల్లా పరిషత్ సమావేశాల్లో కూడా నేను అనేకసార్లు చెప్పడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోవడం మరియు మరికొన్ని ప్రాంతాల్లో అసలు పంటలనే పెట్టకపోవడం జరిగింది. కరువు ప్రాంతాలను ప్రకటించాలని మరియు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వాలని మరియు యుద్ధప్రాతిపదికన త్రాగునీటి కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రబీ ప్లాన్‌ను కూడా ఏవిధంగా చేస్తే రైతులకు మంచి జరుగుతుందనే విషయాన్ని కూడా ఆలోచించుకొని చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

1.10 ము. పంచాయతి రాజ్‌లో BT రోడ్ల రెన్యువల్స్ తీసుకున్నాము. మిగిలినవి WBM రోడ్లను అప్‌గ్రెడేషన్ చేస్తామని గౌరవ మంత్రిగారు చెప్పారు. ఆ రోడ్లు ఇంకా కొన్ని మిగిలిపోయాయి. కంకర చాలక పూర్తి చేయని రోడ్లను, వెంటనే BT రెన్యువల్స్ చెయ్యాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాము. PMJSY క్రింద 500 జనాభాకు పైగా వున్న తాండాలకు అన్నింటికి DPRs తయారు చేస్తున్నామని చెప్పారు. ST లకు ప్రభుత్వం చాలా ఆశ కలిగించిది కాబట్టి, అత్యవసరంగా చేయవలసిన అవసరం వుంది. 12 శాతం రిజర్వేషన్ చేస్తామని, రోడ్లు వేస్తామని, గ్రామ పంచాయతీ చేస్తామని, తాండాలకు అన్ని చేస్తామని చెప్పింది. కాని, తాండాలకు పోడానికి రోడ్డు కూడా లేని పరిస్థితి వుంది కాబట్టి, ఈ సారి యుద్ధ ప్రాతిపదికన తాండాలకు మెటల్ మరియు BT రోడ్లు వేయడానికి ప్రయత్నం చేయాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను. ప్రభుత్వాని ఎంత బాగా నడిపినప్పటికీ, చెప్పిన తరువాత అమలు చేయకపోతే ప్రజలు ఎదురు తిరుగుతారు. గతంలో చేసిన దానిని స్వాగతించాము, హర్షించాము. 'నవంబర్' బడ్జెట్ పాస్ అయింది. ఇప్పుడు మార్చ్‌కి వచ్చాము. ఇప్పుడు బడ్జెట్ కేటాయించారు. కేటాయించిన దానిని ఏ విధంగా సమకూర్చుకుంటారో చెప్పవలసిన అవసరం వుంది. చెప్పిన మాటకు కట్టుబడి ఏ పని అయినా చేస్తే బాగుంటుందని చెప్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : గౌరవ సభ్యులు వెంకట్ రెడ్డి రాంరెడ్డి గారు.

శ్రీ రాంరెడ్డి వెంకట్ రెడ్డి : అధ్యక్షా, ధన్యవాదాలు, బడ్జెట్‌లో డబ్బులు కావాలంటే ప్రధానంగా రెవెన్యూ రిజిస్ట్రేషన్స్, ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్, కమర్షియల్ ట్యాక్సెస్. దానితోబాటు ట్రాన్స్‌పోర్ట్ వివిధ రకాలుగా బడ్జెట్‌లో ప్రవేశ పెట్టుకుని డబ్బులు తీసుకోవాల్సిన బాధ్యత మనకు వుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడే మా పెద్దలు చెప్పినట్లు ప్రభుత్వం కొన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పంచాయతీ రాజ్ మంత్రిగారు దయ చేసి ఒక్క మాట వినండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో లోటు ఎక్కువగా కనిపిస్తోంది. దానికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించకపోతే అప్పులు ఎలా తీర్చుకోవాలో తెలియని పరిస్థితి కనిపిస్తుందన్నది మనకు తెలియనిది కాదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూముల అమ్మకమే ధ్యేయంగా పెట్టుకుని రెవెన్యూ అధికారుల మీద ఒత్తిడి తీసుకుని వస్తుంది. భూముల విషయంలో రెవెన్యూ అధికారులు కూడా ప్రభుత్వ పాలకుల మాటలు విని, వారి అభిప్రాయాలు తెలుసుకుని ప్రవర్తిస్తున్నారు. ఈ మధ్య కాలంలో గౌరవ పంచాయతి రాజ్ శాఖ మంత్రి గారు మా జిల్లాకు వచ్చారు. ప్రధానంగా వాటర్ గ్రిడ్‌కి సంబంధించి బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది చాలా సంతోషం. మా గౌరవ మంత్రి గారు కూడా ప్రక్కనే వున్నారు. ఖమ్మం జిల్లాలో 10 నియోజక వర్గాలు వున్నాయి. ఆ 10 నియోజక వర్గాల్లోను ఇప్పటికే కొన్ని స్కీమ్స్ ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రధానంగా పాలేరు, వైరా రిజర్వాయర్‌లు వున్నాయి. దీనిని గురించి ఇంతకు ముందు కూడా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. SRSP నుండి నీరు పాలేరులోకి తీసుకురాగలిగితే దానిలో కొంత ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించి కొంత ఇబ్బంది వుంది. ఇది ఒక్క ఖమ్మం జిల్లానే కాదు, అటు నల్గొండ, సూర్యాపేట, తుమ్మిగుట్టి, డోర్నకల్ నియోజక వర్గంలో డోర్నకల్, మహబూబా బాద్ నుండి తీసుకుపోడానికి ఆస్కారం వుంటుంది. వీటిలో ప్రధానంగా ఖమ్మం జిల్లా విషయానికి వచ్చినప్పుడు, పాలేరుకు సబ్సిట్యూట్‌గా సత్తుపల్లి, ఖమ్మం జిల్లాలకు ఇచ్చే అవకాశం వుంటుంది. ఇక మిగిలేది కొత్తగూడెం,పినపాక, భద్రాచలం, ఇల్లందు. కొత్తగూడెం విషయానికి వస్తే గోదావరి నుండి క్రిందిటి సారి నీరు తీసుకరావడం జరిగింది. పాలేరు నుండి కొత్తగూడెం ప్రాంతానికి తీసుకుపోతూ, క్రిందటి సారి పినపాక ప్రాంతానికి తీసుకుపోవడం జరిగింది. వైరా నియోజక వర్గంలో ఇప్పటికే వుంది. SRSP లో ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ వుంది కాబట్టి, దయ చేసి నీరు తీసుకురాగలిగితే బాగుంటుంది. ఖచ్చితంగా ఖమ్మం జిల్లాలో ఈ 10 నియోజకవర్గాల్లో నీరు ఇవ్వడానికి ఆస్కారం వుందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఈనాడు అనుకున్నంత డబ్బు మన దగ్గర లేదు. మరి ముఖ్య మంత్రిగార్కి కాబినెట్ మంత్రులు ఏమి చెప్పారో నాకు తెలియదు గాని, సెక్రటేరియట్‌ను తీసుకెళ్లి టి.బి. ఆసుపత్రి వద్ద పెడతారని విన్నాము, పేపర్లలో కూడా చూశాము. సెక్రటేరియట్ ఈనాడు కట్టింది

కాదు. అన్ని వసతులతోను, అన్ని హంగులతోను హైదరాబాద్ సిటికి సెంటర్‌లో వుంది. టి.బి. ఆసుపత్రి 20 నుండి 30 కిలో మీటర్ల దూరంలో వుంది. దానికి కూడా కోట్లాది రూపాయల డబ్బులు కావాలి. ఆంధ్ర పాలకులు ఎలాగైనా వెళ్లిపోతారు. సందర్భం కాకపోయినా చెప్పాలనుకునేది ఏమంటే, ఆంధ్ర వాళ్లు అడ్డగోలుగా రూ.32,000 కోట్లు కావాలని అంటున్నారు. ఈ రూ.32,000 కోట్లు రైతుల దగ్గర తీసుకుంటున్నారు. వారు ఎప్పటికైనా వెళ్లిపోక తప్పదు. కాబట్టి సెక్రటేరియట్‌ను ఇక్కడే వుంచుకుని రి–మోడల్ చేసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా టి.బి. ఆసుపత్రిని పెద్ద ఆసుపత్రిగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన 2 నెలలకే 119 మంది MLA లకు క్యాంప్ ఆఫీస్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆఘమేఘాల మీద ఆయా ప్రాంతపు జిల్లా కలెక్టర్లు స్థలం చూసి, MLA లను సంప్రతించారు కాని, ప్రభుత్వానికి ఏమి నివేదిక పంపించారనే విషయం తెలియదు. ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో MLA లకు క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాబట్టి, తప్పకుండా ఆచరణలో పెట్టమని కోరుతున్నాను. సెక్రటేరియట్ ఒకటే కాకుండా దాదాపు 60–70 సంవత్సరాల క్రితం కట్టిన, అతి పురాతనమైన MRO, MD, RD ఆఫీసులన్ని ప్రస్తుతం వున్న స్థలంలో గాని లేదా కలెక్టరేట్‌కి దగ్గరలోనైనా వుండే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. హరిజనులందరికి 3 ఎకరాల భూమి ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. 3 ఎకరాలు ఎప్పటికల్లా ఇవ్వగలుగుతారు? దీనికి సంబంధించి టైంబౌండ్ ప్రోగ్రామ్ ఏమైనా వుందా? శ్రీమతి ఇందిరాగాంధి గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు భూసంస్కరణ చేసిన తరువాత 54 ఎకరాల భూమి ఉన్న రైతులు పెద్ద రైతులుగా వుండేవారు. కాని ఇప్పుడు వాళ్లు కూడా చిన్న రైతులయ్యారు. ప్రస్తుత కాలంలో రూ.1000 కోట్లు బడ్జెట్ లో పెట్టుకోవడం జరిగింది. కాని, శ్రీమతి ఇందిరాగాంధి గారు ఆనాటి కాలంలోనే రూ.1000 కోట్లు ఇవ్వడం జరిగింది. అందులో ప్రత్యేకంగా గిరిజనుల ప్రాతంలో గిరిజనులకు, హరిజనుల ప్రాంతంలో హరిజనుల ప్రాజెక్టులను కొనసాగించమని చెప్పారు. గత ప్రభుత్వంలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, పోడు భూములకు సంబంధించి అనాది నుండి పోడు భూములు ఎవరు సాగు చేస్తున్నారో వారందరికి పట్టాలిచ్చే కార్యక్రమం చేపట్టారు. పోడు వ్యవసాయం చేసేవారు ఇంకా వున్నారు కాబట్టి, IT ల ద్వారా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తమరి ద్వారా కోరుకుంటున్నాను. అంతే కాకుండా వారందర్ని ఆదుకోవలసిన బాధ్యత అటవీశాఖ మంత్రిగారి మీద వుంది.

1.20 ప.మ. అధ్యక్షా, అడవులు లేకుంటే వర్షాలు పడవు. ప్రభుత్వానికి అడవులను కాపాడవల్సిన అవసరం ఉన్నది. ఈ మధ్యలో పేపర్‌లో చూస్తున్నాం. అడవులలో కూడా చెట్లను పెంచాలనే కార్యక్రమాన్ని చేపడుతున్నారని, వీటితోపాటు అనాది కాలం నుంచి వందల సంవత్సరాల నుంచి దేవాలయ భూములు ఉన్నాయి. వీరే కొద్ది మొత్తంలో శిస్తు కట్టుకుంటున్నారు. శిస్తు సరిగా కట్టనందున దేవాలయాల్లో ధూపదీప నైవేద్యం ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ దేవాలయ భూములలో నాకు తెలిసినంత వరకు ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు ఉన్నారు. కాబట్టి, ఈ భూములకు పట్టాలు కేటాయిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మనవి చేస్తున్నాను. గ్రామాల్లోని అనేకమంది రైతులు తమ ప్రాంతంలో ఉన్న సమస్యలు పోవాలని, ఆ ప్రాంతంలో సబ్‌స్టేషన్స్ నిమిత్తం భూములు ఇచ్చారు. కానీ, ఆ సబ్‌స్టేషన్‌ల్లో మా పిల్లలకు ఆపరేటర్ ఉద్యోగాలివ్వాలని ఒక కండీషన్‌ను పెట్టారు. ఆనాడు కరెంట్ సబ్‌స్టేషన్ నిమిత్తం ఎవరైతే భూమి ఇచ్చారో వారికి ఆనాడు ఆపరేటర్ ఉద్యోగాలిచ్చారు. కానీ, ఇప్పుడు వాటిని ఆపేశారు. ప్రభుత్వం ఈ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎవరైతే సబ్ స్టేషన్ నిమిత్తం భూములిచ్చారో ఆ పేదలందరికీ ఆపరేటర్ ఉద్యోగాలివ్వాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రాజెక్టుల, కాల్వల కింద ల్యాండ్ అక్విజిషన్ కేసులు చాలా ఉన్నాయి. ఆనాటి నుండి నేటి వరకు వీటికి సంబంధించిన అధికారులు లేరు. ప్రతి డివిజన్‌లో ల్యాండ్ అక్విజిషన్ అధికారి లేరు. ల్యాండ్ అక్విజిషన్ విషయంలో డబ్బులు ఇవ్వనిదే రైతులు భూములు ఇవ్వరు. ఈ విషయం ప్రధానమైనది. కావున, దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ కింద చాలా పనులు జరిగాయి. కానీ, ల్యాండ్ అక్విజిషన్ డబ్బులు ఇవ్వని కారణం వల్లనే, కొంత పని జరిగినా, పనులు ఆగిపోయాయి. దీనిని సరిచేయాలని ఇరిగేషన్ శాఖమంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికీ కొంత మంది రైతుల వద్ద శిఖం భూముల పట్టాలున్నాయి. కానీ, కొద్దిమంది అబ్జెక్షన్ పెడుతున్నారు. కనుక సంబంధిత మంత్రిగారు వీరికేమైనా నష్టపరిహారం ఇప్పిస్తారా నష్ట పరిహారం ఇప్పిస్తే రైతులకు మేలు జరుగుతుంది. 'మిషన్ కాకతీయ' విషయాన్ని నేను పర్సనల్‌గా చూస్తున్నాను. చెరువుల్లో ఏదైతే పూడు తీస్తున్నారో వాటితోపాటు దాంట్లో ఉన్న మట్టిగడ్డలను తీస్తే నీళ్లు రావడానికి, గ్రౌండ్‌వాటర్ లెవెల్ పెరగడానికి అవకాశం ఉంది. ఆ మట్టిని పొలాల్లో గట్లకు వినియోగిస్తే బాగుంటుంది. కాని ఆ విధంగా చేయట్లేదు. కనుక

దీనికి సంబంధించిన మంత్రి గారు ఆ విధంగా చేయాలని ఆదేశాలివ్వాలని చెప్పి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన ముందు ముఖ్యమంత్రిగారు రామోజీఫిల్మ్ సిటీలో లక్ష నాగళ్లు పెట్టి దున్నిస్తామని చెప్పారు.

(అంతరాయం)

ఇది రెవెన్యూశాఖకి సంబంధించింది, కనుక చెబుతున్నాను. ఒక్క నిమిషం ఆగండి.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు బడ్జెట్‌తో సంబంధంలేని అంశాలు మాట్లాడుతున్నారు, చెప్పారు. అంతా ఓ.కే. మంత్రిగారికి ఒక విజ్ఞప్తి. వారు పెద్దవారు, సీనియర్ శాసనసభ్యులు, మంత్రిగా కూడా పనిచేశారు. ముఖ్యమంత్రిగారు ఆ మాట అన్నట్టుగా ఏమైనా అధారం ఉంటే తమరికి సమర్పించవలసిందిగా కోరుతున్నాను. కానీ, ఇలా అనని మాటలు లేదా పత్రికలలో ఎవరో వ్రాసిన మాటలను ముఖ్యమంత్రిగారికి ఆపాదిస్తూ, వారు సభలో లేని సమయంలో ఈ విధంగా మాట్లాడటం భావ్యం కాదు. వారు సీనియర్ సభ్యులు సాంప్రదాయాలు తెలిసినవారు, బడ్జెట్‌పై, పద్దుల మీద మాట్లాడేటప్పుడు ఏమి మాట్లాడాలో వారికి తెలుసు, కానీ, ముఖ్యమంత్రిగారు అనని మాటలను వారిపై ఆపాదిస్తూ మాట్లాడటం సబబు కాదు, వారి గౌరవానికి కూడా మంచిది కాదు. వారి వద్ద ఏమైనా ఆధారాలుంటే సభకు సమర్పించాలని కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారంటే గౌరవం ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం రాకముందు అన్న మాట లివి. మిషన్ కాకతీయ మంచి ప్రోగ్రామ్. కానీ ఇప్పటి వరకు శిఖం భూముల పట్టాదారులున్నారు. పట్టాదారులకు కంపెన్సేషన్ వస్తుందా, రాదా తెలియచేయాలని కోరుతున్నాను. అలాగే మీరు కూడా రైతు కాబట్టి చెరువులో ఏదైతే నల్లమట్టి ఉందో దానిని తొలగించి పొలాలకు తీసుకెళ్లాలని, ఇలాచేస్తే 1-2 అడుగుల మేర భూగర్భ జలాల స్థాయి పెరిగేందుకు అవకాశం ఉంటుంది. మట్టిగడ్డలను పొలం కట్టకుపోస్తే బాగుంటుందని, మీ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. దీనితోపాటు ఇప్పటికైనా మంత్రులు ఒకసారి సెక్రటేరియట్ విషయం ఆలోచించుకోవాలి. టి.బి. ఆసుపత్రి అక్కడ బాగానే ఉంది. దానిని ఇంకా మంచిగా చేయాలనీ కోరుతున్నాను. ఎప్పటికైనా ఆంధ్రా పాలకులు వెళ్లిపోతారు, వారు మళ్లీ కొత్త భవనాలు కట్టుకుంటారు. కనుక సెక్రటేరియట్ ఈ ప్రాంతంలోనే ఉండాలని మీ ద్వారా మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మూడు పద్దుల మీద మాట్లాడాలని ఈ రోజు సమయం కేటాయించుకున్నాం. కాంగ్రెస్‌పార్టీ సభ్యులు దీనిమీద మాట్లాడాలని నిర్దేశించను, నాకు ఆ అధికారం కూడా లేదు. గౌరవసభ్యులకు సూచన మాత్రం ఏమిటంటే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతిరాజ్, ఇరిగేషన్, ఎనర్జీలపై మొన్నటి నుంచి చర్చ కొనసాగుతోంది. ఇప్పటికే ఐదుగురు సభ్యులు ఇదే విషయాలపై కాంగ్రెస్‌పార్టీ తరపున మాట్లాడారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఈ రోజు రెవెన్యూ గురించి మాట్లాడారు.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, రెవెన్యూతోపాటు కమ్యర్షియల్ ట్యాక్సెస్, అగ్రికల్చర్, ఎనిమల్ హస్బెండరీస్, ఫిషరీస్, ఎడ్యుకేషన్. శుక్రవారము మాట్లాడుకున్నప్పుడు, అన్ని పక్షాలు ఒక అండర్‌స్టాండింగ్‌కి వచ్చాము అదేమిటంటే, శుక్రవారము, శనివారము భోజనానంతరం సభని వాయిదా వేయమని, సోమవారం పెండింగ్ పూర్తిచేయాలని, నిర్ణయించుకోవడం జరిగింది. నా సూచన ఏమంటే దయచేసి ఎడ్యుకేషన్, రెవెన్యూతోపాటు, ఇరిగేషన్ అన్నీ విషయాలను కలిపి మాట్లాడితే ఈ రోజు ఎజెండాను పూర్తి చేసుకోవల్సిన అవసరం ఉంది. మంత్రులందరం సభలో ఉన్నాం. కాంగ్రెస్‌పార్టీ తరపున ఆరవ స్పీకరు మాట్లాడ్డానికి సిద్ధంగా ఉన్నారు. వారు మాట్లాడాలనే మేము కోరుకుంటున్నాము. కానీ, అన్ని సబ్జెక్టులు కలిపి మాట్లాడాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏమి చెబుతున్నారంటే మొన్న అనుకున్నట్టుగా, ఈ రోజు ఇంట్రడ్యూస్ చేసినటువంటి పుస్తకాలు ఏవైతే పెట్టారో, అవి రేపటికి చర్చకు వస్తాయి. ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ అనుబంధ పద్దులు ఏవైతే ఉన్నాయో, వాటిపై చర్చకు రేపు అవకాశం ఇవ్వండి. ఈ రోజు మాత్రం గౌరవనీయులు హరీష్‌రావు గారు చెప్పినట్లుగా రెవెన్యూ వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పద్దులు, ఇరిగేషన్, ఎనర్జీ, మిగిలిన పద్దులన్నీ మనకు క్యారీఫార్వర్డ్ అవుతున్నాయి. ఇవన్నీ కావాలంటే ఈ రోజు పూర్తి చేసుకుందాం. ఎడుకేషన్‌పై మాట్లాడే అవకాశం మాత్రం రేపటికి ఇవ్వాలని కోరుతున్నాను. నేను వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పద్దుల వరకే పరిమితమౌతాను. అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినటువంటి రాష్ట్రం. ఈ రాష్ట్రంలో మనం నిన్న, మొన్న జరిగినటువంటి సభల్లో కూడా మాట్లాడుకున్నాం. 35శాతం జనాభా పట్టణాలకు చేరుతూ ఉంది.

దాదాపుగా 65 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఈ 65శాతం జనాభా వ్యవసాయంపై ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఆధారపడుతున్నది. కుక ఎక్కువ శాతం జనాభాకు వృత్తి అయిన వ్యవసాయం పూర్తిగా నిరాదరణకు గురవుతున్నదనేది మా అందరికి ఉన్న బాధ. 2014–15 బడ్జెట్ పుస్తకంలో ప్రభుత్వం తరపున వ్రాసిననటువంటి ఒక పేరా నేను చదివి వినిపిస్తాను. తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.

1.30 ప.మ. కొత్తగా సాగునీటి వ్యవస్థ కల్పించకపోవడం వల్ల, ఉన్న వ్యవస్థ నాశనం చేయడం వల్ల ఎక్కువ శాతం వ్యవసాయం, భూగర్భ జలాల ఆధారంగానే సాగుతుంది. వర్షాభావ పరిస్థితులు, వరుస కరువులతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. రైతు తన పెట్టుబడిలో ఎక్కువ శాతం నీటికోసమే ఖర్చు పెట్టవలసి వస్తున్నది. ఆర్థిక వనరులు అందుబాటులో లేకపోవడం వల్ల, పెరిగి పోతున్న పెట్టుబడులలో తక్కువ ఉత్పత్తి రావడం మొదలైన కారణాల వల్ల వ్యవసాయం చాలా సంక్షోభంలో కూరుకుపోయింది. 1990 తరువాత పరిస్థితి మరింత దిగజారింది. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం బాగా తగ్గింది. రైతుల రుణాలు తిరిగి చెల్లించడం చాలా కష్టమై పోయింది. వాతావరణ పరిస్థితులలో చీడ పీడలు పంటలకు వివిధ రకాల రోగాలు సోకడం తదితర కారణాల వల్ల వ్యవసాయం నరకప్రాయంగా మారింది. చాలామంది రైతులు ఈ కారణాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరిగిన ప్రాంతంగా నిన్నటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగిల్చింది. అప్పుల ఊబి నుండి రైతులు బయటపడకపోతే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని మేము భావిస్తున్నాము. అందుకనే రైతులకు ఉన్న రుణం తీరకుండా మరల వారికి ఎక్కడా కొత్త రుణం పుట్టదు. అందుకనే మ్యానిఫెస్టోలో కేవలం పంట రుణం రూ.1 లక్ష వరకు మాఫీ చేస్తామని తమ ప్రభుత్వం ప్రకటించిందనేటువంటి మాట 2014–15 బడ్జెట్ పుస్తకంలో చెప్పిన విషయం అధ్యక్షా. అదే మాదిరిగా 2015–16 బడ్జెట్ పుస్తకంలో కూడా చూస్తే మనం వ్యవసాయం గురించి ఒక్క పేరా చదివి వినిపిస్తాను.

జనాభాలో సగ భాగం మందికి వ్యవసాయమే జీవనాధారం . వ్యవసాయం దాని అనుభంద రంగాల ఆదాయాలు 2014–15 రాష్ట్ర స్థూల ఉత్పత్తి జిఎస్‌డిపిలో 18 శాతం మాత్రమే. తెలంగాణలో వ్యవసాయం చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం . వ్యయం ఎక్కువ, ఆదాయం తక్కువ . దీనివల్ల వ్యవసాయ రంగం పెట్టుబడులను ఆకర్షించలేకపోతుంది. వర్షపాతంలో అనిశ్చితి భూగర్భ జలాల తరుగుదల నీటిపారుదల సౌకర్యాల లేమి ప్రతికూల వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగాన్ని ఎదగకుండా చేస్తున్న అంశాలు. ఈ పరిస్థితులు మార్చాలని మా ప్రభుత్వం నిశ్చయించింది. యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకుంటున్నది. తక్షణం ఉపశమనానికై రైతుల బ్యాంకు రుణాల మాఫీ కోసం రూ.4250కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందనే మాట ఈ సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయం గురించి మాట్లాడినటువంటి మొదటి పేరా అని నేను మీతో మనవి చేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయం చాలా సంక్షోభంలో ఉందనే మాట ప్రభుత్వం ఒప్పుకుంటుంది. రైతులకు వ్యవసాయం ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదనేటువంటి మాట కూడా ప్రభుత్వం తప్పకుండా ఒప్పుకుంటుంది. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని కేవలం ఒక సర్వ రోగ నివారిణిగా ప్యానేషియాగా కేవలం రూ.4250ల రుణ మాఫీ ప్రతి సంవత్సరం కేటాయిస్తే సరిపోతుందనుకుంటే మాత్రం ఇది సరైన చర్య కాదనేటువంటి మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా మనం పోయిన సంవత్సరం బడ్జెట్‌లో మీరు చెప్పారు. ఈ రోజు వ్యవసాయం చాలా ఇబ్బందులలో కూరుకొని పోవడానికి తెలంగాణ ప్రాంతంలో నీటి సౌకర్యం సరిగా లేకపోవడమే ప్రధాన కారణం అనే మాట కూడా మీతో మనవి చేస్తున్నాను. ఈ రోజు కోస్తాంధ్ర ప్రాంతం తెలంగాణ ప్రాంతంకన్నా ఎక్కువగా అభివృద్ధి చెందడానికి వాళ్లకు 150 సంవత్సరాల క్రితమే నీటిపారుదల సౌకర్యం రావడం వల్లనే వారు చాలా ముందున్నారనే మాట మీతో మనవి చేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలో కూడా నీటిపారుదల సౌకర్యం ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా మనం ఈ రోజు చేయవలసిన అవసరం ఉందనే మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను.

ఆగస్టు 19వ తేది నాడు జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో మనం సేకరించిన ఆధారాల ప్రకారంగా తెలంగాణ ప్రాంతంలో బోరు బావుల క్రింద 41 శాతం భూభాగం ఈ రోజు సాగవుతుంది. అదే మాదిరిగా బావుల క్రింద ఓపెన్ వెల్స్ క్రింద 23 శాతం వ్యవసాయానికి అనుకూలంగా ఉండే పొలం సాగవుతుంది. చెరువుల క్రింద 20 శాతం పొలం సాగవుతుంది. కాలువల క్రింద కేవలం 13 శాతమే కాలువల ద్వారా నీటిపారుదల సౌకర్యం ఉందనే మాట కూడా తెలియ చేస్తున్నాను. అదేవిధంగా పోయినసారి బడ్జెట్‌లో కూడా మీరొక మాట చెప్పారు. ముఖ్యంగా నిర్మాణాలలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంగా పూర్తి చేయడం జరుగుతుంది. ముఖ్యంగా కరువు పీడిత మహబూబ్ నగర్ జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల

ప్రాజెక్టులను కల్వకుర్తి, కోయిలసాగర్ , నెట్టెంపాడు, భీమాలను ఆఫుమేఫూల మీద ఈ సంవత్సరమే పూర్తి చేసి 297550 ఎకరాలకు అదనంగా సాగునీరివ్వడం జరుగుతుంది. మొత్తం నీటిపారుదల రంగానికి రూ.6800కోట్లు మాత్రమే ప్రతిపాదించడమైంది. 2014–15 బడ్జెట్‌లో పొందుపరచడం జరిగిందనే మాట కూడా నేను తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ నాలుగు ప్రాజెక్టులకు సంబంధించి స్పష్టంగా బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా అభివృద్ధి కనపడడం లేదు. దాదాపుగా కల్వకుర్తి ప్రాజెక్టుకు పోయినసారి బడ్జెట్‌లో రూ.125 కోట్లు కేటాయిస్తే రూ.59.1 కోట్లు ఖర్చయినట్లు చూపిస్తున్నారు. భీమా ప్రాజెక్టుకు రూ.85 కోట్లు కేటాయిస్తే రూ.28.49 కోట్లు ఖర్చు అయినట్లు చూపిస్తున్నారు. నెట్టెంపాడు ప్రాజెక్టుకు రూ. 80 కోట్లు కేటాయిస్తే రూ.58 కోట్లు, కోయిలసాగర్ ప్రాజెక్టుకు రూ.25 కోట్లు కేటాయిస్తే రూ.5.834 కోట్లు ఖర్చు అయినట్లు ఇందులో చూపించడం జరిగింది. తెలంగాణలో ఉండేటువంటి బాగా వెనుకబడిన జిల్లా నీటిపారుదల సౌకర్యం చాలా తక్కువగా ఉండే జిల్లా మహబూబ్‌నగర్ అనే మాట గుర్తు చేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నాలుగు ప్రాజెక్టులు మొదలు పెట్టడం జరిగింది. రూ.7500కోట్లు అవసరమనే ప్రాజెక్టులు దాదాపుగా రూ.7000కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకొక రూ.1000 కోట్లు ఖర్చు పెట్టి వాటిని పూర్తి చేస్తే 8 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంటుంది. మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. దయచేసి బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం పొందుపరచిన విధంగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేయండి. కేవలం మహబూబ్‌నగర్ జిల్లానే కాదు తెలంగాణలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి మన మొట్టమొదటి ప్రాధాన్యత ఈ సాగునీటిపైన ఉండాలనేటువంటి మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

13 శాతం కాలువల క్రింద వ్యవసాయానికి అనుకూలంగా ఉండే పొలం సాగవుతుందో అది దాదాపుగా ఈ రోజు ఆంధ్ర ప్రాంతం మాదిరిగా కనీసం 60 శాతానికి పెరగాలి. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితాయనే మాట పాలమూరు ఎత్తి పోతల పథకం, నక్కలగండి, కొత్త ప్రాజెక్టులు ఏవైనా తీసుకోండి అభ్యంతరం లేదు. కాని పాత ప్రాజెక్టులపై 90 శాతం ఖర్చు పెట్టాము. కాబట్టి వాటిని పూర్తి చేస్తే బాగుంటుంది. వ్యవసాయం ఎంత ప్రాధాన్యతతో కూడుకున్న అంశమంటే, there is no culture without agriculture అనే మాట మన పెద్దలు చెప్పారు. Daniel Webster, a philosopher said that when tillage begins other arts follow. The farmers are the founders of human civilization. గ్రామాలు ఏర్పడ్డా, పట్టణాలు ఏర్పడ్డా, సిటీస్ ఏర్పడ్డా, మహా నగరాలు ఏర్పడ్డా ఈ వ్యవసాయం ద్వారా జరిగినటువంటివని, దాని వల్లనే ఈ నాగరికత చూస్తున్నామనే మాట కూడా మనవి చేస్తున్నాను.

వ్యవసాయం తరువాతనే మనకు పరిశ్రమలు వచ్చాయి. వ్యవసాయం తరువాతనే సర్వీసు రంగం వచ్చిందనే మాట తెలియ చేస్తున్నాను. వ్యవసాయాన్ని విస్మరించవద్దు. దానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఏ దేశంలో ఎద్దు ఏడుస్తుందో అక్కడ వ్యవసాయం బాగుండదు. రైతు ఏడ్చిన దేశం బాగుపడదని మన పెద్దలు పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం వ్యవసాయం అభివృద్ధి గురించి ఎన్నో పనులు చేయడం జరిగింది. మనం 2012–13 సంవత్సరానికి కృషి కర్మన్ అనే అవార్డు మన రాష్ట్రానికి రావడం జరిగింది. మనకు ముతక ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఈ దేశంలోనే అగ్రగామిగా ఎంపికైంది. నా బాధ ఏమిటంటే పోయిన సంవత్సరం బడ్జెట్, ఈ సంవత్సరం బడ్జెట్ ఒక పక్కన మన బడ్జెట్ ప్రసంగాలలో మన ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రసంగాలలో వ్యవసాయానికి చాలా కష్టాలలో ఉంది, రైతు కష్టాలలో ఉన్నాడనే మాట మనం చెబుతున్నాము. కాని పోయిన సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కేటాయింపులు, ఈ సంవత్సరం ఇచ్చిన కేటాయింపులు పెరగాలి. కాని పోయిన సంవత్సరం మనం ప్లాన్‌క్రింద రూ.5400 నాన్‌ప్లాన్ క్రింద 5449.46 కోట్ల ఇస్తే ఈ సంవత్సరం నాన్ ప్లాన్ క్రింద రూ.5856.31 మాత్రమే కేటాయించారు. నాన్‌ప్లాన్ పెరిగితే రైతుకు కాని వ్యవసాయ రంగానికి కాని ఉపయోగపడేది కాదని మీతో మనవి చేస్తున్నాను.

1.40 ప.మ. అధ్యక్షా, అదే విధంగా ప్లాన్ బడ్జెట్‌కి సంబంధించి పోయిన సంవత్సరం రూ.3061.71 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.2575.97 కోట్లు కేటాయించారు. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెట్ తగ్గిందని మనవిచేస్తున్నాను. పర్సెంటేజ్ ప్రకారం చూస్తే, పోయిన సంవత్సరం ప్లాన్ బడ్జెట్ 6.29 శాతం ఉంటే, ఈ సంవత్సరం 4.92 శాతం ఉంది. ఓవరాల్‌గా, ప్లాన్ మరియు నాన్ ప్లాన్ బడ్జెట్‌కి సంబంధించి, పోయిన సంవత్సరం 10.45 శాతం ఉంటే, ఈ సంవత్సరం 7.29 శాతానికి ఉంది. వ్యవసాయానికి సంబంధించి బడ్జెట్‌ని పెంచితేనే వ్యవసాయ రంగం బాగుపడుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయ

శాఖా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. వర్షం పైన, ప్రకృతి పైన ఆధారపడి రైతు వ్యవసాయం చేస్తున్నాడు. అలాంటి రైతుకు ప్రభుత్వం అండగా నిలబడకపోతే, రైతు వ్యవసాయం చేయడం కష్టం అవుతుందని మనవి చేస్తున్నాను. గ్రోత్ రేట్‌ను ఒకసారి చూడండి. 2004లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2005-2006 సంవత్సరంలో 15.9 శాతం గ్రోత్‌రేట్ ఉంది. వ్యవసాయంలో గ్రోత్‌రేట్ నాలుగు శాతం పైబడి ఉంటేనే, 15.9 శాతం గ్రోత్ రేట్‌ను మనం రికార్డ్ చేయగలుగుతాము. 2006-07లో 17.7 శాతం, 2007-08లో 10.6 శాతం, 2008-09లో 13.4 శాతం, 2009-10లో 1.1 శాతం, 2010-11లో 18 శాతం, 2011-12లో 8.7 శాతం, 2012-13లో 4.1 శాతం, 2013-14లో 4.8 శాతం, గత సంవత్సరం అంటే 2014-15లో 5.3 శాతం గ్రోత్‌రేట్ ఉందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించి గ్రోత్ రేట్ మైనస్‌లో ఉంది. పోయిన సంవత్సరం వ్యవసాయానికి సంబంధించి -10.3 శాతం గ్రోత్ రేట్‌ని మనం చూశాము. సర్వీస్ సెక్టార్‌లో 9.7 శాతం, ఇండస్ట్రీస్‌కి సంబంధించి 4.1 శాతం గ్రోత్‌రేట్ ఉండడం వల్ల, మనం 5.3 శాతం గ్రోత్‌రేట్ రిజిస్టర్ చేయగలిగాము. ఈ అంకెలు ఈ విధంగా ఉన్నప్పుడు, మనం వ్యవసాయానికి సంబంధించి బడ్జెట్‌ను తగ్గిస్తే రైతులు మనల్ని క్షమించరని మనవి చేస్తున్నాను. ఈరోజు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి వస్తే, వ్యవసాయ రంగానికి ప్రధానంగా సాగునీటి వసతి కావాలి. సాగునీటి వసతిని పెంచుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించాలని నిర్ణయించారు. చక్కటి కార్యక్రమం అది. తప్పకుండా అది విజయవంతం కావాలని నేను కోరుకుంటున్నాను. పనికి ఆహార పథకం మాదిరిగా అవినీతి తావు ఇవ్వకూడదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. హరీష్ రావు గారు మొన్న ఒక సెమినార్‌లో మాట్లాడినప్పుడు నేను విన్నాను. నా కంటే ముందు మాట్లాడిన వాళ్లు చెప్పారు. వాళ్లు చెరువులను ఏ విధంగా కంపేర్ చేశారంటే, మన కంటి పాప మాదిరిగా, మన కంటి గుడ్డును, కనురెప్పలు ఏ విధంగా కాపాడతాయో, ఊళ్లో ఉన్న చెరువులను, కుంటలను, ఆ గ్రామాలలో ఉన్న గ్రామ ప్రజలు అట్లా కాపాడుకోవాలని చెప్పడం జరిగింది. ఈ చెరువుల పునరుద్ధరణ జరగకపోవడం వల్ల 265 టీఎంసీల గోదావరి, కృష్ణా నీటిని ఆపుకోలేకపోతున్నాము, వ్యవసాయానికి వాడుకోలేకపోతున్నాము. రాబోయే రోజులలో ఈ చెరువులన్నీ బాగు పడి 265 టీఎంసీల నీటిని మనం వాడుకోగలిగితే తెలంగాణ ప్రాంతానికి మేలు జరుగుతుంది. 20 లక్షల విద్యుత్ కనెక్షన్స్ మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. బోరు బావులపై ఆధారపడి రైతు వ్యవసాయం చేస్తున్నాడు. వర్షాలు రాకపోవడం వల్ల, చెరువులకు నీళ్లు రాకపోవడం వల్ల, భూమిలలోకి నీరు ఇంకకపోవడం వల్ల ఆ బోర్లన్నీ ఎండిపోయిన సందర్భాలున్నాయి. రైతులు, వారు తెచ్చుకున్న అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌ని ఇస్తున్నాము. అది ఒక గొప్ప సహాయక చర్య. ఈ ప్రభుత్వం జూన్, 2 న ఏర్పడిన తరువాత మనం పరిస్థితిని ఒకసారి చూద్దాము. వర్షాలు సరిగ్గా లేవు, మన దగ్గర ఉండేటువంటి గణాంకాలు చూస్తే, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తప్పితే మిగతా జిల్లాలలో తక్కువ వర్షపాతం నమోదయ్యిందని మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో కూడా మనం వర్షపాతం నార్మల్ అని చూపించుకుంటున్నాము. కాని అది -14 శాతం ఉంది. గణాంకాల ప్రకారం - or + 20 ఉంటే, నార్మల్ అని చూపిస్తాము. మిగతా జిల్లాలలో వర్షపాతం చూస్తే, నిజామాబాద్ - 47, మెదక్ - 41, వరంగల్ -31, కరీంనగర్ - 32, అదిలాబాద్ -29 , రంగారెడ్డి - 28, హైదరాబాద్ - 36 , నల్గొండ - 42, ఖమ్మం - 29 శాతం ఉంది. మహబూబ్‌నగర్‌లో వర్షపాతం నార్మల్‌గా ఉంది , మిగతా జిల్లాలలో తక్కువ వర్షపాతం ఉంది. వర్షపాతం ఒకపక్క తక్కువగా ఉంది, ఖరీఫ్ లోనూ, రబీలోనూ ఇదే మాదిరిగా ఉంది. కరెంట్ విషయానికి వస్తే, రాష్ట్రంలో వ్యవసాయానికి సప్లై చేసే ఫీడర్లు 5269 ఉన్నాయి. 2014 లో, 4వ నెల నుండి అయిదు గంటల కన్నా తక్కువ కరెంట్ ఇచ్చిన ఫీడర్స్ 58 మాత్రమే ఉన్నాయి. అయిదవ నెలలో 92, ఆరవ నెలలో 2 మాత్రమే ఉన్నాయి. ఏడవ నెలలో 239 ఫీడర్స్ అయిదు గంటల కన్నా తక్కువ కరెంట్ ఇచ్చాయి. ఎనిమిదవ నెలలో ఆ సంఖ్య 238 కి పెరిగింది, తొమ్మిదవ నెలలో 293, పదవ నెలలో 557 కి పెరిగింది. ఒకపక్క వర్షాలు లేవు, ఇంకొకపక్క బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేసే రైతు పరిస్థితి చాలా కష్టంగా ఉంది. ఆ వేసుకున్న పంటకు పెట్టిన పెట్టుబడి తిరిగి రాదనే బాధతో రైతులు నిరాశతో చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారికంగా, వరద లోపు, రైతుల ఆత్మహత్యలు జరిగాయని చెబుతున్నారు. 98 ఆత్మహత్యలు జరిగాయని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే సభలో ప్రస్తావించడం జరిగింది. నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో, స్టేట్‌లో ఉంది, ప్రతి జిల్లాలో ఉంది. వారు రికార్డ్ చేసిన ప్రకారం రైతుల ఆత్మహత్యలు కొన్ని వేలల్లో ఉన్నాయని గతంలో కూడా వారు చెప్పడం జరిగింది. ఒక్కసారి ఈ నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో నుండి మీరు సమాచారాన్ని తెప్పించుకోండి. దాదాపుగా 760 మంది రైతులు చనిపోయినట్లుగా నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో చెబుతుందని సవినయంగా మీతో మనవిచేస్తున్నాను.

1.50 మ. అందుకనే అలాంటి రైతులను మనం ఆదుకునే ప్రయత్నం చేయాలి. కరెంట్ విషయంలో నా సూచన ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రి గారు కొంచెం చొరవ తీసుకొని ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి అవసరమయ్యే విద్యుత్తు 5250 మెగావాట్లు. ప్రస్తుతానికి మన దగ్గర 4320 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నది. దీంట్లో వ్యవసాయానికి 2,300 మెగావాట్ల విద్యుత్తు పోతున్నది. మనకు కేవలం 900 మెగావాట్ల విద్యుత్తు మాత్రమే షార్ట్‌ఫాల్ ఉండేది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్‌విభజన చట్టం ప్రకారంగా మన తెలంగాణకు రావలసిన 54% విద్యుత్తు వాటా ఆంధ్ర ప్రాంతానికి చెందిన పాలకులు మనకు ఇవ్వలేదని మనం ఈ సభలో పదే పదే చర్చించుకోవడం జరిగింది. దాదాపుగా 923 మెగావాట్ల విద్యుత్తు గురించి మనం కొద్దిగా ప్రయత్నం చేసి ఉంటే మనకు రావలసిన వాటా మనకు వచ్చేది, తద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడేది. వ్యవసాయం కష్టాల్లో ఉన్నదని ఒప్పుకుంటున్నప్పటికీ బడ్జెట్‌ను తగ్గిస్తున్నాం. మన పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వ్యవసాయానికి సంబంధించి ఒక ప్రత్యేకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెను ప్రవేశపెట్టిన సంగతి మనందరికీ తెలిసిందే. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయానికి సంబంధించి ప్రత్యేక బడ్జెట్ ప్రస్తావననే లేదు. కనీసం దయచేసి రాబోయే సంవత్సరాలకైనా వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెట్‌ను ప్రవేశపెడితే రైతులకు కొంత భరోసా ఇచ్చినట్లు అవుతుంది.

సాగునీరు, తాగునీరు తరువాత అతి ముఖ్యమైనది విత్తనాలు. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉండే పొడి వాతావరణం వలన విత్తనాలను నాలుగైదు సంవత్సరాలు నిలువ ఉంచుకున్నా వాడుకోవడానికి అవకాశముంటుంది కాబట్టే సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాకు అనుకూలంగా ఉన్నదని చెబుతున్నారు. విత్తన భాండాగారంగా తెలంగాణను మారుస్తామని చెప్పడానికి గడచిన తొమ్మిది నెలల్లో ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలేమిటని నేను అడుగుతున్నాను. వివిధ రకాల విత్తనాలను యూనివర్సిటీలలోని ఒక్కొక్క శాస్త్రవేత్త తన జీవిత కాలాన్ని వెచ్చించి ఆయన జీవిత కాలంలో ఒకటో, రెండో వెరైటీలను తయారు చేస్తే చాలా గొప్ప. అలాంటి శాస్త్రవేత్త తయారుచేసే విత్తనాన్ని బ్రీడర్ సీడ్ అంటాము. బ్రీడర్ సీడ్‌ను మల్టిప్లై చేస్తే వచ్చేదే ఫౌండేషన్ సీడ్. ఆ ఫౌండేషన్ సీడ్‌ను విత్తనాల సంస్థలకిచ్చి మల్టిప్లై చేసి తరువాత రైతుకిచ్చే విధానాన్నే సర్టిఫైడ్ సీడ్ అంటాము. ఈ విత్తన భాండాగారం చేసే కార్యక్రమంలో ఎంత మంది శాస్త్రవేత్తలతో మాట్లాడారు? ఎన్ని యూనివర్సిటీలను కాంటాక్ట్ చేశారు? అదే విధంగా జాతీయ స్థాయిలో NFC ఉన్నది. మన రాష్ట్రంలోనే అంతర్జాతీయ సంస్థ అయిన ఇక్రిశాట్ ఉన్నది. కాబట్టి వారందరితో కో ఆర్డినేట్ చేసుకొని బ్రీడర్ సీడ్‌ను మల్టిప్లై చేసుకొని సర్టిఫైడ్ సీడ్‌గా రైతుకు ఇవ్వగలిగితనే ఉపయోగముటుంది. మన రాష్ట్రంలో కూడా స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉన్నది. దీనిని ఒక నోడల్ ఏజెన్సీగా చేసి అలాంటి సంస్థ ద్వారా విత్తనాలను దేశమంతటికీ సరఫరా చేసినా నేను కాదనడం లేదు. ఈ దేశంలోనే చాలా గొప్ప అగ్రికల్చరల్ యూనివర్సిటీగా జి.బి.పంక్ట్ అనేది ఉత్తరాఖండ్‌లో ఉన్నది. జి.బి.పంక్ట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ అడగరు. వారికుండే రీసర్చ్ ఫామ్స్‌లలో విత్తనాలను ఉత్పత్తి చేసి ఆ రాష్ట్రానికి, దేశానికి అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయంతోనే ఆ యూనివర్సిటీ నడిపిస్తున్నారు.

అదే విధంగా కోయంబత్తూర్‌లోని తమిళనాడు యూనివర్సిటీ ఉన్నప్పటికీ అక్కడ మన మాదిరిగా స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లేదు. ఏ రైతుకు విత్తనాలు కావలసినా వారే నేరుగా యూనివర్సిటీకి వెళ్లి కొనుగోలు చేస్తారు. లేదంటే చిన్న జాబు రాసినా కూడా వారికి పోస్టు ద్వారానో లేదంటే ట్రాన్స్‌పోర్టు ద్వారానో విత్తనాలను సంబంధిత రైతులకు చేరవేస్తారు. మనకు స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉన్నప్పటికీ ఇప్పటివరకు కూడా బైఫర్‌కేషన్ జరగలేదు. స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు రెగ్యులర్ ఎం.డి కూడా లేరు. అంతే కాకుండా సర్టిఫైడ్ ఏజెన్సీకి కూడా రెగ్యులర్ డైరెక్టర్ లేరు. అందుకనే సాధ్యమైనంత తొందరగా స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను, స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను బైఫర్‌కేషన్ చేయాలి. మన తెలంగాణకు ఉండే వాతావరణ అనుకూలతను ఉపయోగించుకొని రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఎర్రజొన్నలకు సంబంధించి చాలా పర్యాయాలు ఈ సభలో చర్చకు వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో ఎర్రజొన్న విత్తనాలను పండిస్తారు. వీటిని ఉత్తర భారతదేశానికి ఫాడర్ జొవార్‌గా సరఫరా చేస్తాము. కర్ణాకటలోని బళ్లారి, నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లోనే ఈ ఎర్రజొన్నలను పండిస్తారు. 2008 లో ఒక ట్రేడరు ఎర్రజొన్న రైతులతో కిలో ఎర్రజొన్నలకు రూ.15 చెల్లిస్తానని ఒప్పందం చేసుకొని ఆ తరువాత ఆ ట్రేడరు వాటిని కొనుగోలు చేయకపోతే అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే విత్తనాలను రూ.13కి కొనుగోలు చేసింది. ఆ తరువాత సంబంధిత ట్రేడరు తనకు అగ్రిమెంటు చేసిన

విత్తనాల కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం ఎలా కొనుగోలు చేస్తుందని కోర్టుకు వెళ్లినందున రూ.2/ తేడాకు సంబంధించి అలాగే పెండింగులో ఉన్నది. ఈ విధంగా పెండింగులో ఉన్న రెండు రూపాయల తేడా ద్వారా వచ్చిన రూ.11 కోట్లా 50 లక్షలు ఈ ప్రభుత్వం చెల్లించి గత ప్రభుత్వం ఎగ్రజొన్నలను రైతుల నుంచి కొనుగోలు చేయలేకపోయిందని పదేపదే ఈ ప్రభుత్వం చెబుతున్నది. ఉండే ట్రేడర్లలో కూడా మహిపాల్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి వంటివారు ఆరోజు ఎగ్రజొన్నరైతులను మోసం చేశారు. ఈరోజున ఒక కిలో ఎగ్రజొన్నలు రూ25 ధర పలుకుతున్నది. కానీ ఇది మోనోపోలీ చేసుకోవడం వల్ల రూ.20కి ధర పడిపోయినందున రైతుకు నష్టం జరుగుతున్నది. కాబట్టి కనీసం కిలో రూ.25 ధర ఉంటే రైతుకు లాభం కలుగుతుంది. మనకు సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉన్నది కాబట్టి రైతుల నుంచి ఆ సీడ్‌ను ప్రొక్యూర్ చేయమని చెప్పండి. మన సీడ్ డెవలప్‌మెట్ కార్పోరేషనే అధికారికంగా ఉత్తర భారతదేశానికి సరఫరా చేయమని సవినయంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

2.00 ఉ. అదే విధంగా ఈరోజు పెట్టుబడి విషయానికివచ్చినట్లయితే సబ్జెక్ట్ గురించి మాట్లడకుండా, కొన్ని సూచనలను మాత్రమే చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు 35 నిమిషాల సమయం పాటు మాట్లాడడం జరిగింది. మీతోబాటుగా ఆరుగురు గౌరవ సభ్యులు కూడా రెండు విషయాలపై మాట్లాడాల్సిన అవసరం ఉంది. మిగతా గౌరవ సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి కదా.

డా. జి. చిన్నా రెడ్డి : పెట్టుబడి విషయంలో రైతు రుణాలను మనం చూస్తున్నాము. నాకు బాగా జ్ఞాపకం ఉన్నది. గత శాసనసభలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో ఈ రాష్ట్రంలో 36వేల కోట్ల రుణాలు అవసరమౌతాయి. మీరు కేవలం రూ.6వేల కోట్లు ఇవ్వగా మిగతా 30వేల కోట్ల రూపాయలను రైతులు అప్పుగా తెచ్చుకుంటున్నారు. ఒకవైపు కరెంటు కోతలు, వర్షాభావ పరిస్థితులు మరోవైపు ప్రభుత్వ నిరాదరణ ఉండటం వల్ల రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. లోనింగ్‌ను పెంచమని ఎంతో అడిగినప్పటికి అప్పుడు సాధ్యం కాలేదు. ఈ రోజు లోనింగ్ విషయంలో మనం దాదాపుగా రూ.72 వేలకోట్లకు పైగా అప్పులివ్వడం జరుగుతుందనే విషయాన్ని కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఎన్నికల హామి సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రతి రైతు కుటుంబానికి కూడా ఒక లక్ష రూపాయల వరకు రుణ మాఫీ ఇవ్వడం జరిగింది. ఆ ప్రకా రంగా 36 లక్షల మందికి రుణ మాఫీ వచ్చిందని తెలియజేస్తున్నాను. ఆ ప్రకారంగా రైతు రుణం తీసుకుంటేనే రెండో విడత కూడా రుణమాఫి వస్తుందని చెప్పిన విధంగా ఈ 36 లక్షల మంది రైతుల్లో 32 లక్షల మంది రైతులు మాత్రమే రెన్యువల్ చేసుకోవడం జరిగింది. మిగతా 4 లక్షల మందికి కూడా అలాంటి నిబంధన లేకుండా అందరికి కూడా రుణమాఫీ చేయాలని నేను సవినయంగా తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను...

సంతాప తీర్మానం

సింగపూరు మాజీ ప్రధాని శ్రీ లీక్వాన్‌యు గారి మృతికి పట్ల

SRI K.CHANDRA SEKHARA RAO: I am very sad to inform that Mr. Lee Kuan Yew, the former Prime Minister of Singapore had died this morning. He is 91 years old. He was the first Prime Minister of Singapore who had governed for 30 long years, during pre independence period from 1959-65 and also post independence period from 1965-1990. He has been rated as one of the greatest statesmen of Asia, who had transformed Singapore from small portal to one of the developed countries with very high per-capita income and public safety. Many countries in Asia have drawn inspiration from his developmental model and tried to develop their countries on the lines of Singapore. I on behalf of the Telangana Assembly and also on behalf of the people of Telangana express my condolences to the family members of Mr. Lee Kuan Yew. I also pray God that his soul may rest in peace.

డా.కె.లక్ష్మణ్: గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీజేపి శాసన సభ పక్షం వైపు నుంచి కూడ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సింగపూర్ మాజీ ప్రధాని శ్రీ లీ క్వాన్‌యూ మొత్తం సౌత్ ఈస్ట్ ఏసియన్ దేశాలలోనే వారి యొక్క పోర్ట్‌లాండ్ అభివృద్ధి విషయంలో ఇన్‌స్పిరేషన్‌గా తీసుకొని అనేక సందర్భాల్లో ఈ శాసన సభ నుంచి శాసన సభ్యులు కూడా సింగపూర్ అభివృద్ధి విషయంలో స్టడీ చేయడానికి వెళ్లిన అంశాన్ని కూడా మరువ లేము. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మరియు మిగతా వారికి కూడా మన ధైర్యాన్ని కలిగించాలని సింగపూర్ ప్రజలను కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ప్రవేశ పెట్టిన సంతాపానికి కాంగ్రెస్ పార్టీ తరుపున హృదయ పూర్వకంగా మద్దతు తెలుపుతున్నాను. నేను మలేషియాలో 1983-86 వరకు

చదువుకున్నాను. ఆ ప్రక్కనున్నటువంటి రాష్ట్రం మన జిల్లా అంతే ఉంటుంది. కేవలం ఒకవ్యక్తి, ఒకరాజకీయ నాయకుడు అనుకుంటే దేశాన్ని గొప్పగా మార్చగల్గుతాడనే దానికిసింగపూర్ ఒక ఉదాహరణ. ఎలాంటి సహజ వనరులు లేకుండా, ప్రొడక్షన్ లేకుండా బయటి దేశాల్లో ఉత్పత్తవుతున్న ఉత్పత్తులన్నింటిని తీసుకొని వచ్చి టాక్స్ ఫ్రీ దేశంగా మరియు ప్రపంచంలోనే ఆ దేశాన్ని గొప్ప అభివృద్ధి చెందిన దేశంగా ట్రాన్స్ఫామ్ చేసిన ఘనత ఆ లీ క్వాన్ యూ గారికే దక్కుతుంది. వారి మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆదేశ ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లీక్వాన్యూ సింగపూర్ దిగవంత నాయకుడు ఆత్మ శాంతికై సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(అనంతరం, సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

డా. జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, ఎరువులు మరియు పురుగు మందులు కూడా సకాలంలో దొరకాలని ప్రతి రైతు కూడా కోరుకుంటాడు. తెలంగాణ ప్రాంతంలో అత్యధికంగా ఎరువుల వినియోగించే ప్రాంతం కరీంనగర్ మరియు అత్యల్పంగా ఉపయోగించే ప్రాంతంగా మెదక్‌గా ఉంది. కరీంనగర్‌లో అత్యధిక నీటి వనరులు అందుబాటులో ఉండగా మెదక్ జిల్లాలో అత్యల్ప నీటి వనరులు అందుబాటులో ఉండటమే దీనికి గల కారణం. రసాయనిక ఎరువులను తక్కువగా ఉపయోగించి వర్మికంపోస్టు, జీవ ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలని అనేకసార్లు మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. అవసరానికి మించి రసాయనిక ఎరువులు ఉపయోగించి భూ సారాన్ని తగ్గించుకోకుండా ఉండేలా రైతులను ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. పెస్టిసైడ్స్ వాడకం ప్రస్తుతం చాలా వరకు తగ్గిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. వత్తి పంటలో బీటి కాటన్ అనేది ఒక విప్లవత్మకం. బీటి కాటన్ వచ్చిన తరువాత గతంలో మాదిరిగా మందులను విపరీతంగా పిచికారి చేయడం తగ్గిందనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను. మిగతా పంటలను కూడా ఆశించే క్రిమికీటకాలను కూడా సహజంగా నివారించే పద్ధతులను ఆలోచన చేస్తే మంచిగా ఉంటుంది మరియు రైతుకు కూడా ఖర్చు అందుబాటులో ఉంటుందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. పంటకు పెట్టుబడి పెరగింది పంట అమ్మితే వచ్చే ఆదాయం చాలనందున రైతు తృప్తిగా లేడనే విషయాన్ని గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడటం జరిగింది మరియు బడ్జెట్ పుస్తకంలో కూడా ప్రస్తావించడం జరిగింది. నేషనల్ స్యాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ వాళ్లు దేశవ్యాప్తంగా సర్వే చేసిన ప్రకారం 40శాతం మంది రైతుల వ్యవసాయాన్ని వదిలి పెట్టడానికి తయారుగా ఉన్నారని, మరో 40 శాతం మంది రైతులు ప్రత్యామ్నాయంగా వేరొక వృత్తిని చూపించినట్లయితే వ్యవసాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నారనే విషయాలు వినడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ప్రవేశపెట్టిన తరువాత లేబర్ కాంపోనెంట్ చాలా ఖరీదైనది. కావున, మన పరిధిలో లేకున్నప్పటికి కూడా ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధించాలనే విషయంపై మనమంత ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లయితే బాగుంటుందనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను.

2.10 ము. ముఖ్యంగా వ్యవసాయంలో "వరి" విషయంలో వరి నాటడానికి, కలుపు తీయడానికి ఈ జాతీయ ఉపాధి హామీ కూలీలను అనుసంధానం చేయవచ్చు. అదే వేరుశెనగలో కలుపు తీయడానికి, హార్వెస్ట్ చేయడానికి, స్ట్రిప్పింగ్ చేయడానికి పనికి వస్తుంది. ప్రత్తిలో అయితే వీడింగ్, పికింగ్ చేయడానికి పనికి వస్తుంది. కేస్ట్రాల్ లో అయితే వీడింగ్, పికింగ్ చేయడానికి, పనికి వస్తుంది. పల్సస్‌లో వీడింగ్, హార్వెస్టింగ్ కు పనికి వస్తుంది. షుగర్‌కేన్ లో వీడింగ్, హార్వెస్టింగ్, ప్లానిటేషన్ చేయడానికి పనికి వస్తుంది. కనుక ఈ ఉపాధి హామీ పథకం అమలు చేస్తే రైతుకు మేలు కలుగుతుంది. పసుపులో సోయింగ్ హార్వెస్టింగ్, అనుసంధానం చేయాలని కోరుతున్నాను. సోయా బీన్ లో వీడింగ్ హార్వెస్టింగ్, మిరపకాయ పంటకు వీడింగ్, హార్వెస్టింగ్ చేయడానికి పనికి వస్తుందని సవినయంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను. రైతులు తాము పండించిన పంటకు ధర లేనప్పుడు నేరుగామార్కెట్‌కు తీసుకుని వెళ్లినప్పుడు రైతుకు చాలా ఇబ్బందిగా ఉంది. గౌరవనీయులు హరీష్ రావు గారు మార్కెట్‌శాఖా మాత్యులుగా వుంటూ, ఈ రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా రైతు తమ పంటను నిల్వ వుంచుకునే విధంగా రైతు బంధు పథకం అమలు చేయాలి. రైతు బంధు పథకం అమలు చేయాలంటే, గోడౌన్స్ వుంటేనే మనం నిల్వ చేసుకోగలుగుతాము. చాలా పెద్ద ఎత్తున గొడౌన్స్ ఇవ్వడానికి వారు ప్రయత్నం చేస్తున్నందుకు మరియు నా నియోజక

వర్గంలో కూడా మేము అడగకపోయినప్పటికి కేటాయించడం జరిగినందుకు తమరి ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో గొడౌన్స్ సంఖ్య ఇంకా పెంచుకోవాలని, రైతుకు ధర వచ్చినప్పుడు అమ్ముకునే విధంగా సౌకర్యం కల్పించాలని మనవి చేస్తున్నాను. హోస్ట్ హార్టిస్టింగ్‌లో వాల్యూ అడిషన్ చేయాల్సిన అవసరం ఉంది. ఆనాడు మహానుభావుడైన విశ్వనాథ రెడ్డిగారు గొప్ప ఉద్దేశ్యంతో మునకనూరు సొసైటీని ఏర్పాటు చేశారు. ప్రవీణ్ గారు ఆ సొసైటీని నడుపుతున్నారు. ఆ సొసైటీ రైతులకు ఎంతో గొప్ప సేవలు చేస్తుంది. అలాంటి మోడల్స్ కేవలం కరీంనగర్‌లో మునకనూరుకే పరిమితం కాకుండా, ప్రతి జిల్లాలో మంచి సేవాభావం వున్న రైతులను ఒక సొసైటీగా ఏర్పాటు చేయమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికి వస్తే గత ప్రభుత్వం ఇవ్వలేదు మేమే ఇచ్చామని పదే పదే చెప్పడం జరుగుతోంది. అది వాస్తవం కాదు. గతంలో ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువగా వుండేది. ఇన్‌పుట్‌సబ్సిడీ ఇవ్వడం మొదలు పెట్టినప్పుడు, చాలా క్రాప్స్‌కి ఒక హెక్టారుకి 1990 ప్రాంతంలో కేవలం రూ.625 మాత్రమే ఉండేది. అలాంటిది 2012 సంవత్సరంలో, అంటే ఎన్నికల కన్నా 2 సంవత్సరాల ముందు ప్యాడీ, గ్రౌండ్ నట్, కాటన్, షుగర్‌కేన్ పంటలకు ఒక హెక్టారుకు రూ.10,000 లకు పెంచడం జరిగింది. మొక్కలకు రూ.8333, పల్సెస్, సన్‌ఫ్లవర్, సోయాబీన్, వీట్ పంటలకు రూ.6,250, టొబాకో పంటకి రూ.10,000 చొప్పున పెంచడం జరిగింది. 2009-2010 నుండి 2014-2015 వరకు చూస్తే, 2009-2010 లో రూ.96.53 కోట్లు ఇన్‌పుట్‌సబ్సిడీ క్రింద అప్పుడు వున్న ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. అందులో కేవలం తెలంగాణ ప్రభుత్వానికే 2010-2011 లో రూ.459.28 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. 2011-2012 సంవత్సరానికి రూ.96.59 కోట్లు ఇవ్వడం జరిగింది. 2012-2013 సంవత్సరానికి రూ. 1,042.23 కోట్లు, 2013-2014 సంవత్సరానికి రూ.151.82 కోట్లు, 2014-2015 సంవత్సరానికి రూ.518.45 కోట్లు. . . దానితోబాటు రూ.480 కోట్లు వారు ఇచ్చామని చెప్పారు, అది కూడా ఇందులో కలపడం జరిగింది. ఈ విధంగా 2009-2010 నుండి 2014-2015 వరకు చూస్తే లాభపడినటువంటి రైతులు దాదాపు 75,69,527 అయితే ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.2,364 కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. KCR గారు జూన్, 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు కాని దాని కన్న ముందే 3 జి.ఓ లు ఇచ్చారు. గౌరవ మంత్రిగారికి తెలియక కాదు తెలుసు. అయినా పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోతే మేము ఇచ్చాము అని చెప్పడం జరుగుతుంది. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి గత శాసన సభలో, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారు గౌరవ మంత్రిగారిని రూ.24 కోట్లు పెండింగ్ వుంది రిలీజ్ చేయమని అడిగినప్పుడు తక్షణమే చేస్తాము అన్నారు. కాని, ఈనాటి వరకు రిలీజ్‌చేయలేదు. రూ.480 కోట్లు కూడా కరీంనగర్‌కు కేసీఆర్ గారు వెళ్లినప్పుడు, జీవన్ రెడ్డిగారు వారి దృష్టికి తీసుకుని వస్తే అప్పటికప్పుడు వారు నిర్ణయం తీసుకుని రిలీజ్ చేయడం జరిగింది. హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ప్రధానంగా పాలి హౌసెస్‌కి పోయినసారి బడ్జెట్‌లో దాదాపు రూ.250 కోట్లు పెట్టుకున్నాము. కాని, ఈనాటి వరకు కేవలం రూ.50 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారన్న మాట తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. గౌరవ మంత్రిగారు 17వ తేదీ నాడు నర్సాపూర్ మండలంలో ఇబ్రహీంబాద్ గ్రామంలో ఒక పాలి హౌస్ కూడా శంకుస్థాపన చేశారు. మైక్రో ఇరిగేషన్‌కి సంబంధించి మన బడ్జెట్‌లో రూ.200 కోట్లు పెట్టుకున్నాము. కేంద్రం కూడా మైక్రో ఇరిగేషన్‌ని ప్రోత్సహించడానికి బాగా డబ్బు ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన మొత్తాన్ని మనం చూసుకుంటే దాదాపు రూ.400 కోట్లు మనకు అందుబాటులో వున్నప్పటికి కేవలం రూ.276 కోట్లు మాత్రమే మనం ఖర్చు పెట్టుకోగలిగాము. మన టార్గెట్ ఒక లక్ష హెక్టార్లు అనుకున్నా ఈ నాటి వరకు మనం సాధించింది కేవలం రూ50,242 హెక్టార్లని మనవి చేస్తున్నాను. ఈ 31వ తేదీ నాటికి రూ.125 కోట్లు కూడా ఖర్చు పెట్టలేకపోతే అవి లాప్స్ అయిపోతాయని మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని గౌరవనీయులు హరీష్‌రావు గారు ఒక్కసారి వినాలని మనవి చేస్తున్నాను. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కి సంబంధించి రూ.400 కోట్లు కేటాయించారు. కాని, కేవలం ఒక్క రూపాయి కూడా రిలీజ్ కాలేదు. ఒక వంద కోట్ల రూపాయల జి.ఓ ఇచ్చారని చెప్పారు. కాని, ఈ సంవత్సర బడ్జెట్‌లోబాగా తగ్గించారు. దానికికేవలం రూ.75 కోట్లు మాత్రమే మార్కెట్ ఇంటర్‌మెన్షన్ కొరకు పెట్టడం జరిగింది. ఎర్ర జొన్నల విషయానికి వస్తే రూ.25 వుండేది ఈనాడు రూ.20 లకు తగ్గింది. సీడ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్‌కి డబ్బు కేటాయించి సరుకుని కొని రైతు నష్టపోకుండా బయటకు ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఆస్కారం వుంటుంది. కాబట్టి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఎంతైనా అవసరమని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. పాలి హౌసెస్‌కి కేవలం 100 కిలో మీటర్ల రేడియస్ పెట్టారు అలంపూర్ నియోజక వర్గం చూసుకుంటే హైదరాబాద్ నండి 200 కిలో మీటరు వుంది. ఉత్తరాన వున్న ఆదిలాబాద్ 300 కిలో మీటర్లు వుంది. ఆ రెండు ప్రాంతాలను తెలంగాణ ప్రాంతానికి పూర్తిగా వర్తించే విధంగా నిర్ణయం తీసుకుంటే

మనం కేటాయించిన డబ్బు అంతా వాడుకునే అవకాశం వుంటుందని సవినయంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను. యూనివర్సిటీల్లో టీచింగ్, రీసెర్చ్, ఎక్స్‌టెన్షన్ ఈ విధంగా ప్రధాన బాధ్యత మోస్తున్నాయి. అగ్రికల్చర్ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరు పెట్టుకున్నాము. కాని, ఆ యూనివర్సిటీకి ఇప్పటి వరకు VC ని అపాయింట్ చేయలేదు. రెగ్యులర్ రిజిస్ట్రార్ లేరు. దాదాపు 30 % వేకెన్సీస్ ప్రస్తుతం వున్నాయి. దానిలో ఇంకా సీమాంధ్ర ఉద్యోగులు పని చేస్తున్నారు. వారిని గనుక వెనుకకు పంపిస్తే మనకు 50–60 % వేకెన్సీస్ వస్తాయి. సరిపోయినంత టీచింగ్ సిబ్బంది లేకపోతే యూనివర్సిటీలు దెబ్బ తింటాయని మనవి చేస్తున్నాను. వెటర్నరీ యూనివర్సిటీలో కూడా అదే పరిస్థితి వుంది. VC లేడు, రిజిస్ట్రార్ లేరు, సరైన స్టాఫ్ కూడా లేరు. హార్టికల్చర్ యూనివర్సిటీ కొత్తగా విభజనలో కేటాయించబడింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ములుగు దగ్గర పెడతామని మాట కూడా ఇవ్వడం జరిగింది. రాజేంద్ర నగర్‌లో ఉన్న హార్టీకల్చర్ యూనివర్సిటీలో VC లేడు. కేవలం ఒక్క స్పెషల్ ఆఫీసర్‌తోనే పని మొత్తం సాగుతోంది. నా నియోజకవర్గం మోజర్లలో ఒక హార్టికల్చర్ కాలేజి వుంది. అక్కడ కూడా పూర్తి స్థాయిలో సధుపాయాల ఏర్పాటు కాలేదు, వాటి పైన కూడా దృష్టి పెట్టాలి. ఎందుకంటే ఇవి బాగా పని చేస్తే రైతుకు ప్రయోగ ఫలితాలు అందే అవకాశం వుంటుంది. 9 రాష్ట్రాలకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్ ఇన్‌స్టిట్యూట్ రాజేంద్ర నగర్‌లో వుంది. దీనిని కూడా ఇంకా బాగా స్ట్రెంతెన్ చేయాల్సిన అవసరం వుంది. వ్యవసాయ విశ్వ విద్యాలయానికి సంబంధించిన రీసెర్చ్ స్టేషన్స్ దాదాపు 15 వున్నాయి. రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్స్ 3 వున్నాయి. ఫార్మ్స్ కూడా యూనివర్సిటీస్ క్రింద పని చేస్తున్నాయి. బీడర్ తయారు చేస్తున్న బీడర్ సీడ్‌ని మన ఫామ్స్ పైన మల్టిప్లై చేసి ఫౌండేషన్ సీడ్ బయటకు ఇస్తే యూనివర్సిటీకి గొప్ప లాభం వుంటుంది, గొప్ప పేరు కూడా వస్తుంది. కాబట్టి, రీసెర్చ్ స్టేషన్స్‌ని, ఫామ్స్‌ని బాగా స్ట్రెంథెన్ చేయమని మనవి చేస్తున్నాను.

2.20 ప.మ. అధ్యక్షా, రైతు సంక్షోభంలో ఉన్నాడంటే వారిని ఒకనంబర్‌కి కాల్ చేయమని రేడియోలో చెప్పడాన్ని మనం వింటున్నాం. మనం కూడా రైతుల కొరకు ఇలాంటి కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 1100 నంబరు కేటాయిద్దాం. కేంద్రంలో ఉన్నటువంటి కాల్ సెంటర్ నంబర్ 1551 వాటిని మీరు ఇంకా స్ట్రెంతెన్ చేయాలని, జిల్లాకు ఒక కాల్ సెంటర్ పెట్టేందుకు ట్రైచేయాలి. 24 గంటలు ఎప్పుడు ఫోన్‌కాల్ వచ్చినా కూడా మనం అందుబాటులో ఉండాలని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఆఫ్కో ఇండస్ట్రీ ఇంకా డివైడ్ కాలేదు. ఇప్పటికే సంవత్సరం పూర్తి కావస్తోంది వీటన్నిటినీ మనం పూర్తి చేసుకోంటే మనం రైతులకు న్యాయం చేసేటటువంటి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. వెటర్నరీ డిపార్ట్‌మెంట్ చాలా కష్టాలలో ఉంది. దీనిలో చాలా పోస్ట్స్ ఖాళీలున్నాయి. జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌లో 11 పోస్ట్స్ ఉండగా, ఒకటి ఖాళీగా ఉంది. డి.డి. యానిమల్ హస్బెండరీలో 24 పోస్ట్స్ ఉండగా, 12 ఖాళీలున్నాయి. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్ట్స్ 195 ఉండగా, 3 ఖాళీలున్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లో 1,010 పోస్ట్స్ ఉండగా, 276 ఖాళీలున్నాయి. ఇన్ని ఖాళీలుంటే ఈ డిపార్ట్‌మెంట్‌ని నడపలేమని మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా జూనియర్ స్టాఫ్ పోస్ట్స్ 212 ఉండగా, 79 ఖాళీగా ఉన్నాయి. వి.ఎ.ఓ. 430 పోస్ట్స్ ఉండగా, 108 ఖాళీలున్నాయి. స్టాఫ్ అసిస్టెంట్ పోస్ట్స్ 661 ఉండగా, 263 ఖాళీలున్నాయి. అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్ట్స్ దాదాపు 5,000 అవసరమవుతాయి. వీలైనంత తొందరగా వీటిని ఫిల్ చేస్తే ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ బాగా పెరగడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. అవకాశం వచ్చినప్పుడు తెలంగాణ రైతుకు మేలు చేయాలని నేను మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో సెరీకల్చర్ బాగా ఉంది, కాబట్టి మనం కూడా ఈ సెరికల్చర్‌పై ఎక్కువ దృష్టి పెడితే రైతు కుటుంబంలో ఐదుగురికి సహాయ పడిన వారవుతాము. ఎస్.సి, ఎస్.టి లకు 5 ఎకరాల భూమి, ప్రభుత్వ భూమి కానీ, భూదాన్ ల్యాండ్ కానీ, సీలింగ్ ల్యాండ్ కానీ, పంచినటువంటిది చూస్తే దాదాపుగా 33లక్షల 52,933 ఎకరాలు, దాదాపుగా 17 లక్షల 9వేల 263 మంది బెనిఫిషర్స్‌కి ఇవ్వడం జరిగింది. కేవలం ఒక్క వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధశాఖ అనకుండా, దీనిని రైతు సంక్షేమశాఖగా పేరు మార్చాలని కోరుతున్నాను. లాభం ఉంటేనే ఏ వృత్తిలైనా చేస్తాము. మన రాష్ట్రంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులున్నారు. అలాంటి వాళ్లకి ఆడపిల్ల పెళ్లి చేయడం చాలా కష్టంగా ఉంది. ఎస్.సి, ఎస్.టి, వారుఅయితే కళ్యాణలక్ష్మి పథకం క్రిందకి వస్తారు. కాని బి.సి.లకు కానీ, బీద ఓ.సి.లకు ఈ కళ్యాణలక్ష్మి పథకం వర్తించదు. అదే విధంగా వ్యవసాయం చేసే ఏ రైతు తనలాగా తన పిల్లలు వ్యవసాయం చేయాలని కోరుకోడు, కనుక చదువుకునే పిల్లలకు స్పెషల్‌గా స్కాలర్‌షిప్ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం రైతులకు ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తే, ఈ ప్రభుత్వం మాకు అండంగా ఉంటుందని రైతులు భావిస్తారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను.

سب سے بڑا مسئلہ وہاں کی گندگی کا ہے جبکہ Marketing صفائی کرنے کے تعلق سے فیس وصول کرتی ہے، لیکن وہاں صحیح طور پر صفائی کے انتظامات نہیں ہیں، اس تعلق سے حکومت کو چاہئے کہ جب فیس وصول کی جاتی ہے تو لوگوں کے آرام کیلئے ان منڈیوں میں تمام سہولتیں فراہم کرے۔ کمرشیل ٹیکس کے تعلق سے جیسا کہ فینانس منسٹر صاحب نے بتایا کہ آئندہ ویاٹ میں ساڑھے آٹھ ہزار کروڑ کا اضافہ کیا گیا، یہ ویاٹ کلکشن میں پہلے ویاٹ میں 26,000 کروڑ بولا گیا اور 26 کروڑ اور دیگر میں 15 ویاٹ میں بڑھانے کا بجٹ میں ذکر کیا گیا، جس میں سونا بھی شامل ہے۔ ہمارا مطالبہ ہے کہ آپ ویاٹ میں کسی قسم کا مطالبہ نہ کریں، عوام پر پہلے ہی سے ٹیکسوں کا بوجھ ہے، حتیٰ کہ بلدیہ سے بھی کمرشیل ٹیکس وصول کیا جا رہا ہے۔ آپ کسی شہری پر بھی ویاٹ کا اضافہ نہ کیجئے، آپ جو موجودہ ویاٹ وصول کر رہے ہیں، اسی کو برقرار رکھئے، تلنگانہ میں پٹرول و ڈیزل پر جو ٹیکس وصول کیا جا رہا ہے، وہ سب سے زیادہ ہے، لہٰذا کسی بھی چیز پر ویاٹ کا اضافہ نہ کیا جائے تو بہتر رہے گا۔ زمینات کے تعلق سے ابھی میں نے آپ سے ذکر کیا، وہیں پر G.O.No.59 ہے، اس کے تحت regularize کرنا چاہئے، لوگوں کو اس سے زیادہ فائدہ ملے گا اور حکومت کی ٹیک ہامی میں بھی اضافہ ہوگا۔ Notarized properties اور ان کے documents کے registration کے لئے مجلس اتحاد المسلمین نے مطالبہ کیا تھا، اس میں بے شمار غریب لوگ ہیں، Notarized document رکھ کر بیٹھے ہوئے ہیں، ان کی سہولت کے لئے اگر یہ registration ہو گیا تو ان کو مدد ملے گی، ان کی جائیداد کی قیمت بڑھے گی، لون لے کر وہ لوگ اپنے بچوں کو تعلیمی اداروں میں داخلہ دلا سکیں گے، اور ان کو سہولت ہوگی، یہ مجلس اتحاد المسلمین کا مطالبہ تھا۔ کریم نگر میں بھی Government land کا بہانہ بنا کر غریب لوگوں کو، ابھی پرسوں کی بات ہے کہ 500 خاندانوں کو کاروبار سے بے دخل کر دیا گیا، یہ کہاں کا انصاف ہے؟ جبکہ ایک مقدمہ کورٹ میں چل رہا ہے اور ان لوگوں نے wakf land کی نشاندہی کی۔ میں چاہوں گا کہ وہاں کے کلکٹر کے ذریعہ اس کی انکوائری کر کے جن لوگوں کے کاروبار ختم ہوئے ہیں، ان کو کاروبار کرنے کا موقع فراہم کیا جائے، دوکانداروں کے ساتھ انصاف کرنا چاہئے۔ Food Security Cards کے تعلق سے میں آپ سے کہوں گا کہ پرانے white and pink راشن کارڈس وغیرہ ختم کر کے Food Security Cards بنائے جا رہے ہیں، اس کے لئے ایک سروے کیا گیا، جس کے تحت لاکھوں لوگ نئے راشن کارڈس کے لئے applications دئے ہوئے ہیں، اور منسٹر صاحب نے خود بتلایا کہ ابھی 13 لاکھ لوگ جو apply کئے ہیں، ان کو Food Security Cards دینا ہے۔ آپ سے گزارش ہے کہ جتنے لوگوں کے یہ کیس pending ہیں، ان کو آپ جلد سے جلد Food Security Cards جاری کریں۔ راشن کارڈس میں تمام افراد خاندان کے نام صحیح انداز میں لکھے جائیں، نام لکھنے میں چھوٹی سے غلطی ہوتی ہے، اس چھوٹی سی غلطی کے لئے عوام کو بڑی مصیبت کا سامنا کرنا پڑتا ہے۔ ناموں کا correction برابر نہیں ہوتا، مرد کا نام لکھنا ہوتا ہے تو عورت کا نام لکھ دیتے ہیں، اور عورت کا نام لکھنا ہوتا ہے تو مرد کا نام لکھ دیتے ہیں۔ Spelling کی غلطی ہوتی ہے، اس سے پاسپورٹ بنانے میں دشواری ہوتی ہے، Correction کے لئے جاتے ہیں تو corruption کا ذریعہ بن جاتا ہے۔ اس لئے میں چاہوں گا کہ Food Security Cards میں ناموں کا اندراج صحیح انداز سے ہونا چاہئے کہ دوبارہ غریب لوگوں کو اس کی مصیبت کا سامنا نہ ہو۔ 2011 کی مردم شماری

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! MIM پارٹی کا ایک زمانہ سے مطالبہ ہے کہ دونوں شہروں حیدرآباد اور سکندرآباد اور جی ایچ ایم سی کے دیگر علاقوں میں Notarized property documents ہیں، جن کا باضابطہ registration نہیں ہوا، ان کو معمولی قیمتوں پر باقاعدہ بنانے کا موقع دیا جانا چاہئے۔ اس میں بہت سارے علاقے ایسے ہیں جہاں پر وقف لینڈ، اوقافی اراضیات پر پہلے سروے کو بنیاد بنا کر اس کا registration کیا گیا۔ لیکن دوسرے سروے کی رپورٹ میں تمام اوقافی اراضیات کا ریکارڈ ہے۔ اس کو پیش نظر رکھتے ہوئے ان چیزوں کو روکنا چاہئے اور باضابطہ غریب لوگوں کو اس سے فائدہ پہنچتا ہے، گورنمنٹ لینڈ پر کالج ہے، ان کو ایک موقع ملے گا، معمولی قیمتوں پر ان کو اگر یہ موقع فراہم کیا جائے تو ان کی جائیداد کی قیمت بڑھے گی، ان کو لون ملے گا، دیگر تعلیمی سہولتوں میں استفادہ حاصل ہوگا۔ Land regularization کے تعلق سے چیف منسٹر صاحب نے میٹنگ بلائی تھی اور مجلس اتحاد المسلمین کی جانب سے حیدرآباد اور رنگاریڈی میں موجودہ زمین کی تفصیلات کا مطالبہ کیا گیا تھا لیکن وہ آج تک پیش نہیں ہوا۔ ریاست میں شراب کی دوکانوں کے بازو permit rooms قائم کئے جا رہے ہیں، اور وہاں شراب نوشی کی جاتی ہے، ان wine shops کے اردگرد لوگ جمع ہوتے ہیں، جانے والوں سے چھیڑ چھاڑ ہوتی ہے، جھگڑے ہوتے ہیں، law and order کا مسئلہ بن رہا ہے، اور یہ Excise کی طرف سے کیا جا رہا ہے۔ پولیس عہدیداروں کو اس کی روک تھام کرنا چاہئے۔ Permit room کے بجائے دوکان کے سامنے پی کر چھیڑ چھاڑ، فحش گالی کی جاری ہے۔ پچھلے دس سال سے سیندی کیٹ بنڈس کو شہر میں چلانے کی اجازت نہیں دی جاری تھی، لیکن تشکیل تلنگانہ کے بعد حکومت کی جانب سے دونوں شہروں میں کیٹ بنڈس کھولنے کی اجازت دی جاری ہے، جس کی وجہ سے وہاں law and order کا مسئلہ پیدا ہو رہا ہے، جھگڑے ہو رہے ہیں، گالی گلوچ، چھیڑ چھاڑ، خصوصاً خواتین کو ایسے مقامات سے جانے کے لئے بہت دشواری ہو رہی ہے، لہٰذا شہر میں جو کیٹ بنڈس چلائے جا رہے ہیں، ان کو فوری بند کر دینا چاہئے تاکہ شہر میں امن بھی برقرار رہے، جس کے ذریعہ غریبوں کو زیادہ فائدہ ہوگا۔ ریاست میں کسانوں کے تعلق سے کئی مسائل درپیش ہیں۔ ٹی آر ایس حکومت نے کسانوں کے قرضوں کی معافی کا اعلان کیا، جس کے لئے 17,000 کروڑ روپے 35 لاکھ کسانوں کو معاف کئے جا رہے ہیں۔ وسائل کی کمی کی وجہ سے phase wise انداز میں عمل کیا جا رہا ہے جو بڑی خوش آئند بات ہے۔ علاوہ ازیں اس سال بارش برابر نہیں ہوئی ہے، جس کی وجہ سے قیمتوں میں بے تحاشہ اضافہ ہو رہا ہے۔ غریب کسان موسم کی خرابی کی وجہ سے اس سے استفادہ نہیں کر سکے۔ چاول اور دیگر غذائی اجناس کو کھلے بازار میں بے تحاشہ قیمتوں پر بیچا جا رہا ہے، ان کو راست قیمتوں پر بیچنے کی ضرورت ہے اور چور بازاری اور کالے بازار کے تدارک کے لئے کڑی نظر رکھنے اور موثر اقدامات کرنے کی بھی ضرورت ہے۔ دوسری اہم بات یہ ہے کہ یہاں حیدرآباد میں ترکاریوں اور میوہ جات کی قیمتوں میں کافی اتار چڑھاؤ آ رہا ہے، شہر کے قرب و جوار میں ان کی پیداوار ہوتی تھی، اب آبادی میں اضافہ ہوا ہے، اس کی وجہ سے پیداوار کا علاقہ گھٹتا جا رہا ہے۔ رعیتو بازار کی کارکردگی میں اضافہ کرنا چاہئے اور نئے رعیتو بازار قائم کرنا چاہئے۔ منڈیوں کی کارکردگی میں بھی اضافہ کرنا چاہئے، جیسا کہ حیدرآباد کے مختلف علاقوں میں میر عالم منڈی، مادنا پیٹ منڈی، ہنری منڈی، یہ منڈیاں ہیں، یہاں پر تمام سہولیات فراہم کرنا چاہئے، اور اس میں

2.30 మ.

اعلان کیا کہ وہ پرانے شہر کا دورہ کریں گے۔ تو یقیناً یہ کام جلد سے جلد مکمل ہوتا کہ چیف منسٹر صاحب کے دورہ کے وقت اس کا افتتاح ہو سکے۔ پرانے شہر میں RTA Office کی تعمیر کے کام کو ادھورا کر کے رکھ دیا گیا ہے، اس کی تکمیل کرنا چاہئے، اس کے لئے مجلس اتحاد المسلمین نے بارہا توجہ دلائی ہے۔ ہوم ڈپارٹمنٹ کے تعلق سے میں نے ابھی کہا تھا کہ بجٹ میں اس کے لئے بھاری اضافہ کیا گیا، یہ بہت اچھی بات ہے۔ سوسائٹی کی ترقی کے لئے بہت ضروری ہے۔ حیدرآباد، سائبرآباد اور اضلاع کی پولیس اضلاع کے علاقوں پر مشتمل ہے۔ یہاں حیدرآباد میں 10-9 مہینوں میں law and order کی صورت حال بہت بہتر رہی۔ کسی قسم کی گڑبڑ نہیں ہوئی۔ مذہبی تہواریں اور عیدیں، یہ تمام پرامن گذر گئے، بہترین انتظامات کے ذریعہ یہاں کی پولیس نے کام کیا۔ دیکھنے میں یہ آیا ہے کہ جبکہ امن برقرار ہے، شہر میں جرائم کی تعداد میں قابل لحاظ اضافہ ہوتا جارہا ہے۔ جیسا کہ 2013 میں جرائم کی تعداد 16,365 تھی، 2014 میں 18,902 ہو گئی۔ اس کے علاوہ چوری، پکاری، سفید پوش جرائم اور recruitment agents کی دھوکہ دہی، finance companies کی دھوکہ دہی اور chain snatching میں کافی اضافہ ہوا۔ حیدرآباد اور سائبرآباد میں نئی پولیس کی گاڑیاں، 2 wheelers and 4 wheelers خریدی گئیں، پولیس اسٹیشنس کے maintenance کے لئے رقم خرچ کرنے کا اعلان کیا گیا۔ حیدرآباد کے لئے 4,433 گاڑیاں، سائبرآباد کے لئے 1,500 گاڑیاں لی گئیں۔ Crime کو cover کرنے کے لئے 1 لاکھ سی سی کیمرے پورے حیدرآباد میں لگائے جائیں گے، یہ بڑی اچھی بات ہے۔ جناب اکبرالدین صاحب نے متعدد بار کہا تھا کہ سی سی کیمروں کے ذریعہ ہم crime کو control کر سکتے ہیں۔ MIM Party اس پر شروع ہی سے آواز اٹھاتی آرہی ہے، قانون کی خلاف ورزی کرنے والوں کے خلاف سخت کاروائی کی جائے۔ ہوم منسٹر صاحب کے نوٹ میں بتایا گیا ہے کہ سڑکوں پر 1995 میں جو 2 wheelers and 4 wheelers تھیں جن کی جملہ تعداد 5 لاکھ تھی، اب یہ بڑھ کر 25 لاکھ ہوگئی ہے۔ شہر حیدرآباد کے 2 wheelers and 4 wheelers vehicles کی جو تعداد بتائی گئی ہے، وہ 1995 کے سروے میں 5 لاکھ تھی، اور اب یہ 25 لاکھ ہوگئی، اتنا اضافہ ہوا ہے۔ شہر میں 300 کلومیٹر main road ہے اور 1,000 کلومیٹر رنگ روڈ ہے، جس کی وجہ سے ٹرافک میں کافی خلل پایا جاتا ہے۔ پچھلے بیس سالوں میں ٹرافک پولیس کی سرگرمیاں جوں کی توں رہیں۔ Metro Rail کے کاموں کی وجہ سے ٹرافک میں بہت خلل پڑ رہا ہے۔ ٹرافک کے مسئلہ کو حل کرنے کے لئے موثر اقدامات کی ضرورت ہے۔ ہوتا یہ ہے کہ آج ٹرافک جام ہو جاتی ہے، لیکن اسی روڈ کے ایک طرف ٹرافک کانسٹیبل کھڑے رہ کر لوگوں کو چالانات کرتے ہیں، اندھادھند چالانات میں اضافہ ہوتا جارہا ہے۔ آج رواج بن گیا، کئی برسوں سے لوگوں کو عادت ہوگئی کہ پولیس والے ایک مقام بنا لیتے ہیں اور وہاں ٹھہر کے چالانات کرتے ہیں، لیکن چار قدم پر ٹرافک جام ہو جاتی ہے، وہاں انتظام کے لئے کوئی نظر نہیں آتا۔ اب چالانات کا طریقہ بھی ایسا ہوگیا کہ کانسٹیبل اور ایس آئی کو ایک Digital Camera دے دیا گیا، وہ چوراستہ پر کھڑے ہوتا، ہوٹل کے شیڈ میں کھڑے ہوتا ہے، ایک ہاتھ میں سگریٹ اور ایک ہاتھ میں کیمرا ہوتا، ایک بچہ سیدھا خاموشی سے جارہا ہے، اس کی فوٹو کھینچ لیتا اور اس پر جھوٹا چالان بک کر دیتا۔ اس کے اوپر کوئی تحقیق کرنے والا نہیں ہے کہ وہ چالان genuine ہیں یا جھوٹے ہیں۔ ایسے کئی واقعات ہیں جو ہم اپنی آنکھوں سے دیکھا ہوا مشاہدہ پیش کر رہے ہیں۔ بعض

کے لحاظ سے آپ اس کا سروے مت کیجئے کیونکہ چار سال ہوگئے، موجودہ سروے کے لحاظ سے راشن کی دوکانوں میں اضافہ ہونا چاہئے کیونکہ راشن کی دوکانیں کم ہیں، راشن کارڈس زیادہ ہیں، اور اس کے فاصلے بھی بڑے ہیں، دور دور دوکانوں پر جا کر لوگوں کو راشن لینا پڑتا ہے، صحیح انداز سے راشن کے دوکانوں کی ترتیب ہونی چاہئے۔ راشن کارڈ ہولڈرس کو راشن لینے کے لئے قریب سے قریب دوکان کی سہولت پہنچائی جائے تو بہتر رہے گا۔ آبادی کے تناسب سے راشن کی دوکانیں نہیں ہیں۔ بعض دوکانوں پر بہت زیادہ راشن کارڈس ہیں، بعض دوکانوں پر بہت کم راشن کارڈس ہیں۔ آپ ان تمام تفصیلات کو معلوم کرتے ہوئے عوام کی سہولت کے لئے آسانی پیدا کریں اور مزید راشن کی دوکانیں قائم کرنے کی اجازت دیں۔ سابقہ حکومت نے 2014 میں دیپم اسکیم کے ذریعہ غریب عوام کو گیاس کنکشن دینے کے لئے جو اسکیم چلائی، اس کے تحت 6,25,000 کنکشنس دئے گئے تھے۔ اب مالیاتی سال ختم ہونے کو آرہا ہے، آئندہ 16-2015 کے لئے 3,12,500 کنکشنس دینے کا آپ نے ارادہ ظاہر کیا ہے، اس target میں مزید اضافہ ہونا چاہئے، یہ بہت کم ہے، صحیح طریقہ سے اس سے استفادہ نہیں کیا جاسکتا۔ گرانی میں روز بروز اضافہ ہوتا جارہا ہے، قیمتیں بڑھتی جارہی ہیں، عید اور تہوار کے موقع پر اشیاء جیسے آٹا اور تیل دینے کے لئے جس اسکیم کا اعلان کیا گیا تھا، جہاں اس کا آغاز ہوا، کیا اس سے فائدہ ہوا؟ اس کی تفصیلات سے بھی ایوان کو واقف کروانا ضروری ہے۔ جناب اسپیکر صاحب! ہوم ڈپارٹمنٹ کے تعلق سے کہنے سے قبل Road Transsport کے تعلق سے کہوں گا کہ ہمارے پاس RTC بسوں کا محکمہ ہے، انتہائی اچھی کارکردگی ہوتی ہے، حکومت سے اس کو فائدہ ہوتا ہے، خصوصاً پرانے شہر میں جہاں سڑکیں تنگ ہیں، وہاں پر منی بسیں چلانے کی ضرورت ہے، اور وہاں پر منی بسوں کا اضافہ کرنا چاہئے۔ اور اطراف و اکناف میں بے شمار لوگوں کو تکلیف ہو رہی ہے، بسوں کی تعداد میں اضافہ ہونا چاہئے اور بس شلٹرس قائم ہونے چاہئیں۔ بلدیہ کی طرف سے ایک آرڈر نکالا گیا ہے کہ کوئی کمپنی اگر advertisement دینا چاہتی ہے تو advertising company کو یہ بس شلٹرس ان کے حوالہ کر رہے ہیں کہ وہ اپنا مقام خود منتخب کرلیں۔ جہاں پر ان کی publicity زیادہ ہوتی، وہ وہاں پر بس شلٹرس قائم کریں گے، لیکن لوگ جہاں پر بسوں کے لئے کھڑے ہوتے ہیں، وہاں بس شلٹرس کی ضرورت ہے، وہ یہ محسوس نہیں کر رہے ہیں۔ وہ لوگ اپنا فائدہ دیکھتے ہیں، لیکن عوام کو دوسری طرف مشکل ہوتی ہے۔ طلبہ اسکولوں اور کالجوں کو جانے کے لئے دھوپ میں روڈ پر کھڑے ہوئے ہیں، بس شلٹروں میں اضافہ ہونا چاہئے، جہاں طلبہ کو ضرورت ہے، جہاں عوام کو ضرورت ہے، وہاں بس شلٹرس قائم کرنا چاہئے تاکہ ان کو دھوپ میں کھڑے ہونے کی نوبت نہ آئے۔ مزید بسوں کا اضافہ کرنا چاہئے۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ RTC کے جو Contract employees ہیں، ان کے مسائل کو بھی حل کرنا چاہئے۔ Driver ہو یا Conductor ہو یا Mechanic ہو، ان کے مستقل روزگار کے لئے، ان کے بارے میں بھی فیصلہ کرنا چاہئے اور ان کے مسائل کو حل کرنا چاہئے۔ ہوم ڈپارٹمنٹ کے تعلق سے میں عرض کروں گا کہ ہوم ڈپارٹمنٹ کے allocation میں بھاری اضافہ کیا گیا۔ RTC کے بارے میں مجھ سے ایک item چھوٹ گیا تھا۔ پرانے شہر میں RTA Office قائم کیا گیا اور اکبرالدین اویسی صاحب نے اس کی نشاندہی کی تھی۔ اس کام کا بھی آغاز ہوا، آدھا کام ہو کر رک گیا، وہاں پر کام ادھورا ہے، میں حکومت سے چاہوں گا کہ اس کام کی جلد سے جلد تکمیل کرے۔ ابھی حال ہی میں چیف منسٹر صاحب نے

suspend کرکے اس کی مزید انکوائیری ہونا چاہئے کیونکہ ایک جھوٹے complaint کی بنا پر اس بچہ کو لاک اپ میں لاکر مارا گیا جس کی وجہ سے وہ نوجوان بچہ شیخ حیدر کل مر گیا، اس واقعہ کی پوری تحقیقات ہونا چاہئے، اس کے مرحومین کے ساتھ انصاف ہونا چاہئے، اس کے وابستگان نے جو مطالبہ کیا ہے، میں چاہوں گا کہ اس پر بھی غور کیا جائے اور حکومت کی طرف سے ان کے لئے ایکس گریشیا کا بھی اعلان ہونا چاہئے۔ ایسے بہت سارے کیسس ہیں، وقت نہیں ہے، میں ہوم منسٹر صاحب کو ایک تفصیل لیٹر بتاؤں گا کہ آج سے آٹھ مہینے پہلے سنگاریڈی میں ایک صاحب کو درخت سے باندھ کر، درانتیوں سے مار کر ان کو ختم کر دیا گیا، لیکن آج تک ان کے قاتلوں کو گرفتار نہیں کیا گیا۔ نظام آباد کے قریب ایک گاؤں میں ایک نوجوان بچہ کو دن دہاڑے مار کر ختم کر دیا گیا، لیکن اس کے سرغنہ کو آج تک گرفتار نہیں کیا گیا، دیگر لوگوں کو گرفتار کیا گیا، اصل سرغنہ آزادی کے ساتھ پھر رہا ہے، میں یہ تمام تفصیلات ہوم منسٹر صاحب کو بتاؤں گا۔ ایک مہینہ پہلے پہاڑی شریف پولیس اسٹیشن کے حدود میں غوث، ادریس اور کریم نام کے تین بچوں کو لے جا کر برہنہ کر کے، رسی سے کھمبے سے باندھ کر، ان بچوں کو تین دن تک مار کر جھوٹے مقدمات میں ملوث کر کے ان کو جیل میں بھیجا گیا۔ وہ پندرہ دن تک دواخانہ میں زیر علاج تھے۔ ہمارا مطالبہ ہے کہ پہاڑی شریف کے انسپکٹر جس نے بذات خود مار پیٹ کی اور اے سی پی، شمس آباد، دونوں نے مل کر بے قصور، غریب بچوں کو مارا ہے، میں ہوم منسٹر صاحب کو تصاویر دوں گا، وہ دیکھ کر یقین نہیں کریں گے پولیس کیسا ظلم کرتی ہے، میں چاہوں گا کہ وہاں مسلمانوں کے ساتھ انصاف کیا جائے، اور پولیس پر سے مسلمانوں کا جو اعتماد اٹھ رہا ہے، اس اعتماد کو بحال کرے۔ آپ بتائیے کہ پولیس والوں کو کیا کام رہ گیا؟ سٹہ خانے چلتے ہیں تو وہ معمول لیتے ہیں، جوے خانے چلتے ہیں تو ان کو بند نہیں کرواتے، سیندی خانے رات دو بجے تک چلتے ہیں، بازار اور ہوٹل بند کرواتے، ان اڈوں کو بند نہیں کرواتے۔ جہاں دیکھو بڑے بڑے علاقوں میں، بنجارہ ہلز، جوبلی ہلز میں بڑی بڑی ہوٹلوں اور گھروں میں پارٹیاں ہوتیں، کیا ہوتا ہے وہاں پر؟ آج نوجوان بچوں کی زندگی تباہ ہو جارہی ہے، وہ افیم، گانجہ اور نشہ آور چیزوں کا استعمال کرتے ہیں، اسکولوں کے پاس whitener بیچا جاتا ہے، چھوٹے چھوٹے بچے whitener سے نشہ کرتے ہیں، اسکول کے بچوں کی پڑھنے کی عمر ہے، ان کو نشہ کی عادت ڈالنے کے لئے ایک منصوبہ بند طریقہ سے ان کی زندگی سے کھیلا جارہا ہے۔ کھانسی کی دوا کتنی ہے، اس سے بھی نشہ آتا ہے۔ ان چیزوں کی روک تھام کے لئے میں چاہوں گا کہ حکومت اس سلسلہ کی جو چیزیں ہیں، جیسے چرس ہے، گانجہ ہے، افیم ہے، جتنی نشہ آور چیزیں ہیں، پولیس کو ہر بات کی اطلاع ہے، Special Branch سیاسی لوگوں پر نظر رکھتی ہے کہ وہ کہاں جا رہے ہیں، کس سے مل رہے ہیں؟ ارے ان جرائم کرنے والوں پر بھی تو نظر رکھو، آپ کی حکومت کی نیک نامی ہوگی، آپ ہمیشہ اپوزیشن پر نظر رکھتے ہیں اور ان کی نگرانی کرتے ہیں، بہت اچھی بات ہے، کرنا چاہئے، ہم اس کی مخالفت نہیں کرتے لیکن کتنے شراب خانے، کتنے سٹے خانے، کتنے سود خور ہے، کتنے فینانس کے کاروبار کرنے والے ہیں، حکومت ان پر بھی نظر رکھے۔ آپ ان برائیوں کا خاتمہ کریں گے تو تلنگانہ کا نام روشن ہوگا۔ میں حکومت سے مطالبہ کروں گا کہ میں نے جتنی باتیں آپ کے سامنے پیش کی ہیں، آپ اس پر غور کیجئے اور عمل کیجئے۔ ہم ہوم منسٹر صاحب کو ایک تفصیل رپورٹ دیں گے۔ سنگریٹی ورکرس پر جھوٹے کیس ڈال کر ان کو اضلاع میں پریشان کیا جارہا ہے، ہم اس کا بھی نوٹ دیں گے۔ میں آخر میں یہی کہوں گا کہ مجلس اتحاد المسلمین نے آپ کے سامنے جو مطالبات پیش کئے ہیں، توقع ہے کہ

لوگوں کی گاڑیاں گھروں میں ہیں، لیکن ان نمبرس پر چالان کر کے رسید بھیج دی جاتی ہے۔ چالانات پر کنٹرول کرنا چاہئے کیونکہ غریبوں کا اس میں زیادہ نقصان ہے۔ 2 wheelers والے اس کا زیادہ نشانہ بنتے ہیں، اور پھر یہ اندھا دھند چالان، پندرہ سو اور دو ہزار روپے کے چالانات، ان چالانات کو کم کرنا چاہئے۔ اور حکومت سے ہمارا مطالبہ ہے کہ وہ ٹرافک کو موثر بنائے۔ یہاں پر میٹرو ریل کے کاموں کی وجہ سے بھی ٹرافک میں خلل پڑ رہا ہے، ٹرافک کے مسئلہ کو حل کرنے کے لئے موثر اقدامات کی ضرورت ہے۔ حیدرآباد اور سکندرآباد کے اطراف کے علاقوں میں، جو GHMC کے ایریے میں آتے ہیں، سائبر آباد کمشنریٹ اور حیدرآباد کے دیگر علاقوں میں، دونوں شہروں کے پندرہ علاقوں کو cover کرتا ہے، جو ایریا 70 لاکھ کی آبادی پر مشتمل ہے، سائبر آباد کے علاقہ میں گاڑیوں کی کثرت کی وجہ سے حادثوں میں اضافہ ہو رہا ہے، پرانی گاڑیاں جس کا ذکر کیا گیا تھا، اس کی وجہ سے بھی ایسا ہو رہا ہے، جبکہ اس کا period ختم ہو گیا، ان ناکارہ vehicles کو نکال کر، جبکہ نئی گاڑیاں خرید رہے ہیں، تو پرانی گاڑیاں نکالنا چاہئے، جس کی وجہ سے حادثات میں اضافہ ہوتا جارہا ہے۔ میں آپ سے یہ بھی کہوں گا کہ جو سی سی ٹی وی کیمرے نصب کئے جارہے ہیں، ان سے کافی مدد ملے گی اور اس سلسلہ میں Fire Stations کی تعداد میں بھی اضافہ ہونا چاہئے، یہ حقیقت ہے کہ ہمارے شہر میں Fire Stations کی قابل لحاظ تعداد نہیں ہے۔ Shopping malls, I.T.Companies میں اور multiple complexes میں، کالجس، اسکولس اور دیگر جگہوں پر جہاں پر آگ لگنے کے واقعات اتفاقی طور پر ہوتے ہیں، ان کے تحفظ کے لئے Fire Stations کا قیام ضروری ہے، اور Fire Stations کے عملہ میں بھی اضافہ ہونا چاہئے اور ان کے تقررات بھی بے حد ضروری ہیں۔ حال ہی میں ملے پلی میں آگ لگنے کا واقعہ ہوا جس کی وجہ سے کئی دکانات جل گئے اور لوگوں کو بھاری نقصان کا سامنا کرنا پڑا۔ اس طرح کے واقعات کا پھر سے اعادہ نہ ہو، اور دوبارہ ایسے حادثات رونما نہ ہوں، اس کے لئے Fire Stations کی تعداد میں اضافہ اور اس کے عملہ میں اضافہ بے حد ضروری ہے۔ سٹی پولیس کی کئی گاڑیاں ناکارہ ہیں، سٹی پولیس میں کئی جائیدادیں مخلوعہ ہیں، ان کو پر کرنے کے لئے جلد سے جلد تقررات کا اعلامیہ جاری کر کے تقررات کو عمل میں لانا چاہئے، تلنگانہ کی تشکیل کے بعد محکمہ پولیس میں ہر علاقہ میں تناسب آبادی کے لحاظ سے مسلمانوں کو ملازمتوں کا موقع فراہم کرنا چاہئے، جتنی جائیدادیں خالی ہیں، ان کو fill up کرنا چاہئے۔ Outer Ring Road پر، جہاں پر State Highway and National Highway حیدرآباد کے اطراف احاطہ کئے ہوئے ہیں، وہاں پر بھی دن بہ دن حادثات میں اضافہ ہوتا جارہا ہے۔ اس کی روک تھام کے لئے اقدامات کی ضرورت ہے۔ ریاست تلنگانہ میں موٹر گاڑیوں کے اعداد و شمار جس میں motor vehicles اور دیگر لاریاں شامل ہیں، 78 لاکھ کی تعداد بتائی گئی ہے، اب ضرورت اس بات کی ہے کہ یہ جو پرانے اور ناکارہ ہو چکے ہیں، انہیں ختم کر کے نئے vehicles خریدنا چاہئے۔ Law and order کے سلسلہ میں میں کہوں گا کہ کل ہی نظام آباد میں شیخ حیدر نامی ایک نوجوان بچہ کو چوری کے جھوٹے کیس میں لاک اپ میں لاکر مارا گیا، اور اس کا انتقال ہو گیا، شبیہ زخمی ہوا تھا، وہاں دواخانہ میں داخل کیا گیا تھا، علاج نہیں ہوا، گاندھی ہاسپٹل میں لایا گیا، MIM کی طرف سے وہاں کے ایس پی سے نمائندگی کی گئی، اور اس تعلق سے ایس پی نے ایک SHO اور ایک ہیڈ کانسٹیبل کو suspend کیا، جبکہ اس میں اور تین لوگ شامل ہیں، ان کو بھی

آپ ان مطالبات کو قبول کریں گے، اور اس کا جواب اپنے reply میں دیں گے، شکریہ، خدا حافظ۔

శ్రీ చింతల రామచంద్రారెడ్డి : అధ్యక్షా, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, సహాయం, ఆబ్కారీ నిర్వహణ, వాణిజ్య పన్నుల నిర్వహణ, రవాణా నిర్వహణ, హోం పాలన, వ్యవసాయం, పశుసంవర్ధన, మత్స్యాగారాలు, సహకారం, పౌర సరఫరాల నిర్వహణ వంటి 9 పద్దులపై ఒకేరోజు మాట్లాడాలంటే కొంత సమయం అయినా ఎక్కువ ఇవ్వండి లేదంటే వాటిని విడదీయండి.

మిస్టర్ స్పీకర్ : కొంత సమయం ఎక్కువ తీసుకోండి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి : అధ్యక్షా, నేను ముందుగా హోం శాఖ గురించి మాట్లాడతాను. హోం డిపార్ట్‌మెంట్‌కి రూ. 4312/– కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చినట్లు కనబడుతోంది. చాలా సంతోషం. అయినప్పటికీ తక్కువే. ఈ అమౌంట్ సరిపోదు. బంగారు తెలంగాణలో అన్ని జిల్లాలకు ఈ పోలీసు వ్యవస్థ చాలా ముఖ్యం. పోలీసులు నిరంతరం ప్రజల మేలు కోరుకుని, ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చడానికి, రాత్రిపగలు, కృషి చేస్తున్నటువంటి విషయాన్ని మనం హర్షించాలి. తెలంగాణ రాష్ట్రంలో 4433 కొత్త వాహనాలను కొనడానికి రూ. 271 కోట్లు తెలంగాణ ప్రభుత్వం వెచ్చించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

2.50 ము. అయితే 3,883 వాహనాలను హైదరాబాదు మరియు సైబరాబాదు సిటీలకిస్తే మిగతా 550 వాహనాలు తొమ్మిది జిల్లాలకు ఎలా సరిపోతాయి? ఎప్పుడైతే జిల్లాలలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి కావలసిన అన్ని హంగులను కల్పించినప్పుడే మన గౌరవ ముఖ్యమంత్రి గారు కోరుకున్నట్లుగా విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి అవకాశముంటుంది. జిల్లాలలోని పోలీస్ స్టేషన్‌ల మెయింటెనెన్స్‌కు నెలకు రూ.50,000/, సిటీలో ఉన్న వాటికి నెలకు రూ.75,000/ ఇంకా మిగతా వాటికి నెలకు రూ.25,000/ అన్నారు. రూ.75,000/ ఇచ్చి 3,383 వెహికిల్స్ మెయింటెనెన్స్ అంటే డీజిల్‌కోసం వాడాలా లేదంటే పోలీస్ స్టేషన్ ఖర్చులకు వాడాలా? ఈ విషయంలో వివరణ ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి పోలీస్ స్టేషన్‌కు వాహనాలనిచ్చి వాటి డీజిల్‌కు కావలసిన నిధులు ఎక్కడి నుంచి వస్తాయి? పోలీస్ స్టేషన్‌లకు కేటాయించిన నిధులతోనే వాహనాలకు డీజిల్‌ను కూడా పోయించుకోవాలంటే నిధులు సరిపోవు. కాబట్టి తప్పనిసరిగా బడ్జెట్ కేటాయింపులు పెంచాల్సిన అవసరమున్నది. ఎందుకంటే 3,800 పైచిలుకు వాహనాలను ఇచ్చారు. అంతే కాకుండా పోలీస్ స్టేషన్‌లను మరియు పోలీసు వ్యవస్థను కూడా పెంచాలి.

శ్రీ నాయిని నరసింహారెడ్డి అధ్యక్షా, మేం కేటాయించిన నిధులు రూ.75,000/, రూ.50,000/, రూ.25,000/ కేవలం పోలీస్ స్టేషన్‌ల మెయింటెనెన్స్‌కే. వాహనాల మెయింటెనెన్స్ కోసం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి అధ్యక్షా, మంత్రిగారు వెంటనే క్లారిఫై చేశారు, చాలా సంతోషం. హైదరాబాదు నగరంలోని శాంతిభద్రతల గురించి చెప్పాలంటేమొన్న ఐఏఎస్, ఐపిఎస్ కాలనీలోని పార్కు దగ్గర జరిగినటువంటి పూజిత అనే అమ్మాయిది ఆత్మహత్యనా లేదంటే ఎవరైనా హత్య చేశారా అనేది మనకు వివరాలు తెలియాల్సి ఉన్నది. ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఐఏఎస్, ఐపిఎస్ క్వార్టర్ల దగ్గరనే ఈ విధంగా జరిగిందంటే హైదరాబాదులో శాంతిభద్రతలు ఏ రకంగా ఉన్నాయనేది గమనించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇకరేపులు, హత్యల గురించి చెప్పడానికే వీలు లేదు. డిజిపి గారు ఈ మధ్యన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన విషయాలను మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను. నగరంలో విదేశీ మాయగాళ్లను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతున్నది. ఇతర దేశాల నుంచి ఇక్కడికి విచ్చేసి వీసాలు లేకుండా ఎంతమంది ఉన్నారనేది మనం కనుగొన్నామా? ఇటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా? దీని గురించి ఇంటలిజెన్స్ రిపోర్టు ఏమైనా మీ దగ్గరికొచ్చిందా? వీళ్లను ఏ రకంగా అరికట్టడానికి మనం ప్రయత్నం చేస్తున్నామనేది సీరియస్‌గా తీసుకోవాలి. హైదరాబాదు నగరంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని డిజిపిగారు, కమీషనర్ గారు చెబుతున్నారు కాబట్టి దీని విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా మాకిచ్చిన బడ్జెట్ పుస్తకంలోని పేజి.నెం.13లో క్రైం తగ్గిందని చెప్పారు. మొత్తం కేసులు 2012లో 15,994 2013లో 16,365, 2014లో 18,902 అని చెప్పారు. ఇవి వారిచ్చిన నివేదికలే. అంటే క్రైం ఎక్కడ తగ్గింది? ప్రత్యేక స్థానిక చట్టాల చిల్లర కేసులు 2012లో 46,000 పైచిలుకు ఉంటే 2013లో 2,86,683, 2014లో 1,76,248 ఉన్నాయని చెప్పారు, ఈ చిల్లరకేసులేమిటో నాకైతే అర్థం కావడం లేదు. మిగతా అన్ని కేసులు కూడా 2012, 2013, 2014 తో పోల్చి చూస్తే ఎక్కువగానే ఉన్నాయి.

ద్విచక్ర వాహన చోదకులు ధరించే హెల్మెట్ల విషయం గురించి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నాను. కోటి

జనాభా ఉన్న హైదరాబాదు నగరాన్ని ట్రాఫిక్ సమస్య నుంచి ఏ రకంగా రక్షిస్తారనేది మంత్రిగారు చెప్పాలి. దీనికి ప్రత్యేకమైన కమీషనరేట్ ఏర్పాటు చేయాలి. హైదరాబాదు నగరంలోని ప్రజానీకానికి ట్రాఫిక్ సెన్స్ కలిగించే విధంగా పోలీస్ వ్యవస్థ చర్యలు చేపడితే బాగుంటుంది. పోలీసు సిబ్బంది రోడ్ల మీద ఎండనకా, వాననకా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం కోసం ఎనిమిది గంటలకు పైగా రోడ్ల మీద నిల్చోవాలి. ఎనిమిది గంటలు వారు రోడ్ల మీద నిల్చుంటే పొల్యూషన్ ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం గురించి గానీ ప్రభుత్వమేమైనా ప్రత్యేకమైన ఆలోచన చేస్తున్నదా? మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు చెప్పారని డిజిపి గారు ఆదరాబాదరాగా పోలీసులందరికీ ఇండ్ల నిర్మాణం చేయిస్తామని దీని విషయంలో మూడు రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించి మరీ చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల్లో పోలీసుల ఇండ్ల నిర్మాణం గురించి ఎందుకు కేటాయింపులు జరపలేదు? ఈ విషయంలో డిజిపి గారు తరువాత ప్రకటన చేయాల్సి వచ్చింది? పోలీసుల ఇండ్ల నిర్మాణానికి కావలసిన నిధులను ఎందుకు మన బడ్జెట్‌లో కేటాయించలేదు? ఇది దయచేసి గమనించాల్సిందిగా నేను ప్రార్థిస్తున్నాను. పోలీసు శాఖలోని కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు నగరంలో పనిచేస్తున్న వారికి ఇండిపెండెంట్ ఇండ్లు నిర్మించాలని మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మన తెలంగాణ రాష్ట్ర జనాభా నాలుగు కోట్లు. పోలీసు వ్యవస్థలో పోలీసులు ఉండాల్సిన పర్సంటేజ్ వంద మందికి ఒక కానిస్టేబుల్ చొప్పున ఉన్నారని అనుకుంటున్నాను. వంద మందికి ఒక కానిస్టేబుల్ అంటే నాలుగు కోట్ల జన సాంద్రత ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కనీసం నాలుగు లక్షల మంది పోలీసులు మనకు ఉండాలి. ఇప్పుడు ఎంత మంది ఉన్నారనేది మంత్రిగారు చెప్పాలి. హైదరాబాదులో ఉన్న కోటి జనాభాకు ఎంత పోలీసు వ్యవస్థ ఉన్నదనేది ఒకసారి ఆలోచించాలి.

3.00 ప.ము. సరైన రిక్రూట్‌మెంట్ లేకుండా సింపుల్‌గా హోమ్‌గార్డ్స్‌ని తీసుకొని పెడుతున్నారు. హోమ్‌గార్డ్స్‌ని రిక్రూట్ చేస్తారా హోమ్‌గార్డ్స్‌కు ఇచ్చేది 9వేల రూపాయలు. వాళ్లు కూడా పోలీసు వ్యవస్థలో పోలీసులు చేస్తున్న పనులనే చేస్తున్నందున వారికి కనీసం నెలకు రూ.15, 000 ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా హోమ్‌గార్డ్స్‌కి PF, ESI మరియు ఆదివారం కూడా సెలవు లేదు. మహిళ హోం గార్డ్స్‌కి ప్రసూతి సెలవులు కూడా లేవని తెలియడం జరిగింది. దయచేసి మంత్రి గారు వీరిపై ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. CRPF, స్పెషల్ పోలీసులు, మన పోలీస్ వ్యవస్థ అంతటిని ఒక గొడుగు కిందికి తీసుకొని రావాలని మొదటి నుండి కూడా ప్రయత్నం ఉంది. దీనిపై గౌరవ మంత్రి గారు ఏమైనా ఆలోచించారా, అదే విధంగా ఆక్టోపస్ వ్యవస్థ కోసం శంషాబాద్ దగ్గర 570ఎకరాల్లో నిర్మాణం జరుగుతోందని మంత్రి గారు చెప్పడం జరిగింది. అసలు ఆ వ్యవస్థ ఏమిటి దాంట్లో ఎంతమంది అధికారులు ఉన్నారు ఎంత మంది అధికారులను రిక్రూట్‌చేశారు ఎంత బడ్జెట్‌ను కేటాయించారు దానిని ఏ రకంగా ముందుకు తీసుకువెళ్లాలను కుంటున్నారు. దేశంలో ఎక్కడైన టెర్రరిస్టుల దాడులు, ఉగ్రవాద దాడులు మత ఘర్షణలు ఉన్నట్లయితే దానికి మూలం మన హైదరాబాద్‌లోనే ఉంటుంది. ఆక్టోపస్‌ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయాలని ఆలోచించడం లేదు. అదే విధంగా కౌంటర్ ఇంటెలిజెన్స్ సిస్టమ్‌ని మనం ఎంతవరకు ప్లాన్ చేస్తున్నాము. కౌంటర్ ఇంటెలిజెన్స్ సిస్టమ్ ద్వారా అక్కడున్నటువంటి టెర్రరిస్టులు, ఉగ్రవాదులకు దగ్గరికి వెళ్లి ఏవిధంగా చేయాలనే విషయాలను మన వాళ్లు ఆలోచిస్తున్నారు. కావున, ఈ సారి దీనిపైన మనము ఏమైనా ఆలోచిస్తున్నామా లేదా విషయాన్ని తెలుపాలని కోరుతున్నాను. వీసా గడువు ముగిసినప్పటికి కూడా ఇల్లీగల్‌గా మన రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎంతమంది విదేశీయులు హైదరాబాద్‌లో ఉంటున్నారనే విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి గారిని కోరుతున్నాను. అడిషనల్ ఎస్పీ గారి నుండి మొదలుకొని, ACP, SI, ASI, Head Constable, Constables యొక్క ప్రమోషన్ పాలసీల విషయంలో వారి యూనియన్లలో ఉన్న ఇబ్బందుల కారణంగా అనేక కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బంగారు తెలంగాణను ఏర్పాటు చేసే దిశలో భాగంగా పోలీసు వ్యవస్థ కోసం కోట్లాది రూపాయాలను కేటాయిస్తున్న సందర్భంలో వీరందిరిని సమావేశపరిచి ఒక ప్రమోషన్ పాలసీ సిస్టమ్‌ని ఏర్పాటు చేసి అందరికి న్యాయం జరిగేలా చొరవ చూపించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

ల్యాండ్ రెవిన్యూ విషయంలో ప్రభుత్వం జీ.ఓ. నెం .58 మరియు జీ.ఓ.నెం.59లను తీసుకురావడం జరిగింది. గతంలో జీ.ఓ.నెం.166, జీ.ఓ.నెం.510 వంటివి చాలా సార్లు వచ్చాయి. ఇవే కాకుండా హైదరాబాద్ నగరంలో GHMC, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ మరియు అర్బన్ కమ్యునిటి డెవలప్‌మెంట్ ఈ మూడు విభాగాలు కలిపి 1445నోటిఫైడ్ స్లమ్స్‌ని ఓకే చేశారు. ఇది కొన్ని సంవత్సరాల నుంచి వచ్చింది. స్లమ్స్‌లో, ఫిలింనగర్ లాంటి ప్రదేశాల్లో చాలా మందికి పట్టాలు ఇచ్చారు. వీటన్నింటిని ప్రక్కకు పెట్టి ప్రస్తుతం ఈ జీఓ నెం .58 మరియు జీఓ నెం .59 లను తీసుకురావడమేంటీ.

(అంతరాయం)

పేదలపై ప్రేమ ఉండే నోటిఫైడ్ స్లమ్స్ రావడం జరిగింది. మంత్రి గారు దీనిని గమనించాలని కోరుతున్నాను. 1,445 నోటిఫైడ్ స్లమ్స్‌కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, రేషన్ కార్డులు మొదలైనటువంటి అన్ని రకాల మౌలిక సౌకర్యాలను ఇవ్వడం జరిగింది మరియు వాటిని సర్టిఫై చేయడం జరిగింది.

(అంతరాయం)

మంత్రులకు మధ్య మధ్యన మాట్లాడే పోకు చాలా ఎక్కువ ఉంది. ఆ విధంగా మాట్లాడుతుంటే మాకు కూడా ఉత్సాహంగానే ఉంటుంది. మీరు మాట్లాడం కూడా చాలా సంతోషకరం. మీరు బాగా చేయడం లేదని చెప్పడం లేదు.

శ్రీ టి. హరిష్ రావుః అధ్యక్షా, రామ చంద్రా రెడ్డి గారిని బలోపేతం చేసే ప్రయత్నం చేశాను. వారిని నేనేమి కూడా అనలేదు. పేద వాళ్లకు పట్టాలిచ్చి వాళ్లను ఒక ఇంటివాళ్లను చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. May be notified slum. ఆ ఇంటికి పట్టాలిచ్చి, వాళ్లను లబ్ధిదారులుగా చేయాలి, ఏ రాత్రి ఏ జేసీబీలో అధికారులు వచ్చి ఇళ్లను కూలగొడుతారనే ఆందోళనలో పేద వాళ్లు ఉండకూడదని ముఖ్యమంత్రి గారు వాళ్లను హక్కుదారులుగా చేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను వేరే ఉద్దేశంతో మిమ్ములని ఇంటరప్ట్ చేయలేదు. ప్రభుత్వం చేసే దానికి బిజేపి వ్యతిరేకమా బిజేపి పేదలకు పట్టాలివద్దనుకుంటుందా ప్రభుత్వ భూమిలో తెలిసో తెలియకో గతంలో గుడిసెలు వేసుకొని, ఇళ్లను నిర్మించుకున్న పేదవాళ్లను మా ప్రభుత్వం ఒక ఇంటివాళ్లుగా గుర్తించడానికి వాళ్లను హక్కుదారులుగా చేయడానికి వాళ్లకు పట్టాలివ్వాలని అనుకొంటున్నాము. పేదవాళ్లకు పట్టాలివ్వాల్సిన అవసరం లేదు, ఆ జీ.ఓ. నెం .58 మరియు జీ.ఓ .నెం .59ల, అవసరమే లేదనే ధోరణిలో వారు మాట్లాడితే అది కరెక్టు కాదని, దానిని సవరించే ప్రయత్నమే చేశాను.

డా.కె.లక్ష్మణ్ఃు అధ్యక్షా, మా సభ్యుడు ప్రస్తావించిన అంశం ఏమనగా.. హైదరాబాదులో దాదాపుగా ఇప్పటివరకే 1500పైగా స్లమ్స్ మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా గుర్తించబడి ఉన్నాయని, వాటికి కొన్ని మౌలిక సదుపాయలను కల్పించారని, అవన్ని కూడా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున వాటన్నింటిని కూడా ఆటోమేటిక్ గా రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నదనే భావాన్ని వారు వ్యక్తం చేశారు. కానీ, మంత్రి గారేమో ప్రజలను, సభను తప్పుదోవ పట్టించే విధంగా పేదలకు పట్టాలివ్వడానికి బిజేపి వ్యతిరేకమా అనే విధంగా మాట్లాడటం జరిగింది. జీ.ఓ . నెం.58లో పేదలకు 125 గజాల భూమిని ఉచితంగా ఇవ్వాలని ప్రతిపాదించింది మేమే. ఈ జీ.ఓ నెం .59 ద్వారా మురికివాడల్లో నివసిస్తున్న వాళ్లు 125 గజాలపైగా భూమిని కలిగి ఉన్నారని మా సభ్యుడు చెబుతున్నారు. అలాంటి వాళ్లను అధనంగా ఉన్న భూమిని కొనుగోలు చేయమని చెబుతున్నారు. మా రామ చంద్రా రెడ్డి గారు చెప్పినట్లుగా అక్కడ రిజిస్ట్రేషన్ వాల్యుని చూసినట్లయితే గజానికి రూ.30–40 వేలుగా ఉంది. పోష్ కాలనీలైనా బంజారాహిల్స్‌లో ఉన్నటువంటి రేటే ఆ కాలనీల్లో కూడా ఉంది. మళ్లీ వాళ్లను కొనుగోలు చేయమనడం ఎందుకు ఇప్పటికే వారికి ప్రభుత్వం తరుపున అన్ని రకాల మౌలికసదుపాయాలను కల్పించడం జరిగింది. కావున, ఆటోమేటిక్‌గా పట్టాలిస్తే సరిపోతుందనే భావంతో చెప్పడాన్ని మంత్రి గారు ఇంకో రకంగా .....

శ్రీ కె. తారక రామా రావుఃు లక్ష్మణ్ గారు మీ రామ చంద్రా రెడ్డి గారిని మీరు బాగానే కవర్ చేశారు. రామ చంద్రారెడ్డి గారు కొంచం లెఫ్ట్, రైట్‌కు పోతే దానిని పార్టీ నాయకుడిగా మీరు సరిచేశారు ఆ విధంగా చేయాల్సిన బాధ్యత కూడా మీదే. ఆటోమేటిక్‌గా పట్టాలిచ్చే కార్యక్రమాలను గత ప్రభుత్వాలు చేయలేదని దానిని మేము చేస్తున్నామని చెబుతున్నాను. ఆటోమేటిక్‌గా పట్టాలిచ్చే ఆలోచన, ఆ పనిని కూడా వాళ్లు చేయలేదని, ఈ ప్రభుత్వం ఆవిధంగా చేసినదానికి మీరు హర్షం వ్యక్తం చేయండి, ప్రభుత్వాన్ని అభినందించండి. ఆల్‌రెడి అన్నీ నోటిఫైడ్ స్లమ్స్, మళ్లీ పట్టాలెందుకు, మళ్లీ జీ.ఓ. నెం.58 మరియు జీ.ఓ .నెం .59లు, ఆ జీ.ఓ. నెం .58,59 ల అవసరమేందని అనే ధోరణి అని రికార్డు తయారువుతున్నాయి. అలాంటి రికార్డులను మీరు సరిచేసే ప్రయత్నం చేశారు. we are for that. పేదవాళ్లకు పట్టాలివ్వాలని ఇది మంచి ఆలోచన అని మీరు రెక్టిఫై చేశారు. దానికి మేము దానిని స్వాగతిస్తాము మరియు అభినందిస్తాము.

శ్రీ సిహెచ్. రామ చంద్రా రెడ్డిఃు గౌరవ మంత్రి గారు చాలా బాగా చెప్పారు. నేను వారి ఆలోచనను కూడా స్వాగతిస్తున్నాను. కానీ, నేను చెబుదామని ప్రారంభించగానే మంత్రులు మరియు అటువైపు ఉన్నటువంటి సభ్యులు మమ్ములని డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తుండటాన్ని మొదటి నుంచి కూడా గమనిస్తున్నాను.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, వారు మా స్లో ను తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ఃు ప్లీజ్ సైలెన్స్. రామ చంద్రారెడ్డి గారు కంటిన్యూ చేయండి.

శ్రీ సిహెచ్. రామ చంద్రా రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పినటువంటి విషయంలో నేను చెప్పేదేమంటే .. గత ప్రభుత్వాలు ఇంతకు ముందే పట్టాలిచ్చాయి.

3.10 ప.ు అధ్యక్షా, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో రెవెన్యూ సెక్షన్‌లో తెలుసుకోమనండి. కలెక్టర్ ఆఫీసులో గాని, MRO, RDO ఆఫీసుల్లో గాని తెలుసుకోమనండి. దయ చేసి మంత్రిగార్ని తమరి ద్వారా ఆలకించాల్సిందిగా కోరుతున్నాను. ఎక్కడైతే పట్టాలిచ్చిన తరువాత, 3-4 అంతస్తులు కట్టుకున్న ఇండ్లకి పట్టాలు వుండి, నోటిఫైడ్ చేసిన స్లమ్‌లలో అన్ని వ్యవస్థలతో ఉన్నటువంటి ఆ స్లమ్స్ 25-30 సంవత్సరాల క్రిందట నిర్మాణం చేసుకున్న ఇండ్ల విషయంలో కూడా ఇప్పుడు జి.ఓ.నెం 58, 59 ప్రకారము రూ.2లక్షలకు పైగా ఇన్‌కమ్ వున్న వారికి 3 అంతస్తుల భవనాలు వున్నాయి. కాబట్టి, ఒక్కొక్క ఇంటికి దాదాపు రూ.15,000 అద్దె వస్తే, సంవత్సరానికి రూ. 1,80,000 ఔతుంది. వీరెక్కడైనా కూలి పని చేస్తే నెలకు రూ.2-3 వేలు సంపాదిస్తే అది సంవత్సరానికి రూ.24వేలు ఔతుంది. రూ.1,80,000+రూ.24,000 కలిపితే రూ.2,04,000 ఔతుంది. రూ.2లక్షలకు పైగా ఇన్‌కమ్ దాటింది కాబట్టి వీరు జి.ఓ.59 పరిధిలోకి వస్తారు. జూబ్లి హిల్స్ లో వున్నటువంటి మార్కెటు రేటుని జూబ్లి హిల్స్ ప్రక్కనే వున్న స్లమ్‌కి కూడా అదే రేటు నిర్ణయిస్తే ఎంత వరకు న్యాయమని గతంలో ముఖ్యమంత్రి గారిని తమరి ద్వారా కోరడం జరిగింది. నగర మంత్రులను తీసుకెళ్లి అక్కడిక్కడే నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారు. ఆ విషయమే నేను చెప్పాలని అనుకున్నాను. శ్రీనివాస్ యాదవ్ గారు కూడా మంత్రులను, ముఖ్యమంత్రి గారిని కూడా తీసుకుని వెళ్లి నిర్ణయం చేద్దామని గత సారి చెప్పారు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ఃఅధ్యక్షా, హైదరాబాద్ సిటీలో సుమారు 900 లకు పైగా నోటిఫైడ్ స్లమ్స్ వున్నాయి. ఓవరాల్‌గా తీసుకున్నప్పుడు సుమారు 40-50 సంవత్సరాల నుండి హైదరాబాద్ సిటి లో నివాసం వుంటున్నారు. కాని, చాలా ప్రభుత్వాలు నేను కూడా చూశాను, ఆ ప్రభుత్వాల్లో వున్నాను. పేదరికంలో వున్న వారందరికి కాంగ్రెసు ప్రభుత్వం అక్కడక్కడ కొన్ని పట్టాలిచ్చిన మాట వాస్తవమే. ముఖ్యమంత్రి గారు పేద వర్గాలను దృష్టిలో వుంచుకుని తప్పకుండా వారికి న్యాయం చేయాలనే సంకల్పంతో ఒక మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆ మీటింగ్ లో మాట్లాడినప్పుడు హైదరాబాద్ సిటీలో వున్న పేదలందరికి గుడిసెల్లో పేదవాళ్లుగా నివసిస్తున్న వాళ్లందరికి తప్పకుండా పట్టాలు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో 58 జి.ఓ ఇచ్చారు. 125 గజాలకు పైన వున్న వాళ్లకు అక్కడ వున్న మార్కెట్‌రేటు కడుతున్నారని మిత్రులు రామ చంద్రా రెడ్డి గారు అడిగారు. ఇక్కడ వున్న తేడా ఏమిటంటే గత ప్రభుత్వాలు ఒక జి.ఓ విడుదల చేసినప్పుడు ముందు వున్న రేటు ఇప్పుడు పెరిగి వుంటే 0-1 నుండి మొదలు పెడితే మొత్తం గజాలు ఎన్ని వున్నాయో ఆ గజాలన్నిటికి రేటు వేస్తారు. కాని, ముఖ్యమంత్రి గారు పేద వాళ్లు పేదవారిగా వుండకూడదు. బంగారు తెలంగాణ నిర్మాణం జరగాలంటే పేదరికం పోవాలనే ఉద్దేశ్యంతో ఆలోచిస్తున్నారు. ఉదాహరణకు 150 గజాలు ఉంటే 125 గజాల వరకు రేటు నిర్ణయించకుండా మిగిలిన 25 గజాల వరకే రేటు నిర్ణయించడం అనేది చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. రెండవది 125 గజాల తరువాత ఉండే భూమికి 10 % మాత్రమే కట్టమని చెప్పారు. హైదరాబాద్ సిటీలో ఎలక్షన్ కోడ్ ములాన కొంచెం డిలే జరిగింది. హైదరాబాద్ సిటి లో ముఖ్యమంత్రిగారు మీటింగ్ పెట్టి ఇమీడియట్‌గా ఇవ్వాలని నిర్ణయించడం పేపర్లలో,టి.వి. లలో చూడడం జరిగింది. గౌరవ రామ చంద్రా రెడ్డి గారు చెప్పినట్టు ఖైరతాబాద్ నియోజక వర్గంలోని ఫిల్మ్ నగర్‌లో సుమారు 18 స్లమ్స్ వున్నాయి. అవి చాలా ఖరీదైనటువంటివి. రామ చంద్రా రెడ్డి గారు నాతో మాట్లాడినప్పుడు నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకుని వెళ్లాను. వాళ్లు క్రిందటి సారి ప్రశ్న అడిగినప్పుడు, నేనే అక్కడికి వస్తాను. దత్తాత్రేయ గారు, మీరు, నేను అందరం కలసి అక్కడికి వెళ్లి అక్కడే డిసైడ్ చేస్తానని గౌరవ సభ్యులకు ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వేలాది మంది బిలో పవార్టీ లైన్ లో వున్న వారందరికి ముఖ్యమంత్రి గారు పేదరికం పోవాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అక్కడికి వెళ్లిన తరువాత తప్పకుండా నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డిఃఅధ్యక్షా, ఈ స్కీమ్ పెట్టినప్పుడు 7915 ఎకరాల ప్రభుత్వ స్థలాల్లో అన్యాక్రాంతమైనదని మనవాళ్లు అప్పుడు చెప్పడం జరిగింది. ఇది రూ.10,456 కోట్లు ఆదాయార్జన రావడానికి ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎక్కువ ఆదాయం వస్తుందని ఈ స్కీమ్ పెట్టడం జరిగింది. కాని, తరువాత జరిగిన విషయాలు చూస్తే 125, 200 గజాలకు సంబంధించి జీ.ఓ.నెం.59 లో గౌరవ మంత్రిగార్లను, ఉప ముఖ్య మంత్రి గారిని, ముఖ్య మంత్రి గారిని కోరేది ఏమంటే సర్‌ప్లస్ ల్యాండ్ లో ఉన్నటువంటి ల్యాండ్ గత 50-60 సంవత్సరాల క్రితం కొనుకున్న వారు చాలా మంది వున్నారు. ఉదాహరణకు రాజ్ భవన్ ముందు వున్న మదర్‌సా మక్తా, ఆ ప్రక్కనే వున్నటువంటి రాజ్‌నగర్, మారుతీ నగర్ వీరంతా 40-50 సంవత్సరాల క్రితం కొనుక్కుని, రిజిస్ట్రేషన్

చేసుకున్నారు. ఇప్పడు ప్రభుత్వం సిక్కం భూమి అని అంటే ఎలా? 166 జి.ఓ వచ్చినప్పుడు వాళ్లు అస్టై చేసుకున్నారు. 505 జి.ఓ విడుదల చేసి ఆనాడు రూ.200 లకు రిజిస్ట్రేషన్ చేసుకోమని గత ప్రభుత్వాలు చెప్పడం కూడా జరిగింది. ఫిల్మ్ నగర్ 18 బస్తీలు, ఎన్.బి.టి., ఎల్.బి.నగర్, ఉదయ్ నగర్,నవ యుగ నగర్, సింగార్ కుంట, ఇందిరా నగర్, రెహమత్ నగర్, గాయత్రి హిల్స్, కృష్ణా నగర్ లాంటివి నా నియోజక వర్గంలో దగ్గర దగ్గర 25 నుండి 30 వరకు స్లమ్‌లు ఉన్నాయి. 30-40 సంవత్సరాల క్రిందట డబ్బులిచ్చి కొన్నారు. అదే జూబ్లీహిల్స్‌లో గనక వాళ్లు కొని ఉంటే వారు వందల కోట్లకు అధిపతులు అయ్యేవారు. ఆనాడు రాజ్ భవన్ ముందు గజం రూ.5-10 లకు కొన్నారు. 60-70 సంవత్సరాల క్రితం జూబ్లీహిల్స్ పోవడానికి దారి కూడా లేదు. ఈనాడు జూబ్లీహిల్స్ లో గజం రూ.1,00,000 లేదా 1,25,000 లకు అమ్ముడుపోతూ ఉండొచ్చు. వారు ఆ రోజు అక్కడ కొని వుంటే, . . . కాబట్టి, దీని మీద దయతో నగర మంత్రులు, ఉప ముఖ్య మంత్రి గారు, ముఖ్య మంత్రి గారు ఆలోచించి ఈ పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెగ్యులరైజ్ చేయాలి. 125 గజాలు నుంచి 150 గజాలు నోటిఫైడ్ స్లమ్స్‌లలో 10 % వాళ్లు కట్టాలని అంటున్నారు. కాని, నోటిఫైడ్ స్లమ్ అంటేనే రెగ్యులరైజ్ అని అర్థం. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వాళ్లు మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్, యు.సి.డి. ఈ మూడు డిపార్ట్‌మెంట్లు కూర్చుని, కొన్ని సంవత్సరాలనుండి వాళ్లు అక్కడ నివాసం ఉంటున్నారు. కాబట్టి, వాటిని అఫీషియల్‌గా నోటిఫై చేశారు. జీ.ఓ.నెం.58లో రూ.2,88,882 దరఖాస్తులు వచ్చాయి. అదే 59 జి.ఓ ప్రకారము 10,132 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రభుత్వం పేద ప్రజల యొక్క ప్రభుత్వం. బంగారు తెలంగాణ ప్రభుత్వమిది. గౌరవ ముఖ్యమంత్రి గారు పేదల గురించి ఆలోచించే మహా వ్యక్తి అని బయట చెప్పుకుంటున్నారు. కాబట్టి, హైదరాబాద్ లో వున్న స్లమ్‌లలో 125, 200 గజాలు కొనుక్కుని, నోటరీ వున్నటువంటివాళ్లు, సర్‌ప్లస్, సికం భూముల్లో వున్నటువంటి వారందరికి గౌరవ మంత్రులందరు గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఒక్క రూపాయి కూడా కట్టకుండా రెగ్యులరైజ్ చేయించాల్సిన బాధ్యత ఉందని తమరి ద్వారా మంత్రులను, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

3.20 ప.మ. అధ్యక్షా, రైతుల గురించి చాలా మంది మాట్లాడారు. ఎద్దుకంట కన్నీరు చూడలేనటువంటి రైతన్న, కుటుంబాన్ని కుంభవృష్టి శోకాన నిలిచాడు. మెతకు సీమ మెదక్, అడవుల తల్లి అదిలాబాద్, ఉద్యమ కొలిమి కరీంనగర్, పోరుగడ్డ ఓరుగల్లు, నీనేరున్న ఇండేరు, గూడెంకొండ నల్గొండ ఊరేదైతేనేమి. రైతు బతుకు మొలకెత్తిన విత్తనం బతుకైంది. గద్దెనెక్కిన తెలంగాణ ప్రభుత్వమా ఇది రైతు శోకమా, రైతు శాపమా, ఇవి అంకెలు కావు, అక్షరాల ప్రాణాలు కాదంటారా . . . మరేమంటారు. వ్యవసాయం కుదేలై అప్పుల్లో కూరుకుపోయిన రైతన్న, అప్పులను తీర్చలేక మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడుతున్న విషయాన్ని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి గారే గత సభలో అంగీకరించారు. దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. రైతులకు వ్యవసాయానికి బడ్జెట్‌లో పెట్టిన నిధులు ఎంత రూ.8,432.28కోట్లు బడ్జెట్‌లో పెడితే, ప్రణాళికేతరణ క్రింద రూ.5,856.3 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. ప్రణాళికకు రూ.2,576.97 కోట్లు ఏవిధంగా సరిపోతాయి. రైతులను బాగుచేయాలని, రైతుల గురించి ఆలోచించాలని, రైతుకు సంబంధించిన అన్ని వ్యవస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కానీ, గతసారి కన్నా తక్కువ బడ్జెట్‌ను రైతులకు ఈ బడ్జెట్‌లో పెట్టారు. రూ.17వేలకోట్ల రైతు రుణమాఫీని ప్రతి సంవత్సరం రూ.4,250కోట్ల చొప్పున, 4 సంవత్సరాలకు ఇస్తున్నారనుకోవాలా, ఎందుకంటే గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో రూ.4,250 కోట్లే కేటాయించారు. రైతు 'రుణ మాఫీ'కి సంబంధించినటువంటి వడ్డీని ఈ 4 సంవత్సరాలకు ప్రభుత్వమే కడుతుందా అనే విషయాన్ని తెలపాలని, మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ప్లాన్ బడ్జెట్ కింద రూ.4,250 కోట్లు పెట్టామని బడ్జెట్ రోజున ఆల్‌రెడీ తెలియచేశాను. వడ్డీని నాన్ ప్లాన్ కింద పెట్టుకున్నాము. ప్రభుత్వంపై అనుమానాలను రేకెత్తించే విధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. దయచేసి, ఇటువంటివి మరల మరల చెప్పకండి, అనాలోచితంగా ప్రభుత్వాన్ని ఎందుకు అనుమానిస్తున్నారు. సమాచారం లేకుండా, ఆలోచన లేకుండా, పరిజ్ఞానం లేకుండా, అనుభవం లేకుండా, సీరియస్‌నెస్ లేకుండా ఎలా ఉన్నామనుకున్నారు రామచంద్రా రెడ్డి గారు.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు అనుభవం లేకుండానే చేశామా అని అంటున్నారు. నిజంగానే మంత్రి గారికి అనుభవం లేదు. తొమ్మిది మాసాలు అనుభవం ఎలా అవుతుంది. క్షమించాలి. ఏదైనా తప్పు జరిగితే ప్రభుత్వం వారు సరిచేస్తారని చెప్పాము. ప్రభుత్వం వడ్డీ విషయాన్ని బడ్జెట్‌లో పెట్టలేదు. మంత్రిగారు చాలా బాగా మాట్లాడుతారు. మైకు ఉంటే నాలుగైదు

గంటలు కూడా మాట్లాడగలరు, అందరినీ మెప్పించగల శక్తి, యుక్తి, ఆర్థిక శాఖ మంత్రి గారికి ఉన్నాయి. అందుకనే ముఖ్యమంత్రి గారు వీరిని ఎంచుకున్నారు. మాలాంటి వాళ్లను ఎలా కన్వీన్స్ చేయాలో మంత్రి గారికి బాగా తెలుసు. మాకు అనుభవం లేదు, మేము కొత్త వాళ్లము, మొదటిసారి అసెంబ్లీకి వచ్చాము. రైతులు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో మా కన్నా, మీకే బాగా తెలుసు. మేము పట్టణంలో ఉండే వాళ్లం. రైతులు పండిస్తే మేము తినేవాళ్లం. మా కంటే మీకే బాగా తెలుసు. దయచేసి రైతుల యొక్క బాగోగుల గురించి, వారి పిల్లల విద్యా విధానం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గౌరవ ముఖ్యమంత్రి గారిని మేము కోరుతున్నాము. నూటికి ఎనభైఐదు శాతం మంది రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తున్నారని తెలుసు. మంత్రిగారు మాట్లాడుతూ, భూసార పరీక్షలు నిర్వహించి వారి పట్టా పుస్తకాలలో వ్రాసిస్తామన్నారు. కానీ, దానికి ఎంత డబ్బు పెట్టామనే విషయాన్ని గమనించవలసిందిగా నేను వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.ఈ పద్ధతి గుజరాత్‌లో ఉంది. ఇప్పటి ప్రధానమంత్రి గారు అప్పటి గుజరాత్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఏవైతే వ్యవసాయాధారం ఉన్నాయో వాటన్నిటిపై భూసార పరీక్షలు నిర్వహించి, ఎక్కడ ఏ పంటలు పండించాలో వాటి సర్టిఫికెట్స్ కూడా రైతులకు అందచేశారు. మన రాష్ట్రంలో ఈ పద్ధతిని చేపడతారా అనే విషయాన్ని తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, 2014-2015 గాను భూసార పరీక్షల కోసం రూ.13కోట్ల, 72లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.93లక్షలు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. 28లక్షల, 80వేలు హెక్టార్లు, డ్రై ల్యాండ్‌లో పది హెక్టార్లను ఒక యూనిట్‌గా, 17,74,000 వెట్ ల్యాండ్‌లో రెండున్నర ఎకరాలను ఒక యూనిట్‌గా తీసుకుని ఇప్పటికే కార్యక్రమం మొదలుపెట్టాము. ఇప్పటికే ఒక లక్షా, 3వేల శాంపుల్స్ తీసుకున్నాము. ఆల్‌రెడీ పని స్టార్ట్ చేశాము. డ్రై, వెట్ ల్యాండ్స్‌ను మూడు సంవత్సరాలకు, మూడు భాగాలుగా విభజన చేసి, ప్రతి సంవత్సరం 3లక్షల,33వేల శాంపుల్స్‌ని తీసుకుంటున్నాము. 93వేల మంది రైతులకు హెల్త్ కార్డ్స్ బుక్ చేశాము.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి :అధ్యక్షా, రైతు ఆత్మహత్యల గురించి అందరూ ఘోషించి చెబుతున్నారు. ఈ మరణాలకు కారణం ముఖ్యమంత్రి పాత్ర ఉందని, ఈ ప్రభుత్వమని నేను అనడం లేదు. రైతు మరణాలపై మనం రైతులకు ఎంత వరకు నమ్మకము కలిగిస్తున్నాము. ఏ రకంగానైతే తెలంగాణ ఉద్యమంలో ఆనాడు అసువులు బాసినటువంటి వారికి కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాల నుంచి, అందరూ కలసి ఎవరూ ఆత్మహత్యలు చేసుకోకండని, తెలంగాణ రావటానికి మేము ఉన్నామని బి.జె.పి. నాయకులు అప్పుడు అందరికీ చెప్పారు. ఈ తొమ్మిది మాసాలలో 760మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే, మన తెలంగాణ ప్రభుత్వం ఏ రకమైనటువంటి నమ్మకాన్ని రైతులకు కలిగించింది. ఆత్మహత్య చేసుకున్న రైతులను 89 మందికే పరిమితం చేసి, రూ.50వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వితంతువులు ఎవరైతే ఉన్నారో వారికి ఏదైనా ఉపాధి కల్పించేందుకు, పశువులను, గొర్రెలను, ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కానీ, పశువులకు దాన, మరియు నీళ్లు, లేని పరిస్థితులున్నాయి. పశువులను వారు ఎలా పెంచి పోషించు కుంటారు. ఈ వ్యవసాయ విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా మా ప్రభుత్వం ఉందనే భరోసా వారిలో తేచ్చేందుకు, ఈ ప్రభుత్వం అన్ని పార్టీలను ఒక తాటిపైకి తేవాలని కోరుతూ, రైతులు ఎక్కడెక్కడ చనిపోయారో అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నం చేయాలి, ఇప్పటి వరకు ఎవరూ ఎక్కడికి వెళ్లలేదు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. చనిపోయిన వారికి 50వేలు మాత్రమే ఇచ్చారు. చిరకరకాల పేర్లపై సెలబ్రిటీలకు కోట్ల, కోట్ల రూపాయలు ఇస్తున్నారు కానీ, రైతు ఆత్మహత్య చేసుకుంటే వారిని పట్టించుకోరా అని హైకోర్టు ప్రభుత్వాన్ని నిలదీసి చివాట్లు పెట్టింది. కన్నబిడ్డల వలె సాకిన పంట కళ్లెదుటే ఎండిపోతుంటే, మరో వైపు అప్పుల వేధింపులు తాళలేక, రోజుకి 5-6 మంది రైతులు చనిపోతున్నారు. 2014 సంవత్సరాన్ని మనం రైతు మరణాల సంవత్సరంగా పెట్టుకుంటే బాగుండేదేమో, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వహిస్తోందని మొదటి నుంచి మేము చెబుతూ వస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం విశ్వనగరంగా తీర్చిదిద్దాలని, విశ్వంలోనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని, అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని చెబుతున్నారు. 780 మంది రైతులు అమరులైన విషయాన్ని తప్పనిసరిగా ఆలోచించాలని, ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

3.30 ప.మ. శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, చింతల రామచంద్రారెడ్డి గారు సభకు మొదటి సారిగా ఎన్నికైనా, వారికి అపారమైన రాజకీయ అనుభవం ఉంది. బిజెపి పార్టీలో సీనియర్ నాయకులు. వారికి రైతు కష్టసుఖాలు, పట్టణ ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసు. నిన్నగాక మొన్న కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడుగారు ఏమి మాట్లాడారో చదువుకుంటే అర్థమవుతుంది. అంతకంటే నేనేమి చెప్పదలచుకోలేదు.

శ్రీ చింతల రామచంద్రారెడ్డిః మంత్రిగారు సభలో లేనటువంటి వ్యక్తి గురించి మాట్లాడారు. ఆయన నా కన్నా చాలా సీనియర్. అన్ని ప్రభుత్వాలలో మంత్రిగా ఉన్నవారు. ఏప్రభుత్వమైనా, ప్రస్తుతం ఆయన మంత్రిగా ఉన్నారు. అలాంటి వ్యక్తి కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో అక్కడ వారు చెబుతారు. ఇక్కడ మీరు గెలిచారు, మేము చెప్పమన్నాము. మేము ఐదుగురమే గెలిచాము. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మీరు చెప్పండి మీరు మేము కలిసి చేద్దామని.

1946లో నిజాంసాగర్‌ను నిర్మించారు. 14 టిఎమ్‌సిల నీటి సామర్థ్యము ఉన్నటువంటి నిజాంసాగర్ చెరువు. అందులో రెండు టిఎమ్‌సిల కంటే ఎక్కువ నీరు వాడడం లేదు. దాని గురించి మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుంది. ఇదే రకంగా ఖరీఫ్‌లో 95370 క్వింటాల్సుకు, రబీకి 53850క్వింటాల్సు విత్తనాలు అవసరం కాగా ప్రభుత్వం ఒక్క క్వింటాల్ విత్తనాలు కూడా సరఫరా చేయలేదు.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః రామ చంద్రారెడ్డిగారు స్వీపింగ్ రిమార్క్స్ చేయవద్దు. అవాస్తవాలు చెబుతారని అనుకోలేదు. ఖరీఫ్ సీజన్‌లో 2014లో విత్తన సబ్సిడీ క్రింద రూ.84.76కోట్లు ఇచ్చారు. వారు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారా? ఖైరతాబాద్ రైతులు వాడుకోలేదేమో, తెలియదు కాని రాష్ట్రం అంతా వాడుకున్నారు.

శ్రీ చింతల రామ చంద్రారెడ్డిః రు.84 కోట్ల సబ్సిడీ ఎవరికీ ఇచ్చారు?

(అంతరాయం)

శ్రీ ఇ. రాజేందర్ః మీకు మొత్తం సమాచారం కావాలంటే, మాతో కలవండి. ప్రభుత్వం ఏమి చేస్తోంది, ప్లాన్, నాన్ ప్లాన్ ఏమిటి, పైసలు ఇచ్చామా, లేదా? మా గవర్నమెంట్‌లో బిజెపి పార్టీ చేరితే అన్ని విషయాలు తెలిసే ఆస్కారం ఉంటుంది. అన్ని విషయాలు తెలుస్తాయి. అప్పుడు చర్చలు ఉండవు. మీరు మాతో జాయిన్ అవ్వండి, అన్ని విషయాలు మీకు తెలుస్తాయి. నేను ఎక్స్‌ప్లెయిన్ చేయనవసరం లేదు.

శ్రీ చింతల రామచంద్రారెడ్డిః మమ్ములను ప్రభుత్వంలో చేరమంటున్నారు, కలిసి రమ్మంటున్నారు.

శ్రీ ఇ. రాజేందర్ః అన్నా, విషయాన్ని పదే పదే వందసార్లు చెబుతున్నాము. ప్లాన్, నాన్ ప్లాన్ గురించి చెబుతున్నాము. రా అన్నా, మొత్తం బుక్స్ ఏమి కావాలో తీసుకుపో. దయచేసి తెలుసుకొని మాట్లాడే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ...

(అంతరాయం)

శ్రీ చింతల రామచంద్రారెడ్డిః మంత్రిగారు తెలుసుకొని మాట్లాడమని అంటున్నారు. కడియం శ్రీహరిగారు కూడా చెబుతున్నారు. ఎడ్యుకేషన్ మీద కూడా చెబుతాను. తెలిసీ, తెలియక మాట్లాడడం లేదు. తెలిసే మాట్లాడుతున్నాము. ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాము. ప్రస్తుత ప్రభుత్వం కొన్ని సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వం కాదు. వారేమో ఎగిసి ఎగిసి పడుతున్నారు. తాము ఏమో చేస్తాము, తాము తప్ప ఇంకెవరూ చేయలేరు, ఇంతకుముందు (టి.ఆర్.ఎస్‌ను ఉద్దేశించి) ఎవరూ ఏమీ చేయలేదు., అన్ని తమ ద్వారానే జరుగుతాయని, ఇప్పుడే తమ ప్రభుత్వం పనితీరు మొదలైందని చెప్పకుంటున్నారు. ఏమి లేకుండా ఇక్కడ మనందరం కూర్చున్నమనుకుంటే పొరపాటు. దయచేసి అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

వ్యవసాయం గురించి చెప్పి ముగిస్తాను. ముగ్గురు మంత్రులు, నలుగురు మంత్రులు పెంబడి పడుతున్నారు. ఇంతమంది ఎక్స్‌పర్ట్స్ వద్ద నేర్చుకునే అవకాశం మాకు కలిగిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి తరువాత పెద్దన్నగా నువ్వే కనపడుతున్నావు.

ఆర్‌టిసి గురించి మొత్తం తెలంగాణ సమాజం అంతా (హైదరాబాదు తప్ప) జిల్లాల్లో ఉన్నటువంటి ప్రజానీకం అంతా ఆర్‌టిసిపైన ఆధారపడి ఉంది. ఆర్‌టిసిలో ఉన్నటువంటి ఈనాడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండూ విడిపోకుండా కలిసి ఉన్నాయనే నెపంతో ఈ తొమ్మిది నెలల్లో ఎంత చేయాలో అంత దృష్టిసారించలేదని స్పష్టంగా కనిపిస్తుంది. ఎందుకంటే మంత్రిగారు చెబితే చెప్పారు అధ్యక్షా, 2014–15వ సంవత్సరంలో 340 కొత్త బస్సులను , పాత బస్సుల స్థానంలో 449 కొత్త బస్సులను ప్రవేశ పెట్టాలని ప్రణాళిక రూపొందించామని చెప్పారు. వారు చెప్పినది నేను చెప్పడం లేదు. 278 బస్సులు ప్రవేశ పెట్టారని మంత్రిగారు స్వయంగా చెప్పారు. జెన్‌ఎన్‌యుఆర్‌ఎమ్ క్రింద 245 బస్సులు సమకూర్చాలని అన్నారు. దీని లాసెస్ 70 శాతం కేంద్రం బరాయిస్తుందని చెప్పినా కాని రాష్ట్ర ప్రభుత్వం సరైన అవగాహనతో ముందుకు సాగడం లేదని స్పష్టంగా కనిపిస్తుంది.

మజ్లిస్ సోదరులు మాట్లాడుతూ బస్ షెల్టర్సుకు, బస్ డిపోలలో ఉన్నటువంటి టాయిలెట్సు, మంచినీటి వ్యవస్థ, మహిళలకు కూర్చోవడానికి వ్యవస్థ ఏర్పాటు మన తెలంగాణ ప్రభుత్వం చేయాలని మీ ద్వారా మంత్రులను కోరుతున్నాను. పాత పద్ధతి పాత బస్‌స్టాండ్‌లే, కూర్చోవడానికి సరైన బెంలు ఉండవు, సిమెంట్ బల్లలు

లేవు, నుంచొని దుర్వాసన పీలుస్తూ బస్సుల మీద ఆధారపడిన ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ. ప్రొపర్షేనేట్‌గా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ ఎంత పర్సంటేజ్ చేయాలో తెలపాలి. ట్రాన్స్‌పోర్టు విషయంలో బాధ్యత వహించాలి.

ఇప్పటికి తెలంగాణ రోడ్డు రవాణ వ్యవస్థలో 57044 మంది ఉద్యోగస్తులున్నట్టు మంత్రిగారు చెప్పడం జరిగింది. మరి దీని ద్వారా ఈ 2015-16 సంవత్సరంలో వారి యొక్క మెడికల్‌కు సంబంధించి రూ.60కోట్లు పెట్టడం జరిగింది. ఎస్టిమేట్ వేయడం జరిగింది. అదెలా సరిపోతుంది? ఎలా సరిపోతాయో ఒకసారి ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

3.40 ప.మ. | హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్స్‌కి సంబంధించి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు పెత్తనం ఇచ్చారు. వారు, సమయానికి ఆర్డర్స్‌ని అందించలేకపోతున్నారు. ఈ విషయమై మంత్రి గారు చర్య తీసుకోవాలి. చెక్‌పోస్టులకు సంబంధించి సరైన ఆలోచన లేదు. పాత చెక్‌పోస్టులున్నాయి. ప్రభుత్వ ఖాజానాకు డబ్బు చెక్‌పోస్టుల నుండి వస్తుంది. న్యూ మెహికిల్స్ రిజిస్ట్రేషన్ ద్వారా, చెక్‌పోస్టుల ద్వారా డబ్బు ప్రభుత్వ ఖాజానాకు వస్తుంది. కాబట్టి ఆ ఎంప్లాయిస్‌కు సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించింది. ఒక్క పెట్రోల్ పైన 35.2 శాతం, ఈనాడు ఎక్సైజ్ డ్యూటీస్‌తో ఈ ప్రభుత్వం ఖజానాకు డబ్బు వస్తుంది. లీటర్ పెట్రోల్‌ను అరవై అయిదు రూపాయలకు కొంటే, ఇంచుమించు ఇరవై ఎనిమిది రూపాయలు మన ఖజానాకు వస్తుంది. నేషనల్ హైవేస్‌పై ప్రయాణం చేసే లారీలలో డీజిల్ ఎక్కువ వాడుతున్నాము. చెన్నైలో పెట్రోల్ ధర రూ. 63.31 పైసలైతే, మన దగ్గర రూ. 68 .23 పైసలు, కర్నాటకలో రూ. 66 .18 పైసలు ఉంది. చెన్నైలో డీజిల్ ధర రూ. 52 .92 పైసలు, కర్నాటకలో రూ. 54.6 పైసలు, హైదరాబాద్‌లో రూ. 56.21 పైసలు ఉంది. ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వచ్చే మెహికిల్స్ ఏవైతే ఉన్నాయో, బార్డర్‌లో ట్యాంక్ ఫిల్ చేయించుకుని మన రాష్ట్రంలోకి ఎంటర్ అవుతున్నాయి. దీని వల్ల మనకు రావలసిన రాబడులు 31 శాతం, 22.75 శాతం మేరకు తగ్గుతుంది. ఈ విషయమై ఆర్థిక శాఖామంత్రి గారు ఆలోచించి రాబడి పెరగడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

(అంతరాయం)

పక్క రాష్ట్రం వారు మా దోస్తులైతే, మీరు దుష్మన్లా? తెలంగాణ దుష్మన్లు ఎవరు?

(అంతరాయం)

తెలంగాణ వద్దని తెలంగాణ మనకు అవసరం లేదని పార్లమెంట్‌లో, పార్లమెంట్‌లో రాసి ఇచ్చిన వాళ్లతో మీరు దోస్తి చేస్తున్నారు. తెలంగాణ ప్రజలని చెబుతున్నారు.

అధక్షా, గత సంవత్సరం రూ. 47,127 కోట్లు పన్నుల ద్వారా మనకు ఆదాయం వచ్చిందని చెప్పారు. ఈ సంవత్సరం రూ.59,318 కోట్లు ఆదాయం వచ్చిందని చెప్పారు. పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. 14,190 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై మోపాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. పన్నులు పెంచాలనే కదా! ఈ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలి. రైతుల ఆత్మహత్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి: అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామాల నుండి పొట్ట చేత పట్టుకొని వచ్చిన పేదవాళ్లు, తమ వృత్తులను ఆధారం చేసుకొని పొట్ట నింపుకుంటున్నారు. ధనిక వర్గాల వారికి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ సొసైటీల ద్వారా ఒక కలం పోటుతో వందలాది ఎకరాల భూమిని కేటాయించారు.

3.50 ప.మ. | నాటి సమాజం వారికొక న్యాయం, వీరికొక న్యాయం అన్నట్లుగా బ్రతికారు. మా ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి పట్టాలు ఇచ్చేందుకు పూనుకున్నది. సభ్యులు రాంచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ మళ్లీ నోటిఫై ఎందుకు చేశారని అన్నారు. నోటిఫైడ్ చేసినంత మాత్రాన వారికి పట్టా హక్కు వస్తుంది. కాబట్టి ఆ హక్కును మా ప్రభుత్వం కలిగిస్తున్నది. గత పాలకులు ఈ హైదరాబాదు మాది అని గర్వించేవాళ్లు. కానీ మన తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన తరువాత వెనుకబడిన జాతుల వారు. అందుకనే మా కేసీఆర్ గారు వెనుకబడిన జాతుల వారు బాధపడకూడదని ఆలోచన చేసి వెనకబడిన అన్ని వర్గాల వారికి ఎకరం భూమిని కేటాయించి అందులో కోట్ల రూపాయలు వెచ్చించి భవనాల నిర్మాణం చేపడుతున్నారు. అందుకని సమాజం మొత్తం ముఖ్యమంత్రి గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నది. ప్రతిపక్షాలు తప్పనిసరిగా విమర్శించాలి, సూచనలు చేయడం భావ్యం మరియు బాధ్యత. కానీ మంచి పనులను కూడా ప్రశంసించడం అంతే ధర్మం.

మిషన్ కాకతీయ ప్రోగ్రాం ద్వారా నాటి రెడ్డిరాజులు తవ్వించిన చెరువుల పూడికతీత కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. మిషన్ కాకతీయను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు, చాలా సంతోషం. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు చెరువులను ఏ విధంగా నింపుతారు

అని ప్రతిపక్ష సభ్యులు అడిగారు. అందుబాటులో ఉన్న దేవాదుల, శ్రీరాంసాగర్, నెట్టెంపాడు వంటి వివిధ ప్రాజెక్టుల నీటిని మళ్లించి చెరువులను నింపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

జనగాం నియోజకవర్గానికి చెందిన పొన్నాల లక్ష్మయ్య గారు గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖా మంత్రిగా అయిదు సంవత్సరాలు ఉన్నారు. దేవాదుల ప్రాజెక్టుకు రూ.7,500 కోట్లు వెచ్చించారు. కానీ ఏడెకరాల భూమికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు. మన ముఖ్యమంత్రి గారు రైతు పక్షపాతి కాబట్టి చెరువులు నింపుకోమని చెప్పారు. కానీ ఢిల్లీ నుంచి అనేకమైన ఉత్తర్వులు వస్తున్నాయి. దేవాదుల ప్రాజెక్టులో మూడు, నాలుగు సంవత్సరాల నుంచి నీళ్లు నిల్వ ఉండి పాకురు పట్టాయి. మిషన్ కాకతీయ ప్రోగ్రాం ద్వారా చెరువులలో పూడిక తీసిన తరువాత వాటి నీటి నిల్వ సామర్థ్యాన్ని బట్టి డెలివరీ పాయింట్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

చెరువులలో నీళ్లు ఉంటే సమాజం మొత్తం బాగుంటుంది. చెరువులలో పూడిక తీసిన తరువాత మొరం తేలుతుంది, నీరు భూమిలోకి ఇంకుతుంది కాబట్టి బోర్లలో, బావులలో సమృద్ధిగా నీళ్లు వస్తాయి. బోర్ల ద్వారా 40%, చెరువుల ద్వారా 20% , బావుల ద్వారా 20% నీళ్లు పారుతున్నాయని చిన్నారెడ్డి గారు చెప్పారు. చెరువులలో నీటి సామర్థ్యం పెరిగితే వ్యవసాయానికి ఇంకా ఉపయోగకరంగా ఉండటమే కాకుండా రైతుల బ్రతుకులలో వెలుగులు నిండుతాయి. పెద్దలు జానారెడ్డి గారు బడ్జెట్ గురించి మాట్లాడుతూ చాలా బాగుందని చెప్పారు. సమగ్ర సర్వేను ఆధారం చేసుకొని బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు రాగరంజితంగా ఉన్నది. కానీ అమలు చేస్తే బాగుంటుందని అన్నారు. అనుభవజ్ఞులైన నాయకులేమో ప్రజాహితమైన బడ్జెట్ అని చెప్పారు. అనుభవజ్ఞులైన, ప్రజాపక్షాన నిలబడిన ముఖ్యమంత్రి గారిని ప్రశంసించకపోతే ప్రజలు ఊరుకోరని చెబుతున్నాను.

పనికి ఆహారం పథకం ద్వారా గ్రామాలకు, ప్రజలకు ఉపయోగపడుతుందని నేను అనుకోవడం లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ పథకానికి రాష్ట్రప్రభుత్వం పది శాతం నిధులు, కేంద్ర ప్రభుత్వం తొంభై శాతం నిధులు కేటాయిస్తుంది. దీని గురించి మరొకసారి అఖిలపక్షసమావేశాన్ని ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకొని పేద ప్రజలకు సంబంధించిన కాలనీలలో సిమెంటు రోడ్లు గానీ తాగునీటి కోసం గానీ లేదంటే మిషన్ కాకతీయ ద్వారా పనులు జరుగుతున్న చెరువులకు ఆ నిధులను మళ్లిస్తే ఉపయోగకరంగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

అట్లాగే డ్రాట్ ల్యాండ్ ప్రొటెక్షన్‌కి సంబంధించి లక్షలాధి ఎకరాలు నాటి నిజాం ప్రభుతువులు సర్వేచేసి గ్రామాలవారీగా ఆనాటి సర్వే రూల్స్ ప్రకారం 5 శాతం భూమిని భూమిలేని నిరుపేదలకు కేటాయిస్తారు. నాటి ప్రభుత్వాలు అన్యాక్రాంతం చేయగా, అమ్ముకోగా ఇంకా గ్రామాలలో లక్షల ఎకరాల భూమి ఉన్నది. సంబంధిత భూమిని కాపాడుకోవడం కోసం హద్దులను నిర్ణయించి కాపాడుకోవలసిన అవసరమున్నది, ఈ భూములు తెలంగాణ రాష్ట్రానికి పెద్ద నిధి కానీ సరిపడినంత సబ్బంది లేరు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం సర్వే సిబ్బంది నియామకం చేపట్టాలి. సంబంధిత రికార్డు కూడా శిథిలావస్థలో ఉన్నది కాబట్టివెంటనే సర్వే సిబ్బంది నియామకాలు చేపట్టి ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే చేయాలి. ల్యాండ్ అక్విజిషన్ చేయాలంటే కూడా సర్వే సిబ్బంది అవసరం.

4.00 ప.ు. ఈ రోజు మార్కింగ్, పెగ్గింగ్‌చేయాలన్నా సర్వే స్టాఫ్ అవసరం. కావున, ప్రత్యేక శ్రద్ధను తీసుకొని సర్వే స్టాఫ్‌ను ఏర్పాటు చేసి ల్యాండ్ అక్వైర్ చేస్తేనే గానీ కాలువలు త్రవ్వడానికి వీలు కాదు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చేపట్టే చెరువుల కోసం మరియు భవిష్యత్తులో నిర్మాణం చేసుకునే డ్యాముల ద్వారా రైతులకు నీళ్లు అందించే నిమిత్తం సర్వే స్టాఫ్‌ను నియమించాల్సిన అవసరం ఉన్నది. సర్వే సిబ్బంది లేకపోవడం వల్ల ల్యాండ్ అక్విజిషన్ విషయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

చదువుల తల్లి ఉస్మానియా యూనివర్సిటి ప్రక్కనే నేను నివాసం ఉంటున్నాను. యూనివర్సిటి ప్రక్కనే నాకొక బిల్డింగ్ కూడా ఉన్నది. బిల్డింగ్ బౌండరి డిస్ప్యూట్స్ వల్ల యూనివర్సిటి భూమి మొత్తం సర్వే చేయించడం జరిగింది. నాడు 1,750 ఎకరాల విస్తీర్ణం ఉండగా 550ఎకరాల భూమి అన్యాక్రాంతం జరిగి ప్రస్తుతం 1,200 ఎకరాలుగా ఉన్నది. ఆనాడు యూనివర్సిటిలో సిబ్బంది కోసం ఐదారు సర్వెంట్ క్వార్టర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అవి ఒక్కొక్కటి 50–100 ఎకరాల స్థలంలో విస్తరించి బస్తీలుగా మారడం జరిగింది. సభ్యులు డా.లక్ష్మణ్ గారు యూనివర్సిటి ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యూనివర్సిటి భూముల్లో పశువులను మేపడం, పెడ్లు, కోళ్ల ఫారమ్‌లను మరియు పర్మినెంట్ భవనాలను ఏర్పాటు చేస్తూ యూనివర్సిటిని అన్యాక్రాంతం చేస్తున్నారు. క్యాన్సర్ వ్యాధి విస్తరించినట్లుగా భూ ఆక్రమణ విస్తరించి ప్రసుత్తం యూనివర్సిటి వాస్తవ రూపురేఖలను కోల్పోవడం జరిగింది. కావున, ఆ భూములను అన్యాక్రాంతం కాకుండా తక్షణమే కాపాడుకోవాల్సిన

అవసరం ఉన్నది. చదువుల తల్లి సరస్వతి నిలయమైన, నిజాం ప్రభువులు ఇచ్చినటువంటి భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

హైదరాబాద్‌ను విశ్వ నగరంగా అభివృద్ధి చేస్తామనడాన్ని ప్రతిపక్షాలు సైతం హర్షిస్తున్నాయి. మెట్రో రైలును ఏర్పాటు చేస్తున్న సందర్భంలో రోడ్ వైడనింగ్ విషయంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కానీ ఏ ఒక్క మంత్రి కూడా ఇన్‌వాల్వ్ కావద్దని, ఆ విధంగా చేస్తేనే అభివృద్ధికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉంటుందని మరియు ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడానికి ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరుతున్నాను. ఇరిగేషన్ కెనాల్స్ భూమి కోసం మరియు రోడ్లను ఏర్పాటు చేయడం కొరకు ల్యాండ్ అక్విజేషన్‌ను ప్రత్యేక శాఖకు కిందికి తీసుకువచ్చినట్లయితే పనులు త్వరితగతిన పూర్తి చేస్తేరైతులకు నీళ్లు అందించే అవకాశం మరియు విశ్వ నగరంగా కూడా త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. రోడ్డు విస్తరణ మరియు ఇరిగేషన్ కాలువల నిమిత్తమై ఒక ప్రత్యేక శాఖను లేదా ప్రత్యేక అధికారిని నియమించి ఈ పనులపై రోజు వారిగా రివ్యూలను చేసినట్లయితేనే త్వరిగతగతిన అభివృద్ధిని సాధించగలమని లేకపోతే అభివృద్ధిలో వెనుకబడుతామని తెలియజేస్తున్నాను.

నా నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన 5 డ్యాములున్నాయి. ఈ డ్యాముల చుట్టూ దట్టమైన అడవులు, గుట్టలు, కొండలుండటం వల్ల చూడటానికి చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. సిటీ నుంచి నుంచి ఒక గంట ప్రయాణం చేసినట్లయితే వీటిని చేరుకోవచ్చు. సిటీలో ఆహ్లాదం కొరకు ట్యాంక్‌బండ్‌కు, గండిపేటకు వెళ్లి ఎండిపోయిన నీటిలో తిరిగివస్తుంటారు. కానీ, అక్కడ ఎటువంటి ఆహ్లాదం దొరకదు. రెండు, మూడు గంటల పాటు కష్టపడి నాగార్జునసాగర్‌కు కూడా వెళ్తుంటారు. కానీ, ఈ డ్యాములకు చేరుకోవడానికి సిటీ నుంచి కేవలం ఒక గంట సమయం మాత్రమే పడుతుంది. బొమ్మ, తపాసుపల్లి, మల్లన్నగండి, తోసుపల్లి, శీతకూడూడు మొదలైన ఐదారు డ్యాములు చూట్టు గుట్టలుండి ఆహ్లాదకరమైన పరిస్థితి ఉన్నందున ఈ దేవాదుల ప్రాజెక్టులన్నింటిని కూడా టూరిజం కింద అభివృద్ధి చేసుకున్నట్లయితే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మరియు రేపటి విశ్వనగరానికి వీటన్నింటిని కూడా అనుసంధానం చేసుకోవచ్చని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు దేవాలయాల ప్రాముఖ్యత ఆధారంగా ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి భూములను దేవాలయాలకు ఇస్తుండగా మరో ప్రక్క దేవాలయ భూములు అన్యాక్రాంతం కావడం జరుగుతోంది. నా నియోజకవర్గంలోని కొమరవెల్లి దేవస్థానానికి గతంలో 17.25ఎకరాలు కొనుగోలు చేయగా దానిలోని 3–4 ఎకరాల భూమి వేరే వాళ్ల భూమిలోకి పోయిన సందర్భంలో ముఖ్యమంత్రి గారి చొరవతో మరల ఆ భూమిని దేవాలయానికి అప్పగించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు ఉన్నటువంటి మొత్తం భూములను కూడా ప్రత్యేకంగా సర్వే చేయించి అన్యాక్రాంతమయిన భూములన్నింటిని కూడా మరల దేవాలయాలకు అప్పగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నియోజకవర్గంలోని అన్ని హెడ్ క్వార్టర్స్, నగర పంచాయతీలైన భూపాల పల్లి, జనగాం మరియు మహబూబాబాద్ అన్ని కూడా మున్సిపాలిటీలుగా మారిపోతున్నాయి. కానీ, వాటి పరిసర ప్రాంతాలన్నింటిలో సరైన ప్రణాళిక ప్రకారం లేకుండా ఎవరికి వారు లే అవుట్‌మేసుకొని చిన్న చిన్న రోడ్లు వేసుకొని సరైన అభివృద్ధి లేకుండా చేస్తున్నారు. పెద్ద రోడ్లు చేయాలని ఉన్నప్పటికి కూడా టౌన్ ప్లానింగ్ నుండి పర్మిషన్స్ తీసుకోవడానికినెలల తరబడి మరియు సంవత్సరాల తరబడి సమయం పడుతుందనే ఒక అపోహ ఉన్నది. అదే అపోహ కాదు వాస్తవమే. లోగడ ప్రభుత్వాలు ఆవిధంగా చేయడం జరిగింది. డైరక్టర్ టౌన్ ప్లానింగ్‌తో 10 జిల్లాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ని రూపొందించి ఒక నిర్ధేశం ప్రకారం జోన్స్‌ను డివైడ్ చేసి సులభతరం చేసి సంబంధిత మున్సిపాలిటీలకు లేదా సంబంధిత నగర పంచాయతి అధికారులకు అధికారిచ్చి 40, 50, 60 ఫీట్ల రోడ్లను పెట్టి తగినంత ఓపెన్ ప్లేసుని నిర్ధేశించి వాళ్లకు కఠినమైన శాసనాలను ఏర్పాటు చేసి అధికారాలను లోకల్‌గా అప్పజెప్పినట్లయితే అందరికి కూడా సులభంగా ఉంటుంది మరియు ప్రభుత్వానికి కూడా పన్నులు వచ్చే అవకాశం, అభివృద్ధి కూడా సక్రమంగా జరిగే అవకాశమున్నదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శాంతి భద్రతల రక్షణకై పోలీసు శాఖకు ఇచ్చినటువంటి కొత్త వాహనాలు సరైన సేవలందిస్తూ అందరికి కూడా రోడ్లపై కనబడుతున్నాయి. ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్నటువంటి నిర్ణయాలను అందరూ ప్రశంసించడం చాలా ఆనందదాయకం.

4.10 ము. పాత వెహికల్స్ పక్కన పెట్టేసి వాటి స్థానంలో కొత్త వెహికల్స్ పోలీస్ స్టేషన్స్‌కి హాండోవర్ చేశాము. ఆ వెహికల్స్ కొట్టొచినట్లు కనపడుతున్నాయి. పాత వెహికల్స్‌లో కండిషన్‌లో వున్న

వెహికల్స్‌ని వాడుకుని, వాడని వెహికల్స్‌ని క్లాసిఫై చేసి తక్షణమే ఆక్షన్ పెట్టిస్తే పాత వెహికల్స్ తుప్పు పట్టిపోకుండా లోకల్ లో వున్న వ్యవసాయదాయలు లేదా కూరగాయల కొట్లు వున్న వాళ్లు కొనుక్కుని వాడుకుంటారు, ప్రభుత్వానికి కూడా డబ్బు వస్తుంది, వెహికల్స్ కూడా తుప్పు పట్టి పాడైపోకుండా వుంటాయని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అన్ని గవర్నమెంట్ ఆఫీస్‌ల్లో ఫర్నిచర్‌కి సంబంధించి సమస్యలు ఉన్నాయి. ఒక ప్రక్క మనకు స్థలం సరిపోవడం లేదు. రెండు రాష్ట్రాలుగా విడిపోయాము. వసతి కొరకు ఉన్న భవనాలను మనం సరిపెట్టుకుంటున్నాము. పాత ఫర్నిచర్‌ను ఎక్కడ పడితే అక్కడ గదులలో పడేశాము. ఆ ఫర్నిచర్‌ని అవసరమైనంత వరకు వాడుకుని, మిగిలిన ఫర్నిచర్‌ని ఆక్షన్ పెడితే స్థలం ఖాళీ అవుతుంది, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. ప్రతి జిల్లాల్లో MLA కు ఒక ఆఫీసు, క్వార్టరు ఉండాలని గౌరవ సభ్యులు చింతల రామ చంద్రా రెడ్డిగారు చెప్పారు. ఈ విధంగా చేయడం వలన ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో వుంటుంది. గత ప్రభుత్వం చేయలేదు. కాని, మన ప్రభుత్వం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం ప్రశంసనీయం. అందరి ఆమోదం కూడా వుంది. కాబట్టి, దానికి బడ్జెట్‌కేటాయించి తక్షణమే నిర్మాణము చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి అన్ని నియోజక వర్గాల్లోని కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. కాబట్టి, బడ్జెట్ రిలీజ్ చేసి భవన నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హరిజనులకు, ఎస్.టి. లకు మరియు వీకర్ సెక్షన్స్ వారికి 3 ఎకరాల స్థలం ఇస్తామని అన్నారు ఇది చాలా ప్రశంసనీయం. గత ప్రభుత్వాలు లక్షల ఎకరాలు ఇచ్చినట్లు గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పారు. సంతోషం. అది రికార్డ్ ప్రూఫ్. కాని, ఇచ్చినవన్నీ వ్యవసాయానికి ఆమోదం లేకుండా, లేదా వ్యవసాయం చేసుకునే స్థితి లేక సగానికి పైగా భూములు అన్యాక్రాంతం అయిపోయాయి. సిటి చుట్టు మొత్తానికి వంద శాతం అన్యాక్రాంతం అయిపోయాయి. ఇప్పుడు ఆ భూములను వేరొకరు తీసుకుంటే వాళ్లపేరు మీద మారదు, లోన్ రాదు. అది ఒక వివాదంగా వుండిపోయింది. కాని, ఇప్పుడు మన ప్రభుత్వం ఏ నిర్ణయమయితే తీసుకుంటోందో ఆ నిర్ణయాన్ని మొత్తం సమాజం ప్రశంసిస్తోంది. పెట్టుబడితో, వసతితోబాటు, నీటి సధుపాయాన్ని చేకూరుస్తోందో అది అభినందనీయం. మొదటి శాసన సభకు, మొదటి శాసన సభ్యునిగా వచ్చాను. ఎక్కువ సేపు మాట్లాడితే బోర్ కొడుతుంది. కాబట్టి, సబ్జెక్ట్ చాలా వున్నప్పటికి అవసరమైన విషయాలు మాట్లాడదలచుకున్నాను. చివరిగా నీటి సౌకర్యంతో ప్రత్యేకమైన ల్యాండ్ అక్విజెషన్స్ చేసి 60 సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ప్రజల కొరకు కాలువలు త్రవ్వే ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి త్వరగా నీరు అందించి, చెరువులు ఏవైతే త్రవ్వుతున్నారో వాటిలో వున్న కెనాల్స్ అన్నింటికి ఆ చెరువు సామర్థ్యాన్ని బట్టి రెండు లేక మూడు ఫీట్స్ దగ్గరగా డెలివరి పాయింట్స్ పెట్టి చెరువు నింపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ చెన్నమనేని రమేష్ : అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ బడ్జెట్ లో నేను కంపేర్ చేసినంత వరకు ఇది మొట్టమొటటి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన చరిత్రాత్మకమైన బడ్జెట్. అంతేకాకుండా, వాస్థవాలకు అత్యంత దగ్గరగా వున్నటువంటి బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను. ఈ బడ్జెట్ ప్రారంభంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఉన్నటువంటి మూడు సవాళ్లను మొదటి పేజీలోనే గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు ప్రస్థావించడం జరిగింది. సంక్షేమం, వ్యవసాయం, పరిశ్రమలు మూడు ప్రాధాన్యతలను చెప్పడం జరిగింది. అది చెప్పుకుంటూ ఈ మూడు ప్రాధాన్యతలు ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందనే విషయం మీద నా ఉద్దేశం ప్రకారం శాస్త్రీయమైనటువంటి అనాలసిస్ కూడా జరిగిందని నేను భావిస్తున్నాను. ఆర్థిక మంత్రి గారు Agriculture is the main source of income for close to 50% of the state population. However, the contribution for agriculture and allied sector to GSDP is only 80% in 2014-2015. Agriculture in Telangana is characterized by low productivity, raising input cost and stagnant public investment. ఈ మూడు అత్యంత శాస్త్రీయంగా తెలంగాణ లో ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వున్న సమస్యలను సవాళ్లుగా ముందు పెట్టడం జరిగింది. దీని పైన వాస్తవంగా ఎక్కడైనా చర్చ జరగవచ్చు, ఎవరైనా మాట్లాడవచ్చు గాని నాకు తెలిసినంత వరకు ఇది అత్యంత శాస్త్రీయంగా జరిగినటువంటి విషయం. కాబట్టి లో-ప్రొడక్టివిటి ఉత్పాదకత శక్తి తక్కువగా వుండడం, ఇన్‌పుట్ కాస్ట్ తగ్గడం, పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెరగక పోవడం, అభివృద్ధి కాకపోవడం వంటివి కీలకమైన అంశాలు. నా ఉద్దేశం ప్రకారం సంపుర్ణంగా, ఒక హోలిస్టిక్ అప్రోచ్ తో ఇవ్వాల్సిన అవసరం వుంది. ఉదాహరణకు: Public Investments in Infrastructure (or) Agriculture Infrastructure కనుక మనం చూసినట్లైతే మన భారత దేశంలో గత 30 సంవత్సరాల నుండి తటస్థంగావుంది మరియు తగ్గుతూ వచ్చింది. కాని, ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలో కూడా Public Investments will always attract Private Investments.

వ్యవసాయ రంగంలో ప్రైవేట్‌గా నడుస్తుంది కాబట్టి, అత్యంత కీలకమైన అభివృద్ధి కొరకు వున్నటువంటి ఒక కొలత బద్ద. నేను ఈ బడ్జెట్ లో పూర్తిగా అంకెల ప్రాధాన్యతలు చూసినప్పుడు, వాస్తవంగా వ్యవసాయ శాఖ మంత్రులు అత్యంత అనుభవజ్ఞులు, అదృష్టవంతులు కూడా. ఎందుకంటే ఒక్క వ్యవసాయమనే కాదు, ఇరిగేషన్, మార్కెటింగ్, రూరల్ రోడ్స్ ఇవన్ని పెద్ద ఎత్తున వ్యవసాయానికి దోహద పడేవి. కాబట్టి, వ్యవసాయ రంగంలో వారు పెట్టుకున్నటువంటి, ఇచ్చినటువంటి అభివృద్ధి అంకెలు తప్పకుండా Public Investments పెరుగుతాయి కాబట్టి, ఒకమంచి పరిణామంగా నేను భావిస్తున్నాను. వ్యవసాయానికి రూ.8432 కోట్లు, ఇరిగేషన్‌కు రూ.8500 కోట్లు, మార్కెటింగ్‌కు రూ.7500 కోట్లు, రూరల్ ట్రాన్స్‌పోర్ట్ కలిపినట్లైతే మొత్తం ప్లాన్డ్ బడ్జెట్‌లోనే 23-24 శాతం రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అగ్రికల్చర్, మార్కెటింగ్ శాఖలకు వస్తుంది. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే ఈ బడ్జెట్ 3 ముఖ్యమైనటువంటి ప్రాధాన్యతలను చెప్పిందో, దానిలో వ్యవసాయం రెండవ స్థానంలో వుంది. దానికి సంపూర్ణంగా ఒక్క వ్యవసాయ రంగానికే కాకుండా మార్కెటింగ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటి ఇవన్ని వ్యవసాయ రంగ ఉత్పత్తికి దోహద పడతాయి కాబట్టి, ఈ బడ్జెట్ సంపూర్ణంగా వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకుపోయే అవకాశం వున్న బడ్జెట్ గా నేను భావిస్తున్నాను.

4.20 మ. అధ్యక్షా, మిగిలిన రెండు విషయాలు low productivity, rising input cost. కొన్నింటిని డబ్బుతో మార్చలేము. Low productivity, rising input costకు సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం లేదు. లో ప్రొడక్టివిటీ అంటే Food and Agricultural Organizations, United Nations వారు మన దేశంతో కలసి ఎన్నో agro ecological zones ఏర్పాటు చేశారు. మన వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన విత్తన భాండాగారం, నేచురల్ రిసోర్సెస్ comparative cost advantage ద్వారా ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో, సీడ్స్ కనుక పండిస్తే 25శాతం వరకు తక్కువ ఖర్చుతో పండిచ్చేటటువంటి అవకాశం ఉంది. ఎందుకంటే కరీంనగర్ జిల్లాలో అగ్రో ఎకలాజికల్ నేలలు, వాతావరణం, ఉంటుంది. Agro ecological zones ద్వారా శాస్త్రీయంగా మనం పంటలను వేసినట్లయితే, పంటలను బాగా పండించగలము. కానీ, పత్తి agro ecological climatic conditions లో పండించే పంట కాదు. రైతులు తొందరగా లాభం కావాలని ఈ పంటలను వేసుకుంటున్నారు. వరి పండించడం తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితులలో, బోర్లు వేసి అక్కడ విఫలం కావడం వలన మనం పంటలను సరిగా పండిచలేమనే భ్రమలో రైతులు బ్రతుకుతున్నారు. కుకసీడ్ బౌల్ అనే విషయం రైతులకు అనువుగా ఉంటుందని, దీని ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. Rising input cost అంటే, గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కానీ, వేరెవరో ఇస్తారనుకోవడం భ్రమే. ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు, విజ్ఞానాన్ని పెంచినట్లయితే, రైతే గిట్టుబాటు ధరను క్యాలికులేట్ చేసుకునే అవకాశం ఉన్నది. ఉదాహరణకు కర్ణాటకలో, మన రాష్ట్రంలో భూసార కార్యక్రమం కొన్ని లక్షల ఎకరాలలో ప్రారంభించారని మంత్రి గారు చెప్పారు. రైతు యొక్క పొలానికి హెల్త్ కార్డ్ ఇచ్చినట్లయితే 30శాతం వరకు అనవసరంగా వేస్తున్నటువంటి ఎరువులను తగ్గించవచ్చు. ఇది ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నటువంటి సత్యం. అదిలాబాద్ జిల్లాలో భూసారానికి అనుకూలంగా పంటలను పండించినట్లయితే రైతు గిట్టుబాటు ధర పొందగలడు. తద్వారా రైతే గిట్టుబాటు ధరను నిర్ణయించుకునే స్థాయికి రాగలడు. Low productivity, rising input cost కు చేరుకోవడం మనకున్న ప్రధానమైన సవాలు. ఈ సవాలును ఎదుర్కోడానికి వ్యవసాయానికి 10 సంవత్సరాల పకడ్బందీ ప్రణాళిక అవసరం. ఒక సంవత్సరంలో ఇది సాధ్యం కాదు. మన ప్రొడక్షన్ ప్రాసెస్‌ను, ప్రొడక్టివిటీని మార్చి వేసే ప్రయత్నం చేయాలి. దీని కోసం ఉత్పత్తి విలువలను పెంచే ప్రక్రియను చేపట్టాలి. అంటే విత్తనం మొలకెత్తినప్పటి నుంచి అది వినియోగదారునికి చేరే వరకు ఆ విలువలను కాపాడే బాధ్యత అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. Agro ecological zones ద్వారా శాస్త్రీయంగా కొన్ని జోన్స్‌లలో కొన్ని పంటలను ఎన్నుకున్న తరువాత ఈ ప్రక్రియ చేపట్టినప్పుడు శాస్త్రీయంగా అన్ని రకాలైనటువంటి పంటలను వేసుకోవచ్చు. దీనిని గతంలో forward and backward linkages అనే వారు. కాని ఇప్పుడు వాల్యు చైన్ అంటున్నాము. Value addition and efficient marketing అనేది ఏ అభివృద్ధి పంథాలో వెళ్లినా మనకు అత్యంత సవాలుగా మారింది. చిన్న కారు, సన్న కారు రైతుల సమస్యల గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు, 75శాతం చిన్న కమతాలు ఉన్నాయి. కాబట్టి ప్రత్యేకమైనటువంటి అభివృద్ధి పంథాలు అవసరం అవుతాయి. కాబట్టి వీటిపై తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. Low Scale of Economies అంటే చిన్న చిన్న కమతాలే కాబట్టి, శాస్త్రీయ మరియు ఆర్థిక సపోర్ట్ తక్కువగా ఉంటుంది. అలాగే సమాచారం కూడా చాలా తక్కువగా ఉంటుంది. వీటిని రూపుమాపే విధంగా కొన్ని

దీర్ఘకాలిక మార్పులను చేయాలి. చిన్న, సన్న కారు రైతులను సమీకరించి వాల్యుచైన్‌లో ఎకానమీ ఆఫ్ స్కేల్స్‌ను పెంచడం అనేది, మన దేశంలో, ఇతర దేశాలలో ఉన్నటువంటి అనుభవాలు చెబుతున్నాయి. Small producers with small quantity of production. They are small borrowers and small savers. కాబట్టి వీటన్నిటిని సరిచేయడానికి ఒక సమగ్ర ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నట్లయితే, ఈ Economy of Scales ఏవైతే ఉన్నాయో, వాటిని ఎదుర్కొని ముందుకు పోయేటటువంటి అవకాశం ఉంటుంది. అందుకే mobilization of small farmers to strengthen the value chain అనే విషయాలపై జరిగినటువంటి ఎన్నో పరిశోధనలు ఖచ్చితంగా small farmersను ఏకం చేసేందుకు వీలు పడుతుంది. Organization of production కో-ఆపరేటివ్స్‌కి తప్ప వేటికి సాధ్యం కాదని ప్రపంచ వ్యాప్తంగా రుజువైంది. ఉదాహరణకు వ్యవసాయ రంగాన్ని వచ్చే పది సంవత్సరాలలో ఆర్గనైజ్ చేసుకునేందుకు ఈ "Producers Organizations' అవసరం. ఈ Producers Organizations మనదేశంలో ఉన్నటువంటి కంపెనీ చట్టంలో Co-Operatives, mutually aided cooperative societies, వీటన్నిటినీ కొంత మంది Producers కలసి వారే షేర్ హోల్డర్స్‌గా ఉండి, వచ్చిన ప్రాఫిట్స్‌ను షేర్ చేసుకుంటారు. వచ్చిన షేర్‌ను కాపిటల్‌గా రిజర్వ్‌లో పెట్టుకునే అవకాశం కూడా ఉంది. నేను చెబుతున్నది కొత్త విషయమేమి కాదు. Co-operatives అనేటటువంటివి ఒక Innovative Organizations Structure. దీని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మంచి అనుభవాలు వచ్చినటువంటి విషయాలని మనం గుర్తుంచుకోవాలి. 2007 సంవత్సరంలో ఈ Co-Operatives లో వాస్తవంగా ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం వచ్చింది.

4.30 మ. వాస్తవంగా 2007లో ప్రపంచ వ్యాప్తంగా సక్షోభం వచ్చినప్పుడు గోల్డ్‌మెన్స్ యాక్ట్ ఇతరత్రా వచ్చినప్పుడు అన్ని బ్యాంకులు కూలిపోతే మన దేశంలో కూడా సంక్షోభం వచ్చింది. అప్పుడు ప్రపంచ వ్యాప్తంగా నిలదొక్కుకున్న బ్యాంకులు ఏమైనా ఉన్నాయంటే కోపరేటివ్ బ్యాంక్సు మాత్రమే. కోపరేటివ్ సొసైటీలలో సంక్షోభం వచ్చినా కాని ప్రపంచ వ్యాప్తంగా లాభాలు గడించాయి. ఎందుకంటే కోపరేటివ్ సొసైటీలలో షేర్ క్యాపిటల్ పెట్టినంత మాత్రాన వీళ్లకు సంపూర్ణమైనటువంటి ఆర్థిక ప్రజాస్వామ్యమనేది ఉన్నది కాబట్టి అక్కడ ఈ బ్యాంకులు కమర్షియల్ బ్యాంకులులాగా దివాలా తీసే పరిస్థితి రాదు. ఒక వ్యక్తి చేసే నిర్ణయం ద్వారా తన పక్కన ఉన్న వ్యక్తికి తన గ్రూప్ మొత్తానికి నష్టం వస్తుందనే మోరల్ కన్‌స్ట్రెయిన్ ఉంటుంది కాబట్టి కోపరేటివ్స్ ఎప్పుడూ కూడా విజయవంతం అవుతున్నాయి.

మన దేశంలోనే ఉదాహరణకు అమూల్ ప్రొడక్ట్సు చాలా చోట్ల వస్తున్నాయి. కురియన్ రెవల్యూషన్ వచ్చినప్పుడు పెట్టినటువంటి కంపెనీ అమూల్. మన దేశంలో కూడా కోపరేటివ్స్‌కు సంబంధించి ఎన్నో మంచి అనుభవాలున్నాయి. అయితే 1995లో ఇదే హౌస్‌లో అప్పుడున్న ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు ఆప్‌మ్యాక్స్ చట్టాన్ని ప్రవేశపెట్టారు. అన్ని పార్టీల ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించబడినటువంటి కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ ఆప్‌మ్యాక్స్ యాక్ట్. కాని అంత మంచి చట్టం ఉన్నప్పటికీ ఆ తరువాత జరిగిన పరిణామాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత దయనీయమైనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఆ యాక్ట్‌కు తూట్లు పొడిచి ఆ యాక్టును పని చేయకుండా చేసిన ప్రభుత్వాల వల్ల చివరకు ఇప్పుడున్న పరిస్థితి ఏర్పడింది.

కరీంనగర్‌లో ఉన్న ప్రొడ్యూసర్స్ కంపెనీ అయితే ఆప్‌మ్యాక్స్ యాక్ట్‌లో ఉంటే అప్పుడున్న ప్రభుత్వం మొత్తం తీసుకుంటామని చెప్పిన వాళ్లు ఫ్యూచర్స్ కంపెనీగా మారిపోయారు. కరీంనగర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ, నల్గొండలోని ఆప్‌మ్యాక్స్ కంపెనీ ద్వారా ఈ రోజు రెండు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. మిగిలిన 8 తెలంగాణ జిల్లాల్లో ఉన్నటువంటి మన గవర్నమెంట్ కంపెనీలు అన్నీ కలిస్తే కూడా ఈ రెండు జిల్లాల్లో ఉన్న పాల ఉత్పాదక శక్తి సరిపోవడం లేదు.

ప్రొడ్యూసర్స్ కంపెనీలు ఎక్కడైతే బాగస్వామ్యులుగా ఉంటారో అవి విజయవంతం అవుతున్నాయి, ప్రభుత్వం ద్వారా నడిచేవి ఎందుకు విజయవంతం కావడం లేదనే విషయం మీద మనం క్రిటికల్‌గా అనలైజ్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకు చెబుతున్నానంటే ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్సులో ఎకానమీ ఆఫ్ స్కేల్స్‌ను ఎదుర్కొనే శక్తి ఉండదు. ప్రపంచ వ్యాప్తంగా అది నిరూపించబడింది. మన దేశంలో కూడా నిరూపించబడింది. ఎందుకు వ్యవసాయ రంగంలో కోపరేషన్ సహకార సంస్థల ద్వారా రైతులను మనం ఎందుకు ముందుకు తీసుకుపోలేకపోతున్నాము? మనం లోప్రొడక్టివిటీ అన్నాము. ఇంక్రీజింగ్ ఫ్లై ఇన్‌పుట్సు అన్నాము, వ్యవసాయం ప్రత్యేకంగా ముందుకు పోవాలనుకుంటున్నాము. అన్నప్పుడు ఒక ఆర్గనైజేషన్ ఫార్మ్ ఏవిధంగా సన్నకారు రైతులకు వాల్యూ చెయిన్‌లో ఉన్నటువంటి సర్వీసెస్‌ను మనం ఏవిధంగా వారికి ఇవ్వగలుగుతాము. అది ప్రభుత్వంతో కాదు. మార్కెట్‌తో కూడా కాదు. రెండూ కూడా రుజువయ్యాయి. అందుకే 2009లో స్వర్గీయ ఈనా రోస్టమ్‌గారికి

నోబుల్ ప్రైయిజ్ వచ్చింది. ఆమె ఒకటే నిరూపించింది. Between the state and the market, there are no other institutions, people's institutions and methods to design people's economy. అదే ప్రొడ్యూసర్స్ కంపెనీస్, అదే కోపరేటివ్స్ అధ్యక్షా. వీటిని మనం ఎందుకు ఉపయోగించడం లేదు.

ఎప్పుడైతే ప్రయివేటు గ్లోబలైజేషన్ వచ్చిందో మన దేశంలో మన రాష్ట్రంలో ముఖ్యంగా కొన్ని శక్తులు ఆ ప్రయివేటైజేషన్ ద్వారా లాభం పొందాలని చెప్పి మన దగ్గర విద్యను, వైద్యాన్ని అన్నిటినీ ప్రయివేటు పరం చేయడం వల్ల లక్షల, కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుంది. ఈ రోజు వరకు కూడా అది కొనసాగుతుంది. అందుకే నేను తెలంగాణ ప్రభుత్వం మా ముఖ్యమంత్రిగారిని నిజంగా విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని సభాముఖంగా చెపుతున్నాను. ఎందుకంటే ఎడ్యుకేషన్, హెల్త్‌ను ప్రయివేటీకరణలో ఉన్న దానిని పూర్తిగా ప్రభుత్వాలు తీసుకుంటే అదొక పబ్లిక్ గూడ్స్. ఈ రోజుల్లో ప్రపంచంలో పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఉన్న దేశాలలో అలా జరుగుతుంది. నేను గొప్పలు చెప్పడం లేదు. అది 20 సంవత్సరాల కాలం నాటి ఎకానమిస్టులు మాట్లాడే పాతకాలం మాట. మన దేశంలో అమర్త్యసేన్‌గారికి నోబుల్ ప్రైజ్ రావడానికి కారణం వారు రుజువు చేసి చూపించారు. A healthy economy lies not in the per-capita income of a person but how the Government is providing education to the children, how the Government is providing health to the society, how the Government is looking at the rights of the women in participation. ఇవన్నీ హ్యూమన్‌డెవలప్‌మెంట్ ఇండెక్సుగా తయారు చేసి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ద్వారా కాదని, ప్రభుత్వం యొక్క కృత నిశ్చయం కూడా ఉండాలని వారు చెప్పడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు అమెరికా, జర్మనీ, జపాన్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్సులో మొట్టమొదటి ఫేజ్‌లో ఉన్నా ఆ దేశాలు లేవు. ఫిన్‌ల్యాండ్, స్వీడన్, నార్వే దేశాలున్నాయి. ఎందుకంటే, అక్కడ పర్‌క్యాపిటా ఇన్‌కమ్ తక్కువ ఉన్నాకాని ప్రభుత్వాలు మొత్తం కూడా బాధ్యత తీసుకున్నాయి. కాబట్టి ఈ రోజు మారుతున్న కాలంతో తెలంగాణ ప్రభుత్వం కూడా మాకు కావలసింది పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గ్రోత్ ఒక్కటే కాదు, మాకు కావలసింది నాణ్యమైన విద్య అనేవి పబ్లిక్ గూడ్. కాబట్టి పబ్లిక్ గూడ్సును ప్రభుత్వం నాణ్యమైన రీతిలో ముందుకు తీసుకు వెళ్లాలి. అదేవిధంగా వ్యవసాయాన్ని కూడా అభివృద్ధి చేయాలి.

వ్యవసాయాన్ని కూడా ప్రజలు తమ చేతిలో తాము మొత్తం వాల్యూ చెయిన్ తీసుకునే విధంగా కోపరేటివ్స్‌ను ప్రోత్సహించడానికి, కోపరేటివ్‌లకు మంత్రిగారు తక్కువ డబ్బు కేటాయించారని అంటున్నారు. ఈ సభలో ఎప్పుడు చూసినా డబ్బులు ఎక్కువ పెట్టాలి, వందలు, వేల కోట్లు ఎక్కువ కేటాయించాలని అంటారు. ప్రపంచంలో చాలా సభలలో అది వినపడదు. ఇప్పుడు కావలసింది డబ్బే కాదు, ఒక పరివర్తన, బిహేవియరల్ చేంజ్, తద్వారా ఎన్నో కోట్ల మార్పు తీసుకురావచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వం కోపరేటివ్స్‌ను ఉద్ధరించాలంటే, ఆ కోపరేటివ్‌లలో ప్రభుత్వం వేలు పెట్టవద్దు. ప్రతి దానిలో వేలుపెట్టి నాశనం చేయకండి, అదే కోపరేటివ్స్‌కు చేసిన గొప్ప లాభం. కోపరేటివ్స్‌ను ఫార్మ్ చేయడం కొరకు, ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఫార్మ్ చేయడం కొరకు, సరైన ఫ్రేమ్ వర్క్ ప్రభుత్వం కల్పించాలి. రైతులకు ఎడ్యుకేషన్ ద్వారా ఇతరత్రా ఎక్స్‌టెన్షన్ ద్వారా ఈ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఎలా పెట్టుకోవాలి, కెపాసిటీ బిల్డింగ్ ఎలా చేయాలని ఆలోచిరచాలి. కెపాసిటీ బిల్డింగ్ ద్వారా, ప్రొడ్యూసర్స్ కంపెనీ తయారైతే రైతులు ఆ సంక్షోభం నుండి బయట పడతారు. ఆర్థికమంత్రిగారు చెప్పినట్లు వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. సంక్షోభం నుండి బయటకు రావాలుంటే కోపరేటివ్స్ ముందుకు పోవలసిన అవసరం ఉంది. అలాగే ఎఫిషియన్సీ , సోషల్ జస్టిస్ రెండింటిని కలిపే ఆర్గనైజేషన్సే కోపరేటివ్స్‌ను ఏర్పాటు చేస్తాయి.

మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 50 శాతం ఈ రోజు కోపరేటివ్స్ ద్వారా వ్యవసాయ విధానం నడుస్తున్నది. కాబట్టి దానిని మనం ముందుకు తీసుకుపోయే అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలి. ఇంతకు ముందు నేను చెప్పిన విధంగా అమూల్ పాల ఉత్పత్తుల కంపెనీ తెలంగాణ మార్కెట్‌లో ఎంటరైంది. హోర్డింగ్స్ చూస్తున్నాము. ఎమ్‌జిఎమ్ కర్నాటకలో మొత్తం అన్ని జిల్లాలో ఆప్‌మ్యాక్స్ కోపరేటివ్స్ ఉన్నాయి. జిల్లాలో అమ్ముకునే దానికంటే మిగిలిన దానిని ఫెడరేషన్‌గా చేసి ఇతర రాష్ట్రాలలో అమ్ముతున్నారు. వారు కూడా వచ్చి తెలంగాణలో అమ్ముతున్నారు. వెంటనే మన కోపరేటివ్ చట్టాన్ని కట్టు దిట్టంగా చేసి నిజంగా నిజమైన కోపరేటివ్స్‌గా చేయవలసిన అవసరం ఉంది.

2009లో కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం Uniform Co-op. Act ను కోపరేటివ్స్‌ను నాశనం చేయడానికి పెట్టారు. Uniform Co-op. Act ఇప్పటికీ వెబ్‌సైట్‌లో అదే ఉంది. దానిని మార్చవలసిన ఆవశ్యకత ఉంది. తప్పకుండా కొత్త కోపరేటివ్స్ చట్టం కావాలి. తద్వారా ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియ చేసుకుంటూ వాల్యూ చైన్, వాల్యూ యాడెడ్ విషయంలో కూడా మనం ముందుచూపుతో వెళ్లినట్లయితే మనకున్నటువంటి సమస్యలలో వాస్తవంగా లో ప్రొడక్టివిటీ ప్రైజింగ్ ఇన్‌పుట్ కాస్ట్ అధిగమించి

వ్యవసాయ రంగంలో గొప్ప ముందడుగు వేసే అవకాశం ఉన్నది కాబట్టి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఇక్కడ ఇస్తున్న ప్రాధాన్యతలు అత్యంత శాస్త్రీయంగా పెట్టుబడులు, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తం రూరల్ సెక్టార్‌లో ముందుకు పోవడానికి ఇవన్నీ దోహదం చేస్తాయి.

4.40 ప.ు కోఆపరేటివ్ చట్టం ద్వారా చిన్న నన్న కారు రైతుల సమస్యలు పరిష్కారమవుతాయి. దాని కొరకు ఖచ్చితంగా ప్రభుత్వం, గౌరవ మంత్రి గారు చొరవ తీసుకొని, ఆ యాక్ట్‌ను మార్చాలని మనవి చేస్తున్నాను. పది సంవత్సరాల వరకూ ఒక పర్‌స్పెక్టీవ్ యాక్షన్‌ప్లాన్ అగ్రికల్చర్‌కి అవసరమని తెలియజేస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. అంజయ్య : అధ్యక్షా, ఈ డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెవెన్యూ శాఖ, ప్రజా జీవితంపై ఎంతో ప్రభావం చూపుతుంది. గ్రామ స్థాయిలో, క్షేత్ర స్థాయిలో, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు, స్పష్టమైన సమాచారం రావాలంటే రెవెన్యూ శాఖ పటిష్టంగా ఉండాలి. గతంలో కొన్ని పొరపాట్లు జరిగాయి. గ్రామ స్థాయిలో రికార్డ్స్ మెయింటనెన్స్‌లో సక్రమమైన పద్ధతిని అవలంభించలేదు. రెవెన్యూ శాఖను మార్పు చేస్తే బాగుంటుందని నేను డిప్యూటి సీయం గారిని గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రెవెన్యూ శాఖలో జరిగిన కొన్ని పొరపాట్ల వల్ల, రైతులు డిస్ట్రిక్ కోర్టులకు, సెషన్స్ కోర్టులకు, హైకోర్టు దాకా వెళ్లి ఎంతో మంది ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం మనకు తెలుసు. కోర్టు కేసులలో దాదాపు భూతగాదాలకు చెందిన కేసులే ఎక్కువే ఉన్నాయి. రైతులు సుఖశాంతులతో బతకాలంటే గ్రామ స్థాయిలో ఉన్న రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచాలి. ప్రతి విలేజ్‌కి ఒక అనుభవజ్ఞుడైన వీఆర్ఓకు ట్రైనింగ్ ఇస్తే అన్ని సమాచారాలు ప్రతి శాఖకు అందుతాయి. సర్వే డిపార్ట్‌మెంట్ సర్వే చేసి, గ్రామానికి సంబంధించిన భూమికి, సర్వే నంబర్ గాని సబ్ నంబర్ ఇస్తారు. ఒక రైతు పెళ్లి కొరకు భూమిని అమ్మదామని వెళ్తే, డాక్యుమెంట్‌లో సబ్ నంబర్లున్నాయి కాబట్టి ఇది ప్రభుత్వ భూమైనా అయి ఉండాలి లేక సీలింగ్ భూమైనా అయి ఉండాలని, కొనుక్కునేవాడు ఆ రైతును ఎన్ఓసి తీసుకురమ్మన్నారు. ఆ రైతు ఎంఆర్ఓ ఆఫీసు చుట్టూ, ఆర్డీఓ ఆఫీసు చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నాడు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, ఈనామ్ ల్యాండ్స్‌కి సంబంధించిన వివరాలు ఉండడం లేదు. కొంత మందికి తెలియక భూదాన భూములను అమ్ముకోడానికి వెళ్తే, అప్పుడు తెలిసింది అవి భూదాన భూములని. గ్రామ సాయిలో రెవెన్యూ వ్యవస్థ, పంచాయత్ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయగలిగితే ఏ ఇబ్బందులు రావని చెబుతున్నాను. మా దగ్గర వెంచర్లు వేస్తున్నారు. ఒకొక్క ప్లాటును ముగ్గురు, నలుగురు వ్యక్తులకి అమ్ముతున్నారు. ఈ విధంగా చాలా మంది నష్టపోతున్నారు. మా దగ్గర వేద గాయత్రి వెంచర్‌కి సంబంధించి 15 ఎకరాలలో 200 గజాల చొప్పున 250 ప్లాట్లు చేశారు. ఒకొక్క ప్లాటును ఇద్దరు, ముగ్గురికి అమ్ముతున్నారు. అట్లా చాలా మంది మోసపోతున్నారు. లే అవుట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖలో ఒక క్లర్క్‌ని పెట్టి, భూములు రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు, పాస్ బుక్కులో ఎంట్రీలు వేయించి, పూర్తి వివరాలను నమోదు చేయించాలి. ఏ ప్లాట్‌ను ఎవరు అమ్ముతున్నారు, ఎవరికి అమ్ముతున్నారు అనే వివరాలుంటే రెండవసారి ఆ విధంగా పొరపాట్లు జరగవు. నేను ఇంతకు ముందు మంత్రి గారికి చెప్పాను. మహబూబ్‌నగర్ జిల్లాకి సంబంధించి ఎక్కువ కేసులు షాద్‌నగర్‌వే ఉన్నాయి. ఈ భూములకు సంబంధించి చాలా మంది హత్యలకు గురయ్యారు, ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విధంగా చాలా ఎన్నో బాధలు పడుతున్నారు కాబట్టి మా దగ్గర రెవెన్యూ అధికారులను కోరాను, వారు నేను చెప్పిన పద్ధతిని అవలంభిస్తారని భావిస్తున్నాను. ఎక్సైజ్‌కి సంబంధించి చెబుతాను. ఇంతకు ముందు నేను నిజామాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలకు ఎలక్షన్స్ టైమ్‌లో ప్రచారానికి వెళ్లాను. ముఖ్యమంత్రి గారు బంగారు తెలంగాణను చెయ్యాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మా దగ్గర తాగుడికి బానిసై చాలా ఇబ్బందులు పడుతున్నారు. భర్తలు తాగుబోతులైనందున, చాలా మంది మహిళలు మా దగ్గర కిరోసిన్ పోసుకొని తగలబెట్టుకున్నారు, విషం తాగి చనిపోయినవారున్నారు, ఉరి వేసుకున్నవారున్నారు. ఆర్థిక బాధలు భరించలేక తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మేము రాత్రి పూట గ్రామాలకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం ఏ విధంగా ఎక్సైజ్ విషయంలో మార్పులు తెస్తారని అడుగుతున్నాను. సారా తాగి చాలా మంది చనిపోతున్నారు. సారా అమ్మే బీద వాళ్లు చాలా మంది ఉన్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపించండి. పాకెట్ సిస్టమ్ పెట్టి వారిచేత అమ్మిస్తారా లేక వేరే ఉపాధి చూపుతారా అని అడుగుతున్నాను. గీతకార్మికులు కాకుండా ఇతరులు సొసైటీలుగా ఏర్పడి కల్లులో డైజోఫామ్ కలిపి అమ్ముతున్నారు. ఇది చాలా ప్రమాదకరంగా ఉంది. మిషన్ కాకతీయకు సంబంధించి చెరువు గట్లపై, ప్రభుత్వ భూములపై ఈత చెట్లు పెంచి, అవి, గీత కార్మికులకు ఇచ్చి మంచి కల్లు అమ్మించేలా చర్యలు తీసుకోవాలి. గ్రామాలలో పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో మంచి హైస్కూల్స్, జూనియర్ కాలేజీలు ఉండడం లేదు. దూరాలకు వెళ్లి

చదువుకోవాలంటే బస్సు సౌకర్యం ఉండాలి. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది బాలికలు విద్యను మధ్యలో ఆపేస్తున్నారు. జూనియర్ కాలేజీ 30-35 కిమీ దూరంలో ఉంటుంది. బస్సులు లేక చాలా మంది బాలికలు పైచదువులకు వెళ్లడం లేదు. కాబట్టి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

4.50 మ. అదే విధంగా రోడ్ల విషయంలో బి.టి రోడ్లు వేసినప్పటికీ మా ప్రాంతంలో ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి యాభై టన్నుల పైబడి మెటీరియల్‌ను తీసుకొచ్చే లారీలు ఆ రోడ్ల మీద తిరగడం వల్ల వేసిన బి.టి రోడ్లు పూర్తిగా గుంతలు పడి పాడైపోతున్నాయి. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్‌టిఐ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధి కోసం ఆటోలు, జీపులు నడుపుకుంటున్న వ్యక్తుల మీద చర్యలు తీసుకుంటారు గానీ ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి ఈ రోడ్ల మీద తిరిగే హెవీ లోడ్ వాహనాల మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

మా షాద్‌నగర్ ప్రాంతం భౌగోళికంగా ఎత్తైన ప్రదేశంలో ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని మా ప్రాంతానికి మంజూరు చేయడం జరిగింది., ఈ విషయంలో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భూసార పరీక్షల కోసం పదెకరాల కుప్కి భూమి, రెండెకరాల తరి భూమికి ప్రభుత్వం తరపున సాయిల్ టెస్టింగ్ చేయిస్తామని చెప్పింది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే రైతుకున్న పదెకరాల భూమి మొత్తం ఒకే రకంగా ఉండదు అందులో అయిదెకరాలు చవట భూమి ఉంటే మిగిలిన అయిదెకరాలు కుప్కి భూమి ఉండొచ్చు అందువలన రైతులకు ఎంత శాతం నత్రజని గానీ పొటాషియంను గానీ వాడాలనే విషయం గురించి అవగాహన లేనందున నష్టపోతున్నారు. రైతుల భూములకు సంబంధించి ప్రభుత్వపరంగా భూసార పరీక్షలు నిర్వహించి రైతుకు అవసరమైన టెక్నాలజీని అందించాల్సిందిగా కోరుతున్నాను. కాబట్టి ఏరియా ఆఫీసులో ఒక భూసార పరీక్షలు నిర్వహించే అధికారిని ఏర్పాటుచేసి రైతులకు మేలు చేయాలి.

పాలీహౌస్‌కు సంబంధించి ఒక ఎకరానికి రూ.33 లక్షలా 76 వేల లోన్ మంజూరు చేస్తే అందులో 75% అంటే రూ. 25,32,000/- దీనికి సంబంధించి సంబంధిత అధికారులు ఏం చెబుతున్నారంటే మీరు డబ్బులు కట్టి వస్తే మేం మంజూరు చేస్తామని చెబుతున్నారు కానీ రైతులకు అంత డబ్బు కట్టే స్థోమత లేదు. అంతే కాకుండా బ్యాంకులు కూడా రూ.25 లక్షలకు పైబడి రైతులకు రుణం మంజూరు చేసే అవకాశం లేదు. అనేక మంది చదువుకున్న యువకులు ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉన్నందున అటువంటి వారిని గుర్తించి ప్రభుత్వపరంగా ఎక్కడైతే రూ.25 లక్షలు సబ్సిడీ ఇచ్చే అవకాశముంటుందో వారికి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయించి పాలీహౌస్‌ను నిర్మించి వారికి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే వారికి సరైన ఉపాధి కల్పించిన వారమవుతాం.

అదే విధంగా, వ్యవసాయం మరియు దాని అనుబంధ సంస్థలకు ప్రభుత్వపరంగా సబ్సిడీలను ప్రకటించడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా మంచి కూరగాయలు మరియు ధాన్యాన్ని పండించడం గమనించారు. ఇటువంటి రైతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మా జిల్లాకు చెందిన గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయానికి చాలా తక్కువ నిధులు కేటాయించారని చెప్పారు. వ్యవసాయ శాఖకు చాలా అనుసభవమున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి గారిని గౌరవ ముఖ్యమంత్రి గారు నియమించారు. అంతే కాకుండా మిషన్ కాకతీయ ప్రోగ్రాంకు సంబంధించి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. అంతే కాకుండా పాలమూరు ఎత్తిపోతల పథకం కూడా ప్రారంభించినట్లైతే మా జిల్లాలో వ్యవసాయానికి చాలా ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను.

ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులకు తెలిపేదేమిటంటే మిషన్ కాకతీయ ప్రోగ్రాం కింద మా ప్రాంతంలోని చెరువులకు బాగా మరమ్మత్తులు జరుగుతున్నాయి కానీ మా ప్రాంతంలో వర్షాలు తక్కువగా కురుస్తాయి కాబట్టి ఆ ప్రాంత ప్రజలు పాలమూరు ఎత్తిపోతల పథకం ఎప్పుడు పూర్త అవుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. మా ప్రాంతంలోని లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్‌ను కట్టి నీరు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. దీని ద్వారా మా ప్రాంత ప్రజలకు సాగు మరియు తాగునీటి అవసరాలు తీరుతాయి. కాబట్టి మా ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాలమూరు లిఫ్టు ఇరిగేషన్‌ను వెంటనే ప్రారంభించాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా దురదృష్టమేమిటంటే కొత్తూరు మండలాన్ని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి తొలగించారు కాబట్టి తిరిగి దానిని మరలా షాద్‌నగర్ నియోజకవర్గంలో చేర్చాలని కోరుతున్నాను.

అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారిని కోరేదేమిటంటే అంగన్‌వాడీలో పనిచేస్తున్న టీచర్ల జీతాలు పెంచారు కానీ అందులో పనిచేస్తున్న పార్ట్‌టైం స్వీపర్ల జీతాలు పెంచలేదు కాబట్టి వారి గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, reply by the Minister for Roads and Buildings.

శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావుః అధ్యక్షా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రూపుకు సంబంధించి ప్రపోజ్‌పెట్టిన డిమాండ్ల మీద గౌరవ సభ్యులు గణేష్ గారు, రమేష్ గారు, దివాకర్ గారు, అజయ్ కుమార్ గారు అరుణ గారు రాంమోహన్ రెడ్డి గారు జాఫర్ హుస్సేన్ గారు ప్రభాకర్ గారు రవీంద్ర కుమార్ గారు రాజయ్య గారు మాట్లాడటం జరిగింది. ఈ గ్రూపులో మాట్లాడిన వారు కూడా ఒకటి రెండు ఇష్యూలు దీనికి సంబంధించి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వమూ మౌలిక వసతుల కల్పన కోసం కేటాయించనన్ని నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున రూదారులు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి కేటాయించడం జరిగింది. గత అరవై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ ఇంత పెద్దఎత్తున ఈ శాఖలకు నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. కొత్త రాష్ట్రం, కొత్త పద్ధతుల్లో టోటల్‌గా అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు, అన్ని జిల్లా కేంద్రాలకు సమానమైన అభివృద్ధి జరగాలి. ప్రజల ఆకాంక్షల మేరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలకు తగినట్లుగా తెలంగాణ రాష్ట్ర నిర్మాణం జరగాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాఖలకు పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ఆ నిధులు ఏ ఒక్క రాజకీయ పార్టీకో ఏ ఒక్క శాసనసభ్యుడికో పైరవీలకో తావు లేకుండా యూనిఫాంగా ముఖ్యమంత్రి గారు ఒక పద్ధతి ప్రకారంగా అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలకు అనుసంధానం కావాలి, అన్ని గ్రామాలు మండల కేంద్రాలకు అనుసంధానం కావాలి, అన్ని గ్రామాలకు బి.టి రోడ్లు ఉండాలనే సంకల్పంతో యూనిఫాం పాలసీ తీసుకున్నారు. గతంలో చెడిపోయిన రహదారులు అస్థవ్యస్థంగా తయారై క్వాలిటీ లేకుండా వేసినటువంటి రహదారులు విచ్ఛిన్నమైపోయి ప్రయాణానికి అనుకూలంగా లేవని గమనించే ఒకేసారి పదిహేను వేల కిలోమీటర్ల రోడ్డును రూ.2,400 కోట్లతో పనులు ప్రారంభించాం. ఏప్రిల్, మే నెలాఖరుకల్లా వాటిని పూర్తిచేసి ప్రయాణసౌకర్యంగా తీర్చిదిద్దడం మా ప్రధాన బాధ్యతగా మేం టేకప్ చేశాం. అదే విధంగా 149 మండలాలను కలిపే 143 పనులు సుమారు 1996 కిలోమీటర్లు రూ.2,558 కోట్లతో చేపట్టాం. వచ్చే సంవత్సరానికల్లా అన్ని మండలాలలోని రోడ్లు డబుల్ లేన్ రోడ్లుగా మార్చడానికి ఈ నిధులు ఖర్చు పెడతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా అన్ని శాసనసభ నియోజకవర్గాలలోని సింగిల్ రోడ్లుగా ఉన్న 2,700 కిలోమీటర్ల రోడ్లను డబుల్ లేన్ రోడ్లుగా మార్చడానికి సుమారు రూ. 3,704 కోట్ల నిధులు కేటాయించుకున్నాం. వీటన్నింటికి శాఖాపరంగా అంచనాలు తయారు చేస్తున్నాము.

5.00 ప.ము. అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని శాసన సభ నియోజకవర్గాల్లో శిధిలావస్థలో ఉన్నటువంటి, 389 వంతెనలకు రూ.1974 కోట్లు మంజూరు చేయడం జరిగింది. దీంట్లో చాలా భాగం ఇరుకువంతెనలు, పాత వంతెనలు, పైప్ కల్వర్టులు, ఎక్స్‌టెన్షన్స్ ఉన్నాయి. రాష్ట్రంలో ఎక్కడా కూడా లో లెవల్ బ్రిడ్జెస్ కానీ, కాజ్ వేలు లేకుండా ఆర్ అండ్ బి రహదారులను సేఫ్టీగా తీసుకువెళ్లడానికి వంతెనల నిర్మాణం చేపట్టడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి తోడుగా సిఆర్ఎఫ్ నుంచి, కేంద్రం నుంచి వచ్చిన నిధులు, LWE నుంచి వచ్చిన నిధులును భారతదేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా ఖర్చు చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మీకు మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం దానికి సంబంధించి మరొ 3జిల్లాలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. దానికి సంబంధించిన నిధుల కోసం నివేదికను తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ సంవత్సరం LWE కింద రూ.1300 కోట్లు తీసుకొని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఉన్నటువంటి తీవ్రవాద ప్రాంతాల్లో ఈ రూదారుల, వంతెనల నిర్మాణాలు కొనసాగాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని ప్రాజెక్టులను పి.పి.పి లో తీసుకున్నాం ఆ పనులు కూడా జరుగుతున్నాయి. కొద్ది కాలంలో వాటిని పూర్తి చేయడానికి కావాల్సిన అన్ని చర్యలను కూడా తీసుకోవడం జరిగిందని మీ అందరికి మనవి చేస్తున్నాను. కొత్త రాష్ట్రం నుంచి మిగతా రాష్ట్రాలకు, ముఖ్య పట్టణాలకు రూదారులు అనుసంధానించే విధంగా రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో పొందుపరచినందున వాటిని కూడా ప్రిపేర్ చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గడ్, ఒరిస్సా, ప్రక్కనున్న అన్ని రాష్ట్రాలకు గోదావరి, కృష్ణా, శబరీ నదుల మీద కూడా వంతెనలను ప్రపోజ్‌చేయడం జరిగింది. వాటికి సాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ప్రధానమైన నదుల మీద వంతెనల నిర్మాణం, ఉన్నటువంటి రోడ్లన్నింటిని కూడా విస్తృతపరచడం వక్కగా రూణాకు అనుకూలంగా ఉండే విధంగా, జరుగుతున్నటువంటి పనులన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయడం కోసం ఆరు వేల కోట్ల రూపాయల తో ఆర్ అండ్ బి కార్యక్రమాలను తీసుకున్నామని గౌరవ సభ్యులకు

తెలియజేస్తున్నాను. అదే విధంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి కూడా పెద్ద ఎత్తున నిధులను కేటాయించుకున్నాము. హైదరాబాద్‌కు సంబందించిన సభ్యులు మెట్రో రైలు, హుస్సేన్ సాగర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిబ్బంది నియామకాల గురించి, కొన్ని పట్టణాలకు రింగ్‌రోడ్లను కూడా ఏర్పాటు చేయాలని మాట్లాడటం జరిగింది. వీటన్నింటిని కూడా మున్సిపల్ పద్దులో ఇన్‌కార్పోరేట్ చేయడం జరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో ఎటువంటి అపోహలు, అనుమానాలను ఏపార్టికి చెందిన వాళ్లు కూడా పెట్టుకోవాల్సిన అవసరం లేదు. దానికి కావలిసిన మార్పులు, చేర్పులు మరియు ఎక్కడైతే అభ్యర్థనలు వచ్చాయో, ఎక్స్‌టెన్షన్స్‌ను ఎక్కెడెక్కడ అడుగుతున్నారో వాటికి ఎల్& టిఫిజిబిలిటి రిపోర్ట్‌ను అడగటం జరిగింది. వారి నుండి ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత నగరానికి చెందిన శానస సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మరియు ముఖ్యులందరిని కూడా సంప్రదించే నిర్ణయాలు తీసుకుంటాం. ఇప్పటి వరకు ఆన్ డేట్‌లో నడుస్తోంది. భారతదేశంలో జరిగేటువంటి మెట్రో రైలు ప్రాజెక్టుల్లో ఇన్‌టైమ్‌లో నడిచేటువంటి ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టని కూడా మీ అందరికి తెలియజేస్తున్నాను. వీలైతే అనుకున్నటువంటి సమయం 2017 కన్నా ముందుగానే ఈ ప్రాజెక్టుని పూర్తి చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబధించిన నిధులు యుటిలిటిస్ ఛేంజ్‌కానీ, ల్యాండ్ అక్విజేషన్ ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఛీఫ్ సెక్రటరీస్థాయిలో ఒక టాస్క్ ఫోర్స్‌ని నిర్మాణం చేసి ప్రతి పదిహేను రోజులకు ఒకసారి రివ్యూ చేసి ఆ ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లోనూ డిలే కాకుడదనే ఆలోచనతో పనులు జరుగుతున్నాయి. మెట్రో రైలుకు సంబంధించి గౌరవ సభ్యులు వెలిబుచ్చి అనుమానాలకు ఎక్కడా కూడా తావులేదనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. హుస్సేన్‌సాగర్‌ని మంచి నీటి సరస్సుగా మార్చడానికి కావాల్సిన నిధుల సాంక్షన్స్ మరియు పనులు కూడా ప్రారంభం కావడం జరిగింది. హుస్సేన్ సాగర్‌ని మంచి నీటి సరస్సుగా ఉంచాలనేదే ప్రభుత్వం యొక్క ధ్యేయం. దానికి అనుగుణంగానే కార్యక్రమాలను చేపట్టి ప్రాజెక్టును పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మంచినీటికి సంబంధించి కొంత మేరకు డిమాండ్ ఉన్నటువంటి మాట, ఈ సంవత్సరం సరైన వర్షపాతం లేకపోవడం భూగర్భ జలాలు తగ్గి నీటి కొరత ఏర్పడిందనేది వాస్తవమే. కృష్ణా 3ఫేజ్‌ని ఏప్రియల్ మొదటి వారంలో తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి ఫేజ్‌లో 45MGD వాటర్‌ని తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా మిగతా 45MGD నీటిని జులై మొదటి వారంలో తీసుకుంటున్నాము. గోదావరి ప్రాజెక్టు నుంచి వచ్చే 175 MGD ల నీటిని సెప్టెంబర్ 15వ తేదీ వరకు తీసుకునే విధంగా పనులు చేస్తున్నాము. ఇంత పెద్దఎత్తున కృష్ణా ఫేజ్3 మరియు గోదావరి నీళ్లు కూడా హైదరాబాద్‌కు రాబోతున్నది. ప్రస్తుత్తం డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ కూడా ఫస్ట్ వీక్ కృష్ణా వాటర్ వచ్చినప్పుడు డిమాండ్ ఉన్నటువంటి ప్రాంతాలకు ఆ నీటిని పుష్ చేసి నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించినటువంటి నిధులను కూడా కేటాయించడం జరిగింది. ఎక్కడైతే బోర్‌వెల్స్, స్టాటిక్ ట్యాంక్‌లు, ఉచిత నీటి సరఫరా వంటి వాటికి ఇబ్బందులు లేకుండా ఏప్రియల్, మే నెలల్లో గ్రేటర్ హైదరాబాద్ మరియు మిగతా మున్సిపాలిటీలో కావాల్సినటువంటి ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగామీ అందరికి కూడా మనవి చేస్తున్నాను. మున్సిపల్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఏవైతే షార్ట్ టర్మ్‌లో చేయగల్గుతామో, పార్కులు, స్లాటర్‌హౌస్, మార్కెట్లు, వీటన్నింటికి కావాల్సిన మెహికిల్స్‌ని, స్టాఫ్‌ను పూరించి తెలంగాణలో ఉన్నటువంటి అన్ని మున్సిపాలిటీల్లోను స్వచ్ఛభారత్ స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో ఇంక్లూడ్ చేసి వాటికి కావాల్సిన infrastructure క్రియేట్‌చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిధులు కూడా కేటాయించిందనే విషయాన్ని మీ అందరికి కూడా మనవి చేస్తున్నాను. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు R&Bకి సంబంధించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించుకున్నాము. మీ, మీ సహాయ సహకారాలతో మీ పరిధిలో ఉన్నటువంటి మున్సిపాలిటీస్‌కు, రహదారులకు ఈ నిధులన్నింటిని సక్రమంగా ఖర్చు చేసి గతంలో మాదిరిగా కాకుండా కొత్త రాష్ట్రంలో కొత్త పద్ధతుల్లో చేసుకోవాలని, అవినీతి, అక్రమాలకు తావులేకుండా చేసేటువంటి బాధ్యతను గౌరవ సభ్యులు తీసుకుంటారని మీరు కట్‌మోషన్స్ తో ఇచ్చినటువంటి అన్ని పనులను చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. కావున, దయచేసి కట్‌మోషన్స్ ను ఉపసంహరించుకొని ఈ రెండు బడ్జెట్‌లను కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తారనే విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రకటిస్తూ ,నేను ఈ కార్యక్రమాలపై మాట్లాడే సందర్భంలో కూడా సముఖం వ్యక్తం చేయడం జరిగింది. కావున, దయచేసి ఈ రెండు బిల్లులను యునానిమస్ పాస్ చేయాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావుః అధ్యక్షా,తెలంగాణ ప్రభుత్వం పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల తరుపునకొన్ని ముఖ్యమైన విషయాలను మీ ద్వారా సభ దృష్టికి

ప్రవేశపెడుతారని ఎదురు చూసిన సందర్భంలో కొన్ని నిర్ణయాలు మనకి ఇబ్బందికరంగా మరియు ఆశనిపాతంగా పరిణమించాయి. దానిలో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిని BRGF – back ward region grant fund, RGPSA, NRBW, PMGSY- ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన , ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ వంటి కార్యక్రమాలన్నింటిని కూడా దాదాపుగా పూర్తి స్థాయిలో కుదించడం కానీ తొలిగించడం కానీ జరిగింది.

5.10 మ. అక్కడకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఈ కార్యక్రమాలన్నింటికి సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి కూడా ఆలోచన చేయడం జరిగింది. పరిష్కారాలు కూడా చూస్తామని అన్నాము. ఒకసారి ఈ బడ్జెట్‌ను పరిశీలించినట్లైతే కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం 9 నెలల కాలంలోనే తీసుకోడం జరిగింది. అందులో ప్రధానంగా రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానించిన విధంగా దశాబ్దాల పాటు తాండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలన్న డిమాండ్ ఏదైతే వుందో, 500 పైగా జనాబా వున్న గూడేలన్నింటిని, తాండాలన్నింటిని గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని కాబినెట్ నిర్ణయం చేయడం జరిగింది. దానికి సంబంధించిన కార్యక్రమాలు కూడా జరుతున్నాయి. అదే రకంగా మొట్టమొదటి సారిగా ఎన్నో సంవత్సరాల కోరిక, ఎన్నో దశాబ్దాలుగా గౌరవ సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి. లు, జెడ్.పి.టి.సి. లు, జెడ్.పి. ఛైర్‌మెన్ లు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మేయర్లు, ఛైర్మెన్ లు, ఇంకా డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రభుత్వాల ప్రతినిధులు వున్నారు. వారి డిమాండ్‌ను ఆమోదిస్తూ, వారి గౌరవాన్ని ఇనుమడింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గతంలో గౌరవ సర్పంచ్‌లకు, ఎమ్.పి.టి.సి.లకు మైనర్ అయితే రూ.1,000, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.1500 వేతనాన్ని 5 రెట్లు పెంచి రూ.5000 చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. గౌరవ జెడ్.పి.టి.సి.లకు, మండల పరిషత్ అధ్యక్షులకు గతంలో కేవలం రూ.2250, రూ.1500 గౌరవ వేతనం వుంటే దానిని పెంచి ఎకాఎకిన నెలకు రూ.10,000 గౌరవ వేతనాన్ని అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. పేరుకేమో రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులతో సహా అదే సమాన స్థాయిలో వున్న జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు ఎవరైతే వున్నారో వారి గౌరవాన్ని ఇనుమడింప చేస్తూ, స్థానిక ప్రభుత్వాలను పటిష్టం చేయడానికి స్థానిక సంస్థలకు మరింత పటుత్వాన్ని అందించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కీలకమైన నిర్ణయం తీసుకుని జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు కూడా గౌరవ వేతనాన్ని లక్ష రూపాయలకు పెంచడం జరిగింది.

మరొక కీలకమైన నిర్ణయం పంచాయతి రాజ్ డిపార్ట్‌మెంట్ తీసుకుంది. గతంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలు ఏవైతే వున్నాయో, ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌లు ఎవరైతే వున్నారో, ఆయా గ్రామాలకు సంబంధించి ప్రోత్సాహకాలను కూడా పెంచాలనే నిర్ణయం కూడా తీసుకున్నాము. దానిలో భాగంగా 5000 జనాభా కంటే తక్కువ వున్న గ్రామాల్లో ప్రస్తుతం వున్న మొత్తాన్ని పెంచి రూ.10,00,000 లకు పెంచడం జరిగింది. 5000 జనాభా పై చిలుకు వున్న గ్రామాల్లో రూ.15,00,000 ల ప్రోత్సాహకాన్ని తొందరలోనే అందించబోతున్నామని సభకు తెలియజేస్తున్నాను. దీనితోబాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మరో కీలకమైన నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఇచ్చిన ఆదేశం ప్రకారం గతంలో ఒక ఆనవాయితీగా కేంద్ర ప్రభుత్వం నుండి, కేంద్ర ఆర్థిక సంఘం నుండి వచ్చే నిధులను ఎంతో కొంత రాష్ట్ర స్థాయిలో కోత పెట్టే ఆనవాయితీ ఉండేది. దానికి తిలోదకము ఇస్తూ 13వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన వంద శాతం నిధులను, మనకు రూ.1410 కోట్ల నిధులు రావలసి ఉంటే రూ.779 కోట్ల నిధులు మనకు వచ్చాయి. దానిలో డైరెక్టుగా గ్రామ పంచాయతీలకు 70 %, జిల్లా పరిషత్‌కు 20 %, మండల పరిషత్‌కు 10 % నేరుగా ఒక్క శాతం కూడా కోత విధించకుండా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వానికి అందించింది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది పెద్దలు మాట్లాడే క్రమంలో చెప్పారు. గౌరవ వేతనం ఇచ్చారు కాని, ఇంకా పెంచాలి, గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇవ్వాలి, గౌరవ వేతనం ఇంకా పెంచితే బాగుంటుందని చాలా మంది పెద్దలు మాట్లాడారు. వారందరికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాలి పంచాలి అంటున్నారు డెవల్యూషన్ కూడా ఇవ్వాలి అంటున్నారు. కొంత మంది 30 % పెట్టండని, మరి కొంత మంది 40 % నేరుగా స్థానిక ప్రభుత్వాలకు నిధులు ఇవ్వాలని కోరారు. పంచండి, పంచండి అని వారు అంటున్నారు. కాని, మేము పెంచే దిశగా ఆర్థిక స్వావలంబన దిశగా గ్రామ పంచాయతీలు కూడా పూర్తి స్వయంసంపృద్ధి కలిగి వుండాలనే ఉద్దేశంతో టాక్స్ కలెక్షన్ మీద శ్రద్ధ పెట్టి పని చేశాము. అందులో భాగంగా గతంలో కేవలం 35 శాతం మాత్రమే వున్న టాక్స్ కలెక్షన్‌ని దాదాపుగా 52% నికి పెంచాము. సిద్ధి పేట మరియు నా సొంత నియోజక వర్గమైనటువంటి సిరిసిల్ల నియోజక వర్గాల్లో వంద శాతం పన్నులు వసూలు చేశామని తెలియజేస్తున్నాను. పెద్దలు చెప్పినట్లు Charity begins at home

అని ఇతరులకు చెప్పే ముందు మనం మన ఇంటి నుండి ప్రారంభించాలనే ఉద్దేశంతో మొత్తం నియోజకవర్గంలో వంద శాతం పన్నులు వసూలు చేశాము.

(అంతరాయం)

గౌరవ ప్రతిపక్షనాయకులు, గౌరవ సభ్యులు, గౌరవ మంత్రులు అందరు ఇక్కడ హాజరయ్యి వున్నారు. అందరికి ఈ వేదిక ద్వారా నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా 8685 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో 1000 గ్రామాలకు పైగా వంద శాతం పన్ను వసూలు చేయగిలిగాము. భవిష్యత్తులో దీనిని మరింత పెంచి ఆర్థిక స్వావలంబన దిశగా, స్వయం సంవృద్ధి దిశగా ముందుకు పోదామనే ఆలోచనతో ఈ కార్యక్రమాలన్ని చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఫండ్స్ కూడా ఏక పక్షంగా ఇచ్చారని, వివక్ష చూపారని ఇప్పుడే గౌరవ పెద్దలు అన్నారు. ఈ విషయంలో కొంత వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మా మీద వుంది. ఇంతకు ముందు రహదారులు మరియు భవనాల శాఖలో ఏ విధంగా కార్యక్రమాలు చేపడతామనే విషయం ఆ శాఖ మంత్రిగారు చెప్పారు. మరి పంచాయతి రాజ్ రహదారులకు సంబంధించి కూడా చరిత్రలో ఏనాడు లేని విధంగా, సమైక్యాంధ్ర లో కూడా ఏనాడు చేయని విధంగా మొట్టమొదటి సారిగా రెండు సంవత్సరాల వార్షిక ప్రణాళిక గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఇవ్వడం జరిగింది. రూ.5470 కోట్ల తో మొత్తం తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 వేలకు పైగా BT రెన్యువల్స్, 3780 కొత్త BT రోడ్లు, 14000 కిలో మీటర్ల గ్రావెల్ రోడ్, ఎర్తన్ రోడ్ 20000 కిలో మీటర్లు దాదాపు రూ.5470 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. నాబార్డ్ సహాయంతో బ్రిడ్జెస్ కి రూ.250 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ మాట అన్న పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకురావలసిన అవసరం వుంది. గోదావరి పుష్కరాలకు సంబంధించి 97 పనులు చేపట్టబోతున్నాము. రూ.58 కోట్లతో 97 రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నాము. గౌరవ పెద్దలు క్రిష్టా రెడ్డి గారు, ఇతర గౌరవ పెద్దలు కోరిన కోరిక మేరకు ఈ సంవత్సర బడ్జెట్‌లో జిల్లా పరిషత్ బిల్డింగ్‌లకు, మండల పరిషత్ బిల్డింగ్‌లకు రూ.78 కోట్లు కేటాయించుకున్నాము. శిధిలావస్థలో వుండే భవనాలు తెలంగాణ వ్యాప్తంగా వున్న జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ భవనాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో కొత్త భవనాలుగా నిర్మించడానికి శ్రీకారం చుట్టబోతున్నాము. గౌరవ సభ్యులు, పెద్దలు క్రిష్టా రెడ్డి గారు సబ్జెక్ట్ కి సంబంధించి మాట్లాడారు. ఆ విషయానికి సంబంధించి సభ దృష్టికి, తమరి దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. క్రిష్టారెడ్డి గారి నియోజకవర్గం అయినవంటి నారాయణపేట నియోజక వర్గానికే CRR, MRR ద్వారా రూ.30 కోట్లు కేటాయించాము. కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ లీడర్ గీతా రెడ్డి గారి నియోజక వర్గం అయిన జహీరాబాద్‌కు రూ.3778లక్షలు కేటాయించడం జరిగింది. TDP ఫ్లోర్ లీడర్ నియోజక వర్గమైన పాలకుర్తికి రూ. 36 కోట్లు కేటాయించడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు రాంమోహన్ రెడ్డి గారి నియోజక వర్గమైన పరిగికి రూ. 28,67,00,000 కేటాయించడం జరిగింది. ఇబ్రహీంపట్టణం శాసన సభ్యులు ఇప్పుడు హౌస్‌లో లేరు, వారి నియోజకవర్గానికి కూడా రూ.45 కోట్లు కేటాయించడం జరిగింది. నిజానికి అధికార పార్టీ శాసన సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ నియోజక వర్గంలో కేవలం రూ.38 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ఎందుకు చెబుతున్నానంటే, దీనిని అర్థం చేసుకోడంలో ఏదో చిన్న లోపం, పొరపాటు జరిగింది తప్ప మీకు కూడా వేరే ఉద్దేశం ఉందని నేనైతే అనుకోవడం లేదు. ఉదాహరణకు మిషన్ కాకతీయ తీసుకున్నట్లైతే, నా నియోజక వర్గంలో కేవలం 256 చెరువులు ఉన్నాయి. రవీందర్ రెడ్డి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 840 చెరువులు ఉన్నాయి. 20 శాతం చెరువులు తీసుకున్నట్లైతే నా నియోజక వర్గానికి వచ్చే నిధులతో వారి నియోజక వర్గాన్ని పోల్చుకున్నట్లైతే it is like comparing apple to orange గతంలో ఎక్కడెక్కడైతే రోడ్లు వున్నాయో అందులో 2009 కి పూర్వము వేసిన రోడ్లు ఎక్కడున్నాయో వాటి రిజల్ట్స్ తీసుకున్నాము. కాబట్టి దయ చేసి గౌరవ సభ్యులందరి సహకారం కోరుతున్నాను. వివిక్ష అనేది లేదు. ఇంతకు ముందు గౌరవ రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి గారు చెప్పినట్లు పూర్తి స్థాయిలో ఒక యూనిఫామ్ ప్రకారం ఎక్కడైతే రోడ్లు, గ్రామీణ రహదారుల అవసరాలువున్నాయో వాటి ఆధారంగా చేశాము తప్ప వివక్ష అనేది లేదనే విషయం వారి దృష్టికి తీసుకుని వస్తూ మరొక రెండు విషయాలు చెప్పాలి. ఇంత పెద్ద మొత్తంలో గతంలో రోడ్ల నిర్మాణం తీసుకోలేదు. కాబట్టి, పంచాయతి రాజ్ శాఖకు సంబంధించి శాఖలోనే రి-ఆర్గనైజేషన్ చేసుకున్నాము. ఇదివరకు రెండు డివిజన్స్ వుండేవి Project Implementation Unit (PIU), Panchayat Raj Institutions (PRI) రెండింటిని విలీనం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నాము. దానితోబాటు పంచాయతి రాజ్ శాఖలో వున్న డెప్యుటేషన్స్ అన్ని రద్దు చేశాము. క్వాలిటి కంట్రోల్ కి సంబంధించి సుబ్బరామి రెడ్డి గారు, మరికొంత మంది పెద్దల పేర్లు చాలా మంది నాయకులు

ప్రస్థావించారు. దానికి సంబంధించి ఆరుగురు రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ల నేతృత్వంలో ఆరు టీమ్స్‌తో క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక డివిజన్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసి క్వాలిటీ కంట్రోల్‌ను పూర్తి స్థాయిలో పటిష్టం చేస్తూ, నాణ్యతను కూడా పర్యవేక్షిస్తున్నాము. దానితోబాటు గౌరవ సభ్యుల సహకారాన్ని కూడా అర్థిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ రహదారుల విషయంలో కేజీవీల్స్ అనేవి పెద్ద శాపంగా గ్రామీణ రోడ్డారుల పాలిట మారాయి. కేజీవీల్స్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా గతంలో అవసరమైతే ఒక చట్టాన్ని కూడా తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు సూచించడం జరిగింది. గతంలో గ్రామీణ రహదారులకు, పంచాయతి రాజ్ రోడ్డారులకు కేవలం కిలో మీటరుకు రూ.35 లక్షలు వుంటే వాటిని పెంచుతూ Indian Roads Congress (IRC) standards ప్రకారం కిలో మీటరుకు రూ.50 లక్షలు కేటాయిస్తూ ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన లో ఏవిధంగా మెయింటనెన్స్ కాంట్రాక్ట్ వుంటుందో, 5 సంవత్సరాల పాటు ఏ కాంట్రాక్టర్ అయితే రోడ్డు వేస్తారో వారే బాధ్యత తీసుకునే విధగా నిర్ణయం తీసుకున్నాము. ప్రతి కిలో మీటరు కూడా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన లో వేసే రోడ్లతోబాటు, Indian Roads Congress standards adhere అయ్యే విధంగా రూపొందించాము.

5.20 ప.మ. అధ్యక్షా, దీనితోపాటు renewal packages ఏవైతే ప్రారంభమై ఉన్నాయో, దాదాపుగా 621 కిలోమీటర్ల పనిని ఇప్పటికే మేము పూర్తి చేశాము. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయతలపెట్టనటువంటి కార్యక్రమం తెలంగాణ డ్రికింగ్ వాటర్ ప్రాజెక్ట్. దీనికి సంబంధించిన వివరాలు తెలియచేస్తాను. గత బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.4వేల కోట్లు కేటాయించుకున్నాము. ఈ ప్రాజెక్టు ద్వారా నీటిసరఫరా కేవలం గ్రామీణ ప్రాంతాలలో మాత్రమే కాకుండా, పట్టణ ప్రాంతాలన్నీ, హైదరాబాదు నగరాన్ని మినహాయించి, కార్పొరేషన్లు, తొమ్మిది జిల్లాల్లోని మొత్తం 65 మున్సిపాల్టీలకు కూడా నీళ్లు అందించబోతున్నాము. వీటితోబాటుగా పారిశ్రామిక అవసరాలకు కూడా వాటర్ గ్రిడ్‌లోని 10శాతం నీళ్లని ఇవ్వాలని మేము పెట్టుకున్నాము. ముఖ్యంగా ఒక టైమ్ బౌండ్ ప్రణాళికతో రాబోయే మూడున్నర సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే ఆలోచనతో, బహుముఖ వ్యూహంతో ముందుకు వెళుతున్నాము. ఈ కార్యక్రమాన్ని మూడు భాగాలుగా విభజించుకున్నాము. నీటి సోర్సెస్ ఏవైతే ఉన్నాయో వాటి వద్ద intake well constructions, ఆ తరువాత మొత్తంగా మెయిన్ ట్రంక్ లైన్, సబ్‌లైన్స్, డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలను మొత్తంగా చూసినట్లయితే, ఈ కార్యక్రమం ద్వారా 4,430 కిలోమీటర్ల మెయిన్ ట్రంక్ లైన్, సెకండరీ లైన్ 46,932 కిలోమీటర్ల పైప్‌లైన్, గ్రామాల్లో 38,606 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్‌ను ప్రస్తుతం ఉన్న వాటికంటే అదనంగా వేసుకోబోతున్నాము. కొత్తగా 65 Water Treatment Plants, 18,507 వాటర్ ట్యాంకుల నిర్మాణం ఏర్పాటు చేసుకోబోతున్నాం. మొత్తంగా ఈ కార్యక్రమానికి 187 మెగావాట్ల విద్యుత్తును వాడుకోబోతున్నాం. ఈ కార్యక్రమం ఒక ప్రతిష్టాత్మకమైనటువంటి కార్యక్రమం. ఇప్పటికే ఇన్ టేక్ వెల్స్‌కి సంబంధించి 14 ప్యాకేజ్‌లు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి టెండర్స్‌ను కూడా పిలిచాము. టెండర్స్ తుది దశలో ఖరారయ్యే దశలో ఉన్నాయి. రెండు మూడు రోజులలో వాటిని ఖరారు చేయబోతున్నాము. ఈ పేవికాలానికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను ఇది వరకే రూపొందించుకొని ఉన్నాము. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కొరకు రూ.263కోట్లు రూపొందించుకున్నాము. 200కోట్ల రూపాయలు Non CRP (Calamity Relief Fund) కింద అవసరమైన చోట పైప్‌లైన్ వేసుకోవడానికి, బోర్లు వేయడానికి, మోటర్లు బిగించుకోవడం కొరకు వాడబోతున్నాం. ఇలాంటి పనులన్నింటినీ జిల్లాల నుంచి ప్రణాళికలు కూడా తెప్పించుకుని చేయబోతున్నాం. ముఖ్యమంత్రిగారు ఈ సభ ద్వారా చెప్పినట్లుగా 263కోట్ల రూపాయల కంటే అదనంగా డబ్బు అవసరమైతే ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియచేస్తున్నాను.

ఈ దేశంలో అత్యంత పిన్న వయసు కలిగినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అయినప్పటికీ సంక్షేమం విషయంలో ఆర్థిక భారాన్ని మోస్తూ ఇప్పటి వరకు ఏ దేశం, ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వనటువంటి పెద్ద మొత్తంలో పెన్షన్ ఇస్తున్నటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. 31,21,999 మందికి ఆసరా పెన్షన్స్ అందిస్తున్నాం. దీనితోపాటు బీడి కార్మికులకు 2,43,350 మందికి భృతి ఇస్తున్నాం. మొత్తం కలిపి 33,65,349 మందికి వెయ్యి రూపాయలు, 1,500రూపాయలు చొప్పున పెన్షన్ ఇస్తూ దాదాపు రూ. 4వేల కోట్ల పైచిలుకు మొత్తాన్ని ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రభుత్వం. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్ రోగులు, ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్, వీరందరికీ కూడా వివిధ క్యాటగిరీస్ కింద పెన్షన్ ఇస్తున్నాం.

అరుణ గారు మాట్లాడుతూ, పై విషయాలలో వివక్ష జరిగిందని తెలిపారు. ఇంత పెద్ద కార్యక్రమాలు చేసినప్పుడు అక్కడక్కడ

పొరపాట్లు యాధృచ్ఛికంగా జరిగుంటాయే తప్పా ఉద్దేశపూర్వకంగా ఆలోచించి చేసినవి కాదు. ఈ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని విధానాన్ని మేము వివరించాము.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇంటరప్ట్ చేయాలని కాదు. మంత్రి గారు మాట్లాడుతూ గతంలో కూడా ఏకైక రాష్ట్రం అన్నారు. గతంలో ఏకైక రాష్ట్రమా, కాదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, పెన్షన్స్ కొరకు రూ.4వేల కోట్ల పైచిలుకు మొత్తాన్ని చెల్లిస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అనేది ఒక అంశం. వృద్ధులకు, వితంతువులకు వెయ్యి రూపాయలు, వికలాంగులకు రూ.1,500 చొప్పున ఇంత భారీ మొత్తంలో పెన్షన్ ఇస్తున్నటువంటి రాష్ట్రం దేశంలో ఏదీ లేదు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గతంలో తక్కువ డబ్బు పెన్షన్‌గా ఇచ్చినా, మొత్తం భారతదేశంలో అత్యధికమైనటువంటి పెన్షన్, పెన్షన్ దారులకు ఇచ్చినటువంటి రాష్ట్రం అవునా, కాదా అనేది తెలియచేయండి.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, సంఖ్యా పరంగా చూసినట్లయితే, గతంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ ప్రాంతానికి అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ పెన్షన్ కేవలం 29లక్షల,11వేలు. ఇందులో అభయహస్తం పథకాన్ని కలపడం లేదు. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం 31,21,999 మందికి పెన్షన్స్‌ను అందిస్తోంది. సంఖ్యా పరంగా చూస్తే గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెద్ద రాష్ట్రం. కనుక సంఖ్యాపరంగా పెన్షన్స్ ఎక్కువగా ఉండవచ్చు. పెన్షన్స్ మొత్తం చూసినట్లయితే 200 రూపాయలు, 500 రూపాయలు అనేవి ఏవైతే ఉన్నాయో, అవి దేశంలో అత్యధిక మొత్తాలు కాదు. ఇప్పటికే ఇతర రాష్ట్రాలలో పెన్షన్ ఎక్కువ మొత్తంలో ఇస్తున్నాయి. గత ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి పెన్షన్స్ కోసం సంవత్సరానికి 800కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, ఈ తెలంగాణ ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది. ఆ మొత్తం ఐదు రెట్లు పెరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరు పెద్దలు కిష్టారెడ్డిగారు మాట్లాడుతూ ఈ విషయంలో థర్డ్ పార్టీ సోషల్ ఆడిట్ ఉండాలనే మంచి సూచన చేశారు. ఈ పద్ధతి ఉంటే బాగుంటుంది. ఎందుకంటే అనర్హులకు వచ్చాయని, అర్హులకు రాలేదని అన్నారు. వారి సూచనతో నేను ముమ్మాటికీ ఏకీభవిస్తాను. ఈ సోషల్ ఆడిట్ విధానాన్ని ప్రారంభించి వందకు వంద శాతం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే విధంగా చూస్తామని, అనర్హులకు అందకుండా చూడడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో సంవత్సరానికో, ఆరు నెలలకు ఒకసారి ఒక కార్యక్రమం పెట్టి అప్పటిదాకా అప్లికేషన్స్ అన్నీ పెండింగ్‌లో పెట్టి చేసే విధంగా కాకుండా, ప్రతినెల మాకు వచ్చిన దరఖాస్తులను మేము పరిశీలిస్తున్నాం. అర్హులైన వారందరికీ కూడా పెన్షన్ అందచేస్తామనేది వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎన్నికల కోడ్ వలన దీనిని అధికారికంగా లాంఛ్ చేయలేక పోయామము. తెలంగాణ పల్లె ప్రగతి పేరు మీద 642కోట్ల రూపాయలతో తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఐదు సంవత్సరాలకు ఒక కొత్త పథకాన్ని, అత్యంత వెనుకబడ్డ 150 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. ప్రధానంగా వ్యవసాయోత్పత్తిదారుల జీవనోపాధి, జీవన ప్రమాణాలను పెంచే దిశగా, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ 150 మండలాల్లో ఒక సమగ్ర సేవా కేంద్రం, అలాగే ఒక 'ఇ– పంచాయతీ వ్యవస' ను పెట్టాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. ఈ రాబోయే ఐదు సంవత్సరాలలో 642కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం. అందులో ప్రధానంగా ఇన్‌ఫాంట్ మొర్టాలిటీ, మదర్ మొర్టాలిటీ రేట్స్ తగ్గించే విధంగా చర్యలు తీసుకోవడానికి హెల్త్ న్యూట్రిషన్ శ్యానిటేషన్ కొరకు 114కోట్ల రూపాయలు, జీవనోపాధి ఉత్పత్తులు మెరుగుదల కోసం 264కోట్ల రూపాయలు, పల్లె సమగ్ర సేవా కేంద్రం కొరకు 78కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం.

5.30 ము. ముఖ్యమైన ఎన్ఆర్ఐజిఎస్ పథకం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం . అన్ని పక్షాలకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. అందరి సమిష్టికృషితో అందరం కూడా ఏకగ్రీవ తీర్మానం చేసి శాసనమండలిలో, శాసనసభలో తీర్మానం చేయడం , ఆ తీర్మాన కాపీలను కేంద్ర మంత్రిగారి దగ్గరకు తీసుకుపోవడం, వారికి కూడా ఈ కార్యక్రమ ప్రాధాన్యతను వివరించడం వల్ల మొత్తం రు. 34వేల కోట్లు ఐజిఎస్ ప్రోగ్రామ్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. కుదింపు లేదనేది ప్రకటించడం జరిగింది. పెద్దలు వ్యవసాయానికి ఉపాధి హామీ అమలు చేయాలని సూచించారు. మంచి సూచన. కేంద్ర ప్రభుత్వం మాకు కూడా సూచన చేయడం జరిగింది. వారు ఏమి చెప్పారంటే, తెలంగాణలో కేవలం 54 శాతం మేరకే ఉపాధి హామీ పనులలో 54.36 శాతం మేరకు మాత్రమే వ్యవసాయానుబంధ పనులు జరుగుతున్నాయి. పర్సంటేజ్ పెంచమని కోరారు. అందులో భాగంగా మిషన్ కాకతీయలో మనం 46వేల చెరువులు తీసుకుంటున్నాము. అవి కాకుండా మిగిలిన చిన్న ట్యాంక్‌లు వంటి వి ఉపాధి హామీ ద్వారా తీసుకోబోతున్నాము. దానితోపాటు గోడౌన్స్

నిర్మాణం చేస్తున్నాము. 181 గోడౌన్స్ ఒక్కో గోడౌన్ యూనిట్ ఖర్చు 500 మెట్రిక్ టన్స్ సామర్థ్యం కలిగిన గోడౌన్, రూ.41లక్షల ఖర్చుతో ఇందులో చేపట్టబోతున్నాము. అది కూడా వ్యవసాయానికి అనుబంధంగా కార్యక్రమాలు చేయబోతున్నామని సభకు తెలియ చేస్తున్నాను.

"అభయం హస్తం" పెన్షన్సుకు సంబంధించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ మూడు జీఓల ద్వారా రూ. 54.92 కోట్లు అభయహస్తం పథకానికి సంబంధించి విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించి ఆరు నెలలుగా పెన్షన్సు చెల్లించని మాట వాస్తవము. డబ్బులు ఇప్పుడు వచ్చాయి. మార్చి నెల చివరికల్లా మొత్తం అభయం హస్తం పెన్షన్‌దార్లకు చెల్లించడం జరుగుతుందని సభకు తెలియ చేస్తున్నాను. వడ్డీలేని రుణాలకు సంబంధించి దాదాపుగా రూ.485 కోట్లు గత బకాయిలున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కూడా కొన్ని బకాయిలున్నాయి. మొత్తంగా రూ.485.44కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీని వల్ల దాదాపు మూడు లక్షల పై చిలుకు ఉన్న మహిళా స్వయం సహాయకసంఘాలకు లాభం చేకూరుతుందని సభకు తెలియ చేస్తున్నాను. స్త్రీనిధి కార్యక్రమం ద్వారా గత సంవత్సరంలో రూ.700కోట్లు మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఇంకొంత టార్గెట్ పెట్టుకున్నాము. 2015-16 సంవత్సరంలో రూ.1050కోట్లు స్త్రీ నిధి ద్వారా ఇవ్వడానికి ప్రణాళిక తయారు చేయడం జరిగింది. స్త్రీ నిధి ద్వారా ఇచ్చిన అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది.

ఇందిర జల ప్రభ గురించి కొన్ని విలువైన సూచనలు వచ్చాయి. ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 76400 ఎకరాలను ఎస్సి ఎస్టి రైతులకు సంబంధించి ఆయకట్టును సాగులోకి తీసుకురావడం జరిగింది. అందులో ముఖ్యంగా 15596 బోర్‌వెల్స్‌ను డ్రిల్‌చేశాము, అందులో 13550 బోర్లు విజయవంతంగా ఉన్నాయి. కాని ఇందులో కొంత ఇబ్బంది ఉన్నమాట వాస్తవము. కేవలం 4885 బోర్లు మాత్రం ఇప్పటి వరకు మనం ఎనర్జైజ్ చేసి, మోటర్సు పెట్టగలిగాము. 8692 బోర్లుకు ఇంకా మోటర్సు బిగించవలసిన అవసరం ఉంది. దానికిసంబంధించి డబ్బులకు కొదవ లేదు. ట్రాన్స్‌కోకు రూ.55 కోట్లు విడుదల చేశాము. ట్రాన్స్‌కో దగ్గర బ్యాలెన్స్ ఇంకా రూ.24 కోట్లు ఉంది. డబ్బుల విషయంలో ఇబ్బంది లేదు. క్షేత్ర స్థాయిలో సమన్వయ లోపం వల్ల కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవము. పంచాయితీరాజ్ విభాగానికి సంబంధించి, గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి ఎన్నోముఖ్యమైన కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టినందున సభ మొత్తంగా కూడా ఈ పద్దుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. జగదీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, విద్యుచ్ఛక్తి పద్దుకు సంబంధించి జరిగిన చర్చలో పలువురు సభ్యులు మాట్లాడడం జరిగింది. డి.కె. అరుణగారు మహబూబ్‌నగర్ జిల్లా గట్టు మండలంలో సోలార్ పార్క్ ఏర్పాటు గురించి అక్కడున్న భూమి విషయం ప్రస్తావించారు. అక్కడ వాస్తవానికి మొత్తం భూమి 6345 ఎకరాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ భూమి 1063 ఎకరాలు మాత్రమే ఉంది. అది ప్రభుత్వ ఆధీనంలో ఉంది. మిగిలిన భూమి 5200 ఎకరాల భూమి అసైన్ చేయబడింది. ముందుగా ప్రభుత్వం ద్వారా ఆ భూమిని తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తప్పకుండా ఆ మొత్తం 6345 ఎకరాల భూమిని తీసుకొని సోలార్ పార్క్ ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటాము.

అదే విధంగా రామిరెడ్డి వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ సబ్‌స్టేషన్స్ కోసం భూమిని డొనేషన్‌గా ఎవరైతే ఇచ్చారో, వారి కుటుంబ సభ్యులు ఎవరికైనా ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉందా అని అడిగారు. ఈ విషయంలో పాలిటెక్నిక్, ఐటిఐ కాని చేసి ఉంటే వారికి తప్పకుండా పరిశీలించి వారికి అవకాశం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము. సున్నం రాజయ్యగారు ఖమ్మం జిల్లా వెంకటాపురంలో 132/33 కెవి సబ్‌స్టేషన్ శాంక్షన్ అయింది కాని పనులు ప్రారంభం కాలేదన్నారు. నిజమే. టెండర్సు పిలవడం జరిగింది కాని టెండర్సుకు సరైన రెస్పాన్స్ రాలేదు. అందుకని మరల రీటెండర్ చేయడం జరిగింది. తప్పకుండా సరైన టెండర్సు రాగానే అగ్రిమెంట్ చేసి పనులు ప్రారంభిస్తామని వారికి తెలియ చేస్తున్నాను. రవీంద్రకుమార్‌గారు దిండి వద్ద 132/33 కెవి సబ్‌స్టేషన్‌ను కూడా ప్రారంభించారు, పూర్తి అయింది కాని లైన్స్ వేయక పోవడం వల్ల సరఫరా కావడం లేదని మా దృష్టికి తెచ్చారు. అది వాస్తవమే. అది ఇప్పటి వరకు 10 మెగావాట్సు పవర్ సరఫరా చేయడానికి కావాలసిన లైన్స్ పూర్తి అయ్యాయి. సరఫరా అవుతుంది. మరో 33 కెవి లైన్ పని కూడా ప్రారంభం చేశాము. త్వరలోనే పూర్తి చేసి 132/33 కెవి సబ్‌స్టేషన్ పూర్తిగా చేయడానికి వెంటనే చర్యలు తీసుకుంటాము.

చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ వ్యవసాయానికి మొత్తం 5238 ఫీడర్సు ఉన్నాయని, ఎలా సరఫరా అయ్యేదని దాని గురించి చెప్పారు. గత అక్టోబర్‌కంటే ముందు ఏమి జరిగిందో చూశాము. వారు చెప్పిన విధంగా మన ప్రభుత్వం ప్రయత్నం చేసి ఉంటే పక్క

రాష్ట్రం నుండి మనకు వచ్చేదని అంటున్నారు. వాస్తవానికి ఈ రోజు ఈ సమయానికి గత పదిహేను సంవత్సరాల చరిత్ర చూసుకుంటే ఏ ఒక్క రోజు కూడా విద్యుచ్ఛక్తి కొరత లేకుండా లేము.

జనవరి, ఫిబ్రవరి మాసాలలోనే విద్యుత్ సమస్య ప్రారంభమయ్యేది, మార్చిలో అయితే పవర్‌కట్ లేకుండా ఎప్పుడూ లేదు. ఎండాకాలం వస్తుందంటేనే, ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది. వాళ్లు ఇండ్రస్ట్రీస్ వారు కావచ్చు, విద్యార్థులు కావచ్చు, రైతులు కావచ్చు, ఇతర గృహావసరాలకు సంబంధించి భయపడేవారు. వారు కొత్తగా చేతితో పట్టుకొని కర్ర ఫాన్స్, ప్లాస్టిక్ ఫాన్స్ ఉపయోగించుకునేవారు . కాని ఈ సంవత్సరం అటువంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకున్నామని తెలియ చేస్తున్నాము. ఎక్కడైనా రిపేర్స్ జరుగుతుంటే మాత్రం పవర్ కట్ అవుతుంది. గత చాలా సంవత్సరాలుగా లైన్ రిపేర్స్ చేయలేదు. ఇప్పుడు లైన్స్ రిపేర్స్ చేస్తున్నాము. గతంలో ఉన్న సమస్యలు చెప్పడానికి వీలు లేని పద్ధతులలో జరిగాయి. వాటిని సరి చేసుకోవడానికి సమయం పడుతుంది. ఇప్పుడు అన్ని పనులు మొదలు పెట్టాము. ఇప్పటి వరకు చెప్పిన పద్ధతులలో రైతులకు, పారిశ్రామిక అవసరాలకు విద్యార్థులకు ఇతర గృహ అవసరాలకు కాని ఒక నిమిషం కూడా కోత లేకుండా విద్యుచ్ఛక్తి అందిస్తున్న సంగతి అందరికి తెలుసు.

5.40 ము. వాళ్ల ఏరియాలో లైన్ పొరపాటై కరెంట్ పొతుందేమో కాని ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదు. మా వైపు నుండి ఎక్కడా పొరపాటు లేదు. ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంది. పక్క రాష్ట్రానికి సర్టిఫికేట్ ఇచ్చే విధంగా కొంతమంది మాట్లాడారు. నిన్న, మొన్నటి వారి చర్యలు చూస్తే విచిత్రంగా కనబడ్డాయి. ఈ సభ స్వయంగా తీర్మానం చేసింది. గత తొమ్మిది నెలల నుండి తెలంగాణకు రావలసిన విద్యుచ్ఛక్తి విషయంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లిన ప్రతి సందర్భంలో ప్రధాన మంత్రి గారికి విజ్ఞాపనా పత్రాన్ని అందించారు. మన పవర్ సెక్రటరీ గారు లెక్కలేనన్ని సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర పవర్ సెక్రటరీ గారితో మాట్లాడడం జరిగింది. నేను కూడా స్వయంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రి గారితో మాట్లాడడం జరిగింది. మన ప్రిన్సిపల్ సెక్రటరీ గారు కూడా చాలా ఉత్తరాలు రాసారు. అన్నింటికీ మించి కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అక్షింతలు వేసింది. మీరు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని గౌరవించడం లేదు, అది సరైనది కాదు, తెలంగాణకి విద్యుచ్ఛక్తి వాటా ఇవ్వండని చెప్పారు. అయినా కూడా చిన్నారెడ్డి గారికి పక్క రాష్ట్రం గొప్పగా కనబడుతుంది. మన ప్రయత్నాలు వారికి కనబడకపోవడం దురదృష్టకరం. గతంలో వారే సాక్ష్యాలు. తెలంగాణ రాష్ట్రం ఇస్తామని కేంద్రప్రభుత్వం చెప్పగానే, అప్పటి ముఖ్యమంత్రి గారు, అంతకు ముందు ఒక్క వాక్యం కూడా తెలంగాణ గురించి సరిగ్గా మాట్లాడగా వినలేదు, చాలా బ్రహ్మాండంగా గీతలు గీసి, రాతలు రాసి చెప్పారు. తెలంగాణ ఇస్తే, తెలంగాణ శాశ్వతంగా చీకట్లో మునిగిపోతుంది, తెలంగాణలో పరిశ్రమలు మూతపడతాయి అని గత ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారు కన్న కలలు నిజం కాలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎట్లా విద్యుచ్ఛక్తిని తెచ్చుకోవాలో, దేశంలో కరెంట్ ఎక్కడెక్కడ దొరుకుతుందో చూసి చర్యలు తీసుకోవాలని అనుకున్నాము. మా తెలంగాణ రైతాంగానికి, మా పారిశ్రామిక వేత్తలకు, మా ప్రజలకు ఇబ్బంది రాకుండా ఎట్లా చేసుకోవాలో మాకు తెలుసని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్నారు. మొదట సంవత్సరం కొంచెం ఇబ్బంది పడ్డామేమో కాని తరువాత సంవత్సరం నుండి ఇబ్బంది రాదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాని మొదటి సంవత్సరం కూడా ఇబ్బంది పడకుండా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఒక్క నిమిషం కూడా కరెంట్ పోకుండా, పవర్‌ని సరఫరా చేస్తున్నామని, అది ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం చీకట్లో ఉండాలని, తెలంగాణ రైతాంగం పొలాల్లో బోర్లు ఎండిపోయి చనిపోవాలని, పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోవాలని వారు చేసిన కుట్రలను తిప్పికొట్టి అందరికీ విద్యుచ్ఛక్తిని సరఫరా చేశామని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు గతంలో కూడా చెప్పారు. వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో తెలంగాణలో విద్యుచ్ఛక్తి పరిస్థితి ఏ విధంగా ఉండబోతుందో చెప్పారు. తెలంగాణలో మిగులు విద్యుత్ ఉండే విధంగా ప్రణాళికలను మొదలుపెట్టడం జరిగింది. దాంట్లో భాగంగానే 6280 మె.వా. విద్యుచ్ఛక్తిని నాలుగేళ్ల లోపల ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశాము. అది కూడా పారదర్శకంగా ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఉండే విధంగా చేస్తాము. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఆలోచించి జి టు జి పద్ధతులలో బీహెచ్ఈఎల్‌తో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. పిఎఫ్‌సి నుండి పదిహేను వేల కోట్ల రూపాయలకు, ఆర్‌ఏసి నుండి ముప్పై తొమ్మిది వేల కోట్ల రూపాయలకు ఫైనాన్షియల్ ఎరేంజ్‌మెంట్ జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు రాష్ట్రంగా చేయడం ద్వారా తెలంగాణలో పరిశ్రమలను తీసుకురావడానికి పారిశ్రామిక వేత్తలకు అవసరమైన విద్యుచ్ఛక్తిని అందించి, అందరికీ

విశ్వాసం కల్గించే పద్ధతులలో, ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేయడానికి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుచ్ఛక్తి విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకొని 6280 మె.వా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు సంబంధించి అదే విధంగా కరెంట్‌కు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఈ సంవత్సరం ఈ పద్దు కింద మేము పెట్టిన బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాము.

(శ్రీ పి. కిష్టారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఇరిగేషన్, మార్కెటింగ్ శాఖలకు సంబంధించి చాలా మంది మాట్లాడారు. మిషన్ కాకతీయ కార్యక్రమం బాగుందని అందరూ అప్రిషియేట్ చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల పోరాటం తరువాత తెలంగాణ రాష్ట్రం మనకు రావడం జరిగింది. తెలంగాణ పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల గురించి జరిగింది. ఈ రాష్ట్ర పోరాటంలో అత్యంత ప్రధాన అంశం నీళ్లు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పంట పొలాలకు కావలసిన నీళ్లు రాలేదు. తెలంగాణకు రైండు వైపుల రెండు సహజ నదులున్నా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పంట పొలాలకు నీళ్లు ఇవ్వని పరిస్థితిని మనం చూశాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆ నీళ్లు మన పొలాల్లోకి వస్తాయి, మన బతుకులు బాగు పడతాయి, రైతన్నలకు మేలు జరుగుతుందని ప్రజలు కలలుగన్నారు. కొన్ని వాస్తవాలు మాట్లాడుకోవాలి. మొహమాటాలకు పోతే, తాత్కాలికమైన ప్రయోజనాల గురించి ఆలోచన చేస్తే రేపటి భావితరాలు దెబ్బతినే అవకాశం ఉంది. కొత్త రాష్ట్రం కనుక మనం వేసే అడుగు చాలా జాగ్రత్తగా వేయాలి, ఆచితూచి వెయ్యాలి, భావితరాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ప్రతి అడుగు అత్యంత బాధ్యతాయుతంగా వెయ్యాలని ఈ ప్రభుత్వం గుర్తించింది. గత ప్రభుత్వాలు తెలంగాణలో ప్రాజెక్టులు కడుతున్నామని ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు తప్ప నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయలేదు. అందరి ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లాలని అనుకుంటుంది. మేమే చెయ్యాలి అనే ఆలోచన మాకు లేదు. దేవాదుల ప్రాజెక్ట్ ఫేజ్ 1, ఫేజ్ 2కి కలిపి అలకేట్ చేసిన నీటి కేటాయింపులు 12 టియంసీలు. మూడు లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తామని చెప్పారు. 12 టీఎంసీలతో మూడు లక్షల ఎకరాల్లో నీరు పారుతుందా అధ్యక్షా? ఎవరి చెవిలో పువ్వు పెడదామనుకున్నారో? ఇలా అనేక అంశాలున్నాయి. రాంరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మాట్లాడారు. ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 పనులు ఎప్పుడవుతాయి, స్టేజ్ 3 ద్వారా నీళ్లు ఎప్పుడువస్తాయని అడిగారు. కాలువలైతే తవ్వారు కాని అసలు నీళ్లు లేవు అధ్యక్షా. కాలువలు తవ్వారు, ఆ కాలువల్లో తుమ్మలు మొలుస్తున్నాయి. కాలువలు చూసి రైతులు బతకలేరు. ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2, స్టేజ్ 3 గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఉంది.

5.50 ప.ము. మా సోదరీమణి డి.కె.అరుణ గారు మాట్లాడినప్పుడు కొన్ని ప్రాజెక్టులు అడ్వాన్స్డ్ స్టేజీలో ఉన్నాయన్నారు. వాటిమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, వాటికి అవసరమైన పూర్తి నిధులను కేటాయించి సత్వరమే ఆ ప్రాజెక్టుల కింద మనం ఆయకట్టును సృష్టించుకోగలిగితే రైతులకు మేలు జరిగే అవకాశముంటుంది. మేం ఈసారి బడ్జెట్‌లో కూడా ఆప్షన్ ఓపెన్ పెట్టుకున్నాం. వాస్తవానికి మాకు అన్ని విషయాలు అర్థమై, మేం పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని ముందుకెళ్లే సమయానికి కరెక్టుగా ఫైనాన్షియల్ ఇయర్ వచ్చింది. అందుకే మేం బడ్జెట్‌లో రూ. 8,500 కోట్లు కేటాయించినప్పుడు మిషన్ కాకతీయకు రూ. 2,080 కోట్లు కేటాయించాం. మేం ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే అన్ని పార్టీలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఏ ప్రాజెక్టులకు ముందు ప్రియారిటీ ఇవ్వాలి, ఉన్నటువంటి బాటిల్‌నెక్స్‌ను తొలగించుకొని ముందుకెళ్లే విషయంలో మేమొక్కరం కాకుండా మీ అందరి సలహాలు, సూచనలు తీసుకొని వెడుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదివరకే చెప్పిన విషయాన్ని మళ్లీ మీద్వారా గుర్తు చేస్తున్నాను.

ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న నాలుగు పెండింగు ప్రాజెక్టులు, ఆదిలాబాద్ జిల్లాలో ఉండే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో మనందరం కూడా దృష్టి పెట్టి ఆ బాటిల్‌నెక్స్‌ను తొలగిస్తే ఆ ప్రాంతాలకు తక్షణమే సాగునీరు, తాగునీరు లభించే అవకాశమున్నది కాబట్టి దీనిని ప్రభుత్వం టాప్ ప్రియారిటీ పెట్టుకొని ముందుకు వెళ్లాలని అనుకుంటున్నది.

మైనర్ ఇరిగేషన్ కింద దాదాపు 46,000 చెరువులున్నాయి. దీనిని బలోపేతంగా అత్యంత పారదర్శకంగా కాకతీయుల కాలం నుంచి ఒక గొప్ప వారసత్వ సంపదగా వచ్చిన ఈ సంపదను పూర్తిస్థాయిలో వినియోగించుకొని రైతాంగానికి వెంటనే రిలీఫ్ ఇచ్చే విధంగా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టిన సంగతి మీకందరికీ తెలుసు. దీని గురించి ఉదయం చిన్నారెడ్డి గారు కూడా ఒక గొప్ప మాట చెప్పారు. కనుగుడ్డును కనురెప్ప ఏ విధంగా కాపాడుకుంటుందో గ్రామాలలో ఉండే చెరువులను కూడా ప్రభుత్వం, గ్రామస్థులు అట్లా కాపాడుకోవలసిన అవసరమున్నదని అన్నారు. మిషన్ కాకతీయను అత్యంత పారదర్శకంగా అమలు

చేస్తాము. గతంలో బాక్స్ టెండర్లు ఉండేవి. నామినేషన్ విధానముండేది. కానీ ఇప్పుడు బాక్స్ టెండర్లు, నామినేషన్ విధానం లేకుండా అన్ని చెరువులను ఆన్‌లైన్ -ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానంలోనే చేస్తున్నాము. మా పారదర్శకతకు ఒక చిన్న ఉదాహరణ ఏమిటంటే ఇప్పటివరకు దాదాపు మూడు వేలకు పైగా టెండర్లు పూర్తయితే తొంభై శాతం చెరువులు లెస్‌లోనే పోయాయి అంటే ఎంత పారదర్శకంగా -ఈ ప్రభుత్వం వ్యవహరించిందనేది అర్థమవుతున్నది. అదే విధంగా క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ విభాగాలను కూడా బాగా స్ట్రెంగ్తెన్ చేశాం.

చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ గతంలో "నీరు మీరు" లేదంటే "బియ్యం పథకం" కింద జరిగినట్లు ఇప్పుడు జరగకూడదని మంచి ఉద్దేశంతో చెప్పారు. I am taking in a very positive and sportive manner. వారు మమ్మల్ని విమర్శించారని కూడా మేం అనుకోవడం లేదు. మొత్తానికి జాగ్రత్తగా ఉండమని ఒక సూచన ఇచ్చారనే మేం భావిస్తున్నాం. వారు చెప్పిన విధంగా అవకతవకలు జరగకుండా ఉండటం కోసం స్టేట్ లెవల్ క్వాలిటీ కంట్రోల్ వింగ్‌ను కూడా ఏర్పాటు చేశాం. గతంలో జిల్లాకొక క్వాలిటీ కంట్రోల్ వింగ్ ఉండేది, వాళ్లే ఇన్‌స్పెక్షన్ చేయాలి, అదొక అండర్‌స్టాండింగ్ మాదిరిగా ఉండేది. ఇప్పుడు అలా కాకుండా స్టేట్ సెవల్‌లో ఇఎన్‌సి గారి ఆధ్వర్యంలో ఒక క్వాలిటీ కంట్రో వింగ్ పెట్టాం. ఎవరు ఏ చెరువుకు ఎప్పుడు ఇన్‌స్పక్షన్‌కి వెళతారో తెలియదు, తరచుగా ఇన్‌స్పెక్షన్‌లకు వెళ్లే విధానాన్ని పెట్టాము. తప్పు ఎక్కడ జరిగినా వారు ఏ పార్టీకి చెందిన కాంట్రాక్టరు అయినా ఏ ఇంజనీరు అయినా సరే కఠినంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వమున్నది. దీనిని బాగా చేయాలనే ఉద్దేశంతో మొత్తం ఇంజనీరింగ్ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తూ ప్రతి జిల్లాకొక ఎస్.సి ఇరిగేషన్ ఆఫీసునిచ్చాం. ప్రతి నియోజకవర్గానికి ఒక డెప్యూటీ ఇ.ఇ గారినిచ్చాం. రెండు లేదా మూడు నియోజకవర్గాలకొక ఇ.ఇ గారినిచ్చాం. అవసరమైన లేటెస్ట్ సర్వే ఎక్విప్‌మెంట్ మొత్తం ఇచ్చాం. మిషన్ కాకతీయ అనేది చాలా పెద్ద ప్రోగ్రాం గనుక మొదటి సంవత్సరం కొన్ని ట్రీటింగ్ ప్రాబ్లమ్స్ కూడా ఉంటాయి. ఇంజనీర్లు కూడా రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా వెయ్యి, వదిహేను వందల చెరువులు పూడిక ణీయాలంటేనే చాలా కష్టం.

మొత్తం తొమ్మిది జిల్లాలలో తొమ్మిది వేల చెరువులు మూడు, నాలుగు నెలల కాలంలో సర్వే చేయడం, అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవడం వంటివన్నీ చేస్తూ ముందుకు పోతున్నాం. దాదాపు అన్ని పార్టీలు కూడా మాకు సహకరించాయి. ఇది యావత్ ఒక ప్రజా ఉద్యమం మాదిరిగా ఒక ప్రజా కార్యక్రమం మాదిరిగా అందరినీ కలుపుకొని పోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ రాష్ట్రంలో ఉండే చెరువులో ఇరవై శాతం చెరువులను -ఈ సంవత్సరం టేకప్ చేశాం. ప్రతి సంవత్సరం కూడా ఇరవై శాతం చెరువులను మేకప్ చేస్తాం. అన్ని మండలాలు, అన్ని నియోజకవర్గాలలో కూడా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేస్తున్నాను. అయితే ఎన్నికల కోడ్ వచ్చినందున కొంత ఆలస్యమైన మాట వాస్తవం. ఇప్పుడు శాసనసభ సమావేశాలు పూర్తయిన వెంటనే పార్టీలకు అతీతంగా అందరు సభ్యులు కార్యక్రమంలో పాల్గొనండి. ఇప్పటివరకు ప్రారంభమైన చోట్ల కూడా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తున్నది. ట్రాక్టర్లు లైన్‌లు కట్టి చెరువులలోని పూడిక మట్టిని తీసుకెళ్లి వారి పొలాలలో పోసుకుంటున్నారు. అందువల్ల గౌరవ శాసనసభ్యులందరూ వచ్చే రెండు నెలలు సంబంధిత కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మీద్వారా సభ్యులను కోరుతున్నాను.

పెద్దలు రాంరెడ్డివెంకట్‌రెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని చెరువులలో అక్కడక్కడదిబ్బలున్నాయి, మట్టిఉన్నది కాబట్టివాటిని తొలగించినట్లైతే చెరువు కెపాసిటీ పెరుగుతుందని ఒక మంచి సలహా ఇచ్చారు. తప్పనిసరిగా అటువంటివి ఎక్కడ ఉన్నా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తామని నేను మనవి చేస్తున్నాను. ఎక్కడైనా పొరపాటు జరుగుతున్నదని తెలిసినా, నాణ్యత లోపమున్నా లేదంటే శాసనసభ్యులకెక్కడ క్లారిఫికేషన్ కావాలన్నా మా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా వాటిని సవరిస్తాం. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పార్టీలకు అతీతంగా మనందరం కలిసి పోరాడామో అదే సుస్పార్తితో ఈ మిషన్ కాకతీయ ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి సభ్యులందరి సహకారం ఉండాలని మీద్వారా కోరుతున్నాను.

అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న నాలుగు అడ్వాన్స్డ్ ప్రాజెక్టులు, ఆదిలాబాద్ జిల్లాలోని మీడియం ఇరిగేషన్ వంటివి మాత్రమే కాకుండా SLCB టన్నెల్, ప్రాణహిత-చేవెళ్ల, దేవాదుల, కాంతనపల్లి వంటివి చాలా ప్రాజెక్టులున్నాయి. వీటిని కూడా కొంత ప్రియారిటీలో పెట్టుకొని ఏవైతే కరవు పీడిత ప్రాంతాలు, ఫ్లోరైడ్ ప్రాంతాలుగా ఉన్నాయో వాటిని కూడా మనం ప్రియారిటైజ్ చేసుకుందాం. వీటి గురించి అఖిలపక్ష సమావేశంలో చర్చించుకొని ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వేళ్లాలనే ఆలోచనలో ఈ ప్రభుత్వమున్నది. మోడ్రనైజేషన్ ఆఫ్ నాగార్జునసాగర్, నిజాంసాగర్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈసారి నిజాంసాగర్ మోడ్రనైజేషన్

పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. నాగార్జునసాగర్ మోడ్రనైజేషన్ పనులు కూడా ఈ సంవత్సరం పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

అదే విధంగా ఇంటర్ స్టేట్ ప్రాజెక్టులు లెండీ, లోయర్ పెనుగంగ వంటి ప్రాజెక్టులు చాలా కాలం నుంచి పెండింగులో ఉన్నాయి. ఈ మధ్యనే మన ముఖ్యమంత్రి గారు మహారాష్ట్రకు వెళ్లి లెండీ, లోయర్ పెనుగంగలకు ఉండే ఇబ్బందులను కూడా తొలగించుకొని వాటిని కూడా పూర్తి చేసుకొని నిజామాబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రతిపాదించిన ఆయకట్టుకు నీళ్లు అందించే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేస్తున్నది.

సోదరీమణి డి.కె.అరుణ గారు నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులు త్వరితగతిన చేపట్టాలని చెప్పారు. తప్పనిసరిగా వారు చెప్పిన విధంగా ముందుకు వెళ్తాం. ప్యాకేజీ - 99 గురించి కూడా వారు ప్రస్తావించారు. ప్యాకేజీ - 99లో 0-18 ఏదైతే ఉందో ఇప్పటికే టెండర్లు కూడా ఫైనలైజే చేశాం. కొద్ది రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమవుతాయి. 18-36 విషయంలో కూడా సెకండ్ ఫేజ్‌కు సంబంధించిన ప్యాకేజీ ఆర్థిక శాఖలో ఉన్నది. తొందరలోనే దానికి కూడా క్లియరెన్స్ తెప్పించి ప్యాకేజీ 18-36 కూడా రాబోయే కొద్ది రోజుల్లోనే టెండర్లు పిలిచి ఆ పనులు కూడా వెంటనే ప్రారంభం చేస్తామని తెలియజేస్తున్నాను. జూరాల, పాకాల విషయంలో కూడా వారు మాట్లాడారు.

6.00 ప.ము. మహబూబ్‌నగర్‌లో ఉండేటువంటి పెండింగ్ ప్రాజెక్టులను కచ్చితముగా పూర్తి చేయడానికి అవసరమైన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ సంవత్సరం పెట్టుకొని నూటికి నూరు శాతం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. అదే సమయంలో పాలమూరు ఎత్తిపోతలపథకానికి కూడా ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజుల్లోనే రిటైర్డ్ ఇంజనీర్లందరిని పిలిపించి. గత ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చినప్పటికి కూడా DPR ను పూర్తి చేయలేకపోయారు. దానికి గల కారణాలు ఏమైన ఉండవచ్చు. కానీ, మా ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని చాలా సీరియస్ తీసుకొని వెంటనే యుద్ధప్రాతిపదికన DPR ను తెప్పించి పూర్తి చేయాలని చెప్పిన విషయం మీ అందరికి కూడా తెలుసు. ఎన్నికల కోడ్ రాకపోయినట్లయితే ఇప్పటివరకే ఫౌండేషన్ స్టోన్‌ను కూడా వేసేవారు. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడిన సందర్భంలో వెంటనే ఫౌండేషన్ స్టోన్‌ను వేయాలని చెప్పడం జరిగింది. శాసనసభ సమావేశాల ముగిసిన ఒకట్రెండు వారాల్లోనే పాలమూరు ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఫౌండేషన్ స్టోన్‌ను వేయబోతున్నామని తెలియజేస్తున్నాను. జూరాల-పాకల అనేది పాలమూరు ఎత్తిపోతలలోని 4 పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యే క్రమంలో పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌ను మొదటి ప్రాధాన్యత క్రమంలో చేపట్టిన తరువాత ఇంకా ఉండేటువంటి మిగలు నీళ్ల కోసం ఉద్ధేశించినదే ఈ జూరాల-పాకల ప్రాజెక్టు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు మరియు దానిలోని ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు ఏరకమైన ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను ఈ ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా RDS విషయంలో కూడా 87,500 ఎకరాలకు 15.9TMC ల నీళ్ల కేటాయింపులున్నప్పటికీ కూడా ఉమ్మడి రాష్ట్రంలో ఏ ఒక్క రోజు కూడా 87,500ఎకరాలకు నీళ్లు రాలేదు. హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం కాలంలో కట్టినటువంటి ప్రాజెక్టు. ఆంధ్రపాలకుల పుణ్యాన మహబూబ్‌నగర్‌కు ఏ ఒక్క రోజు కూడా87,500 ఎకరాలకు నీళ్లు రాలేదు. దానిపై ప్రత్యామ్నాయలను కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మన ముఖ్యమంత్రి గారు రెండూ సార్లు టెలిఫోన్‌లో మాట్లాడటం జరిగింది . వాళ్లు డ్యాము ఎత్తును ఒకఫీట్ పెంచేటువంటి పనులను నిర్వహిస్తున్న సందర్భంలో కర్నూలు నుంచి ప్రజలు వెళ్లి ఆ పనులను అడ్డుకోవడం కూడా ఈ మధ్యనే జరిగింది. ఆ ప్రభుత్వం తో మాట్లాడి కొంత మేరకు ఎత్తును పెంచుకున్నట్లయితే మనకు కొన్ని నీళ్లు ఎక్కువగా వస్తాయనే ప్రతిపాదన ఒకటి కాగా తుమ్మిల లిఫ్ట్ ద్వారా మిగిలిన ఆయకట్టుకు కూడా నీళ్లు ఇచ్చుకోవచ్చనే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఇప్పటికే తుమ్మిల లిఫ్ట్ ఇరిగేషన్‌కు DPR తయారు చేయడం కావాల్సిన నిధులను కేటాయించి దాని ప్రిపరేషన్ కొరకు జీ.ఓ.నెం .122 తేది, 24.2.2015న ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ గారు గత ప్రభుత్వం చేపట్టిన EPC పద్ధతిని మీరు కూడా కొనసాగిస్తారా అని అడగడం జరిగింది. ఇక ముందు తెలంగాణలో EPC పద్ధతి ఉండదని ఇప్పటికే ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇకపై అన్ని టెండర్లు కూడా LS పద్ధతిలోనే పిలవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా పనులు చేయకుండా ఉన్నటువంటి, ఆలస్యంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలేమైనా తీసుకుంటారా అనే విషయాన్ని కూడా తెలపాలని గౌరవ సభ్యుడు కోరడం జరిగింది.

ఆలస్యానికి చాలా కారణాలు ఉన్నాయి. ఒకవేళ కాంట్రాక్టరు ఉద్ధేశపూర్వకంగా ఆలస్యం చేసినవారి మీద ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడంతోబాటుగా వాళ్లను డిఫర్‌మేంట్ కూడ చేయడం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో ల్యాండ్ అక్విజేషన్ సమస్య కావచ్చు, ఫారెస్ట్ , రైల్వే డిపార్ట్‌మెంట్ నుంచి ప్రాబ్లమ్ కావచ్చు, నేషనల్ హైవేస్ నుంచి ప్రాబ్లమ్ కావచ్చు. ఈ విధంగా ఏమైనా కొన్ని ప్రభుత్వ పరిపాలన పరంగా ఇబ్బందులు జరిగిన చోట మాట్లాడాల్సిన అవసరం ఉంటుంది. ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేసినట్లయితే కాంట్రాక్టర్లపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా రాంరెడ్డి వెంకట్ రెడ్డి గారు SRSP స్టేజ్2లో నీళ్లు రావడం లేదనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిపై కూడా మేము ఆలోచన చేస్తున్నాము. గోదావరిలో ముఖ్యంగా ప్రాణహిత, ఇంద్రావతి ఉపనదులు కలిసిన తరువాతనే నీళ్లు చాలా ఎక్కువగా ఉన్నాయి.SRSP లోకి నీళ్లు తేవడానికి మనం నిర్మిస్తున్నటు వంటి కాంథన్ వల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లను SRSP కాలువలో వేయగల్గినట్లయితే SRSP స్టేజ్2లో టేల్‌ఎండ్ దాకా నీళ్లిచ్చే అవకాశాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిశీలిస్తుంది. దీనిపై త్వరలోనే ఒక నిర్ణయాన్ని కూడా తీసుకుంటాము. గౌరవ సభ్యులు రవీందర్ గారు కూడా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. చెరువులన్నింటినైతే తీస్తున్నారు కానీ వర్షాలే పడనందున నీళ్లు ఎక్కడి నుండి వస్తాయనే విషయాన్ని అడగడం జరిగింది. కృష్ణ–గోదావరి పరివాహక ప్రాంతంలోని తెలంగాణలో ఉన్నటువంటి చెరువులకు 265 TMCల సామర్థ్యం ఉన్నదనే విషయాన్ని మనం చెప్పడమే కాకుండా స్వయంగా బచావత్ ట్రైబ్యునలే అవార్డు పాస్ చేయడం జరిగింది. అంతటి నీళ్లు పట్టేటువంటి చెరువులు మనకు కాకతీయుల కాలం నుంచి వారసత్వంగా రావడం జరిగింది. అలాంటి చెరువులు మరమ్మత్తులకు నోచుకోక పోవడం వల్ల, గత ఐదు దశాబ్దాలుగా చెరువుల్లో పూడికలు తీయకపోవడం వల్ల చెరువుల్లో ఉండాల్సిన నీరు వాగుల్లోకి, వంకల్లోకి, అక్కడి నుండి ఉపనదుల్లోకి, అక్కడి నుంచి కృష్ణ డెల్టాకు, సముద్రానికి పోవడం జరిగింది. ఆ విధంగా చెరువుల్లో నీళ్లు లేకుండా పోయాయి. ఆ విధంగా నీటి లభ్యత ఉందనే విషయాన్ని బచావత్ ట్రైబ్యునలే నిర్ధారించడం జరిగింది. రెండు సంవత్సరాలకు ఒకసారి చెరువు నిండినా నాలుగు సంవత్సరాల వరకు త్రాగునీరు, సాగునీరు, చెరువుపై ఆధారపడినటువంటి కులవృత్తులన్నీ కూడా ఎంతో బాగా అభివృద్ధి చెందేటువంటి ఆస్కారమున్నది. చెరువులను పూర్తిస్థాయిలో చేసుకుంటూనే ఎక్కడెక్కడైతే లిఫ్ట్ ఇరిగేషన్, గ్రావిటి ద్వారా వచ్చేటువంటి నీటి పథకాలు, భారీ నీటి , మధ్యతరహా నీటి పారుదల పథకాలు అన్నింటిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఉదాహరణకు ఆదిలాబాద్‌లో చాలా వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇచ్చుకునే అవకాశం ఉన్నది. అక్కడ మధ్య తరహా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదకపైన ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. మీ ప్రాంతంలో కూడా నక్కలగండి ప్రాజెక్టు కావాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. పాలమూరు ఎత్తిపోతల పథకానికి ఎంతైతే ప్రాముఖ్యతను ఇస్తున్నామో అంతే ప్రాముఖ్యతను కూడా నక్కలగండి ప్రాజెక్టుకు ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు మంచి నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనికి కూడా త్వరలోనే నీళ్లందిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులు రవీందర్ గారికి తెలియజేస్తున్నాను. రాము చంద్రా రెడ్డి గారు నిజాం సాగర్‌కు నీళ్లు రావడం లేదనే ఒకే విషయంతో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను టచ్ చేశారు. వారికి సమాధానం చెప్పకపోతే ఇరిగేషన్ మంత్రి గారు సమాధానం చెప్పలేదని అంటారు. ఒక్కొక్క సంవత్సరం 14 టిఎమ్‌సిల నుండి లోయెస్ట్‌గా 4.8,4.9 టిఎమ్‌సిల వరకు గత 5 సంవత్సరాలుగా రావడం జరుగుతోంది. గత ఐదేళ్లలో లోయెస్ట్ 4.9 టిఎమ్‌సి. Maximum is 14.4 TMCs., and on an average 10.0 TMCs., of water is being given to Nizam Sagar Project. నున్నం రాజయ్య గారు ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల గురించి మాట్లాడటం జరిగింది. గౌరవనీయులు వెంకట్ రెడ్డి గారు కూడా ఈ విషయాన్ని అడగటం జరిగింది. వారడిగిన రాజీవ్ సాగర్ ప్రాజెక్టు విషయంలో .. ఈ ప్రాజెక్టు 8 సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటికీ, ఫారెస్ట్ ల్యాండ్ కు ఇవ్వాల్సిన ఆల్టర్‌నేటివ్ ల్యాండును కూడా ఈ ప్రభుత్వం గుర్తించలేదు. ఏ ఒక్క అనుమతిని కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించలేకపోయింది. ఒక్క అనుమతి కూడా కేంద్ర ప్రభుత్వం, CWC, ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ అనుమతి కూడా లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫారెస్టు ల్యాంచ్ఛిట 1,644ఎకరాల ఆల్టర్‌నేటివ్ ల్యాండ్‌ని గుర్తించి కేంద్ర ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కొరకు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దీని ద్వారా దాదాపుగా 2లక్షల ఆయకట్టుకు నీరిందే అవకాశం ఉంది. ఒకసారి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లయితే ఏఐడిపి మరియు కేంద్రం నుండి కూడా నిధులు వచ్చే అవకాశం ఉంది.

6.10 మ. ఇందిరా సాగర్ ప్రాజెక్టు గురించి కూడా మనవి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి 7 మండలాలను తీసుకెళ్లి ఆంధ్రలో కలపడంతో ఈ ప్రాజెక్టు భవిష్యత్తే ప్రశ్నార్థకం

అయిపోయింది. దీని మెయిన్ హెడ్స్, మెయిన్ పంపింగ్ ష్టేషన్స్ వున్న 7 మండలాలు ఆంధ్రలోకి పోయాయి. పాలకమేమో మన దగ్గర వుంది. కాబట్టి, దీనిని ఇంటర్ స్టేట్ ప్రాజెకుగా మార్చాల్సిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ ప్రభుత్వం ప్రొయాక్టివ్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇప్పటికి రెండు లెటర్స్ రాశాము. ఇందిరా సాగర్ ప్రాజెక్టును రెండు రాష్ట్రాలు కలిపి సంయుక్తంగా నిర్వహించుకుందాం మీరు కూడా ముందుకు రండి. తెలంగాణ ప్రభుత్వానికి 1,32,000 ఎకరాల ఆయకట్టు వుంది. అదే విధంగా ఆంధ్రలో కలిసిన 7 మండలాలతోబాటు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి 67 వేల ఎకరాలకు ఆయకట్టు వచ్చే అవకాశం వుంది కనుక, ఈ ఆయకట్టు ప్రాదిపదికన ఎంత ఖర్చు పెట్టాలన్న రెండు రాష్ట్రాలు ఖర్చు పెట్టి, ఇప్పటికే 2 వందల కోట్లు ఈ ప్రాజెక్టు మీద ఖర్చు పెట్టాము కనుక దీనిని ముందుకు తీసుకుపోయి ఖర్చు పెట్టిన డబ్బును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయాము. ఇంకా పర్స్యూ చేస్తున్నాం. ఎంత వీలైతే అంత తొందరగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒప్పించి దీనిని ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతుందని గౌరవనీయులు రాజయ్య గారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మోడుకుంటవాగు ప్రాజెక్టు కూడా 2005–2006 సంవత్సరంలో దాదాపు 10 సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది. దీనిది కూడా అదే సమస్య. గత ప్రభుత్వం కనీసం రిజర్వు ఫారెస్టు క్లియరెన్సు ప్రతిపాదన కూడా ముందుకు పంపలేకపోయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1242 ఎకరాల రిజర్వు ఫారెస్టుకు ప్రత్యామ్నాయ భూమిని గుర్తించి దీని ప్రతిపాదనను కూడా రాష్ట్ర అటవీ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాజయ్య గారు IDC స్కీమ్ గురించి, మైనర్ ఇరిగేషన్ గురించి చెప్పారు. ఈ విధంగా వివిధ అంశాలు మా దృష్టికి తీసుకొచ్చారు. ల్యాండ్ అక్విజిషన్ ఎందుకు ఆలస్యం అవుతోంది, కారణమేమిటని రవీంద్ర నాయక్ గారు అడిగారు. వాస్తవానికి మనం అనుకున్నంత వేగంగా ప్రాజెక్టులు ముందుకు పోక పోడానికి కారణం గత UPA ప్రభుత్వం చివరి దశలో ల్యాండ్ అక్విజిషన్ చట్టం తీసుకురావడం, ఆ ల్యాండ్ అక్విజిషన్ చట్టాన్ని తిరిగి రాష్ట్రప్రభుత్వాలు అడాప్ట్ చేసుకోవాల్సిన పరిస్థితి వుంటుంది. మన రాష్ట్రప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వం దానిని అడాప్ట్ చేయలేదు. కేంద్ర ప్రభుత్వం చట్టం పాస్ చేసినా, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ ల్యాండ్ అక్విజిషన్ చట్టాన్ని అడాప్ట్ చేసి దాని మీద రూల్స్ ఫ్రేమ్ చేయకపోవడం వలన నిర్ణయం జరగలేదు. కొత్త రాష్ట్రం వచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేంద్రంలో కొత్తగా వచ్చిన BJP ప్రభుత్వంతో దానిలో అమెండ్‌మెంట్స్ చేయబోతోంది, మార్పులు చేయబోతూ వుంది అంటే మరి వాళ్లు ఏమి చేస్తారు, ఏమి జరుగుతుంది అనే కన్‌ప్యూజన్‌తో కొన్ని రోజులు ఆగింది. తరువాత కొన్ని రోజులు వేచి చూసి ఆ చట్టం రాకపోవడంతో ఇంకా ఆలస్యం అయితే తెలంగాణ ప్రాజెక్టులు ఆగిపోతాయి, లాభం లేదని గత UPA ప్రభుత్వం చేసిన ల్యాండ్ అక్విజిషన్ చట్టాన్ని మనం అడాప్ట్ చేసుకుని ముందుకు పోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ ప్రాసెస్‌లో గత UPA ప్రభుత్వం తేవడం, గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడాప్ట్ చేసుకోకపోవడం, కొత్తగా వచ్చిన BJP మారుస్తామని అనడం ఈ కన్‌ప్యూజన్‌లో 4–5 నెలల కాలం వృధా అయింది. పాలమూరు ప్రాజెక్టు పెండింగ్, ప్రాణహిత మొదలగు ప్రాజెక్టులు ముందుకు పోకుండా ల్యాండ్ అక్విజిషన్ బాటిల్ నెక్స్ మిగిలిపోయాయి అందువల్ల తెలంగాణ ప్రభుత్వం ఇంకా ఆలస్యం అయితే సమయం వృధా అవుతుందని ముందుకు పోతూ నిర్ణయం తీసుకున్నాము. నిర్ణయం తీసుకున్నాము కాని, ఒకే రోజులో జి.ఓ ఇచ్చేది కాదు. There is a lengthy procedure. 30 రోజుల టైమ్ ఇస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలి, అబ్జెక్షన్స్ కాల్‌ఫర్ చేయాలి, వచ్చిన అబ్జెక్షన్స్‌ని 15 రోజుల పాటు చూడాలి, మరల ఫైనల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇవ్వాలి ఈ విధంగా ఇది lengthy procedure. ఈ ప్రాసీజర్ రాష్ట్రంలో ల్యాండ్ అక్విజిషన్ చట్టం లేకపోవడం వలన గత సంవత్సరం ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఎంత మొత్తం ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెట్టలేకపోయిన మాట వాస్తవమే. దానికి కారణం ల్యాండ్ అక్విజిషన్ పాలసి. కాని, ఇప్పుడు ఆ పాలసీని పూర్తి స్థాయి అమల్లోకి తెచ్చుకున్నాం. స్పెషల్ కెలెక్టర్లు లేరు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు లేరు ఈ విధంగా చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి గారి దృష్టికి తీసుకువెళ్లి పూర్తి స్థాయిలో ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్స్ పోస్టులన్నీ భర్తీ చేసుకోవడం జరిగింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో డిపార్ట్‌మెంట్ రెడీగా ఉంది. ఉన్న సమస్యలను ఒక దాని తరువాత ఒకటి పరిష్కరించు కుంటున్నాము. SLBC ప్యానల్ విషయంలో గత సమావేశాల్లో గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారు గ్రావిటి ద్వారా 30 TMC ల నీళ్లు వస్తాయని ఈ సభలో చర్చ జరిగినప్పుడు ప్రస్తావించగా, గౌరవ ముఖ్యమంత్రి గారు అఖిల పక్షసమావేశం పెడతామని చెప్పిన తరువాత కమిటి హాల్లో అఖిల పక్ష సమావేశాన్ని జరుపుకున్నాము.

సమావేశంలో వారికి మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వాలని నిర్ణయం జరిగితే, ఆ నిర్ణయం ఆధారంగా 100 కోట్లు విడుదల చేసి SLBC పనులను వేగవంతం చేసిన విషయాన్ని కూడా తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. చెరువుల పరిరక్షణ గురించి ఒక కమిటి వేస్తే బాగుంటుందనే సూచన కూడా వచ్చింది. దీనిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆయకట్టు దారులను, రైతులను, మత్సకారులను, రజకులను, మహిళా సమాఖ్య, గౌడులు వీరందరితోబాటు సర్పంచ్, ఎమ్.పి.టి.సి కూడా ఉంటారు కాబట్టి, వీరందరిని కలిపి చెరువు పరిరక్షణ కమిటిని ఒకటి వేసి, చెరువు పునరుద్దరణ జరిగిన తరువాత ఆ చెరువును కాపాడుకునే బాధ్యత ఆయా కమిటీలకు అప్పగించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. మార్కెటింగ్‌కి సంబంధించి గౌరవ సభ్యులు పాషా ఖాద్రి గారు రైతు బజార్లలో, కూరగాయలు మార్కెట్‌లలో అపరిశుభ్రత ఎక్కువగా వుందని, చెత్త చెదారం అక్కడే పోస్తున్నారని మా దృష్టికి తీసుకుని వచ్చారు. దానిలో భాగంగానే మెహదీపట్నం లో ఉన్న రైతు బజారును ఒక ఎక్స్‌పెరిమెంటల్ బేసెస్ లో వెజిటెబుల్ వేస్ట్‌ను కాంపోస్ట్‌గా తయారు చేయడానికి ఒక ప్రతిపాదన తీసుకు రావడం జరిగింది. ట్రయల్ బేసెస్‌లో మెహదీపట్నంలో సక్సస్ అయిన తరువాత రాష్ట్రంలోని అన్ని కూరగాయల మార్కెట్‌లకు, రైతు బజార్లకు కూడా దీనిని విస్తరింప చేయడం జరుగుతుంది.

పాషా ఖాద్రి (Shri Shaik Pasha Khadri): చైర్మన్ సాబ్! మీర్ ఆలం మండి మరియు మహబూబ్ కీ మండి గురించి మాట్లాడారు. అక్కడ ఫ్రూట్ మార్కెట్ ఉంది. అక్కడ ఫ్రూట్ మార్కెట్ ఉన్న

4250 కరోడ్ already లాట్ కే జా చుకే హైం, 35 లాఖ్ కిసానోం కో already ఇస్కా ఫాయదా పహుంచ్ చుకా హై. జో భీ జమీన్ హై, హుకూమత్ ఉస్ కో clear కరనా చాహ్ రహీ హై, title కో భీ clear కరనా చాహ్ రహీ హై, ఔర్ జో జమీనేం లోగోం కే లిఏ జో వాదే కియే గఏ హైం, ఉన్ కో పూరా కియా జాఏ గా. In these circumstances, I request the Hon'ble Members to withdraw the cut motions and grant the demands. Thank you very much.

6.20 ప.ము. శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, సీనియర్ శాసనసభ్యుడు పి. కిష్టారెడ్డి గారు మాట్లాడుతూ, చెట్లు ఎక్కే గీత వృత్తుల వారే కాక, మిగిలిన ఉప కులాలకు కూడా లైసెన్స్ టిఎఫ్‌టి, టిసిఎస్ లు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. 99శాతం చెట్లు ఎక్కే గీత కార్మికులకు మాత్రమే లైసెన్స్ కేటాయించడం జరుగుతుంది. వంద ఊర్లలో ఏదో ఒక ఊరిలో గీత కార్మికులు లేని పరిస్థితుల్లో చెట్లు ఎక్కే ఇతర కులాల వారికి లైసెన్స్ ఇవ్వడం జరిగింది. గీత కార్మికులకే లైసెన్స్ ఇవ్వాలని చట్టంలో లేదు కాబట్టి, ఇతరులకు కూడా లైసెన్స్ ఇవ్వడం జరిగింది.

కుల వృత్తులపై ఆధారపడి 50వేల మంది కల్లు గీత కార్మికులు బ్రతుకుతున్నారు. వారి డిపోలను గత ప్రభుత్వాలు మూసివేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా వారికి న్యాయం చేస్తామని చెప్పాము, కనుక ఆ దుకాణాలన్నిటినీ తెరిపించడం జరిగింది.

స్పీకర్ సాబ్! రియాస్ తెలంగాణ కీ తష్కీల్ సే పహలే, హమారే టీ ఆర్ ఎస్ కే President, హమారే సీ ఎం సాబ్ రియాస్ తెలంగాణ కీ తష్కీల్ కే బాద్ జితనే భీ లోగ్...

اردو میں بات کرنا آتا ہے مجھے بھی۔ قادری صاحب نے public places میں wine shops اور bars کو بند کروانے کے لئے کہا۔ ان لوگوں کو قانونی طریقہ سے licence دیا جاتا ہے۔ مندر، مسجد، چرچ اور دواخانوں کے آس پاس 100 میٹرس کے فاصلہ پر کسی بھی wine shop اور bar کو licence نہیں دیا جاتا۔ اگر اس طرح کا کوئی واقعہ آپ ہماری نوٹس میں لائیں تو ہم 24 گھنٹے میں اس کو بند کروادیں گے۔ محکمہ کی جانب سے پہلے تحقیقات کرنے کے بعد ہی ان لوگوں کو licence دیا گیا ہے۔ اس کے بعد آپ نے کہا کہ retail wine shops کے پاس permit rooms دینے سے لوگوں کو تکلیفیں ہو رہی ہیں اور جھگڑے ہو رہے ہیں۔ سابقہ حکومت کے دور میں ہائی کورٹ نے directions دئے تھے کہ retail wine shops کے پاس لوگ پی کر جھگڑا کر رہے ہیں، اس لئے اس وقت Excise Commissioner کو orders دئے گئے تھے کہ وہ کچھ راستہ نکالیں کہ جھگڑا نہ ہو تو سابقہ حکومت کے دور میں سڑکوں پر لوگ پی کر جھگڑا نہ کریں، اس وجہ سے wine shops کے بازو permit rooms دئے گئے تھے تا کہ لوگ wine, وارہ، liquor خرید کر، بازو بیٹھ کر، پی کر اپنے گھروں کو چلے جائیں۔ اس کے سوا کچھ نہیں ہے۔

تھا، اس کو 1% کیا گیا ہے، کیونکہ خاندان میں جب جائیداد تقسیم ہوتی ہے تو کم سے کم خرچہ سے لکھائی پڑھائی کے بعد وہ registration کر سکتے۔ اس طرح سے Registration value میں ایک پیسہ کا بھی اضافہ نہیں کیا گیا ہے۔ اسی طرح ٹول ٹیکس کی بات کی گئی ہے۔ پہلا سوال تو ہمارے ڈی کے اردو میڈیم اور سمجھتے کمار صاحب کا سوال تھا کہ کیا registration value میں اضافہ کیا گیا؟ اس میں بالکل اضافہ نہیں کیا گیا، سابقہ کانگریس حکومت کے دور میں جو ریٹ تھا، اب بھی وہی ہے۔ ٹول ٹیکس لیا تو جا رہا ہے جو Municipal Administration کے تحت آتا ہے، اس کے بارے میں بیٹھ کر ضرور صلاح و مشورہ کیا جائے گا، اس بارے میں ہمارے لکشمن صاحب کا سوال تھا جو شہر میں آیا جایا کرتے ہیں۔ اس پر ضرور غور کیا جائے گا۔ سنیم راجیا صاحب نے land survey records کے بارے میں پوچھا تھا، ضرور، ہمارے پاس نظام کے دور میں جو سروے ہوا تھا، آج تک وہی سروے چل رہا ہے، اس کے لئے میں خود بھی دہلی جا کر مرکزی منسٹر صاحب سے کچھ مطالبہ کیا تھا، تو اس کے لئے 139 کروڑ منظور بھی ہو چکے ہیں، اگلے مہینہ سے 8 اضلاع کا مکمل سروے شروع ہوگا۔ اس سے پہلے نظام آباد کا land survey مکمل ہو چکا ہے۔ اس کا ریکارڈ بنایا جا رہا ہے۔ کریم نگر کے لئے 12 کروڑ روپے کانگریس کے دور میں منظور بھی ہو چکے ہیں۔ حیدرآباد کے علاوہ باقی سات اضلاع کا بھی ضرور سروے کیا جائے گا، کیونکہ سروے صحیح طریقہ سے نہ ہونے کی وجہ سے بہت سے problems ہو رہے ہیں۔ حکومت بھی یہی چاہتی ہے کہ صحیح طریقہ سے سروے ہو۔ آج جو سروے ریکارڈ ہے، وہ بہت پرانا ریکارڈ ہے، جس کی وجہ سے کافی مشکلات ہو رہے ہیں۔ Survey of the land in the entire Telangana, regularization of the land for the poor people under G.O.Ms.58 یہ تھا۔ تو ہم پھر سے سروے کروانا چاہ رہے ہیں، ضرور جلد سے جلد ہم یہ شروع کریں گے۔ ہمارے سنیم راجیا صاحب کا ایک اور سوال تھا کہ کسانوں کی بہت ساری زمینات ہیں۔ ایک طرف ایک ایکڑ اور دوسرے طرف ایک ایکڑ ہے۔ سی ایم صاحب نے یہی کہا کہ ان کی زمینات جو ادھر ادھر ہیں، اگر وہ exchange کریں تو ان سے registration charges کچھ بھی نہیں لئے جائیں گے۔ ان کی زمین ایک جگہ کرنے کی حکومت بھی کوشش کر رہی ہے۔ ایک ہی جگہ اگر دو چار ایکڑ زمین ہوگی تو غریب آدمی زراعت اچھی طرح سے کر پائے گا۔ اگر ادھر ایک ایکڑ ہو اور دوسری طرف ایک ایکڑ ہو تو کام کرنے میں تکلیف ہوگی، ضرور حکومت اس کے لئے بہت سنجیدہ ہے، حکومت سے جو بھی مدد کی ضرورت ہے، وہ زمین کو آپس میں تقسیم کر لیں گے، تو ان کے لئے کوئی چارجس نہیں لئے جائیں گے۔ سنیم راجیا صاحب نے وی آر اے کے بارے میں بھی پوچھا تھا، وہ 010 کے تحت ہے۔ ہم پرسوں ہی آرڈر جاری کر چکے ہیں۔ 010 کے تحت salaries دئے جا رہے ہیں، اور تنخواہوں میں اضافہ کیا گیا ہے۔ اور بہت ساری زمینات ہیں، اگر کوئی آدمی وہاں زراعت کر رہا ہے، تو حکومت ضرور غریب ایس سیز اور ایس ٹیز کی مدد کے لئے already ایک اسکیم نکال چکی ہے۔ اگر وہ اس زمین پر زراعت کر رہے ہیں، تو ضرور ان کے لئے documents بنوائے جائیں گے، ہم محبوب نگر کلکٹر صاحب کو بھی لیٹر لکھ چکے ہیں، اور جو زمینات industries کو الاٹ کئے جا رہے ہیں، 1% زمین industries میں کام کرنے والے اسٹاف کے لئے ہو، اس پر بھی ضرور غور کیا جائے گا۔ پچھلی مرتبہ حکومت کی جانب سے وعدہ کیا گیا تھا کہ crop میں جو 1700 کروڑ کا نقصان ہوا، اس میں پہلی قسط

6.30 ప. అలాగే మా షాద్‌నగర్ ఎమ్.ఎల్.ఎ. అంజయ్యగారు కల్లు సొసైటీలను బయటకు వారికి ఇచ్చారా అని అడిగారు. అక్కడ ప్రాపర్‌గా ఉన్నవారికే ఇస్తాము. ఒకటి రెండు విషయాలు మా దృష్టికి వచ్చాయి. వాటిని నివారించడానికి ప్రయత్నం చేస్తాము. ఆ సొసైటీలను బంద్ చేయడానికి ఆర్డర్సు ఇస్తాము. సొసైటీల కోసం చెట్లు పెంచడానికి స్థలం ఇస్తారా అని అడిగారు. గతంలో 672 టిసిఎస్‌లకు 2750.41 ఎకరాలు ఈ చెట్ల పెంపకానికి ఇవ్వడం జరిగింది. దానిలోవల 165000 తాటి చెట్లు, 60498 ఈత చెట్లు పెంచడం జరిగింది, అవి ఇప్పుడు కోతకు వచ్చి కల్లు తీయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ముందు స్థలం గురించి అప్లై చేసుకుంటే ప్రభుత్వం పరిశీలించి అటువంటి వారికి భూమి కేటాయింపు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులందరూ సహకరించి మేము పెట్టిన పద్దును సపోర్టు చేసి బిల్ పాస్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు కట్‌మోషన్సు ఇవ్వడం జరిగింది. దీనిలో ప్రధానంగా రామచంద్రా రెడ్డిగారు, పాషా ఖాద్రిగారు, మిగిలిన సభ్యులు కట్‌మోషన్సు ఇచ్చారు. రామచంద్రారెడ్డిగారు మాట్లాడినప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు, భారతదేశం మీద కూడా దానియొక్క ప్రభావం పడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం వల్ల భారత దేశంలోని చాలా రాష్ట్రాలలో రెవిన్యూ తగ్గిపోయింది. ఎందుకంటే నాలుగైదుసార్లు ధరలు తగ్గేసరికి రెవిన్యూ చాలా వరకు రెవిన్యూ తగ్గిన విషయం అందరికీ తెలిసిందే. గౌరవ సభ్యులు ఇంతకు ముందు అడిగినట్టు రాష్ట్రప్రభుత్వం రెండు శాతం ట్యాక్స్ పెంచిందని అన్నారు. అయితే దీనిలో ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వమే పెంచలేదు. తొలుత కేంద్ర ప్రభుత్వం సుమారు మూడు సార్లు ఎక్సైజ్ డ్యూటీ పెంచడం జరిగింది. దీనిలో 3.12.2014వ తేదిన, 2.1.2015వ తేదిన, 17.1.2015వ తేదిన పెట్రోల్ , డీజిల్‌ను పెంచడం జరిగింది. ఏ రోజైతే కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్ విధించడం జరిగిందో వెంటనే మన ప్రభుత్వం కూడా రెండు శాతం ట్యాక్స్ విధించడం జరిగింది. దానితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా నాలుగు శాతం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేసే నిర్ణయాలకు అనుగుణంగా మాత్రమే మనం మార్చడం జరిగింది. పాషాఖాద్రిగారు మాట్లాడుతూ టెక్స్‌టైల్ మీద, బట్టల వ్యాపారుల మీద ట్యాక్సెస్ ఏమైనా పెంచుతున్నారా అని అడిగారు. అటువంటి ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు.

ఈ రోజు కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా డిపార్ట్‌మెంట్ స్ట్రెంగ్తెన్ చేయడానికి అనేకమైన మార్గాల ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నాము. ఇంతకు ముందు మనకు బోర్డర్‌లో ఉన్న చెక్‌పోస్టులు ప్రాపర్‌గా చెకింగ్స్ చేయలేక పోయేవారు. అందుమూలంగా వచ్చే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని క్రొతగా ఈ బడ్జెట్‌లో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు స్ట్రెంగ్తెన్ చేయడానికి స్కానర్స్, సిసి కెమెరాలు పెడుతుంది. జంట నగరాలలో ఉన్న జీరో వ్యాట్ పవర్‌ని కట్టడి చేయడానికి, రెవిన్యూని పెంచడానికి అనేక విధాలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కాని ట్యాక్స్ మాత్రం ఎవరికీ పెంచలేదు. మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం .

వ్యాపారులకు రెక్వెస్ట్ చేసేదేమంటే, వ్యాపారం ప్రాపర్‌గా చేసుకోండి, ట్యాక్స్ ప్రాపర్‌గా పే చేయాలని ప్రభుత్వం కోరుకుంటుంది. గౌరవ సభకు, సభ్యులందరికీ మా శాఖను మంచిగా చూసుకుంటేనే, మీ అందరికి మీ మీ జిల్లాలలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుతాయి. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. వ్యాట్ వేయడం, ట్యాక్స్ పెంచే ఉద్దేశ్యము లేదు. గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్సును విత్ డ్రా చేసుకొని, ఈ పద్దును ఆమోదించాలని సభ్యులను రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, పాషా ఖాద్రిగారు ఆర్‌టిఒ బండ్లగూడ విషయంలో అడిగారు. రూ.1.9లక్షలు శాంక్షన్ అయింది. నగం వరకు పనులు పూర్తి అయ్యాయి. రెండు మూడు నెలల్లో దానిని కంప్లీట్‌చేసి ఆర్‌టిఒ ఆఫీసును ప్రారంభిస్తాము. కొత్త రాష్ట్రం అయిన తెలంగాణాలో ఆర్‌టిఒ ఆఫీసులు కొన్ని శాంక్షన్ అయి ఉన్నాయి, కొన్ని నగం వరకు అయి ఉన్నాయి వాటిని త్వరలోనే కంప్లీట్‌చేస్తాము. రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ కొత్త బస్సులు, టాయిలెట్సు, నెంబర్ ప్లేట్సు గురించి అడిగారు. కొత్త బస్సుల కోసం తెలంగాణ రాష్ట్రంలో రూ.150కోట్లు బడ్జెట్ పెట్టారు. దానిలో 500 బస్సులు కొత్తగా తీసుకోవడం జరుగుతుంది. 400 బస్సులు పల్లె వెలుగు బస్సులు వచ్చాయి. 100 బస్సులు ప్రతి జిల్లా హెడ్‌క్వార్టరు నుండి హైదరాబాదుకు ఎసి బస్సులు కూడా వేయించడం జరుగుతుంది. బస్టాండులో టాయిలెట్సు నీట్‌గా ఉంచాలని చెప్పారు. వాటి గురించి తప్పకుండా చర్యలు తీసుకుంటాము. తెలంగాణ రాష్ట్రంలో 94 బస్ డిపోలున్నాయి. చిన్న చిన్న బస్ షెల్టర్సున్నా స్త్రీలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాము. టాయిలెట్సు కట్టి, బస్ డిపోలన్నీ కూడా శుభ్రంగా ఉంచడానికి ప్రత్యేకంగా బడ్జెట్ ఇచ్చి తప్పకుండా చేస్తాము. అదే విధంగా నెంబర్ ప్లేట్సుకు సంబంధించి 2013నాడు సుప్రీంకోర్టు అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 2013 నుండి 2015 వరకు నెంబర్ ప్లేట్సు చేయాలని చెప్పి ఆదేశం ఇచ్చారు. దానిలో ఇప్పటి వరకు 90 లక్షల వాహనాలు నెంబర్ ప్లేట్సు పూర్తి చేయడం జరిగింది.

దానిలో ఇంకా కొన్ని ఎక్కువగా చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

షాద్‌నగర్ ఎం.ఎల్.ఎ. అంజయ్యగారు మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో బస్సులు నడవడం లేదని, విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని అన్నారు. ఎందుకంటే నిజంగా తెలంగాణ రాష్ట్రంలో 1300 గ్రామాలను బస్సులు లేని గ్రామాలుగా గుర్తించడం జరిగింది. అన్ని గ్రామాలకు రోడ్సు వేయించి బస్సులు నడిపించే ప్రయత్నం చేస్తాము. విద్యార్థులకు కరెక్ట్‌గా టైమ్ ప్రకారంగా బస్సులు తప్పకుండా నడిపించే ప్రయత్నం చేస్తాము. అదే విధంగా ఆర్‌టిసి విభజన విషయంలో కూడా కట్‌మోషన్సు అడిగారు. ఆర్‌టిసి విభజన విషయంలో రెండు సార్లు నేను కేంద్రానికి చెందిన ట్రాన్స్‌పోర్టు మంత్రిగారిని కలవడం జరిగింది. వారు కూడా ఆంధ్ర చీఫ్ సెక్రటరి, తెలంగాణ చీఫ్ సెక్రటరీతో మీటింగ్ పెట్టడం జరిగింది. త్వరలోనే ఆర్‌టిసి విభజన కూడా జరుగుతుందని తెలియ చేస్తున్నాను. కట్ మోషన్సు ఇచ్చిన సభ్యులు వాటిని విత్‌డ్రా చేసుకొని, ట్రాన్స్‌పోర్టు పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

6.40 ప.ము. శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని, గ్లోబల్‌సిటీగా అభివృద్ధి చేయాలని, దృష్టిసారించిన మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. బంగారు తెలంగాణ సాధన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీంట్లో భాగంగా రాష్ట్రపోలీసు వ్యవస్థను ఆధునికీకరణ చేయుటకు ప్రత్యేకంగా హైదరాబాద్ సిటీ పోలీసు వ్యవస్థను ప్రపంచ స్థాయి ప్రణాళికలతో అప్‌గ్రేడ్ చేయుటకు సంకల్పించడం జరిగింది. ఇట్టి లక్ష్యంతో, ప్రభుత్వం అత్యంత అధునాతన సిటీ పోలీసు కమీషనరేట్ ప్రధాన కార్యాలయాన్ని, బంజార్ హిల్స్ రోడ్ నెం.12లో పోలీసు శాఖకు సంబంధించిన ఆరెకరాల స్థలంలో నిర్మాణించడానికి ప్రతిపాదించి, దీనికి రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. టెండరు ప్రక్రియ కూడా ప్రారంభమైనది. పోలీసు వ్యవస్థ ఆధునికీకరణలో భాగంగా వరంగల్‌లో పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఈ బిల్లును ఈ సమావేశాలలోనే ప్రవేశపెట్టాము. 3620 కానిస్టేబుల్ డ్రైవర్స్ నియామకాలకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే కేబినెట్‌లో దీని గురించి నిర్ణయం తీసుకుంటాము.

ట్రాఫిక్ వ్యవస్థను అధునీకరిస్తున్నాము. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్‌కి సంబంధించి, ఈ-ఛలాన్‌ని ఏకీకృతం చేస్తూ, ఆన్‌లైన్ చేయడం జరిగింది. దీని వలన అనేక లాభాలున్నాయి. ఇది నేర పరిశోధనలకు ఉపయోగపడుతుంది. హైదరాబాద్, సైబరాబాద్‌లలో ప్రభుత్వం షీటీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని త్వరలోనే ఇతర టౌన్‌లకు, నగరాలకు విస్తృతపరచడం జరుగుతుంది. మొబైల్ టీచింగ్ మెరుగుపరచడానికి, అన్ని ఉపకరణాలతో కూడిన పెట్రోల్ వాహనాలు, మోటర్ సైకిళ్లను కొని సరఫరా చేయడం జరిగింది. అన్ని లా అండ్ ఆర్డర్ మరియు క్రైం పరిస్థితుల నిఘాకి సంబంధించి సీసి టీవీలతో కూడిన పెట్రోలింగ్ కార్లను కొనుగోలు చేయడం జరుగుతుంది.నేర నివారణ కొరకు, గుర్తింపు కొరకు సిటీ మొత్తం నిఘా సీసీటీవి కెమెరాలను పెట్టడం జరిగింది. పోలీసు స్టేషన్‌లో పౌరులకు స్నేహపూర్వకంగా ఉండే విధంగా చూస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్ ఆఫీసును అధునీకరించి, పోలీసు స్టేషన్‌కి వచ్చే పౌరులకు సమన్వయం పెంపొదింపచేస్తున్నాము. మెరుగైన సేవల కొరకు ప్రతి పోలీస్ స్టేషన్‌కు నిధులు కేటాయిస్తున్నాము. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒకొక్క పోలీస్ స్టేషన్‌కు నెలకు రూ. 75,000/- టౌన్‌లలోని పోలీసు స్టేషన్‌లకు సంబంధించి ఒకొక్క పోలీస్ స్టేషన్‌కు నెలకు రూ. 50,000/- రూరల్ పోలీసు స్టేషన్‌లకు సంబంధించి, ఒకొక్క పోలీస్ స్టేషన్‌కు నెలకు రూ. 25,000/- ఇవ్వడం జరుగతుంది.

పౌరులతో స్నేహపూర్వకంగా ఉండేందుకు పోలీసు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాము. అదే విధంగా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నాము. పాషా ఖాద్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లేదు, రేపులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. కొన్ని విషయాలు మా దృష్టికి ఇంత వరకూ రాలేదు. వారు డీటెయిల్స్ ఇచ్చినట్లయితే, వారికి సమాచారం అందిస్తామని, అవి కంట్రోల్ చేస్తామని నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా నిజామాబాద్‌లో దొంగతనానికి పాల్పడ్డ షేక్ హైదర్‌ను స్థానికులు పోలీసులకు పట్టించారు.

نظام آباد میں شیخ حیدر نامی بچہ نے چوری کی تھی۔ اسی دن میں نے انسپکٹر اور سرکل انسپکٹر سے رابطہ قائم کیا تھا۔ وہ بچہ سیکل چوری کرنے کے بعد چھتا آٹھ فٹ کی دیوار پھلانگ کر بھاگنے کی کوشش کر رہا تھا۔ اس بارے میں انکوائری جاری ہے اور تحقیقات ہو رہے ہیں۔

మార్గమధ్యలో చనిపోతే అప్పుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నిర్లక్ష్యంగా వ్యవహరించారని హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. మెదక్ జిల్లాలో కూడా తూరి లక్ష్మణ్ కేసుకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించారని సబ్ ఇన్‌స్పెక్టర్‌ను, కానిస్టేబుల్‌ను, సిఐ సస్పెండ్

చేయడం జరిగింది. ఆ కేసుకు సంబంధించి ఎంక్వైరీ జరుగుతుంది. రామచంద్రారెడ్డి గారు పూజిత గురించి చెప్పారు. అది ఆత్మహత్య కాదు హత్య అని అన్నారు. ఆ అమ్మాయి కృష్ణా జిల్లా నందిగామకు చెందిన వ్యక్తి. ఆ కేసుకు సంబంధించి పంచనామా చేశారు. పోస్ట్ మార్టమ్‌లో ఆత్మహత్య అని తేలింది. ఆ అమ్మాయి కిరోసిన్ పోసుకొని అంటించుకొని చనిపోయింది. ఆ కేసుకు సంబంధించి కూడా విచారణ జరుగుతుంది. పూర్తి వివరాలు తరువాత చెప్పడం జరుగుతుంది. రామచంద్రారెడ్డి గారు హైదరాబాదులో అక్రమంగా విదేశీయులు నివాసముంటున్నారని చెప్పడం జరిగింది. సోమాలియా తదితర ప్రాంతాల నుండి 2614 మంది హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. వీరికి ఐక్యరాజ్య సమితి వారిచ్చిన గుర్తింపు కార్డులున్నాయి. వారిపైన ఇంటలిజెన్స్ నిఘా ఉంది. సైబర్ నేరాలు పెరుగుతున్న మాట కూడా వాస్తవం. వాటిపై సిఐడి వారిచే విచారణ జరిపి తగు చర్యలు తీసుకున్నారు. దీనిపైన అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం జరుగుతుంది.

6.50 ప. హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం గురించి అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ట్రాఫిక్ ఉన్న సమయంలో అధికారులందరికీ రోడ్లపైన ట్రాఫిక్ నియంత్రణ చేయడం జరుగుతున్నది. ట్రాఫిక్ నియంత్రణ కోసం కొత్తగా జంక్షన్‌ల నిర్వహణ, ఫ్లై ఓవర్ల నిర్మాణం వంటి అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ల ద్వారా నియంత్రణ మరియు పర్యవేక్షణ చేస్తూ కంట్రోల్ చేయడం జరుగుతున్నది.

ట్రాఫిక్ కంట్రోలింగ్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా వారికి మాస్కులు ఇవ్వడంతోబాటు పీరియాడికల్ మాస్టర్ హెల్త్ చెకప్‌లు కూడా చేయిస్తున్నాం. ఆరోగ్య జీవనం గురించి సరైన శిక్షణనిస్తున్నాము. హోంగార్డులకు చెల్లించే నెలసరి వేతనం రూ. 9000/- నుంచి రూ.12,000/- లకి పెంచడంతోబాటు హెల్త్ ఇన్సూరెన్స్, యూనిఫామ్స్ మరియు బస్‌పాస్‌లు కూడా ఇచ్చాం.

పోలీసు శాఖలో ఆక్టోపస్ విభాగం అనేది నక్సలైట్ల చర్యలను ఎదుర్కోవడానికి, అత్యవసర సమయాలలో టెర్రరిస్టులను ఎదుర్కోవడానికి అన్నివేళలా సిద్ధంగా ఉంటుంది. ఇబ్రహీంపట్నంలో ఆక్టోపస్‌లో పనిచేసే సిబ్బందికి శిక్షణనివ్వడానికి ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నాము. వీరి దగ్గర రకరకాల కొత్త ఆయుధాలు కూడా ఉంటాయి. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కునేందుకు శిక్షణనివ్వడం జరుగుతుంది. బొంబాయి తరహాలో టెర్రరిస్టు దాడులు జరిగితే ఆక్టోపస్ వెంటనే స్పందిస్తుంది. తీవ్రవాదులను నియంత్రించడం కోసం కౌంటర్ ఇంటలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఇది నిరంతరం తీవ్రవాద దేశాలలో జరుగుతున్న సంఘటనలను విశ్లేషిస్తూ, నిషేధిత సంస్థలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రభుత్వానికి సూచనలు మరియు సలహాలు ఇస్తుంది. ఇది చాలా సీక్రెట్‌గా పనిచేస్తుంది.

ప్రమోషన్‌ల గురించి సభ్యులు రాంచంద్రారెడ్డి గారు అడిగారు. ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ ద్వారా వివిధ స్థాయిలలో ప్రమోషన్‌లు ఇస్తుంది. దీనికి సంబంధించి వివిధ కోర్టులలో చాలా కేసులు పెండింగులో ఉన్నప్పటికీ ప్రమోషన్‌లకు అర్హత ఉన్నవారికి ప్రమోషన్‌లు ఇవ్వడం జరుగుతుంది.

మన రాష్ట్రంలో హోం గార్డు వ్యవస్థ చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నది. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విషయంలో ప్రభుత్వం దృష్టికి వస్తే వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటుంది కాబట్టి గౌరవ సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్‌లను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ డిమాండ్లను ఏకగ్రీవంగా పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డిః అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు చాలా మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సభలో ఆసీనులైన అత్యధిక వ్యక్తులు రైతులు కాబట్టి అత్యధిక ప్రాతినిధ్యం ఉన్న ఈ సభ రైతుల సభ కాబట్టి మన గురించి మనం మాట్లాడుకుంటున్నప్పుడు కాస్త ఓపికతో వింటే గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో, ఆర్థిక శాఖ మంత్రి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖకు ఏ విధమైన కేటాయింపులున్నాయి, ఏ విధమైన కార్యక్రమాలు చేయబోతున్నామనేది కూడా చెప్పాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ మంత్రిగా నాపైన ఉన్నది. వ్యవసాయ శాఖతోబాటు హార్టీకల్చర్, సెరికల్చర్, ఫిష్‌కల్చర్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ, సీడ్ కార్పోరేషన్ వంటివెన్నో ఉన్నాయి. వీటన్నింటిని క్రోడీకరించుకొని ఒక సమగ్రమైన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. ఎందుకంటే గత పాలకులు చేసిన నిర్లక్ష్యాల వల్ల వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి మా ప్రభుత్వం వ్యవసాయం పండగ అనే పరిస్థితికి తీసుకరావాలన్నదే మా సంకల్పం. చాలా మంది గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వస్తున్నారు. ఈ వలసలను నివారించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నది.

వ్యవసాయానికి చేయాల్సిన ముఖ్య కార్యక్రమాలలో మొదటిది భూసార పరీక్షలు చేయాలి, రెండవది సకాలంలో సబ్సిడీపై మంచి విత్తనాలను సరఫరా చేయాలి, సకాలంలో రుణాలు ఇప్పించడం, సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచడం, పంటలకు సరిపడిన విద్యుత్ సరఫరా చేయడం, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం, సాంకేతిక సలహాలు ఇప్పించడం, పండిన పంటలకు మినిమం సపోర్ట్ ప్రైస్ ఇప్పించడం, రైతుల ద్వారా విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులను ప్రోత్సహించడం, పండిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములను నిర్మించుకోవడం, ఉత్పత్తులు పెంచుకోవడానికి వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడం, ప్రకృతి విపత్తుల వలన జరిగిన నష్టానికి సంబంధించి ఇప్పుడున్న పాలసీని మార్చి కేంద్రానికి సిఫార్సు చేయడం, వడ్డీ లేని రుణాలను ఇప్పించడం, పావలా వడ్డీకి రుణాలు ఇప్పించడం, మైక్రో ఇరిగేషన్, పాలీ హౌస్‌ను ప్రోత్సహించడం, సెరికల్చర్‌ను ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి. ఈ జనాభాలో నూటికి డెబ్భై అయిదు మంది ఈ వృత్తిపైన ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పేదల సంక్షేమం ఎంత ముఖ్యమో వ్యవసాయదారుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకసార్లు చెప్పారు. కాబట్టి దీనిని మాటల రూపంలో కాకుండా చేతల రూపంలో చేయాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాం. గౌరవ సభ్యులు చాలా సూచనలు, సలహాలు ఇచ్చారు. భూసార పరీక్షలు నిర్వహించనందున నేల స్వభావాన్ని బట్టి రైతులు పంటలు వేసుకోక నష్టపోతున్నారు.

మన రాష్ట్రంలో సుమారుగా 46 లక్షలా 54 హెక్టార్ల భూములు ఉన్నాయి. ఇందులో 28 లక్షలా 80 వేల హెక్టార్లు రెయిన్‌ఫెడ్ ఏరియా. ఇరిగేషన్ ఏరియా 17.74 హెక్టార్లు. ఇందులో రెయిన్‌ఫెడ్ ఏరియాలో సాయిల్ టెస్టింగ్ కోసం 10 హెక్టార్లను ఒక యూనిట్‌గా తీసుకొని దానికి 2 లక్షలా 90 వేల యూనిట్లతో సాయిల్ టెస్టింగ్ చేసే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఇరిగేషన్ ఏరియాలో 17.74 లక్షల హెక్టార్లలో రెండున్నర హెక్టార్లను ఒక యూనిట్‌గా తీసుకుంటే దానికి ఏడు లక్షలా పది వేల శాంపుల్స్ అవసరముంటుంది. మొత్తం కలుపుకుంటే ఏడు లక్షలా పదివేలు ఇరిగేషన్ ఏరియాలో, రెయిన్‌ఫెడ్ ఏరియాలో రెండు లక్షలా తొంభై వేలు, మొత్తం కలుపుకుంటే పది లక్షల శాంపుల్స్ అవసరముంటాయి. ఈ పది లక్షల శ్యాంపుల్స్‌ను మూడు సంవత్సరాలు, మూడు భాగాలుగా విభజించి ప్రతి సంవత్సరం 1/3 వ భాగం చొప్పున పూర్తి చేస్తాం . దీని కోసం రూ.13 కోట్లా 82 లక్షలు రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

7.00 ప.మ. ఇప్పటికే 1,03,000 శ్యాంపిల్స్‌ను తీసుకోవడం జరిగింది. దీనిలోని 93 వేల మంది రైతులకు భూసార ఆరోగ్య కార్డులు ఇవ్వడం జరిగింది. నాగపూర్‌లో ఉన్నటువంటి నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ ల్యాండ్ సర్వే అండ్ ప్లానింగ్ సంస్థ వాళ్లు సాంకేతిక పరిశీలనకై కోరగా ప్రయోగాత్మకంగా మెదక్ జిల్లాలోని గజ్వేల్, మహబూబ్‌నగర్‌లో తిమ్మాజీపేట మరియు ఆదిలాబాద్‌లోని ఇంద్రవెల్లి మండలాను వారికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసమై మొదటగా భూసార పరీక్షలు నిర్వహించి ఏఏ భూముల్లో ఏఏ పంటలను వేయాలని సూచించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉన్నటువంటి 10లక్షల మంది రైతులకు మైక్రో మరియు మ్యాక్రో సాయిల్ హెల్త్ టెస్టులను నిర్వహించి భూసార కార్డలను రైతులకి ఇవ్వడం జరుగుతుంది. గౌరవసభ్యులు రామచంద్రారెడ్డి గారు ఈ సంవత్సరంలో రైతులకు ఎంత విత్తనాన్ని సరఫరా చేశారని అడిగిన విషయంలో 2014-2015 ఖరీఫ్‌లో 4,08,746 రైతులకు, రూ.77,63,00,000 మరియు రబీలో 51,666 మంది రైతులకు 8కోట్ల80లక్షల రూపాయల విత్తన సబ్సిడీని ఇవ్వడం జరిగింది. ఖరీఫ్, రబీ మొత్తం కలిపి 4,60,412 మంది రైతులకు 86కోట్ల 50లక్షల రూపాయల విత్తన సబ్సిడీని ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వచ్చే 2015-16 సంవత్సరానికి సంబంధించి ఈసంవత్సరం ఏరకమైన ప్లాన్ ను చేస్తున్నారని అడిగిన విషయంలో ఖరీఫ్‌లో 4,99,690 మంది రైతులకు, రబీలో 3,70,000 రైతులకు మొత్తం కలిపి 8,70,000 రైతులకు రూ.14,18,6000 సబ్సిడీ ఇచ్చే విధంగా ప్లాన్ రూపొందించుకోవడం జరిగింది. అదే విధంగా వారడిగిన సీడ్స్ విషయంలో .. ఈ సంవత్సరం సీడ్ స్ట్రెంథెనింగ్ చేసుకోవడానికి మన రాష్ట్రంలో పండించే పంటకు ఈ రాష్ట్రంలోనే విత్తనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో 'సీడ్ చైన్' అనేటువంటి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కోసం బడ్జెట్‌లో రూ.50కోట్లు కేటాయించడం జరిగింది. సీడ్స్‌ను కొనుగోలు చేసేటువంటి సంస్థలైన హాకా, సీడ్ కార్పొరేషన్, ఆయిల్ ఫెడ్ లకు సరుకునిల్వ చేసుకునేటువంటి గోదాముల నిర్మాణం కొరకు ఈ సీడ్ ప్రోగ్రామ్ నుంచి నిధులు కూడా కేటాయించడం జరిగింది. ఇవి కాకుండా 10 డిపార్ట్‌మెంట్ సీడ్ ఫామ్స్‌లోని 736 హెక్టార్లల్లో 600 హెక్టార్ల భూమి సేద్యానికి యోగ్యంగా ఉన్నది. కానీ, చాలా చోట్ల పంటలు పండించక పోవడం వల్ల వాటిలో తుమ్మచెట్లు మొలవడం జరుగుతోంది. పేరుకు మాత్రమే సీడ్ ఫామ్స్ గా చెప్పడం జరుగుతోంది కానీ అక్కడ సీడ్స్ మాత్రం పండించడం లేదు. ఈ 10 సీడ్ ఫామ్స్‌లను స్ట్రెంథెనింగ్ చేయడం కొరకు, మౌలికవసతుల కోసం

నేను, మా రాష్ట్ర స్థాయి అధికార బృందం వాటిలో పర్యటించడం జరిగింది. వీటికినరైన మౌలికవసతులు కల్పించడం కోసం కావాల్సిన నిధులను సమకూర్చి ఈ 2015-16 కరీఫ్‌లో ఏ ఒక్క గుంట భూమి కూడా పడావుగా ఉండకుండా సీడ్ ఫామ్స్‌ని బ్రీడర్స్‌తో ఫౌండేషన్ సీడ్‌ని ఉత్పత్తి చేసి విత్తనం ఉత్పత్తి చేసే రైతులకు వీటిని అందజేయలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు రైతులను ఆదుకోవడానికి లక్ష రూపాయలకు వరకు ఉన్నటువంటి రుణాలను మాఫీ చేస్తామని హామి ఇచ్చిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు రాష్ట్రకాబినెట్‌సమావేశమై మూడు రోజులలో ముఖ్యమంత్రి గారికి నివేదిక సమర్పించడం జరిగింది. ఆ నివేదిక ఆధారంగా 36,05,200 మంది రైతులకు 16,738 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు)

16,738 కోట్ల రూపాయల్లో 25శాతం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అందులో భాగంగా 31,99,000 మంది రైతులకు 16,600కోట్ల రూపాయల అప్పులను రెన్యువల్ చేయడం జరిగింది. ముప్పది ఆరు లక్షలకు మరియు ముప్పది రెండు లక్షలకు మధ్యన ఉన్నటువంటి ఈ4 లక్షల మంది రైతులు లక్ష రూపాయలు రుణం తీసుకొని వడ్డీతో కలిపి రూ.1,20, 000 అయిన వాళ్లు వడ్డీని కట్టి రెన్యువల్‌చేయించుకోవడానికి ముందుకు రాని వాళ్లు మాత్రమే మిగలడం జరిగింది. రుణ మాఫీ సమస్యలు నా దృష్టికి వచ్చిన సందర్భంలో స్వయంగా నేనే జిల్లా కలెక్టర్లతో, జేడీలతో ఫలాన మండలంలోని ఫలాన బ్యాంకు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమస్యలను పరిష్కరించాడానికి వెళ్లాలని అవసరమైన పక్షంలో నేను కూడా వస్తానని చెప్పడం జరిగింది. ఆ విధంగా కొంత మేరకు సమస్యలను పరిష్కరించడం జరిగింది. అయినప్పటికి ఎక్కడైనా అలాంటి సమస్యలు ఉండి ఉండవచ్చు. ఒకవేళ గౌరవ సభ్యులు వాటిని మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పనిసరిగా పరిష్కారం చేస్తావని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగిలిన అప్పు విషయంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా రుణమాఫీ పత్రాన్ని అందజేయడం జరుగుతోంది. ప్రభుత్వం రైతు ఖాతాలో జమ చేయగా మిగిలి ఉన్నటువంటి అప్పును రైతులను అడగవద్దని మిగిలిన దానిని వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్క రైతుకు కూడా రుణమాఫీ పత్రాన్ని అందజేస్తున్నాము. అదేవిధంగా రైతులు రేయంబవళ్లు చెమటోడ్చి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే రైతుకు చాలా కష్టం వస్తుంది. డా .స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని 13.01.2015 నాడు ఏ పంటకు ఎంత ధర ఉండాలనే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఉత్తర్వుల ద్వారా తెలియజేయడం జరిగింది. ప్యాడి కామన్ క్వింటాకు రూ.3,079, ప్యాడి గ్రేడ్-ఏ క్వింటాకు రూ.3,947, గ్రౌండ్ నట్ క్వింటాకు రూ.3,006, సోయాబీన్ క్వింటాకు రూ.4,591 మరియు కాటన్ క్వింటాకు రూ.7,761 ఈ సిఫార్సులను రాష్ట్రప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపించడం జరిగింది. సభలో ఉన్నటువంటి గౌరవ పెద్దలు రామ చంద్రా రెడ్డి మరియు లక్ష్మణ్ గారిని వారి యొక్క గుడ్ ఆఫీసెస్‌ను ఉపయోగించి కేంద్రంతో మాట్లాడి .. పెట్టబడులు పెరుగుతున్న సందర్భంలో ఈ ప్రకారంగా ధరలను చెల్లించినట్లయితేనే రైతులు నిలదొక్కుకోగల్గుతారు. కావున, సిఫార్సులను తీసుకొని మీరు ఢిల్లీకి వెళ్లి అక్కడున్నటువంటి పెద్దలతో మాట్లాడి ఈ ధరలను స్థిరకరించే విధంగా సహకరించాలని పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

7.10 మ. అధ్యక్షా, గౌరవ సభులు, చిన్నారెడ్డి గారు అడిగినట్లు ఈ సంవత్సరం కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తమే. వర్షాన్ని ప్రకృతిని మనం శాసించలేము. అయినప్పటికి గత సంవత్సరం ఖరీఫ్‌లో పంట పండని రైతుకి గత సంవత్సరం నిర్ణయించిన MSP రావడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి నేను, హరీష్ రావు గారు, ఈటెల రాజేందర్ మరియు ఇతర మంత్రులు ఒకరికొకరు మాట్లాడుకుని 1594 ప్యాడి సెంటర్స్ ప్రారంభించాము. మెయిన్ సెంటర్స్ 174, వాటి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసినటువంటి ధాన్యం 11,06,370 టన్నులు. మొక్కజొన్న 3,23,000 టన్నులు. రైతులకు సాంకేతిక పరమైన వ్యవసాయాన్ని అందించడానికి మైక్రో ఇరిగేషన్‌లో ఈ సంవత్సరం రూ.55,630 హెక్టార్లు టార్గెట్‌గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా దేశంలో ఎక్కడలేని విధంగా రూ.434 కోట్ల బడ్జెట్ ఇచ్చాము. ఇది వరకు మైక్రో ఇరిగేషన్ క్రింద ఒక హెక్టారుకు మాత్రమే సబ్సిడి ఉండేది. ఇప్పుడు మేము గౌరవ ముఖ్యమంత్రి గారి సలహా మేరకు ఒక హెక్టారుకు బదులు 5 హెక్టార్లు చేశాము. ఇదివరకు 10 సంవత్సరాల తరువాత మరల పైపు కావాలంటే ఇచ్చేవారు కాని 10 సంవత్సరాలంటే పైపు చెడిపోతుంది కాబట్టి దానిని 5 సంవత్సరాలకు కుదించాము. దానిదోబాటు ఎస్.సి., ఎస్.టి లకు నూటికి నూరు శాతం సబ్సిడి ఇచ్చాము. బి.సి లకు 90%, చిన్నకారు మరియు సన్నకారు రైతులకు 90%, మిగిలిన రైతులకు 80% సబ్సిడి ఇచ్చాము. దేశంలో ఇంత సబ్సిడి ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

రాష్ట్రమని మనవి చేస్తున్నాను. ఇప్పటికే దరఖాస్తులు వచ్చాయి, కొన్ని దరఖాస్తులను కలెక్టరు గారు ఆమోదించారు. పాలి హౌస్ స్కీమ్ క్రింద గతంలో 129 ఎకరాలు ఇచ్చారు. దాని గురించి సబ్సిడి రూ.24,42,00,000 ఇచ్చారు. కాని, 2014–2015 సంవత్సరానికి గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో వారి సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో 1000 ఎకరాలు ఇచ్చాము. సబ్సిడి రూ.250 కోట్లు ఇచ్చాము. 50% ఉన్న సబ్సిడిని 75% చేశాము. ఇది వరకు ఒక ఎకరం ఇచ్చే దగ్గర ఇప్పుడు 3 ఎకరాలు ఇస్తున్నాము. దాని గురించి దరఖాస్తులు వచ్చాయి. వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ ఈ విధంగా వివిధ రకాల ప్రోత్సాహకాలు ఇచ్చి రైతు ఆత్మహత్యలు జరిగిన తరువాత పరామర్శించడం కాకుండా, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేసుకుంటున్నాను. గౌరవ చిన్నారెడ్డి గారు వారి ఉపన్యాసంలో మాట్లాడినట్లుగా కొంత ఇబ్బంది వచ్చినా, జిల్లాల వారీగా చూసుకుంటే ఖరీఫ్ 2014 సీజన్ లో వివిధ పంటల యావరేజ్ చూస్తే 98 శాతం సేద్యమయింది. రబి పంటలో 13 లక్షల హెక్టార్లకు 10 లక్షల హెక్టార్లు అంటే 77 శాతం రబి పంటలో కూడా సేద్యం అయింది. ఇన్‌పుట్ సబ్సిడి మేము కూడా ఇచ్చామని గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పారు. కాని, మొత్తం సమాచారం ఇక్కడ వుంది. ఏ విధంగా ఇచ్చారంటే సమైక్య రాష్ట్రంలో నీలం తుఫానుకు, వరదలకు, అతి వృష్టికి ఇచ్చారు. కాని, తెలంగాణలో వడగళ్లవాన కురిసి నష్టపోయిన ప్రాంతాలకు మాత్రము ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వారు ఇవ్వకపోతే గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించి రూ.480 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడి క్రింద 13 లక్షల మంది రైతులకు అందజేయడం జరిగింది. వ్యవసాయ యాంత్రికీకరణ కోసం ఈ సంవత్సరం రూ.207 కోట్లు కేటాయించాము. వడ్డీ లేని ఋణాలకు రూ.200 కోట్లు, పావలా వడ్డీకి రూ.24 కోట్లు బడ్జెట్‌లో ఉంది. గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో వారి ప్లాన్డ్ బడ్జెట్ లో రూ.52,374 కోట్లైతే, వ్యవసాయ అనుబంధ రంగాలను కలుపుకుని రూ.9,156 కోట్లు అంటే 18 శాతం వ్యవసాయానికి కేటాయించిన సంగతి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంత పెద్ద మొత్తం ఎప్పుడు కేటాయించలేదు. ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖ మంత్రి గారికి వ్యవసాయ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను, రాజేందర్ గారు చేపల కోసం జార్ఖండ్ వెళ్లాము. 40 లక్షల మంది మత్స్యకారులు చేపల వృత్తి మీద బ్రతుకుతున్నారు. నేను ఒకసారి బోయినపల్లి మార్కెట్‌కు పోయినప్పుడు 200 మంది హమాలీలు నా చుట్టు వచ్చినప్పుడు నేను వాళ్లను మీ ఊరు ఏది అని అడిగినప్పుడు, కరీంనగర్, నిజామబాద్, అదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ అని చెప్పారు. మరి మీరంతా ఇక్కడికి ఎందుకు వచ్చారు అని అడిగితే తాము ఊళ్లో చేపలు పట్టేవాళ్లమని, చేపల విత్తనాలు వేయడం లేదు, చేపలు కూడా లేవు. పొట్ట చేత పట్టుకుని బ్రతకడానికి హైదరాబాద్‌కి వచ్చామని చెప్పారు. అది విన్న తరువాత 40 లక్షల మంది మత్స్యకారులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, వ్యవసాయ రంగంలో ఇది కూడా ఒక భాగం కాబట్టి, ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించి నేను, ఈటెల రాజేందర్ గారు, ఏనుగు రవీందర్ గారు కలసి కలకత్తా వెళ్లినప్పుడు కొంత సమాచారం దొరికింది. జార్ఖండ్ రాష్ట్రంలోని చత్తీస్‌ఘడ్ జిల్లాలో చేపల పెంపకం బ్రహ్మాండంగా వుందిని అక్కడికి వెళ్లి రెండు రోజులు తిరిగి చూశాము. అక్కడ చండ్యాల రిజర్వాయర్‌లో 500 కేజ్ కల్చర్ ఉంది. కేజ్ కల్చర్ అంటే చేపలను ఓపెన్‌గా పెంచడం. ఒక లక్ష చేపలను మనం చెరువులో వేస్తే ఆఖరులో చేపలను పట్టే సమయంలో 20–25 శాతం చేపలను పట్టగలుగుతాము. కేజ్ కల్చర్ ద్వారా జరిగే ప్రయోజనం ఏమిటంటే, ఏ విధంగా మనం కోళ్లను పౌల్ట్రీలో వేస్తామో అదే విధంగా చేపలను చెరువులో వేస్తాము చుట్టూ బాక్స్ కట్టేస్తాము, నాలుగు వైపులా వల వుంటుంది, దాని పైన బేరల్ కడతాము, ఆ బేరల్ నీటి మట్టం పెరిగే కొద్ది తేలుతుంది. నీటి మట్టం తగ్గిన కొద్ది లోపలికి వెళ్తుంది. కాని, ఆ బేరల్ మునగదు. అందులో 4 X 6 మీటర్లు మరియు లోతు 4 మీటర్లు అంటే 96 క్యూబ్ మీటర్ల క్వాంటిటీలో 6 వేల చేపలు వేయవచ్చు. 6 వేల చేపలు 9 మాసాల్లో ఒక చేప బరువు ఒక కిలో అవుతుంది. ఒక చేపకు విత్తనానికి, ఫీడింగ్‌కి కలిపి రూ.30 ఖర్చు అవుతుంది. 6 వేల చేపలు 9 మాసాల్లో 6 టన్నుల చేపలు అవుతాయి. అంటే ఒక చేపకు రూ.30 ఖర్చు చేస్తే ఆ చేపను రూ.100కి అమ్మితే, రూ.70 మిగులుతాయి. ఈ విధంగా 12 వందల మంది సొసైటీలు చండ్యాల రిజర్వాయర్‌లో 5 వందల కేజ్ కల్చర్ వేశారు. దానిని మేము చూసి వచ్చిన తరువాత, మేము చూసి సంతృప్తి పడి లాభం లేదని, మత్స్య కార్మికులను పంపితే బాగుంటుందని ప్రభుత్వ ఖర్చుతో 100 మంది మత్స్య కార్మికులను పంపించాము. వారు పరిశీలించి వచ్చిన తరువాత చాలా బ్రహ్మాండంగా వుంది, మా రిజర్వాయర్లలో కూడా వేయించండని మమ్మల్ని అడిగారు. రాష్ట్రంలో 78 రిజర్వాయర్లు, 46 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయి. మొత్తం నీరు ఆగే విస్తీర్ణం 6 లక్షల హెక్టార్లు ఉంది. ఈ 6 లక్షల హెక్టార్లలో ప్రభుత్వం చేపలు వేయాలంటే రూ.200 కోట్ల చేపలు కావాలి. గ్రామాల్లో మద్యవర్తులు చేపలు సరఫరా చేస్తూ, వారు విత్తనము ఇస్తున్నాము

కాబట్టి, మాకే ఆ చేపలను అమ్మాలని చెప్పి తక్కువ ధరకు తీసుకుంటున్నారు. శ్రమ దోపిడి చేస్తున్నారు.

7.20 ప.మ. అధ్యక్షా, కేజ్ కల్చర్ విషయంలో 78 రిజర్వాయర్స్ ఉంటే, ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా ఆరు రిజర్వాయర్లలో ఈ కేజ్ కల్చర్‌ను చేపడుతున్నాము. మహబూబ్‌నగర్ జిల్లా కోయిలసాగర్, కరీంనగర్ జిల్లా లోయర్ మానేరు డ్యాం, అదిలాబాద్ జిల్లా కడెం, శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్, మెదక్ జిల్లా పోచారం, నిజామాబాద్ జిల్లా నిజాం సాగర్ ప్రాజెక్టులలో ఈ కేజ్ కల్చర్‌ను చేపట్టబోతున్నాము. కేజ్ కల్చర్ నిమిత్తం టెండరు పిలిచాము. రూపాయలు కోటి అరవైఐదు లక్షలు డిపార్ట్‌మెంట్‌కోసం ఇచ్చాము. ఆన్ లైన్ టెండర్‌లో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు. దీనికి కావల్సినటువంటి వస్తువులన్నీ ఆయా డ్యాంలకు చేరుకున్నాయి. స్ట్రక్చర్స్ కూడా కడుతున్నారు. మత్స్యకారుల నుంచి రూపాయి కూడా తీసుకోకుండా, నూటికి నూరు శాతం సబ్సిడీపై ఆ స్ట్రక్చర్స్‌ను మత్స్యకారులకు ఇస్తున్నాము. ఇందులో విత్తనం వేసిన తరువాత సబ్సిడీపై ఫీడింగ్ కూడా ఇచ్చి ఆ చేపలు పట్టుకునేటటువంటి అవకాశం కలిగిస్తాము. వీటితోపాటు చేపల విత్తనాలు పెంచే పాండ్స్ మన రాష్ట్రంలో 25 పాండ్స్ ఉన్నాయి. కాని ఎక్కడా కూడా విత్తనం పెంచట్లేదు, ఏర్పాటు చేయట్లేదు. 7-8 సీడ్ ఫామ్స్‌కు నేను వెళ్లి చూశాను, ఈ మధ్య కాలంలో ఎక్కడా కూడా సీడ్ ప్రొడక్షన్ లేదు. వీటికోసం రూ.11కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టాము. ఈ నిధుల వల్ల సీడ్ ఫామ్స్‌ను స్ట్రెంతెన్ చేయడం, కొత్త సీడ్, ఫిష్ ఫాండ్ ఫామ్స్‌ను కట్టుకున్న తరువాత ఈ 200 కోట్ల చేప విత్తనాన్ని అందులో పెంచుకోవాలి. ఎస్టిమేషన్స్ సబ్మిట్ చేయాలని మా జిల్లాధికారికి చెప్పాము, వారు ఎస్టిమేషన్ ఇచ్చిన తరువాత ఈ పాంట్స్‌ను స్ట్రెంతెన్ చేసుకొని, 200కోట్ల చేప విత్తనాన్ని ఇందులో పెంచేందుకు ప్రయత్నం చేస్తాము. మేజర్ డ్యామ్‌కైతే విత్తనం వంద శాతం సబ్సిడీతో, ట్యాంకులకైతే ఊరిలోని చెరువులకైతే సొసైటీలుంటాయి కనుక యాభైశాతం సబ్సిడీకి మత్స్యకారులకు ఇస్తాము. రాష్ట్రంలో 3,705 సొసైటీలో మూడు లక్షల మంది సభ్యులు ఉన్నారు. రాబోయే కాలంలో ఈ చేప విత్తనాన్ని పెంచి వ్యవసాయ రంగానికి అనుబంధ రంగంలా చేయడానికి ప్రయత్నిస్తున్నాము, ఎందుకంటే 40లక్షల మంది దీనిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. పట్టె విత్తనం చేప అమ్ముకోవాలంటే ఎల్.ఎమ్.డి.పి. ద్వారా అమ్ముకోడానికి ఆ వర్గాన్ని ప్రోత్సహిస్తున్నాము.

డ్వాక్రా మహిళలకు పాడి-పంట కార్యక్రమం చేపడుతున్నాము. వీరి కోసం నాబార్డు ద్వారా, సీడింగ్ ద్వారా సబ్సిడీ లేని రుణం ఇస్తున్నాము. 40వేల చెక్కుతో తనకిష్టమొచ్చిన ఏ రంగంలో అయినా ఆ డబ్బును వాడుకోవచ్చు, కండీషన్ ఏమి లేదు. ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ప్రారంభించాము. ఇప్పటికే 10వేల మంది ఆడబిడ్డలకు గేదెల పంపిణీ చేపట్టాము. ముఖ్య మంత్రి గారి చొరవ వలన లీటరు పాలకు రూ.4 ఇన్సెన్‌టివ్ ఇస్తున్నారు. కనుక వారు గేదెలు పెంచుకొని విజయ డైరీకి పాలు పోస్తే లీటరుపై నాలుగు రుపాయలు ఇన్సెన్‌టివ్ ఇస్తారు. ఇన్సెన్‌టివ్ కొనసాగుతూనే ఉంటుంది.

గొర్రెలు, బర్రెల కోసం ఎన్.సి.డి.సి వారు మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు మిగిలిన జిల్లాలలో గొర్రెలను కొనుగోలు చేసేందుకు ఒప్పుకున్నారు. ఎన్.సి.డి.సి వారు 60శాతం లోన్, 20శాతం సబ్సిడీ, 20శాతం మార్జిన్ ఇస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు రూ.10కోట్ల 43లక్షల ఎన్.సి.డి.సి లోన్, రూ.3కోట్ల, 50లక్షలు సబ్సిడీ వచ్చింది. ఈ విధంగా మిగిలిన జిల్లాలలో ఎన్.సి.డి.సి ఏర్పాటు చేశాము. వారు ఆమోదించిన వెంటనే రూ.50కోట్లు మిగిలిన జిల్లాలకు గొర్రెల పెంపకం కొరకు ప్రోత్సహిస్తామని తెలియచేస్తున్నాను. కోళ్ల కోసం దానా, కరెంటు సబ్సిడీపై ఇస్తాము.

మా ప్రభుత్వం యొక్క ఉద్ధేశం, సంకల్పం రైతు తన బాధల నుంచి విముక్తి పొందాలని, రైతు ఆత్మహత్యలు, చనిపోయిన రైతులను మనం పరామర్శిస్తున్నాము, కానీ పోయిన వారిని తిరిగి తీసుకురాలేము. ఆత్మహత్యల నివారణ కోసం ప్రభుత్వం ఇన్ని విధాలైన చర్యలు తీసుకుంటోంది. గౌరవ సభ్యులు మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు వారికి ధన్యవాదాలు. గౌరవ సభ్యులు ఎవరైతే కట్ మోషన్స్ ఇచ్చారో, వారు అన్ని విషయాలను అర్థం చేసుకొని, కట్ మోషన్స్‌ను విత్ డ్రా చేసుకోవాలని, ఈ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, నా డిపార్ట్‌మెంట్ మీద గౌరవ సభ్యులు కనికరించారు. కానీ, కొన్ని కట్‌మోషన్స్ ఇచ్చారు, దయచేసి వాటిని విత్ డ్రా చేసుకొని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన అనేక విషయాలపై ఇప్పటికే చర్చ జరిగింది క్లారిటీ వచ్చింది. ఎన్నడూ లేని పద్ధతులలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుపెడితే సంవత్సరానికి 26వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేటటువంటి ఆస్కారం ఉంది కాబట్టి, నెలకు 4కిలోల బియ్యం ఇవ్వాలని ఉంటే వాటిని ప్రస్తుతం ఆరు కిలోల చొప్పున ఇస్తున్నాము. గతంలో 20 క్యాప్ ఉంటే క్యాప్ ఎత్తివేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వా

నిది. దేశ చరిత్రలో ఎక్కడా లేని పద్ధతిలో సన్నబియ్యం పథకాన్ని కూడా ఏర్పాటు చేశాము. గతంలో 2.4కోట్ల మంది ప్రజలకు ఇచ్చేటటువంటి బియ్యం, ప్రస్తుతం 2.83కోట్ల మంది ప్రజలకు ఇస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజానీకానికి కడుపునిండా అన్నం పెట్టాలనే సంకల్పాన్ని గొప్పగా అమలు చేస్తున్నటువంటి సందర్భం ఇది. సన్నబియ్యం పథకం, కొత్త కార్డ్స్ ఇచ్చే విషయం, బియ్యం పంపకం విషయంలో కొన్ని రెవల్యూషనరీ మార్పులు ఉన్నాయి, కనుక దయచేసి గౌరవసభ్యులు అందరూ ఈ పద్దును యునానిమస్‌గా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, సివిల్‌సప్లైస్ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రం రైస్ ప్రొడ్యూసింగ్ స్టేట్ మనం ఒక సీరియస్ క్రైసిస్ పొజిషన్‌లోకి పోబోతున్నాం. గతంలో 75శాతం లెవీ ఉండేది, ప్రొక్యూర్‌మెంట్ ఉండేది. అది ఇప్పుడు 25శాతానికి తగ్గించారు. మీకు ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యూ.పి.ఏ. ప్రభుత్వం ఉన్నప్పుడు 25శాతానికి తగ్గిస్తే మేము ఆనాటి ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లి We got the order reversed. ఈ రోజు ఆల్‌రెడీ తెలంగాణలో వివిధ జిల్లాల్లో రైస్ మిల్స్ రైస్ ప్రొక్యూర్‌మెంట్ లేకుండా, మూసివేసే పరిస్థితులు వస్తున్నాయి. ఒకటవ అంశం రైస్ మిల్స్ మూసివేయడం, రెండవ అంశం అక్కడ పనిచేసే లక్షలాది మంది ఉపాధి కోల్పోవడం, మూడవ అంశం Gradually ఈ క్రైసిస్ రైతుల దగ్గరకు పోతుంది.

7.30 ప.ము. మీ బడ్జెట్‌లో లేదు. రైస్ ప్రొక్యూర్‌మెంట్‌కు ఈ బడ్జెట్‌లో రూ.5 వేల కోట్ల నుండి రూ.10 వేల కోట్లు అవసరం ఉంటుంది. Do you want to do the rice procurement in the same system which was done earlier? గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు వేతనాలు పెంచారు, సంతోషం అభినందిస్తున్నాము. మీరు పెంచిన వేతనాలు వాళ్ల జనరల్ ఫండ్ నుండి వాడుకోవాలా, సెపరేట్ ఫండ్ నుండి ప్రభుత్వం ఇస్తున్నదా? ఎందుకంటే వాళ్ల జనరల్ ఫండ్ గురించి వాడుకోవాలంటే It is not such a big thing. మీరు ప్రకటించిన వేతనాలు దయచేసి ఈ ప్రభుత్వం నుంచి ఇవ్వాలని మేము కోరుకుంటున్నాము.

అదే విధంగా 500 జనాభా కంటే ఎక్కువ ఉన్న తండాలను గ్రామ పంచాయితీలుగా చేయడం. దానికి సంబంధించి ఒక సూచన చేస్తున్నాను. గతంలో పెద్దలు జానారెడ్డిగారు పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు, ఈ విషయంలో చాలా ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. అది ఎందుకు పూర్తి చేయలేదంటే, ఈ తండాలకు గ్రామ పంచాయితీలుగా కన్‌వర్ట్ చేసినప్పుడు, వారికి సెల్ఫ్ సఫీషియెన్సీ ఇవ్వడానికి వారికి ఆర్థికంగా పండ్సు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. అందువల్ల పూర్తి చేయలేకపోయాము. ఏ తండాలను గ్రామ పంచాయితీలుగా చేయబోతున్నారో వాటికి గ్రామ పంచాయితీ బిల్డింగ్, మంచినీటికి నిధులు, వీది దీపాలకు నిధులు ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా మీరు చేపట్టే వాటర్ గ్రిడ్ ప్రోగ్రామ్ అతి పెద్ద ప్రోగ్రామ్. తప్పనిసరిగా ప్రతి ఇంటికి మంచినీరు అందించే మీ లక్ష్యాన్ని మేము అభినందిస్తున్నాము. కాని చాలామంది శాసనసభ్యులు మాట్లాడారు.అసలు మీరు ఏమి చేయబోతున్నారనేది మీకు తెలుసేమో కాని బయట వారికి ఏమి తెలియదు. Do you have detailed project report? Have you initiated the public domain? సోర్స్ ఆఫ్ వాటర్ ఏమిటి? What is the distribution network? ఏ ఊరిలో ఎన్ని ఇళ్లకు ప్లాన్ చేస్తున్నారు? అదే విధంగా గతంలో అయితే నిర్మాణం చేయడం ఈజీ, ఇప్పుడు నిర్మాణం చేయడంలో ఇబ్బందులున్నాయి. What is the planning? Maintenance of central drinking water scheme is much more difficult. కాని నిర్మాణం చేయడం కంటే కూడా మెయింటెనెన్స్ చాలా కష్టమవుతుంది. దాని గురించి ప్రణాళిక ఏమిటి? ఇన్‌టేక్‌కు సంబంధించి రూ.1200కోట్లతో ఏదైతే టెండర్సు పిలిచారో, దాని మీద బయట రకరకాల అనుమానాలున్నాయి. I do not want to make allegations without proper evidence. ఒక విషయం ఏమిటంటే, మా అనుభవంలో డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్‌లో పొలాల నుండి వేసే పైప్‌లైన్స్ that process will take more time and it is difficult also. It consumes more time also. ఎందుకంటే మీరు ఒక సమ్మర్‌లోనే పని చేయగలరు. ఈ సమ్మర్ దాటితే నెక్స్ట్ సమ్మరే.

తుమ్మల నాగేశ్వరరావుగారికి ఒక సజెషన్ చేస్తున్నాను. ఆర్‌అండ్‌బి విషయంలో ఇంత భారీ స్థాయిలో పనులు చేయడాన్ని అభినందిస్తున్నాను. నేను అనుభవంతో చెబుతున్నాను. మీరు పెద్ద పెద్ద వర్క్స్ తీసుకున్నప్పుడు జాప్యం జరుగుతుంది. వారితో నేను ఈ మధ్య మీతో ఫోన్‌లో కూడా మాట్లాడాను. కృష్ణానదిపై హై లెవెల్ బ్రిడ్జికాని, కొన్ని వర్క్స్‌లో జాప్యం ఎందుకు జరుగుతుందంటే వివిధ డిపార్ట్‌మెంట్స్ కోఆర్డినేషన్ లేక జాప్యం జరుగుతుందని అన్నారు. ఎలక్ట్రిసిటీ పోల్సు ఉన్నా, ఎన్ఎస్పి వాళ్లు, పంచాయితీ రాజ్ వాళ్లు, ఇరిగేషన్ వాళ్లు కోఆర్డినేషన్ లేక జాప్యం జరుగుతుంది. లాక్ ఆఫ్

కోఆర్డినేషన్ వల్ల ఫండ్స్, కాంట్రాక్టర్ రెడీగా ఉన్నా, వర్క్స్ డిలే అవుతున్నాయని తెలియ చేస్తున్నాను.

అగ్రికల్చర్ మినిస్టర్‌గారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. He spoke about subsidy. సబ్సిడీకి సంబంధించి యాంత్రీకరణ విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. నల్గొండ జిల్లాలో జె.డి. అగ్రికల్చర్ ఏమన్నారంటే సబ్సిడీ మీద ట్రాక్టర్లు ఇస్తున్నారా అని అడుగగా వాటి విషయమై జిల్లా మంత్రిగారు రికమండ్ చేస్తేనే ఇస్తామంటున్నారు. సబ్సిడీ మీద ట్రాక్టర్లు ఇస్తే రైతులందరికీ ఏదో ఉపయోగపడే పాలసీ పెట్టండి కాని దానికి అధికార పార్టీ, విపక్ష పార్టీ అనేది సరైంది కాదని మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుండి మీరు ఇచ్చారా అని అన్నారు.)

యస్ మేము ఇచ్చాము. ఎలక్ట్రిసిటీ మంత్రిగారు సభలో లేరు . గౌరవ పెద్దలకు నా సూచన ఏమిటంటే, సోలార్ ఎనర్జీ విషయంలో గత ప్రభుత్వంలో ఒకపాలసీ ఉంది. ఒకఇండస్ట్రీ కానీ, క్యాప్టివ్ యూజర్ వాళ్లే ఒక సోలార్ పవర్ ప్రాజెక్ట్ పెట్టదలచుకుంటే బిల్లింగ్ అండ్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్‌కు సంబంధించి ఒక పాలసీ ఉంది. ఆ పాలసీ ల్యాప్స్ అయిపోయి కొన్ని నెలలుగా దాని గురించి అటు, ఇటు సమాధానం లేక మొత్తం స్థబ్దత ఉందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా నా నియోజక వర్గంలో పులిచింతల పవర్ ప్రాజెక్టు నిర్మాణం అవుతుంది. దాని కెపాసిటీ 133 మెగావాట్లు. దాని క్రింద కొంత ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. దానికిసంబంధించి మేము గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఒక జిఓ పాస్ చేయించాము. ఆ పవర్ ప్రాజెక్టు క్రింద, ముంపు వల్ల ల్యాండ్ ఎవరైతే పోగొట్టుకుంటున్నారో వారికి అక్కడ ఉద్యోగాలు ఇవ్వాలని ఒక జీఓ పాస్ చేయించాము. అది అమలు కావడం లేదని ఆ గ్రామస్తులు అంటున్నారు. దానిని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

ఎలక్ట్రిసిటీ మినిస్టరుగారు సభలో లేరు, వారు ఈక్విటీ ఫైనాన్స్ ఆఫ్ పవర్ ప్రాజెక్టు విషయంలో, అదే విధంగా మిర్యాలగూడలో టేల్ పాండ్ క్రింద ఎవరైతే జూరాల క్రింద ఎవరైతే భూములు కోల్పోయారో వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిందిగా మా అందరి విజ్ఞప్తి. ఇప్పుడు బడ్జెట్ స్పీచ్‌లో కాని , ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో 23 వేల మెగావాట్లు పవర్ ప్రొడక్షన్ ప్లాన్ చేసుకోవాలని మనవి చేశారు. ఇప్పుడిచ్చిన బడ్జెట్‌లో మీరు డెట్ ఫైనాన్సింగ్ 70 శాతం, పిఎఫ్‌సితో, ఆర్ఇసితో టైఅప్ చేసుకున్నారు. 30 శాతం ఈక్విటీ ఫైనాన్సుకు మీ లెక్క ప్రకారమే 12000 కోట్లు అవసరం. మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. అంటే సంవత్సరానికి రూ.4వేల కోట్లు అవసరం . ఈ సంవత్సరం మీరు రూ.2000కోట్లు మాత్రమే పెట్టారు. ఫ్యూచర్‌లో ఈక్విటీ ఫైనాన్సింగ్ మీకు మేజర్ ప్రాబ్లమ్‌గా ఉంటుందని మనవి చేస్తున్నాను.

గౌరవ ఇరిగేషన్ మంత్రిగారికి ఒక సూచన. మీరు గతంలో కేసిఆర్‌గారు, మా ప్రాంతానికి వచ్చినప్పుడు నాగార్జున సాగర్ ఎడమ కాలువ మీద ఉన్న లిఫ్ట్, ఇరిగేషన్ స్కీమ్స్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ప్రభుత్వమే చేపట్టాలని, అప్పుడున్న ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వారికి మనవి చేశారు. ఎందుకంటే నాగార్జున సాగర్ రైట్ కెనాల్ మీద ప్రభుత్వమే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్వహిస్తుంది. లెఫ్ట్ కెనాల్ మీద రైతులు నిర్వహించాలని గతం నుంచి వస్తున్న పద్ధతి. అప్పుడు ఆ ప్రాంతానికి మీ పార్టీలో పెద్దలందరూ వచ్చారు. ఇప్పుడు మీరు టేకప్ చేయాలి. ల్యాండ్ అక్విజిషన్ గురించి హరీష్‌రావుగారు మాట్లాడారు. యుపిఎ ప్రభుత్వం ఏదైతే గతంలో చట్టం చేసిందో మీ ప్రభుత్వం ఆ ల్యాండ్ అక్విజిషన్ చట్టం యాక్సెప్ట్ చేస్తుంది. ఈ రోజు ఎన్‌డిఎ ప్రభుత్వం చేస్తున్న అమెండ్స్‌మెంట్సుకు వ్యతిరేకమా, అనుకులమా అనేది క్లారిఫై చేయాలి. అదే విధంగా నాగార్జున సాగర్ నీటి విషయంలో హరీష్‌రావుగారిని రెక్వెస్ట్ చేస్తున్నాను. టేల్‌ఎండ్ ఫార్మర్స్ ఆందోళనలో ఉన్నారు. నీళ్లు సరిపోవడం లేదు, పంట నష్టం జరిగే ప్రమాదం ఉంది. మేము చెప్పిన సబ్జక్టులో దయచేసి స్పందించాలని కోరుతున్నాను.

7.40 ప.మ. ఏప్రిల్ 15వ తేది కల్లా మీరు, చివరి భూముల వరకూ నీటిని ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. నీళ్లు తక్కువ ఉన్నప్పుడు, పైభాగపు రైతులు, క్రింద భాగపు రైతులు కొట్లాడుకుంటున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారినే కో ఆర్డినేషన్ చేయమని చెబుతున్నాను. రెవెన్యూ, ఇరిగేషన్, అగ్రికల్చర్‌కి సంబంధించిన ఆఫీసర్స్‌తో టీమ్ ఏర్పాటు చేసి, ఎక్కడ నీళ్లు అవసరమైతే అక్కడ నీళ్లు ఇవ్వమని కోరుతున్నాను. ఆ విధంగా చేయకపోతే రైతులు కోఆర్డినేట్ చేసుకునే అవకాశం ఉండదు. గతంలో ఒక ప్రాక్టీస్ అమలు చేసే వాళ్లము. దాని గురించి ఆలోచన చెయ్యమని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం మంచి కార్యక్రమమని తెలుపుతున్నాను. ఆ సందర్భంలో చెరువుల పరిరక్షణ సమితి పేరుతో కమిటీ వేయాలనే ఆలోచన ఉందని మంత్రి గారు చెప్పడం జరిగింది.

వాస్తవంగా, పదిహేను సంవత్సరాల క్రితం, if not 15 at least 12 years back, వాల్టా చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆ చట్టం ప్రకారం నీటి సంఘాలనేవి కచ్చితంగా ఉండాలి. అది కూడా ఎన్నికల ప్రక్రియ ద్వారానే, ఈ కమిటీల నియామకం జరగవలసిన అవసరం ఉంది. ఈ కమిటీల నియామకాల సందర్భంలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఏ విధంగా ఉందో స్పష్టంగా చెప్పారు. Unless and until we go with election process, ఈ పద్ధతి అమలులోకి వచ్చే అవకాశం లేదు. సమ్మర్ సీజన్ ప్రారంభమైనది. హైదరాబాదులో త్రాగునీటి సమస్య ఒక బెడదగా మారింది. ఇది పరీక్షల సీజన్. చాలా ప్రాంతాలలో రెండు, మూడు రోజులకు ఒకసారి త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాబట్టి కృష్ణా వాటర్ థర్డ్ ఫేజ్, గోదావరి వాటర్‌కు సంబంధించి టైంఫ్రేం పెడితే బాగుంటుందని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ల్యాండ్ అక్విజిషన్ పాలసీకి సంబంధించి క్లారిఫై చెయ్యవలసిన అవసరం ఉంది. పాత పద్ధతిని అనుసరించే మనం అవార్డ్ చేస్తున్నామా, కొత్త పాలసీని పరిగణనలోకి తీసుకుంటారా? బాధితులకు మేలు జరగాలంటే, న్యాయం జరగాలంటే, అవార్డ్‌కి సంబంధించి కొత్తపాలసీ ప్రకారం అయితేనే మూడు, నాలుగు రెట్లు అదనంగా వచ్చే అవకాశం ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌ను టేకప్ చేస్తున్నప్పుడు మీరు ఏ రకమైన పాలసీని అడాప్ట్ చేస్తున్నారు? విద్యుచ్ఛక్తికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. పవర్ సబ్సిడీకి సంబంధించి బడ్జెట్‌లో ఇయర్‌మార్క్ చేసిన అమౌంట్ ఏమాత్రం సరిపోదని మనవి చేస్తున్నాను. రూ. 4 కోట్లని ఇందులో పొందుపరిచారు. ఏ రకంగా డబ్బుని సమకూరుస్తున్నారని అడిగినప్పుడు, ఈఆర్‌సి రికమండేషన్స్ ప్రకారం విద్యుత్ ఛార్జీలను కొద్దోగొప్పో పెంచే అవకాశం ఉందని ముఖ్య మంత్రి గారు చెప్పారు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? ఈ సమ్మర్ సీజన్‌లో పవర్‌కట్ తగ్గింది. నేను కాదనడం లేదు. ఇలాగే కొనసాగాలని నేను కోరుకుంటున్నాను. ఎన్‌డిపి గవర్నమెంట్ తెలంగాణకు ప్రత్యేకంగా 374 మెవా అలకేట్ చేసిన విషయం వాస్తవమా? తెలంగాణలో పవర్‌కట్స్ లేకుండా చూడాలని కోరుతున్నాను. రెవెన్యూ మినిస్టర్ గారు చాలా విషయాలు చెప్పారు. స్టూడెంట్స్ అందరూ స్కాలర్‌షిప్స్ కోసం అప్లై చేస్తున్నారు, వారికి క్యాస్ట్ సర్టిఫికేట్స్ ప్రాబ్లమ్ ఏర్పడింది. తెలంగాణ గవర్నమెంట్ పేరుతో కుల ధృవీకరణ పత్రాలు ప్రింట్ చేయలేదనే నెపంతో, అప్లై చేసిన వాళ్లకు ఎవరికీ క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఈసేవలో చలాన్ కడితే అప్లికేషన్స్ తీసుకోవడం లేదు. అప్లికేషన్స్ మళ్లీ తహశిల్దారుకు పెట్టమని చెబుతున్నారు. లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తుకు సంబంధించిన విషయం. ఈ క్యాస్ట్ సర్టిఫికేట్స్‌ను సకాలంలో సబ్మిట్ చేయకపోతే కాలేజీలలో అడ్మిషన్ ఇవ్వరు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రాబ్లం ఉత్పన్నమయ్యే పరిస్థితి వస్తుంది. మాకు రావలసిన సర్వీస్ ఛార్జెస్ ప్రభుత్వం పే చెయ్యడం లేదు కాబట్టి we are not accepting any applications from the applicants అని ఈసేవ వారు చెబుతున్నారు. డైరెక్ట్‌గా తహశిల్దారు ఆఫీసుకు పంపిస్తున్నారు. దానిని ఏ విధంగా సరిదిద్దుతారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

آپ نے ایک اچھی بات ذکر کی، کیونکہ تلنگانہ کے ریونیو ریکارڈس ابھی صحیح نہیں ہیں، بہت ساری مشکلات الجھائی پڑ رہی ہیں بول کر آپ نے خود بتایا۔ ہمارا بھی مطالبہ ہے کہ تلنگانہ کے پورے زمین کے ریکارڈس کا re-survey کر کے اس کو digitilize کیا جائے، اس کی ہم امید کرتے ہیں۔ اگر آپ ایسا کچھ کرنے والے ہیں تو اس کا خلاصہ کیا جانا چاہئے۔ اس کے علاوہ آپ نے G.O.No.59 کے بارے میں بتایا۔ آپ بار بار کہہ رہے ہیں کہ سٹی ایم ایل ایز کی میٹنگ ہونے کے بعد اس سلسلہ میں کچھ طے کریں گے اور کچھ فیصلہ لیں گے۔ ہم یہی چاہتے ہیں کہ 125 گز پر جتنے بھی لوگوں نے مکان بنایا، چاہے وہ 60,70,80 سال پہلے ہی کیوں نہ ہو، لوگوں نے ان زمینوں کو خریدا تھا، رجسٹریشن کیا تھا، اس کا permission/یا تھا، betterment charges بھی payment کیا ہوا ہے، اب 60,70 سال کے بعد آج دوبارہ ان کو regularization کرنے کے بارے میں آپ نے طے کیا، اور جو registration value ہے، اس کا 10% وصول کرنے کے بارے میں آپ نے کہا، ہمارے یہی مشورہ ہے کہ آپ جس سال بھی رجسٹریشن کریں، جس سال میں وہ زمین خریدی گئی، اگر اس کا کوئی ریٹ finalize کیا جائے تو اس سے لوگوں کو سہولت ہوگی، کیونکہ ان لوگوں کی کوئی غلطی نہیں ہے، آپ کے ریکارڈس میں آپ نے خود بتایا کہ کئی جگہوں پر ریکارڈس ٹھیک نہیں ہیں، ان کو سدھارنے کی ضرورت ہے۔ اس لئے اس پر نظر رکھتے ہوئے اس وقت تک G.O.No.59 کے بارے میں abeyance رکھنا اچھا ہے بول کر میں آپ کو مشورہ دے رہا ہوں۔ آپ اس کا خلاصہ کریں، میں یہ ٹھیک سمجھتا ہوں۔ اسی طرح میں بار بار کہہ رہا ہوں کہ مندروں میں جو پجاری ہیں، ان کا بھی مطالبہ ہے کہ treasury کے ذریعہ ان کی تنخواہیں 010 کے تحت دی جائیں، اس سلسلہ میں حکومت کا رویہ کیا ہے؟ تلنگانہ کو حاصل کرنے کے لئے مندر کے پجاریوں نے بہت محنت کی، آج بھی کا مطالبہ ہے کہ ان کی تنخواہیں treasury کے ذریعہ دی جائیں، حکومت کی پالیسی بھی واضح کی جائے، کیونکہ۔۔۔

లాస్ట్ టైం నేను అడిగినప్పుడు, ఫైనాన్స్ మినిస్టర్ గారు, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఏదైనా నిర్ణయం తీసుకున్నారా లేదా చెప్పండి. లేకపోతే మీకు ఉన్న ఇబ్బందులేమిటో చెప్పండి. తెలంగాణలో ఉన్నటువంటి ఆలయాల ద్వారా పెద్దఎత్తున రెవెన్యూ వచ్చే అవకాశం లేదు కాబట్టి ప్రత్యామ్నాయ చర్యలు ఏమి తీసుకుంటున్నారో చెప్పవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలియజేస్తున్నాను.

7.50 ము. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు కూడా తప్పనిసరిగా యాక్సెప్ట్ చేస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన దగ్గర పెద్ద సంఖ్యలో పెన్షన్‌దారులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మంత్రిగారు చెప్పింది ఒప్పుకుంటాం కానీ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్‌కు అర్హత వయస్సు 65 సంవత్సరాలు అనే నిబంధన పెట్టారు. మనిషి లైఫ్ స్పాన్ 75 సంవత్సరాలు అనుకుంటే కేవలం పది సంవత్సరాలు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. దేశంలోని ఏదైనా రాష్ట్రంలో 65 సంవత్సరాల కంటే

తక్కువ వయసుతో పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏదైనా ఉన్నదా? ఒకవేళ ఉంటే అది కూడా చెబితే బాగుంటుంది. ఎందుకంటే 60 సంవత్సరాల వయసు నుంచి పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడితే ఎలా ఉంటుంది? అదే రకంగా ఏదైనా రాష్ట్రంలో భార్యకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తే భర్తకు పెన్షన్ ఇవ్వకూడదనే నిబంధన ఉన్నదా? ఈ రెండు విషయాల గురించి మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెబితే బాగుంటుంది.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, with regard to the reply given by the Hon'ble Minister for Municipal Administration first I would like to seek some clarifications from him. Our Party had demanded and requested even that the Charminar Pedestrian Project be taken up and completed. But, nothing has been spoken about that. The Charminar Pedestrian Project is very important. The reason is we need to protect the historical monument of Charminar. Further, it is also economic zone of the Old City. We have to protect the monument at any cost and at the same time, we have to protect the economy and the livelihood of the people who do petty businesses in and around Charminar and Pathargatti areas. We have also spoken about protecting the heritage of Hyderabad which has a very beautiful history and nothing about it also has been mentioned by the Hon'ble Minister Saab. We have also requested and said that we need a night bazaar in Hyderabad City because thousands of tourists who are coming to Hyderabad throng Charminar, Chowmohalla Palace, Falaknuma Palace and other historical places. But, the Hon'ble Minister had not spoken a word about this also.

Sir, our Party also said that Musi is the most polluted river which needs to be cleaned and we have mentioned that there a lot of encroachments that are coming up at the Musi but it has not been addressed at all. We have also spoken that parks, playgrounds and stadia have to be created in the Old City of Hyderabad. But, that has, also, not been addressed to. My Party also spoken about Ranky who had been given the contract for lifting the garbage. In addition to that many other clauses are there. The Ranky is not abiding by the agreement which has been agreed upon. We had requested that on pilot basis Ranky should be asked to take up South Zone area; lest the agreement which has been agreed with Ranky should be cancelled. But, nothing has been said about that also. We think that it is garbage and it is a waste. But, it is no longer a waste. It is no longer garbage because people are making gold out of the garbage of the City because they generate power out of that garbage and they also explore minerals out of that. A lot of things are happening and they are making money out of the garbage left and right. When this is the situation, why we are not using this?

Sir, we have also mentioned about illegal hoardings that are coming up in the GHMC area and all the advertising agencies are minting money left and right. When such things are banned they are also going to courts and getting stay. But, this also has not been addressed. Sir, we have made a request to the Government and I agree with what my Hon'ble friend, Mr. Lakshman Saab said about birth certificates. One thing which I want to come on record and say is that many people in Hyderabad City do not have birth certificates. Kindly give them a month's time so that they can apply and get new birth certificates. This also has not been spoken or addressed by the Hon'ble Minister. We have also mentioned and demanded that Hyderabad City needs to be developed. When it is stated that they are going to make Hyderabad City on par with Singapore and other big cities of the world so many improvements are required to be made. We need to have alternate roads and we need to have parallel roads and we need to improve the traffic junctions. We also need to have walkover bridges. We need to have signals over here and traffic conditions should be improved thereby making Hyderabad a free City. But, nothing has been said about all these things. This is very unserious approach while giving reply by the Hon'ble Minister. When he talked about the improvement of the City we need to really improve upon the City. If Hyderabad City is not well developed how the investments come to the City? When the City does not have proper infrastructural facilities how investors come to the City? How our Information Technology Industry grows by leaps and bounds? These are all very important aspects and factors which have not been spoken at all. We have demanded that new fly-overs need to be taken up. The Master Plan has been prepared previously. Are we going to make a new Master Plan or are we going to stick to the old Master Plan that is there in existence?

Sir, there are so many things. When is the Outer Ring Road going to be completed? This issue has not been addressed to. We have also requested for the slaughter houses to be made operational. Only one slaughter house is operational

and in that lot of mis-management is going on. They are permitted for one thing but they are using it for many other things. What about the slaughter house of Gowlipura? What about the slaughter house of Amberpet? What about one more slaughter house in the Old City, Ziaguda and Ramnastpura? What is happening there is that illegal slaughtering is taking place and because of illegal slaughtering in many slums in Hyderabad City and because of this illegal slaughtering all the drains are getting choked. This should be checked. One particular thing is about dairy farms. The dairy farms which are existing in the City are creating problems and because of this all over the City the people are facing problems. The waste products coming out of the dairy farms are thrown into the drainage system and because of it the drainage is getting choked. Nothing has been spoken about it also.

Sir, further, the Hon'ble Minister for Municipal Administration spoke about Krishna Waters III Phase. He also mentioned about the Krishna water reaching Hyderabad. But, what is our allocated water? As per my information the allocated water for Hyderabad City is 90 MGD. But, the Hon'ble Minister Saab has spoken only about 45 MGD. What about the rest of the 45 MGD water? When the remaining 45 MGD water is going to come to Hyderabad?

Sir, I would like to come on record to make a demand in this august House that we heed to have an enquiry on the Godavari waters. With regard to Godavari waters various clearances we have not got. We have not got forest clearance and we have not got environment clearance. About Yellampally Project we have not obtained environment clearance. For Hyderabad City the Godavari waters are not allocated. Water is coming from there. They are laying water lines from here. Rs.1,600 crores worth of work of laying water lines has been completed. Where is the water? The Hon'ble Minister Saab has said that the water would come during 2017. I would like to know as to who are these contractors who have laid these water lines. We need to have an enquiry. On one hand the Water Works Department says that they do not have money. On the other hand, the Water Works Department has made payments worth more than Rs.1, 600 crores. It is a very big scam.

Sir, I would like to know what about the Chevella-Pranahitha Project. Are we diverting from that? Nothing has been spoken about that. I would also like to know from the Hon'ble Minister for Panchayathi Raj. The Minister Saab said that they have enhanced the salaries of Z.P.Chair-Persons, Sarpanches, Corporators and others. Sir, we have to see one thing. We have co-option members also. Are we going to enhance the salaries of co-option members also? Will the co-option members be given the same budget like other Corporators also? This issue needs to be addressed. We cannot simply forget about co-option members because they are also there.

Sir, about Asara Pensions I would like to come on record and say that the minority population in the State of Telangana is 12%. I want the Government to take initiative and see that 12% allocation is given to minorities in Asara Pensions. It is very important.

Sir, about the power situation I do not want to speak because the leaders of the parties have spoken on that and it is replied that by next March we would be power surplus. We would wait, see and watch till then. There are other issues. At Maheswaram in the Old City we are demanding and requesting for a separate electric sub-station. But, nothing has been spoken about that. Sir, when we talk about Hyderabad City it is sad to see hanging wires up and down at so many places. In this connection, I would like to know about the stage of laying underground cabling in Hyderabad City. A lot of fund is there. Where has that money gone? When are you going to take up underground cabling and complete the underground cabling work in the whole of Hyderabad City? At least, on pilot basis, on the main roads we can have underground cabling. This is very, very important.

8.00 ప్రా. Sir, crores of rupees have been invested and the roads have been dug for the purpose of laying electricity lines, telephone lines etc. What has happened about that? The Hon'ble Minister has not replied to it.

We had been demanding and requesting the Government to set up Transformer Repairing shed in the old city because if any transformer is to be repaired, it has to be sent to either Erragadda or Kukatpally for getting it repaired. The Minister did not speak about that.

Sir, we need to protect and enhance the prestige of Hyderabad City by paying special attention. The Government has introduced the scheme known as Mission Kakatiya. It is a very good scheme. But when it comes to Hyderabad City, just cleaning Hussainsagar lake is not an end. Why the

Government has conveniently forgotten Hyderabad and Rangareddy for implementing Mission Kakatiya? You are aware that Hyderabad was once known as "City of Lakes". Why the Government did not take up Meeralam Talab under Mission Kakatiya? In my constituency, I have three lakes, which are getting polluted and the Government need to protect these lakes under Mission Kakatiya. I want to know the reasons for not including these lakes under Mission Kakatiya.

The Deputy Chief Minister for Revenue in his reply has said about the G.O.58 and 59. My party has welcomed the decision of regularizing the government lands in favor of poorest of the poor. Our party is in favor of regularizing 125 square yards of Government land. But we have opposed the regularization of other lands because in the last 50 years two to three transactions of sale and purchase have taken place and asking the present occupant to pay market value to get it regularized is totally unjustified. Hence, we oppose such a move.

جو بھی 125 گز پر ہیں، آپ نے کہا کہ regularize کر دیں گے تو میں پوچھنا چاہتا ہوں کہ کیا اگر 125 گز زمین وقف بورڈ، ایڈوکیٹ یا شکم کی ہے تو کیا آپ اس کو بھی regularize کر دیں گے؟

This has not been addressed at all. Further, we have been requesting the Government to waive the water arrears pending from the consumers of old city. My learned friend Dr. Laxman will also agree that the Chief Minister has assured to look into the issue. For the last 3-5 years, the Water Works Department did not issue the bills and after a period of 5 years the Water Works Department raised the bills ranging from Rs.50000 to Rs.2-00 lakhs and demanding the consumers to pay at once. This is totally unfair.

I would like to come on record and want to know as to when the harassment of Bill Collectors will be stopped in GHMC area to collect the property tax arrears. There is a sudden increase of 100% to 200% in respect of property tax. Nothing has been clarified about it. We have appealed to the Government to kindly waive the property tax of the individuals whose amount is just Rs.4000-00. If the Government waives the property tax of Rs.4000-00, nearly 13 lakh people would be benefited from such a move. The standing committee has moved a resolution on the above demand but nothing has been clarified about it.

In regard to land regularization also

میں ریونیو منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ اوقافی جائیدادوں کا دوسرا سروے ہوا۔۔۔

In the second survey of Wakf lands, Manikonda Jagir and other lands have been identified as Wakf lands. However, the second survey report has not been tabled and not accepted. I had requested the Government to share the findings of second survey with the District Collectors so that any applicant, who had applied for regularization of that Wakf land then the Government cannot regularize such Wakf lands. The Deputy Chief Minister did not speak about that issue. It is a very important issue. I hope that the Government will make serious note of this and reply to it.

We have been demanding to protect the heritage status of Mozamjahi Market. We hardly see the old structures situated at Mozamjahi market. In fact, we see very big hoardings. Can't the Government remove those big hoardings and protect the heritage status of Mozamjahi Market, just like the Clock Tower? In Hyderabad City, we have sports stadia and the Government need to develop them. I hope that the Hon'ble Minister will make note of this.

Lastly, the Government has been very generous to my demands. I thank the Government for readily accepting to the demands made by me. Sir, I always make genuine demands only to the Government. In Hyderabad City more than 50% properties exist on notary documents. I request the Government to give a time frame and legalize those notarized documents into registered documents so that the poor people can raise loans from the banks by mortgaging the registered documents. I would like to come on record and say that 70% of old city properties are based on notarized documents. The Government can collect Rs.1000/- or Rs.2000/- and convert those notary documents into registered documents. It is an important issue. This does not need any financial assistance from the Government. Further, the Government is collecting property tax. Let the Government collect it from the Five Star Hotels, Corporate Hospitals and from big building owners but the Government should spare the poorest of the poor. The poor people are being harassed by the GHMC officials. I hope and trust that the Government will come up with positive reply

on Slaughter Houses, Charminar Pedestrian Zone Scheme etc.

In Old City there are four water reservoirs and from the last four years they are not giving connections and supplying water. These reservoirs are drying out. When the Government is going to give connections? I had demanded the summer action plan for the old city? The bore-wells are not working and the Government need to take steps by preparing contingency plan. The tankers are not supplying water. This problem is not been clarified by the Government. I hope that the Government would make serious note of it.

I once again request the Government to make serious note of Hyderabad City and take all possible measures to uplift the city's prestige by providing best infrastructure because it is very important.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ఇప్పటికే వేసవి సీజన్ ప్రారంభమైంది. గత సంవత్సరంలో వర్షాలు లేకపోవడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల గ్రామాల్లో మంచి నీళ్లు దొరికే పరిస్థితి లేదు. మీరు మంచి నీళ్లకోసం వాటర్ గ్రిడ్ పథకాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాం. ఆ పథకాన్ని రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అనుకుంటున్నారు. కానీ, ఈ రోజు గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి చాలా ఉంది. మా భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో రెండు, మూడు రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి ఉన్నది. రూ.25కోట్లు రెండు దఫాలుగా మంజూరు చేసినప్పటికీ పనులు జరగడం లేదు. వాటర్ ఫెసిలిటీస్ కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలి. భద్రాచలం మండలం కేంద్రంలో రెండు మూడు రోజులకు ఒకసారి మంచి నీళ్లను ఇస్తున్నారు. గ్రామాల్లో కూడా మంచి నీళ్ల ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. ప్రతి మండలానికి ఒకమెకానిక్ కానీ, ఒకమెహికిల్‌ను ఇచ్చి జూన్ నెల వరకు నీటి ఎద్దడిని నివారించేందుకు కృషిచేయాలి. ప్రభుత్వం మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు కృషిచేస్తుందో లేదో అనే విషయాన్ని క్లారిఫై చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. చిన్న నీటి వనరుల విషయంలో మంత్రి గారు 'మన ఊరు- మన ప్రణాళిక' ద్వారా చెరువులు, బావులను చేపడుతున్నందుకు చాలా సంతోషం. కానీ, లిఫ్ట్ ఇరిగేషన్‌లను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో 735 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉండగా మా జిల్లాలోనే 350 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. నా నియోజక వర్గంలోనే దాదాపుగా రెండు వందల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్ చాలా ముఖ్యమైనది. లిఫ్ట్‌లకు మోటార్లు, వైర్లు, పైపులు పాడైపోయినందున వాటికి ఈ సీజన్‌లో మరమ్మత్తులు చేసి, వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పేద గిరిజన రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వం నీటి ఎద్దడిని నివారించేందుకు కృషి చేస్తుందో లేదో అనే విషయాన్ని క్లారిఫై చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

8.10 రా. నా నియోజక వర్గంలో కూసూరు అనే గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ కూలిపోయింది. అయినా 3 సంవత్సరాలనుండి పట్టించుకునే వారు లేరు. IKP లో పని చేస్తున్న వాళ్లు 20 వేల మంది వున్నారు. వారికి వేతనాలు సరిగ్గా చెల్లించడం లేదు. కాబట్టి, వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని గౌరు పంచాయతి రాజ్‌మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా గ్రామ పంచాయతి స్వీపర్స్‌కి రూ.1500 వేతనం చెల్లిస్తున్నారు. వారికి ఆ మొత్తం ఏ మూలకి సరిపోవడం లేదు. వాటర్ మెన్స్, బిల్ కలెక్టర్స్, కార్పోబేర్ల జీతాలు కూడా పెంచాలని కోరుతున్నాను. 010 పద్దు క్రింద గతంలో వేతనాలు చెల్లించేవారు. కాని, 6 మాసాల నుండి ఆ వేతనాలు చెల్లిండం లేదు. కాబట్టి పెండింగ్ వేతనాలు 010 పద్దు క్రింద చెల్లిస్తారా లేదా అనేది రెవెన్యూ మంత్రి గారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. వ్యవసాయ శాఖకు సంబంధించిన మంత్రి గారు వ్యవసాయానికి సంబంధించి చాలా మంచి వివరణ ఇచ్చారు కాని, ఒక్కో మండలానికి ఇద్దరు, ముగ్గురు చొప్పున పశు సంవర్ధక శాఖలో పశు క్రాంతి పథకం క్రింద వందల మంది పని చేస్తున్నారు. వారికి కూడా వేతనాలు చెల్లించడం లేదు కాబట్టి వారికి వేతనాలు చెల్లించాలని కోరుతున్నాను. చివరిగా రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని కూడా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ ః అధ్యక్షా, రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి గారు రహదారుల గురించి నిధులు కేటాయించి, పాత రహదారుల రెన్యువల్‌తోబాటు కొత్త రోడ్లను కూడా టేకప్ చేస్తున్నామని చెప్పారు. దేవరకొండ నియోజక వర్గ కేంద్రం దేవర కొండ నుండి కొండమల్ల పల్లికి 7 కిలో మీటర్లు. హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాలు ఉన్నట్లు ఈ రెండు ఉంటాయి. అక్కడ బాగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిని 4 లేన్ రోడ్డుగా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నేను ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ రిప్రజెంటేషన్‌ను పరిశీలించాలని, దాని గురించి ఆలోచించాలని, తమరి ద్వారా కోరుతున్నాను. భవనాల విషయానికి వచ్చినప్పుడు, విద్యుత్తు బిల్లులు చెల్లించలేక, మెంటినెన్స్

చేయలేక ప్రభుత్వ కార్యాలయాలు, అతిధి గృహాలు సిధిలావస్థలో ఉన్నాయి. వాటి నిర్వహణ గురించి ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను. సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి లు, ఎమ్.పి.పి.లు, జెడ్.పి.టి.సి.లు, జిల్లా పరిషత్ ఛైర్మలకు గౌరవ వేతనం పెంచడం జరిగింది కాని, స్థానికంగా ఎక్కువగా ప్రజలకు అందుబాటులో ఉండే వార్డు మెంబర్ల గౌరవ వేతనం గురించి కూడా ఆలోచిస్తే బాగుంటుందని గౌరవ పంచాయతి రాజ్‌శాఖ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. దేవరకొండ నియోజక వర్గం లంబాడి తాండాలు ఉన్నటువంటి గిరిజనుల నియోజక వర్గం మరియు గిరిజన ఆడ శిశువుల అమ్మకాలు జరిగే పేదరికంలో ఉన్న నియోజక వర్గానికిపంచాయతి రాజ్‌శాఖ నుండి BT రెన్యువల్స్ బాగానే ఇచ్చారు కాని, కొత్త రోడ్ల విషయంలో కొంత వివక్షత చూపించారు. కేవలం ఆరున్నర కోట్ల రూపాయలతో 3 రోడ్లు మాత్రమే కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

2004 నుండి 2009 వరకు నేను కూడా ఈ శాసన సభలో ఉన్నాను అప్పుడు కూడా రోడ్లు కొత్తవి వచ్చాయి. కాబట్టి ఇప్పటికైన ఆలోచించి మరికొన్ని రోడ్లు కేటాయిస్తే ఆ నియోజక వర్గాన్ని ఆదుకునే వారవుతారు. కాబట్టి గౌరవ మంత్రి గారిని ఈ విషయమై ఆలోచించమని తమరి ద్వారా కోరుతున్నాను. పెన్షన్‌లకు సంబంధించి ఆసరా ఒక మంచి కార్యక్రమం, గ్రామాల్లో ఒంటరి మహిళ సమస్యలతో బాధ పడుతుంది. కనుక, ఇందులో ఒంటరి మహిళలను కూడా చేర్చి వాళ్లకు కూడా పెన్షన్ ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. రాజయ్య గారు చెప్పినట్లు తెలంగాణ రాష్ట్రంలో 20 వేల మంది ఇందిరా క్రాంతి పథకంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్‌గా పని చేస్తున్నారు. వారికి రూ.1000 మాత్రమే వేతనం చెల్లిస్తున్నాము. గత ప్రభుత్వం దానికి రూ.2000 లకు పెంచింది. కాని, 25 నెలలుగా పెంచిన రూ.2000 అమలులోకి రాకపోగా, 20 నెలలుగా వచ్చే రూ.1000 కూడా వేతనం రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5000 లకు పెంచుతామని ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు వాగ్దానము చేశారు. దానికి సంబంధించి పేపర్ కటింగ్ కూడా వుంది. రూ.5000 వేలకు ఎప్పుడు పెంచుతారో గాని, పెండింగ్ ఉన్న 20 నెలల బకాయిలను తక్షణమే వారికి చెల్లించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాల్లో బోర్‌లు వేయడానికి అవకాశం లేదు, నీళ్లు లేవు కాబట్టి, వేసవిని దృష్టిలో పెట్టుకుని, మోటర్లు రిపేరు చేసుకోవడమో, పైప్ లైన్‌లు వేసుకోవడమో చేయాలంటే వాటికి కొన్ని నిధులు కావాలి. వాటిని కరువు సహాయక చర్య క్రింద మంజూరు చేస్తే నీటి సమస్య అరికట్టడానికి అవకాశం వుంటుంది. దేవరకొండ వంటి పెద్దపట్టణాల్లో పైప్ లైన్లు, బోర్లు వేసినప్పటికి భూమిలో నీళ్లు లేకపోవడం వలన ట్యాంకర్లద్వారా నీటి సరఫరా చేయడానికి అనుమతి ఇస్తే అక్కడ ఉండే వేసవిని తట్టుకోడానికి ఉపయోగ పడుతుంది. దేవరకొండ ప్రజలు RTO కి పోవాలంటే 100 కిలో మీటర్ల దూరంలో వున్న మిర్యాలగుడ పోవాల్సిన అవసరం వుంది. కాబట్టి మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కి సంబంధించిన ఒక ఆఫీసు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రూఢారులు మరియు భవనాల శాఖ మంత్రి గారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

చివరిగా, వ్యవసాయ శాఖ మంత్రి గారు ఆ శాఖకు సంబంధించి చాలా బాగా చెప్పారు. వారు చెప్పిన దాని ప్రకారం చూస్తే వ్యవసాయ రంగం ఎంతో ముందుకు పోతుందని ఆశిస్తున్నాము. కాని, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పిన సబ్సిడి ట్రాక్టర్లకు సంబంధించి, వివక్షత లేదని అన్నారు. అందరిని సమానంగా చూస్తామని అంటున్నారు. కాని, అధికార పార్టీ వాళ్లు గాని, మంత్రులు గాని రికమండ్ చేస్తే తప్ప పనులు జరగడం లేదు. నా నియోజక వర్గంలో కూడా అదే జరుగుతుంది. కాబట్టి వ్యవసాయ పరికరమైనటువంటి ట్రాక్టర్లు రైతులను గుర్తించి ఇవ్వాలని కోరుతున్నాను. వెటర్నరి అసిస్టెంట్లు, వెటర్నరి డాక్టర్లు మరియు వెటర్నరి సెంటర్లన్ని ఇబ్బందుల్లో ఉన్నాయి. కాబట్టి, డాక్టర్లు మరియు అసిస్టెంట్ల నియామకంలో కొంత శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. రైతు ఆత్మహత్యలను పరిగణనలోకి తీసుకుని నిజ నిర్ధారణ కమిటి ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారులతో, రైతు సంఘాలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు హరీష్ రావు గారు చాలా బాగా చెప్పారు. కాని, 2013 భూసేకరణ చట్టానికి సంబంధించి లోక్‌సభ మరియు రాజ్యసభ ద్వారా కేంద్రంలో పెద్ద చర్చ జరుగుతోంది. ప్రధాన మంత్రి గారు పత్రికల ద్వారా అప్పీలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికి, 2013 భూసేకరణ చట్టాన్ని మనం అనువదించుకుని ముందుకు పోతున్నామని సమాధానం చెప్పారు. ఇది మనకు అనుకూలం అయితే శాసన సభలో వెంటనే తీర్మానం చేసి కేంద్రానికి పంపవలసిన అవసరం ఉంది. ఎందుకంటే భూసేకరణ చట్టంలో

ఎవరైనా ఆర్డినెన్స్‌లు తీసుకొచ్చి చట్టాన్ని మారిస్తే రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. కాబట్టి 2013 భూసేకరణ చట్టాన్ని యదావిధిగా అమలు చేయాలని శాసన సభ ఒక తీర్మానం చేసి పంపెస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, దాన్య సేకరణ విషయంలో నేను పలుమార్లు కేంద్రానికి అప్పీలు చేశాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉత్తరాలు వ్రాశారు మరియు రెండు సార్లు ప్రధాన మంత్రి గారికి చెప్పడం జరిగింది. కాని, కేంద్ర ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా వుంది. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉంది. రెండవ అంశం ఒకవేళ ప్రభుత్వానికి డబ్బు కొదవ ఉంటే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున క్యాష్ క్రెడిట్ సిస్టమ్ ఉంది. కాబట్టి, డబ్బులకు కొదవ లేదు. మూడవ అంశం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మిల్లింగ్ చార్జెస్‌కి సంబంధించి నల్గొండ జిల్లాల్లో మొట్ట మొదటి సారి 4-5 సార్లు మీటింగ్ పెట్టి వారి సాదకబాధకాల గురించి మరియు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ముందుకు పోయే ఆస్కారం ఉంది, అప్పుల భారి నుండి ఏ విధంగా బయట పడే ఆస్కారముందని కూలంకషంగా చర్చించి, ధాన్యం ఇన్‌పుట్ చేసుకునే విషయంలో గాని, స్టాక్ బయటకు తేసుకెళ్లే విషయంలో గాని, మిల్లింగ్ ఛార్జెస్ గాని ఈ విధంగా 4-5 విషయాల్లో వారి కోరిక మేరకే అన్ని సమస్యలు తీర్చాము. వచ్చే సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తప్పకుండా రైతులకు ఏ విధంగాను ఇబ్బంది లేని పద్ధతిలో పూర్తి స్థాయిలో IKP సెంటర్ల ద్వారా గాని, ఇతర సంస్థల ద్వారా గాని ధాన్యం సేకరించి బియ్యాన్ని ప్రొక్యూర్ చేసుకునే ఆస్కారం వుంది. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద బియ్యానికి కొరత వచ్చే ఆస్కారం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

8.20 రా. శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పద్దుల మీద మూడు ప్రశ్నలపై వివరణ కోరారు. గౌరవ ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనాలు పెంచే ఆలోచన మంచి కార్యక్రమం. కనుక, ఆ వేతనాలను జనరల్ ఫండ్ నుంచి ఇస్తారా? అని అడిగారు. ఈ అంశానికి సంబంధించి గౌరవ ప్రతినిధులను సంప్రదించి వారి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుని ఒక నిర్ణయం తీసుకున్నాము. అందులో ప్రధానంగా సర్పంచ్‌లకు, ఎమ్.పి.టి.సిలకు ఇప్పుడు ఉన్న వేతనంపై 5 రెట్లు పెంచాము. అంతర్గతంగా కూడా కొన్ని చర్చలు జరుగుతున్నాయి. ఉదాహరణకి బాగా ఆదాయం ఉన్నటువంటి గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు సూచన ఇచ్చినదేమంటే మొత్తం అంతా కలుపుకొని 15వేల పైచిలుకు ఎమ్.పి.టి.సిలు, సర్పంచ్‌లు 433 మంది జడ్.పి.టి.సి.లు, 433మంది ఎమ్.పి.పి.లు, అందరినీ కలుపుకుంటే వంద నుండి రెండు వందల కోట్ల రూపాయల భారం మన రాష్ట్ర ప్రభుత్వం మీద పడుతోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వమే నేరుగా ఇవ్వాలనుకుంటున్నది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఆర్థికంగా పరిపుష్టి కలిగినటువంటి గ్రామ పంచాయతీలైతే, జనరల్ ఫండ్ నుంచే వేతనాలు తీసుకోమని చెప్పే అవకాశం ఉంటుందనేది మా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ వాదన. విచక్షణతో తీసుకోవల్సిన నిర్ణయం ఇది. గౌరవ సభ్యులకు, ప్రజాప్రతినిధులందరికీ ఒక కమిట్‌మెంట్ ఇస్తున్నాను. వంద కోట్ల రూపాయల పైచిలుకు భారం ఏదైతే మన మీద పడుతుందో సింహభాగం 80-90శాతం ఏ రకంగా చూసినా కూడా ప్రభుత్వ ట్రెజరీ నుంచే ఇవ్వాలి. ఐదువందల జనాభా కలిగిన తాండాల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రశ్న అడిగారు. వయబిలిటీ చూసుకున్నారా? స్వయం సంవృద్ధి సాధించగలుగుతారా? Will there be viability tomorrow once you make them as Grama panchayaths? వారి ప్రశ్న ఉద్దేశమని నేను అనుకుంటున్నాను. ఐదువందల జనాభా కంటే తక్కువ తాండాలు అంటే, ఉదాహరణకు 5-10 ఇళ్లు ఉన్న తాండాలున్నాయి. ఐదువందలు జనాభా అనేది మినిమమ్ సైజ్‌గా తీసుకున్నట్లయితే భవిష్యత్తులో స్వయం సంవృద్ధి వైపు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. కొత్తగా నగర పంచాయతీలు ఏర్పాటు చేసినప్పుడు ఒకసారి గ్రాంట్ ఇచ్చామో, అదే విధంగా ఇప్పుడు చేయాలనే ఆలోచన ఉన్నది కానీ, తుది నిర్ణయం తీసుకోలేదు.

వాటర్ గ్రిడ్‌కు సంబంధించి సభ్యులు అడిగారు. దీని గురించి చెప్పేందుకు నాకు గంట వ్యవధి ఇవ్వాలని మీ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను. లేదంటే కమిటీ హాల్‌లో మొత్తం ప్రాజెక్టు ఏమిటనే విషయాన్ని సవివరంగా సభ్యులందరికీ తెలియ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సమావేశం రేపు పెట్టినా కూడా మేము సిద్ధంగా ఉన్నాము. కానీ ఒక వివరణ ఇస్తున్నాను. ఇంత సమగ్రమైన ప్రాజెక్టు ఈ దేశంలో ఎక్కడా తలపెట్టలేదు. నీటి సోర్స్ మొదటి నుంచి మొదలు పెడితే, ప్రతి ఇంటి వంటగది వరకు రక్షిత మంచినీరు ఇవ్వాలన్న ఆలోచన ఎవరూ చేయలేదు. ఇంత సమగ్రమైన ప్రాజెక్టులో కొన్ని సాధకబాధకాలు ఉంటాయి. చాలా డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయం చేసుకోవలసిన అవసరం ఉంటుంది. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఖచ్చితంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్న గట్టి పట్టుదలతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఈ కార్యక్రమానికి

సంబంధించి ఎలాంటి ఆరోపణలు, రక రకాల అనుమానాలు, ప్రచారాలు ఏవైనా జరుగుతుండవచ్చు. కానీ మేము మూడు కండీషన్స్ పెట్టాము. ఇన్ టేక్ వెల్స్ ఎందుకు తీసుకున్నామంటే, ఇన్ టేక్ స్ట్రక్చర్స్‌లో ఉదాహరణకి ఎంచుకున్న నీటి సోర్స్ ఏదైతే ఉందో వాటిని రిజర్వాయర్స్ దగ్గర మనం తీసుకున్నాం. రాబోయే వర్షాకాలంలోపు వర్షాలు బాగా పడి ప్రాజెక్టులు నిండే పరిస్థితులుంటే మన ఇన్ టేక్ స్ట్రక్చర్స్ నిర్మాణం జరగదు. ఆ ఉద్దేశంతోనే ప్రాజెక్టును మూడు భాగాలుగా చేసుకున్నాము. ఒకటి ఇన్ టేక్ వెల్ నిర్మాణం, రెండవది మెయిన్ ట్యాంక్, సబ్‌మెయిన్స్, మూడవది డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్‌గా విభజించుకున్నాము. మొదటి భాగాన్ని ప్రయారిటీగా ఎందుకు తీసుకున్నామంటే ఈ మే చివరిలోపు అంటే వర్షాకాలం వచ్చే లోపు, ఒక మంచి స్టేజ్‌కి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. మొత్తం ప్రాజెక్టు కాస్ట్ రూ.40వేల కోట్లు అనుకుంటే, అందులో కేవలం ఇన్ టేక్ స్ట్రక్చర్ కాస్ట్ రూ.1800 కోట్లు, కానీ మేము రూ.1500కోట్లకు టెండర్లు పిలిచాము. ఈ మధ్య కాలంలో చాలా ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కంపెనీస్ అత్యాశకు పోయి ఐదు నుంచి పదింతలు ఏకకాలంలో ఎక్కువ మొత్తంలో ప్రాజెక్టులు తీసుకుపోవడం వలన వారి శక్తిసామర్థ్యాలకు మించి ప్రాజెక్టులు తీసుకున్నారు. దీని వలన చాలా ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కంపెనీస్ ఆర్థికంగా చితికి పోయాయి. కార్పొరేట్ కంపెనీస్ వద్దకు పోవలసిన పరిస్థితి వచ్చింది. The financial health of companies is extremely important. ఆ ఉద్దేశంతోనే సి.డి.ఆర్ కనుక ఏదైనా కంపెనీస్ ఈ మధ్య కాలంలో వెళ్లుంటే తప్పకుండా వాటిని ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి వీలు లేకుండా చూస్తున్నాము. ఇది కేవలం మన రాష్ట్రంలోనే చేయడం లేదు. మనదేశంలో 29 రాష్ట్రాలుంటే మొత్తం 12 రాష్ట్రాలు ఈ సూత్రాన్ని అమలు చేస్తున్నాయి. అందులో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా ఉన్నాయి. రెండవ అంశం ఏమిటంటే ఎట్టి పరిస్థితిలో కూడా మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వకూడదనే ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నాము. మూడవ అంశం ఇలాంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేటప్పుడు, దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నిటినీ పిలిచాము, మాట్లాడాము. మొత్తం రాష్ట్రంలోని 9జిల్లాలకు, 67 కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు, దీని ద్వారా నీరు అందిస్తామని చెప్పాము. కాబట్టి అన్ని కంపెనీల భాగస్వామ్యం కావాలని, గతంలో కంపెనీల ప్రమాణాలు, ప్రాజెక్టుల స్థాయి, పని సకాలంలో జరగాలి అంటే గత అనుభవాలు తెలపాలని, వాటిని చూసుకుని అన్ని కుదిరినప్పుడే వారిని ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించాము తప్పా, మరే ఉద్దేశం లేదు. 14 టెండర్లు లెస్‌లోనే పోయాయి తప్ప ఎక్సెస్‌లో పోలేదు.

Definitely, we will go for exclusive presentation in the Legislature Committee Hall about this programme. I would like to enlighten the entire House and every body, who ever is interested in the subject.

మీరేమైనా సూచనలు తెలిపినా ప్రభుత్వం తీసుకునేందుకు సానుకూలంగా ఉంది. గౌరవనీయులు లక్ష్మణ్ గారు ఏదైనా రాష్ట్రంలో 65 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారికి పెన్షన్ ఇస్తున్నారా అని అడిగారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇస్తున్నామని తెలుపుతూ, గీత కార్మికులకు, నేత కార్మికులకు, ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్, వీరందరికి 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తున్నాము. పెన్షన్ యొక్క ఉద్దేశం The main objective of giving pensions is providing relief to the vulnerable sections of the society. ప్రభుత్వం ఒక సెక్యూరిటీ కింద వారిని ఆదుకోవాలని తప్పా, వేరే ఉద్దేశం కాదు. 31లక్షల, 30వేల మందికి దాదాపుగా పెన్షన్ ఇస్తున్నాము. ఒంటరి మహిళలకు కూడా ఇవ్వాలనే అంశం గౌరవ ముఖ్య మంత్రి గారి పరిశీలనలో ఉన్నది. వారు కూడా సానుకూలంగా స్పందించే ఆలోచనలో ఉన్నారు. సరైన సమయంలో తప్పకుండా సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. భార్య, భర్తలకు ఇద్దరికి పెన్షన్ ఇచ్చే సాంప్రదాయం ఉందా అని అడిగారు. పెన్షన్ ఇవ్వడం అనేది సాంఘీక భద్రత కల్పించడం. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన సమాచారం నా వద్ద లేదు. ఒక కుటుంబానికి వెయ్యి రూపాయల పెన్షన్ అనేది ఖచ్చితంగా అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అలాగే ప్రభుత్వం ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. పెన్షన్ కింద ఒక వ్యక్తికి వెయ్యి రూపాయలు ప్రతి నెలా ఇవ్వడమనేది ఒక గౌరవం కింద భావిస్తూ, ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది మనం కొత్తగా తీసుకు వచ్చిన రూల్ ఏమి కాదు.

8.30 రా. ఇది మనం కొత్తగా తెచ్చిన రూల్ కాదు గత ప్రభుత్వం పాటించింది. మనం కూడా పాటిస్తున్నాము. అక్బర్‌గారు కోఆప్షన్ మెంబర్స్ గురించి అడిగారు. ఇతర సభ్యులతోపాటుగా మండల పరిషత్, జిల్లాపరిషత్, ఇతర సభ్యులతో సమానంగా నిధులు వస్తున్నాయి, కాబట్టి వారితో సమానంగా శాలరీస్ ఇస్తాము. మైనారిటీలకు 7.53 పెన్షన్స్ అందుతున్నాయి.

